: fb.com/vaartha Digital

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం
3-11-2025 సోమవారం
సంపుటి: 31 సంచిక: 272
పేజీలు: 16 వెల: 6.50

Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem




## 'బాహుబలి' రాకెట్ ప్రయోగం సక్సెస్

### 4410 కిలోల బరువైన ఉపగ్రహం నింగిలోకి

### మెరుగైన ఇంటర్నెట్ సేవలు, కమ్యూనికేషన్ రంగానికి మరింత తోడ్పాటు

**సూళ్లూరుపేట, నవంబరు 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శ్రీహరికోట నుంచి ఆదివారం ప్రయోగించిన ఎల్‌విఎం03-ఎం5 రాకెట్ ప్రయోగం సూపర్ సక్సెస్ అయింది. శ్రీహరికోటలోని లాంచ్ ప్యాడ్ నుంచి శనివారం 5 గంటల 26 నిమిషాలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ 24 గంటల అనంతరం భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు ఈ రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగికెగసింది. ఇస్రో బాహుబలి రాకెట్‌గా పేరొందిన ఈ రాకెట్ ద్వారా 4,410 కేజీల బరువు గల భారీ ఉపగ్రహం జిశాట్ 7ఆర్ (సిఎంఎస్03)ను రోదశిలోకి ప్రవేశపెట్టారు. పూర్తిస్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన >>2

# మహిళలపై నేరాలు కట్టడి

### • గతంతో పోల్చితే 4.84% మేర తగ్గుదల • 15% తగ్గిన హత్యలు, 59% తగ్గిన ఆత్మహత్యలు • సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలపై నేరాలను పూర్తిగా కట్టడి చేశామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.క్రైమ్ ఎగినెస్ట్ విమెన్ అనే పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టామన్నారు.ఆడబిడ్డల జోలికి వస్తే సమాజంలో మసిలేందుకు అదే వారికి ఆఖరి రోజు అనే పరిస్థితి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు పరిస్థితు,సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారాల నియంత్రణ తదితరంశాలపై సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగాను, సిఎంఒ విడుదల చేసిన సమాచార పత్రంలో స్పష్టం చేసారు.

మహిళలపై రాష్ట్రంలో నేరాలుతగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతం మేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43 శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15 తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8నుంచి 10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలుచేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేసి మహిళల రక్షణపట్ల చర్యలు చేపడుతున్నాం.సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం, ఆన్ లైన్ లోనూ నేరస్తుల ఫోటోలు పెడతాం. రాష్ట్రంలో ఓఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం. ఈగల్ టాస్క్ ఫోర్సు ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం. రాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది. రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్ కోట్లలో నష్ట పోతున్నారు. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి డబ్బు నష్ట పోతున్నారు. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్ ఉచ్చులో పడొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం. ఫోరెన్సిక్స్‌ను కూడా బలోపేతం చేస్తున్నాం. శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటాం. గత పాలకుల హయాంలో అధికారులపై ఒత్తిడి తెచ్చి పోలీసు వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారు. కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నేరస్థులకు అండగా ఉండే రాజకీయాలను నేను ఇంతవరకూ చూడలేదు. రాజకీయ ముసుగులో ఉన్న >>2


ఆదివారం లండన్‌లో సిఎం చంద్రబాబు దంపతులకు స్వాగతం పలుకుతున్న అక్కడి ఎపి సంఘాల ప్రతినిధులు

## లండన్ చేరిన సిఎం దంపతులు

### 4న రెండు అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి

2లో



# భళా! భారత్ మహిళ

## ఉమన్స్ వరల్డ్‌కప్ విజేత టీమిండియా

### ఫైనల్లో సౌతాఫ్రికాపై జయభేరి

### తొలిసారి మహిళల ప్రపంచకప్ సాధించిన భారత్

### 52 పరుగుల తేడాతో ఘనవిజయం

**నవీముంబయి, నవంబరు 2:** తొలి ప్రపంచకప్‌వేటలో భారత్ విజయం సాధించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాపై విజయదుందుభి మోగించి దశాబ్దం కలను నెరవేర్చింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన భారత్ జట్టు ఏడు వికెట్ల నష్టానికి 298 పరుగులుచేసి దక్షిణాఫ్రికాకు 299 పరుగుల లక్ష్యం విధించింది. ఓపెనర్ షఫాలీ వర్మ(87), దీప్తి శర్మ(58)లు అర్ధ శతకాలతో కదం తొక్కగా ఫైనల్ చరిత్రలోనే రికార్డు పరుగులు చేసింది టీమిండియా. ఓపెనర్లు సెంచరీ భాగస్వామ్యంతో శుభారంభం ఇచ్చినా మిడిలార్డర్ వైఫల్యంతో 300 మార్క్ అందుకోలేకపోయింది. చివరి పది ఓవర్లో 69 రన్స్ మాత్రమే రావడంతో హర్మన్‌ప్రీత్ సేన 7వికెట్ల నష్టానికి 298 పరుగులు చేయగలిగింది. సొంత గడ్డపై వరల్డ్ కప్ >>2

# అధైర్యం వద్దు, అండగా ఉంటాం

## కాశీబుగ్గ బాధితులకు కేంద్ర, రాష్ట్ర మంత్రుల హామీ


ఆదివారం కాశీబుగ్గ ఘటనలో మృతిచెందిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సాయాన్ని అందజేస్తున్న కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడు

### మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల ఆర్థిక సాయం పంచిన కేంద్రమంత్రి రామ్మోహన్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు

### క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి ఆనం

**శ్రీకాకుళం, నవంబరు 2 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం జరిగిన ఘటనలో మృతి చెందిన కుటుంబాల నివాసాలకు కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్నాయుడు వెళ్లి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15 లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని కేంద్ర మంత్రితో కలిసి అందించారు. టెక్కలి, నందిగాం మండలాల పరిధిలోని పిట్టలిసరియా, రామేశ్వరం, శివరాంపురం గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసి అధైర్యపడవద్దు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతంకాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. దైవ దర్శనానికి వెళ్లి ఇలాంటి ఘటన జరగడం తీవ్రంగా కలిచివేసిందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

**క్షతగాత్రులను పరామర్శించిన దేవాదాయ శాఖా మంత్రి**

దేవాదాయశాఖామంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఘటన అనంతరం ఆలయ సందర్శన చేసి క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మాజీ మంత్రి శివాజీ, ఎమ్మెల్యే శిరీష, దేవాదాయ శాఖ కమిషనర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. జిల్లాలో దేవాదాయ శాఖ సమీక్ష చేయాలని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దాదాపు 9 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని, ఇది అనుకోకుండా జరిగిన ప్రమాదమని, సక్రమ ఏర్పాట్లు చేసి ఉంటే నివారించేవాళ్లమని అన్నారు. సొంత నిధులతో భక్తులు నిర్మించిన ఈ ఆలయం >>2


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన వాహనం

### భక్తుల ప్రయాణంలో విషాదం

## ట్రైలర్‌లోకి దూసుకు పోయిన వాహనం

### రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో దుర్ఘటన

### 18 మంది మృతి, పలువురికి తీవ్ర గాయాలు

**జైపూర్, నవంబరు 2:** పార్కుచేసి ఉన్న ట్రైలర్‌లోపలికి ఒక ప్రయాణీకుల వాహనం దూసుకుని పోవడంతో 18 మంది ప్రయాణీకులు స్పాట్‌లోనే చనిపోయారు. రాజస్థాన్‌లోని ఫలోడి జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జోధ్‌పూర్‌లోని సురసాగర్‌ను దర్శించుకుని వస్తున్న భక్తులు ప్రయాణిస్తున్న వాహనం బికనీర్‌లోని కోలాయత్‌నుంచి బయలుదేరి వచ్చేమార్గంలోనే ఈప్రమాదంజరిగింది. రాజస్థాన్‌లో తరచూ రోడ్డుప్రమాదాలు భారీ ఎత్తున చోటుచేసుకుంటున్నాయి. గతనెలలోనే జైసల్మేర్‌లో 26మంది ప్రయాణీకులు బస్సుదగ్ధం కావడంతో సజీవదహనం అయ్యారు. ఎసిలో షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఈప్రమాదం జరిగింది. బస్సుకు ఎగ్జిట్‌గేటు లేకపోవడంతో ఈప్రమాదం పెనుముప్పుగా మారింది. గతనెలలోనే ఒక ప్రైవేటు స్లీపర్‌బస్సు ఉత్తరప్రదేశ్‌లోని ఫిలిబిత్‌నుంచి 50 మంది కార్మికులను తీసుకువస్తూ అగ్నిప్రమాదానికి లోనయింది. మనోహరాపూర్‌ప్రాంతంలో విద్యుత్ తీగకు తాకి ప్రమాదానికి లోనయింది. ఇద్దరు మృతిచెందగా పదిమంది తీవ్రగాయాలపాలయ్యారు. కాగా ఆదివారం జరిగినప్రమాదం అనుకోని హటాత్పరిణామంగా చెపుతున్నారు. వేగంగా వస్తున్న >>2


ఆదివారం జోగి రమేష్‌ను అరెస్టు చేసి తీసుకువెళ్తున్న పోలీసులు

### నకిలీ మద్యం కేసు

# మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు

### జోగి బ్రదర్స్ ఇళ్లలో సిట్ సోదాలు

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసులో జోగి రమేష్‌ను అరెస్ట్ చేశారు. జోగి రమేష్ పాత్ర గురించి స్పష్టమైన ఆధారాలు సేకరించిన తర్వాత సిట్ ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో ఆయనను అరెస్టు చేశారు. నకిలీ మద్యం కేసులో ఎ1గా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు, ఆయన సోదరుడు జగన్మోహన్ రావును పోలీసులు 7 రోజుల పాటు సుదీర్ఘంగా విచారించారు. విచారణలో జోగి పాత్రపై జనార్ధన్ రావు కీలక విషయాలు వెల్లడించారు. జోగి రమేష్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేసినట్లు కేసులో ఎ1గా ఉన్న అద్దేపల్లి జనార్ధనరావు సిట్ అధికారులకు వాంగ్మూలం ఇచ్చారు.

తనకు 3 కోట్ల రూపాయలు సాయం చేస్తానని హామీ ఇచ్చారని సిట్ విచారణలో చెప్పారు. ఆ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ పెట్టుకోవచ్చని ఆశ చూపారని అందుకే జోగి రమష్ మాటల్ని నమ్మి ఈ దందాలోకి దిగినట్లు జనార్ధన >>2

# మొంథా బాధిత చేనేతలకు భరోసా

### నీటి మునిగిన నూలు, ఇతర రసాయనాలకు రూ.5 వేలు

### 718 మందికి రూ.35.90 లక్షల పరిహారం

### 27,982 తుఫాన్ బాధిత కుటుంబాలుగా గుర్తింపు

### మత్స్యకారుల మాదిరిగా బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఇతర నిత్యావసరాల పంపిణీ

### రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత



**అమరావతి, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** మొంథా తుపాన్‌తో నష్టపోయిన చేనేత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. నీటి మునిగి తడిచిపోయిన నూలు, రంగులు, రసాయనాలకు రూ.5 వేల చొప్పున నష్టపరిహారం అందజేస్తున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. వర్షాల కారణంగా ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం, లీటర్ పామాయిల్, కందిపప్పు, ఉల్లిపాయలు, బంగాళాదుంపలు, పంచదార కేజీ చొప్పున్న నిత్యావసరాలు అందజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మత్స్యకారులకు, చేనేతలకు మాత్రమే 50 కేజీల చొప్పున బియ్యం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదలచేశారు. ఇటీవల మొంథా తుపాన్ రాష్ట్రంలో బీభత్సం సృష్టించిన విషయం తెలిసిందేనన్నారు. ఈ తుపాన్ కారణంగా రైతులతో పాటు చేనేత కార్మిక కుటుంబాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. వర్షాల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సర్వేలో 27,982 చేనేత కుటుంబాలను తుఫాన్ బాధిత కుటుంబాలుగా అధికారులు గుర్తించారన్నారు. తీవ్ర వర్షాల కారణంగా నీట మునిగి మూడు మగ్గాలు దెబ్బతిన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. 718 మందికి చెందిన నూలు, రంగులు, రసాయనాలు వంటి ఇతర వస్తువులు నీటిలో తడిసిపోయా యన్నారు. తడిసిపోయిన నూలు, ఇతర రంగులకు రూ.5 వేలు చొప్పున రూ.35.90 లక్షలు అందజేస్తున్నామన్నారు. నీటి మునిగిన మూడు మగ్గాలు స్వల్పం నష్టం చేకూరిందని, ఆ మగ్గాలకు అవసరమైన పరికరాల కొనుగోలుకు బాధితులకు రూ.10 వేలు అందజేస్తున్నామన్నారు. వాటితో పాటు నిత్యావసరాలు అందజేస్తున్నామన్నారు. బాపట్ల జిల్లాలో అత్యధికంగా 8,567 మంది చేనేత కుటుంబాలకు తుపాన్ కారణంగా నష్టపోయాయన్నారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 4,278 కుటుంబాలు, కృష్ణాలో 3,900 కుటుంబాలు, శ్రీకాకుళంలో 3,333 కుటుంబాలు, నెల్లూరులో 2,400 కుటుంబాలు, తిరుపతి జిల్లాలో 1700 కుటుంబాలు మొంథా బాధిత కుటుంబాలు గుర్తించామన్నారు.

### పంచాయితీరాజ్‌లో 1500 మందికి పైగా

## కార్యదర్శులకు ఉద్యోగోన్నతి!

### 660 మందికి డిప్యూటీ ఎంపిడిఒలుగా పదోన్నతులు!

### రెండేళ్ల కాలపరిమితిని యేడాదికి సవరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం

2లో

### యువత కోసం
# 'వసుధ'
### సర్కార్ కొత్త ప్రాజెక్టు

**విజయవాడ,నవంబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి:** యువతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో తీపికబురు వినిపించింది. ఆంధ్రప్రదేశ్ యువత విదేశాల్లోనూ ఉద్యోగాలు సంపాదించుకునేలా, విదేశాల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకునేలా ఎపి ప్రభుత్వం వసుధ ప్రాజెక్టును అమలులోకి తీసుకువచ్చింది. ఈ వసుధ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని విద్యార్థులకు విదేశీ భాషలను నేర్పించి. నైపుణ్యాన్ని మెరుగుపరిచి.. ఇతర దేశాల్లోని ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునేలా వారిని తీర్చిదిద్దనున్నారు. అయితే ఈ వసుధ ప్రాజెక్టును మరింత విస్తరించాలని ఎపి ప్రభుత్వం నిర్ణయించింది.

ఎపి మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ సూచనల ప్రకారం.. వసుధ ప్రాజెక్టును మరింత విస్తరించనున్నారు. ఇందులో భాగంగా గవర్నమెంట్ కాలేజీలలో పనిచేసే భాష పండితులకు విదేశీ భాషలు నేర్పించనున్నారు. తొలుత 60 మంది భాషా పండితులకు జర్మన్, కొరియన్, జపనీస్, ఇటాలియన్ భాషలు నేర్పించనున్నారు.

గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో వీరికి ట్రైనింగ్ ఇస్తారు. అయితే వచ్చే యేడాది నుంచి భాషా పండితులకు ఈ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తారు. యేడాది పాటు ట్రైనింగ్ ఇచ్చిన అనంతరం.. ఆయా భాషా పండితులు.. తమతమ కాలేజీల్లో చదివే విద్యార్థులకు ఈ జర్మన్, జపనీస్, ఇటాలియన్, కొరియన్‌భాషలు నేర్పించాల్సి ఉంటుంది. దీంతో గవర్నమెంట్ కాలేజీల్లో చదివే >>2



ఆదివారం లండన్‌లో మంత్రి కందుల దుర్గేష్‌కు జనసేన నాయకుల ఘన స్వాగతం

# లండన్ చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్

## ఘన స్వాగతం పలికిన జనసేన నాయకులు

**విజయవాడ, నవంబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** నవంబర్ 4నుంచి 6వ తేదీ వరకు యునైటెడ్ కింగ్డమ్‌లో జరుగనున్న వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యుటిఎం)- 2025లో పాల్గొనేందుకు లండన్‌కు చేరుకున్న మంత్రి కందుల దుర్గేష్‌కు స్థానిక హీత్రో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో ఘన స్వాగతం లభించింది. లండన్‌లోని ఎన్ఆర్ఐ జన సైనికులు జనసేన జెండాలతో స్వాగతం పలికారు. అనంతరం వరల్డ్ ట్రావెల్ మార్కెట్ ప్రదర్శన 2025కు సంబంధించిన ప్రోగ్రాం షెడ్యూల్‌ను టూరిజం కన్సల్టెంట్లు వివరించారు. లండన్ కాలమానం ప్రకారం సాయంత్రం వరల్డ్ ట్రావెల్‌మార్కెట్ ప్రదర్శన2025 వేదికను, అక్కడ ఏర్పాటుచేసిన ఎపి స్టాల్‌ను మంత్రి దుర్గేష్ పరిశీలించి పలు సూచనలు చేయనున్నారు.

# మాదకద్రవ్యాల వ్యసనానికి దూరం కావాలి

## యువతకు పోలీసుశాఖ పిలుపు

**తిరుపతి, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** యువతను, విద్యార్థులను చెడువ్యసనాలకు బానిసలు చేసే మాదకద్రవ్యాల వ్యసనానికి దూరం కావాలని తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ రవిమనోహరచారి, తుడ చైర్మన్ సి,దివాకర్‌రెడ్డి, శాప్స్ చైర్మన్ రవినాయుడు పిలుపునిచ్చారు. డ్రగ్స్ వ్యసనం విద్యార్థుల జీవితాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. "సే నో టు డ్రగ్స్"లో భాగంగా ప్రజలకు, యువతకు అవగాహన కల్పిస్తూ ఆదివారం తిరుపతి నగరంలో పోలీస్ శాఖ, ఈగిల్ సెల్ అధికారులు కలసి 5కె రన్ చేపట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మదకద్రవ్యాల వ్యసనానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తిరుపతిలోని స్వచ్ఛంద సంస్థ ఐఎంసి-పవర్‌స్లైడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సుమారు ఐదొందల మంది యువత, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమాజంలో డ్రగ్స్ వ్యసనం నిర్మూలనకు తమ మద్దతు తెలిపారు. డ్రగ్స్ వినయోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై, యువతలో చైతన్యం కలిగించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

# కక్ష్యలోకి జి-శాట్ 7ఆర్

>> ఈ ఉపగ్రహం భారత భూభాగంతో సహా విస్తృతమైన సముద్ర ప్రాంతాల్లో సమాచారాన్ని సేకరించి సేవలు అందిస్తుంది. మెరుగైన ఇంటర్నెట్ సేవలను, కమ్యూనికేషన్ రంగానికి ఉపయోగపడే విధంగా ఈ ఉపగ్రహం పనిచేస్తుంది. నావికాదళంతో పాటు సైన్యానికి సాంకేతికపరంగా డేటాను అందించేందుకు ఉపయోగపడుతుంది. 43.5 మీటర్ల ఎత్తుగల ఈ రాకెట్ కౌంట్‌డౌన్ పూర్తయిన వెంటనే నింగికెగసింది. రెండు స్ట్రాపాన్ బూస్టర్ల ద్వారా తొలి దశ పూర్తయ్యేందుకు 400 టన్నుల ఘన ఇంధనం అవసరమైంది. రెండో దశకు 110 టన్నుల ద్రవ ఇంధనం, మూడో దశకు 25 టన్నుల క్రయో ఇంధనంతో శాస్త్రవేత్తలు నిర్దేశించిన గమ్యస్థానాన్ని చేరుకుంది. గతంలో నాలుగు దశల్లో ఉన్న ఈ ప్రయోగాన్ని ప్రస్తుతం మూడు దశలకు పరిమితం చేశారు. గమ్యస్థానాన్ని చేరుకునేందుకు ఈ రాకెట్ 16 నిమిషాల 29 సెకన్ల సమయం పట్టింది. అనంతరం ఈ రాకెట్ ద్వారా ప్రయోగించిన భారీ ఉపగ్రహం సిఎంఎస్03ని 29 వేల 970 కిలోమీటర్ల దూరంలో జియోసింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. అనంతరం హాసన్‌లోని శాటిలైట్ మానిటరింగ్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు నిర్దేశించిన 36వేల కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. రాకెట్ నుంచి ఉపగ్రహం విడిపోయిన తర్వాత ఒక నిమిషం పాటు శాస్త్రవేత్తల్లో నిశ్శబ్దం అలముకుంది. ఇస్రో చరిత్రలో మొట్టమొదటిసారిగా క్రయోజనిక్ ఇంజన్‌ను తిరిగి రీస్టార్ట్ చేయడంద్వారా నిర్దేశించిన కక్ష్యలోకి ప్రవేశ పెట్టారు. ఎల్‌విఎం సిరీస్‌లో ఇది 8వ ప్రయోగం. పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో జరిగిన ఈ ప్రయోగ విజయంతో భారతదేశం అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానంలో మరోసారి తన సత్తా చాటింది. ఇస్రో శాస్త్రవేత్తల సమష్టి కృషికి ఈ ప్రయోగం నిదర్శనం.

# పంచాయితీరాజ్‌లో 1500 మందికి పైగా కార్యదర్శులకు ఉద్యోగోన్నతి!

**విజయవాడ, నవంబరు 2,ప్రభాతవార్త ప్రతినిధి:** పంచాయితీరాజ్ శాఖలో పదోన్నతులకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పదోన్నతులకు కనీస అర్హత రెండేళ్ల నుంచి యేడాదికి సడలిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఒకేసారి 1500 మందికి పైగా పంచాయితీ కార్యదర్శులకు ఉద్యోగోన్నత లభించనుంది. దీనిలో గ్రేడ్-1 కార్యదర్శులు,సీనియర్ అసిస్టెంట్లు 660 మంది డిప్యూటీ ఎంపీడీవోలుగా,మిగతా కార్యదర్శులు ఇప్పుడున్న గ్రేడ్ నుంచి అంతకంటే పైగ్రేడ్‌కు వెళ్ళనున్నారు. పంచాయితీ కార్యదర్శులకు భారీగా పదోన్నతులు కల్పించడం ఇదే మొదటిసారి.గ్రామ సచివాలయాపై పర్యవేక్షణకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులుగా డిప్యూటీ ఎంపీడీవోలను నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండలాల్లో ప్రస్తుతం ఉన్న వారిని కేటాయించడంద్వారా ఖాళీలు ఏర్పడే అవకాశం ఉందని గమనించిన ప్రభుత్వం.అర్హత కల్గిన గ్రేడ్-1 పంచాయితీ కార్యదర్శులకు,జిల్లా మండల పరిషత్,జిల్లా పంచాయితీ కార్యాలయాల్లో సీనియర్ అసిస్టెంట్లకు కలిపి 660 మందికి డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించాలని నిర్ణయించింది.ఒక క్యాడర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతి కల్పించాలంటే నిబంధనల ప్రకారం ఇప్పుడున్న స్థానంలో రెండేళ్లపాటు విధిగా పనిచేయాలని. కూటమి ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శి పోస్టులను కొన్నింటిని ఏడాది క్రితం పదోన్నతుల ద్వారా భర్తీ చేసింది. రెండేళ్లు పూర్తవ్వని కారణంగా 474 మంది కార్యదర్శులకు పదోన్నతులు కల్పించే విషయంలో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తాయి, పంచాయితీరాజ్‌శాఖ ఉన్నతాధికారులతో చర్చించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సమస్యకు పరిష్కారం రెండేళ్ల కాలపరిమితిని ఏడాదికి తగ్గించేలా నిబంధనల్లో సవరణల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించారు. వీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదించడంతో పదోన్నతులకు మార్గం సుగమం అయింది.



ఆదివారం ముంబయిలో సచిన్ టెండూల్కర్‌తో సెల్ఫీ తీసుకుంటున్న మంత్రి నారా లోకేష్, బ్రాహ్మణి

# ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో నారా లోకేష్ ఫ్యామిలీ సందడి

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** భారత్, దక్షిణాఫ్రికా మహిళల జట్ల మధ్య నవీ ముంబై వేదికగా జరుగుతున్న ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో నారా లోకేష్ ఫ్యామిలీ సందడి చేసింది. డివై పాటిల్ స్టేడియంలో జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్‌కు నారా లోకేష్ కుటుంబసమేతంగా హాజరయ్యారు. సతీమణి నారా బ్రాహ్మణి, దేవాన్ష్‌లతో పాటుగా ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చుని సందడి చేశారు. ఈ సందర్భంగా క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్‌ను నారా లోకేష్ ఫ్యామిలీ కలిసింది. సచిన్‌తో కలిసి ఫోటోలు దిగారు. అలాగే ఐసిసి ఛైర్మన్ జైషాను కలిశారు. లోకేష్ ఈ మ్యాచ్‌లో ఇండియన్ ఇటగాళ్లను ప్రోత్సహిస్తూ, కుటుంబ సభ్యులతో కలిసి కరతాళ ధ్వనులు,బిగ్గరగా నినాదాలు చేసారు.లోకేష్ కుమారుడు దేవాన్ష్ ఈ మ్యాచ్ స్టేడియంలో హాల్‌చల్ చేసారు.కేరింతలు కొడుతూ అక్కడి మిత్రులతో ఆనందం పంచుకున్నారు.

# యువత కోసం 'వసుధ'

>> విద్యార్థులకు విదేశీ భాషలు నేర్చుకునే వెసలుబాటు కలుగుతుందని.. ఫలితంగా ఆయా దేశాల్లో ఉద్యోగాలు సంపాదించుకునేందుకు అవకాశం ఉంటుందనేది ప్రభుత్వం ఉద్దేశం.

మరోవైపు రాష్ట్రంలోని గిరిజన, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు కూడా జర్మన్ భాష నేర్పిస్తున్నారు. సుమారు 150 మంది విద్యార్థులకు ఇందులో ట్రైనింగ్ ఇస్తున్నారు. జర్మన్ భాష నేర్చుకున్న అనంతరం మిగతా భాషలపై తర్ఫీదు ఇస్తారు. అలాగే నర్సింగ్ కాలేజీల్లోని విద్యార్థులకు కూడా జర్మన్ భాష నేర్పిస్తున్న సంగతి తెలిసిందే. 13 నర్సింగ్ కాలేజీలలోని సుమారు 2300 మంది విద్యార్థులకు జర్మన్ భాష నేర్పిస్తున్నారు. నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతోంది.

అయితే ప్రభుత్వం ఇంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని మన తెలుగు విద్యార్థులకు విదేశీ భాషలు నేర్పించడానికి కూడా ఓ కారణం ఉంది. జర్మనీ వంటి దేశాల్లో నర్సులకు మంచి డిమాండ్ ఉంది. అలాగే ఒక్కో ఉద్యోగానికి అక్కడ నెలకు కనీసం 2 లక్షల వరకూ జీతం చెల్లిస్తున్నారు. డిగ్రీ స్థాయి వరకూ జర్మన్ భాష నేర్చుకుంటే కచ్చితంగా అక్కడ ఉద్యోగాలు సంపాదించవచ్చనేదీ అధికారుల అంచనా. ఈ నేపథ్యంలో రాష్ట్ర యువతకు విదేశీ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం ఈ వసుధ ప్రాజెక్టును చేపడుతోంది.

# అధైర్యం వద్దు, అండగా ఉంటాం

>> అత్యంత విశిష్టమైనదని, తిరుమల తరహాలో ఇంత పెద్ద ఆలయం నిర్మించిన వ్యక్తి, భక్తుల భక్తి ప్రశంస నీమైందని అన్నారు. ప్రైవేట్ ఆలయం అయినా ప్రభుత్వం బాధ్యతగా స్పందించిందని, అప్పటికే మంత్రి అచ్చెన్నాయుడు ఎమ్మెల్యే శిరీషతో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఐటీ మంత్రి లోకేష్‌లు విచారం వ్యక్తం చేసి పరిహారం ప్రకటించారు. దేవాదాయ శాఖ తరపున ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. మెరుగైన వైద్యం కోసం క్షతగాత్రులపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఏకాదశి నాడు ఇలా జరగడం నిజంగా బాధాకరమన్నారు. 95 ఏళ్ల హరి ముకుంద పండా ఇంత పెద్ద ఆలయం నిర్మించడం గొప్ప సేవ అని, ఆయన ఆశయం ఎంతో పావనమైనదని, అందరూ ఆదర్శంగా తీసుకోవాలి కానీ ఇలాంటి ఘటన జరగకుండా ఉండాల్సింది. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని, కలెక్టర్ నివేదిక ఆధారంగా ఆలయం అభివృద్ధి చర్యలు ప్రారంభిస్తామని, దేవాదాయశాఖ పరిధిలో లేని ఆలయాల భద్రతపై కూడా ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.నాలుగు నెలల క్రితమే ప్రారంభమైన ఈఆలయం పునఃప్రారంభానికి ముందు ఆగమ పండితుల సూచనలు తీసుకుంటామన్నారు. ఒక అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేసి ప్రైవేట్ ఆలయాల అభివృద్ధికి శ్రీకారం చుడతామన్నారు. అన్ని ఆలయాలు ప్రభుత్వ, ప్రైవేట్ అన్న తేడా లేకుండా భద్రతా జాబితా సిద్ధం చేస్తామని, కలెక్టర్లు పూర్తి నివేదిక ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామని, భక్తుల భద్రత, ఏర్పాట్లు, ప్రవేశ మార్గాలు, అత్యవసర సేవలపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

**మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత:**

పలాస పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయ తొక్కిసలాట దుర్ఘటనలో మంచామండ్లకు చెందిన ఇద్దరు మహిళలు మృతి చెందిన విషయం విధితమే. మందస పట్టణంలోని బోయ వీధికి చెందిన బోర బృందావతి, బెల్లుపటియా గ్రామానికి చెందిన డి.రాజేశ్వరి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.15 లక్షల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే గౌతు శిరీష చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అలాగే పలాస సామజిక ఆసుపత్రిలో క్షతగాత్రులను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం.రమేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావులు పరామర్శించారు.

# దూసుకు పోయిన వాహనం

>> భక్తులవాహనం ఆగి ఉన్న ట్రైలర్‌లోనికి దూసుకునిపోవడంవల్లనే ఈఘోరం జరిగిందని స్థానిక పోలీసులు చెపుతున్నారు.మృతదేహాలను పంచనామా కోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

# నేరాలు కట్టడి

>> నేరస్తులను బయటపెట్టాలి. వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారు. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండే నాపై కూడా సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టులు పెడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పేటియం బ్యాచ్‌లను పెట్టి పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేయిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారం పోయాక మరోలా ప్రవర్తిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు. వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం. ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తాం. మహిళలపై కించపరిచేలా పోస్టులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపై సీరియస్ గా వ్యవహరిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత పాలకుల అరాచకానికి ప్రజలతో పాటు నేనూ బాధితుడిన్నేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తప్పుడు కేసులతో వేధించడానికి అరెస్టు చేసి జైల్లో పెట్టారనీ... జైల్లో కూడా తన కదలికలు చూడ్డానికి డ్రోన్ ఎగరేశారనీ అన్నారు గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపై అత్యాచారయత్నం కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన కేసుల బాధితులే. నాపై 17 కేసులు పెట్టి వేధించారు. ఇది అరాచకానికి పరాకాష్ట. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేశ్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారు. అంగళ్లులో నాపై దాడి చేయించి మళ్ళీ నా పైనే కేసులు పెట్టారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు తొలగించి వేధించారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలపై కేసులు పెట్టి వేధించారు. రఘురామకృష్ణం రాజును అరెస్టు చేసినప్పుడు ఆయన్ను ఏం చేస్తారోననే ఆందోళన వెంటాడింది. గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే. అమరావతి రైతులు, మహిళలు రాజధాని కోసం పోరాడుతుంటే బాత్ రూమ్ లపై డ్రోన్లు ఎగరేశారు. అమరావతి రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం పాదయాత్రకూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారు. గత పాలకుల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారు.

అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారు. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారు. ఆఖరుకు సింగపూర్ లాంటి ప్రభుత్వంపైనా అభాండాలు వేసి ప్రాజెక్టు నుంచి వైదొలిగేలా చేశారు. 2019-24 వరకూ రాష్ట్రం తీవ్రస్థాయిలో అరాచకాలను భరించింది. గత పాలకులు టిడిపి కార్యాలయంపై కూడా దాడి చేశార్న అని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టు చేసి ఉండేవాళ్లం. గతంలో సిఎంగా ఉండగా అలిపిరి వద్ద నక్సల్స్ 23 క్లైమోర్ మైన్లు బ్లాస్ట్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నా ప్రాణాలు త్యాగం చేయడానికైనా సిద్ధపడ్డాను. రాయలసీమలోనూ కరడు గట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను రూపు మాపాం. టిడిపి తీసుకున్న విధానాల వల్లే రాయలసీమలో ఇప్పుడు ఫ్యాక్షన్ లేదు. ఉమ్మడి రాష్ట్రంలో మత విద్వేషాలనూ సమర్ధవంతంగా కట్టడి చేశాం. గత పాలకుల హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఎమ్మెల్యేల ఆవేశానికీ అర్థం ఉంది. అయితే వారు ప్రవర్తించిన విధంగానే మనం కూడా ప్రవర్తించకూడదు. తప్పు చేసిన ఎవరికైనా శిక్షతధ్యం. చట్ట ప్రకారం ప్రభుత్వం వ్యవహరిస్తుంది. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు. స్వర్ణాంధ్ర 2047 విజన్ కు అనుగుణంగా ఏపీ ముందుకు వెళ్లాలి. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలిఖిఖి అని సీఎం చంద్రబాబు అన్నారు.

# లండన్ చేరిన సిఎం దంపతులు

**విజయవాడ, నవంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు నాయుడు దంపతులు లండన్ చేరుకున్నారు. వ్యక్తిగత పర్యటన నిమిత్తం సిఎం చంద్రబాబు, భువనేశ్వరి లండన్ వెళ్లారు. ఈ మేరకు లండన్ తెలుగు కుటుంబాలు చంద్రబాబు దంపతులకు స్వాగతం పలికారు. వారిని సిఎం దంపతులు అప్యాయంగా పలకరించారు. ఈనెల 4వ తేదీన ప్రతిష్టాత్మక సంస్థ ఐఒడి నుంచి నారా భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డును ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో ఆమె అందుకోనున్నారు.ప్రజాసేవ, సామాజిక ప్రభావంలో నారా భువనేశ్వరి కృషికి గుర్తింపు రావడంతో ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్‌కు గోల్డెన్ పీకాక్ అవార్డు వరించింది. గోల్డెన్ పీకాక్ అవార్డును హెరిటెజ్ ఫుడ్స్ సంస్థ విసిఎండి హోదాలో భువనేశ్వరి అందుకోనున్నారు. భువనేశ్వరి అవార్డు స్వీకరణ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొననున్నారు. ఇక 'వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ చేరుకున్న నాకు, నా సతీమణి భువనేశ్వరికి అక్కడి తెలుగు కుటుంబాలు ఘన స్వాగతం పలకడం ఆనందం కలిగించిందని సిఎం చంద్రబాబు అన్నారు. ఈ నెల 4వ తేదీన ప్రతిష్టాత్మక సంస్థ ఐఒడి నుంచి భువనేశ్వరి రెండు అవార్డులు అందుకోనున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ హోదాలో ప్రజాసేవ, సామాజిక ప్రభావంలో డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు, ఎక్సలెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్స్ విభాగంలో హెరిటెజ్ ఫుడ్స్ సంస్థ విసిఎండి హోదాలో గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అందుకోబోతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంతో సంతోషంగా ఎదురుచూస్తున్నాను అని ఎక్స్ ఖాతాలో చంద్రబాబు పోస్ట్ చేశారు.

**పారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలు..**

ఇక సిఎం చంద్రబాబు లండన్‌లో వివిధకార్యక్రమాల్లో పాల్గొనున్నారు. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరుగనున్న సిఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి సోమవారం వివిధ పరిశ్రమలు, సంస్థలకు చెందిన ప్రతినిధులను కలవనున్నారు. అక్టోపస్ ఎనర్జీ గ్రూప్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్ గెరాల్డ్, హిందూజాకు చెందిన వివిధ సంస్థల ఛైర్మన్లు అశోక్ హిందూజా, ప్రకాష్ హిందూజా, షోమ్ హిందూజాలతో సిఎం భేటీ కానున్నారు. ఇక రోల్స్ రాయిస్ గ్రూప్ చీఫ్ ట్రాన్స ఫర్మేషన్ ఆఫీసర్ నిక్కీ గ్రాడీ స్మిత్, శ్రామ్ అండ్ మ్రామ్ సంస్థ ఛైర్మన్ శైలేష్ హీరానందాని, శ్యామ్ కో హోల్డింగ్స్ ఛైర్మన్ సంపత్ కుమార్, ఆ సంస్థ సీఈఓ, డైరెక్టర్లు వైద్యనాథన్, అశ్వినీ సంపత్ కుమార్ లతో పాటు కొనరాజు గిరిబాబు వంటి వారితో సీఎం వరుస సమావేశాల్లో పాల్గొనున్నారు. మరోవైపు వివిధసంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు ముగిసినతర్వాత వివిధ పారిశ్రామిక వేత్తలతో సిఐఐ నేతృత్వంలో జరగనున్న రౌండ్‌టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొనను న్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో బ్రిటిష్ హెల్త్ టెక్ ఇండస్ట్రీ, ఎఐ పాలసీ ల్యాబ్, అరూప్, ఏథెనియన్ టెక్, ఫిడో టెక్, పీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫెనీ ఇన్స్టిట్యూట్, వార్విక్ మాన్యుఫాక్చరింగ్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్నారు. అలాగే లండన్‌లోని ఇండియన్ హైకమిషనర్ దొరైస్వామితో సిఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రాష్ట్రంలోపెట్టుబడులు, ఏయేరంగాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయనే అంశాన్ని దొరైస్వామితో జరపనున్న భేటీలో సిఎం వివరించనున్నారు.

## వారం - వర్జ్యం

03-11-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి రా.2.03
ఉత్తరాభాద్ర మ.3.01, స్వాతి కార్తె
వర్జ్యం : రా.1.46-3.12
దు.మ.12.14-1.00, 2) మ.2.33-3.19
శుభసమయం : ఉ.8.10-8.50, సా.6.30-7.30
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగస్తులు, సహోద్యోగులతో మెలకువలతో మెలగడం చెప్పదగినది. పాతబాకీలు వసూలవుతాయి.

**వృషభం:** అన్ని విషయాలు నిబంధనలకు అనుగుణంగా జరగవని గుర్తించి వ్యవహరించండి.ఆర్థికప్రగతిని సాధిస్తారు.

**మిథునం:** వ్యవహారాలలో అవాంతరాలు ఎదురవుతాయి. బంధువుల కలయిక. సన్నిహితులకు మీవంతు సహాయాన్ని అందిస్తారు.

**కర్కాటకం:**ఆర్థిక పరమైన వాయిదాలు సక్రమంగా చెల్లించడానికి కష్టపడవలసి వస్తుంది. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**సింహం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగులకు బదిలీలు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**తుల :**ఒక ఆహ్వానం ఆశ్చర్యం కలిగిస్తుంది. సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యం తగదు.

**వృశ్చికం:**కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ధనలాభం. అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** మాటల చాతుర్యంతో ఎంతటి వారినైనా ఆకట్టుకుని పనులు పూర్తి చేస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి. ఇంటర్వ్యూలకు హాజరవుతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి.వస్త్రలాభం కల్గుతుంది.

**కుంభం:** సమస్యలు పరిష్కారాన్ని కాలానికి వదిలివేస్తారు. మానసిక ప్రశాంతత లోపిస్తుంది. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

**మీనం:**నమ్మకం ఆత్మీయతల కన్నా ధనమే గొప్ప దని నిరూపించే విధంగా సంఘటనలు జరుగుతాయి. భూవివాదాలు తీరి లబ్ధి పొందు తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు

>> రావు వాంగ్మూలం ఇచ్చారు. అంతకుముందు అరెస్టు తర్వాత వీడియో విడుదల చేసిన జనార్దనరావు జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం వ్యాపారంలోకి వచ్చినట్లు వెల్లడించారు. వైఎస్సార్సీ హయాంలోనే, జోగి మంత్రిగా ఉన్న సమయంలోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిఘా పెరగడంతో ఆపేశానని వీడియోలో తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో జోగి రమేష్ ఆదేశాలతో చిత్తూరు జిల్లా ములకలచెరువులో నకిలీ మద్యం దుకాణం నిర్వహణను ప్రారంభించానని, ఒక వేళ పోలీసులు పట్టుకుంటే కూటమి ప్రభుత్వంపై బురద చల్లవచ్చని జోగి రమేష్ తనకు చెప్పారని వెల్లడించారు. జోగి రమేష్ తనకు బెయిల్ కూడా ఇప్పిస్తానని చెప్పారని జనార్దనరావు వివరించారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ పట్టుబడటంతో ఆ వెంటనే ఆఫ్రికా వెళ్లిపోయానని చెప్పిన జనార్దనరావు జోగి రమేష్ పథకం ప్రకారం తన మనుషులతో ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారన్నారు. ఇదంతా కూటమి ప్రభుత్వం చేయిస్తుందనే ప్రచారం చేశారని, చంద్రబాబుకు చెడ్డపేరు తెచ్చేందుకే ఇలా చేశారని వివరించారు.

అదే సమయంలో ఆఫ్రికా వెళ్లే ముందు సెప్టెంబరు 23న ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ ఇంటికి వెళ్లినట్లు చెప్పడంతో దానికి సంబంధించి సీసీ కెమెరా దృశ్యాలను సిట్ సేకరించింది. ఈ నేపథ్యంలోనే జోగి రమేశ్ ఇంటికి పోలీసులు వెళ్లి అరెస్ట్ చేశారు. అయితే అరెస్టు చేసేందుకు అధికారులు రాగా జోగి రమేష్ రెండు గంటల పాటు డోర్ తీయలేదు. పోలీసుల్ని బయటే నిలువరించారు. ఆ తర్వాత డోర్ బద్దలు కొట్టిన పోలీసులు, జోగి రమేష్‌కు అరెస్టు వారెంట్ ఇచ్చి ఆయన్ని అరెస్టు చేశారు. ఇదే కేసులో జోగి రమేష్ సోదరుడు రాము ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది.

అరెస్టు తర్వాత విజయవాడలోని గురునానక్ కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయానికి జోగి రమేష్‌ను తరలించారు. అక్కడ అధికారులు జోగి రమేష్‌ను ప్రశ్నిస్తున్నారు. ఆయన నుంచి మరిన్ని వివరాలు రాబట్టిన తర్వాత న్యాయమూర్తి ముందు హాజరు పరిచే అవకాశం ఉంది.ఇక నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్, ఆయన సోదరుడు జోగి రాము నివాసాల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎన్టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని వారి ఇళ్లల్లో సిట్, ఎక్సైజ్, పోలీస్, క్లూస్ టీం బృందాలు సోదాలు చేపట్టాయి. పలు హార్డ్ డిస్క్‌లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# భళా! భారత్ మహిళ




>> ఫైనల్ ఆడుతున్న భారత జట్టు రికార్డు స్కోర్ చేసింది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికేస్తూ ఓపెనర్లు షఫాలీ వర్మ(87), స్మృతి మంధాన(45) శతక భాగస్వామ్యంతో బలమైన పునాది వేయగా మిడిలార్డర్‌లో దీప్తి శర్మ (58), రిచా ఘోష్(34)లు మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. డెత్ ఓవర్లలో స్లో బాల్స్‌తో సఫారీలు కట్టడి చేయాలనుకున్నా వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలో రెండో అత్యధిక స్కోర్ నమోదు చేసింది టీమిండియా. ఈ జాబితాలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో ఉంది. వర్షం అంతరాయంతో టాస్ గంటకుపైగా ఆలస్యమైన మ్యాచ్‌లో భారత జట్టుకు శుభారంభంలభించింది. దక్షిణాఫ్రికా బౌలర్లను ఉతికేస్తూ బౌండరీలతో రెచ్చిపోయారు షఫాలీ వర్మ(87), స్మృతి మంధాన(45). సఫారీ ప్రధాన పేసర్ మరిజానే కాప్ తొలి ఓవర్లో ఒక్క పరుగు రాకున్నా రెండో ఓవర్లోనే ఖాకాకు షఫాలీ బౌండరీతో స్వాగతం పలికింది. ఇక నాలుగో ఓవర్లో కాప్‌ను బెంబేలెత్తిస్తూ వరుసగా రెండు ఫోర్లు కొట్టింది లేడీ సెహ్వాగ్. ఖాక వేసిన ఆరో ఓవర్లో మంధాన రెండు వరుస బౌండరీలతో స్కోర్ 40 దాటించింది. 21 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మిథాలీ రాజ్ రికార్డును బ్రేక్ చేసింది మంధాన. 2017 వరల్డ్ కప్‌లో 409 పరుగులతో మాజీ కెప్టెన్ నెలకొల్పిన రికార్డును దాటేసింది. పవర్ ప్లేలో 64 రన్స్‌తో గట్టి పునాది వేసిన ఈ జోడీ సెంచరీ భాగస్వామ్యంతో సఫారీలను విసిగించింది. ప్రధాన పేసర్లు విఫలమైన వేళ బంతి అందుకున్న ట్రయాన్ మంధానను ఔట్ చేసి తొలి బ్రేకిచ్చింది. ఆ తర్వాత ఖాక వరుస ఓవర్లలో షఫాలీ, జెమీమా రోడ్రిగ్స్(24)ను ఔట్ చేసి ఒత్తిడి పెంచింది. 57 పరుగుల వద్ద షఫాలీకి సునే లుస్ క్యాచ్ వదిలేయడంతో లైఫ్ లభించింది. కానీ, 5 పరుగుల తేడాతో రెండు కీలక వికెట్లు పడిన వేళ దీప్తి శర్మ(58) తో కలిసి హర్మన్‌ప్రీత్ కౌర్(20) కీలక ఇన్నింగ్స్ ఆడాలనుకుంది. కానీఎలంబా ఓవర్లో తను అనూహ్యంగా క్లీన్‌బౌల్డ్ అయింది. కాసేపటికే డీక్లెర్క్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది అమన్‌జోత్. అనంతరం క్రీజులోకి వచ్చిన రిచా ఘోష్ (34) సిక్సర్‌తో స్కోర్ 250 మార్క్ దాటింది. డెత్ ఓవర్లలో సఫారీలు మెరుగ్గా బౌలింగ్ చేసినా రిచా, దీప్తిలు బౌండరీలతో స్కోర్ వేగం పెంచారు. అయితే ఖాకా ఓవర్లో సిక్సర్‌కు యత్నించిన రిచా బౌండరీ వద్ద డెర్క్‌సెన్ చేతికి చిక్కింది. ఆఖరి ఓవర్లో ఆరు పరుగులే రావడంతో భారత జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 298 పరుగులుచేసింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన దక్షిణాఫ్రికా జట్టు 45.3 ఓవర్లలోనే 246 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో 53 పరుగులతేడాతో భారత మహిళా జట్టు ప్రపంచకప్‌కైవసంచేసుకుంది.

3-11Pg3exHMNWJQE.qxd:3-11Pg3exHMNWJQE.qxd 1/1/02 6:29 AM Page 1



# అక్టోబరులోనూ హుండీ ఆదాయం వంద కోట్లు

## కానుకల రాబడి రూ.119.36కోట్లు

**తిరుమల, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యకు రెట్టింపుగా, స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డు సృష్టిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్ నుండి ప్రతినెలా భక్తుల కానుకల ఆదాయం వంద కోట్లకు పైగానే చేకూరుతోంది. అక్టోబరు నెలలో ఇష్టదైవాన్ని దర్శించుకుని హుండీకి సమర్పించిన కానుకలు 119.36కోట్లు రూపాయలుగా నమోదైంది. వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి వార్షిక బడ్జెట్ అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ నెల నుండి



అక్టోబరు వరకు వెంకన్నకు చేకూరిన ఆదాయం వరుసగా పరిశీలిస్తే భక్తుల సంఖ్యకు అనుగుణంగా హుండీకి కానుకలు చేకూరాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లో 120 కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, మే నెలలో కానుకల రూపంలో హుండీకి రూ.106.20కోట్లు, జూన్‌లో రూ.116.86 కోట్లు హుండీ ఆదాయం లభించింది. జులైలో రూ.129.45 కోట్లు, ఆగస్ట్‌లో రూ.128.68 కోట్లు ఆదాయం లభించగా, వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన గత సెప్టెంబరు మాసంలో రూ.111 కోట్లు హుండీ ఆదాయం వచ్చింది. ఇక తాజాగా అక్టోబరు నెలకు సంబంధించి 22.78లక్షల మంది వరకు భక్తులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకోగా హుండీ ఆదాయం రూ.119.36 కోట్లు రావడం విశేషం. ఇలా వరుసగా ఏడు నెలలుగా వంద కోట్లు రూపాయలు పైగానే దాటి రికార్డు స్థాయిలో నమోదైంది. అక్టోబరు నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే అక్టోబరు 19వ తేదీ హుండీ ఆదాయం రూ.4.97కోట్లు, 24వ తేదీ హుండీ ద్వారా రూ.4.89 కోట్లు, 7వ తేదీ రూ.4.74 కోట్లు, 16న రూ.4.66 కోట్లు, 31న రూ.4.47 కోట్లు, 14న రూ.4.35 కోట్లు, అక్టోబరు 21న రూ.4.34 కోట్లు, 6న రూ.4.16 కోట్లు, 9న రూ.4.15 కోట్లు, 12న రూ.4.06 కోట్లు, 29వ తేదీ రూ.4 కోట్లు ఆదాయం లభించింది. ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50 కోట్ల రూపాయల పైగానే ఆదాయం చేకూరింది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 22లక్షల మంది వరకు ఉంటుండగా, ఆ భక్తులు సమర్పించుకుంటున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది. ఇటీవల ఉండగా సెప్టెంబరు 24వ తేదీ నుండి అక్టోబరు 2వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాల్లోనూ ఆదాయం గణనీయంగా లభించింది. ఆ తొమ్మిదిరోజులు 7.30లక్షల మంది భక్తులు మూలవిరాట్టును దర్శనం చేసుకోగా, కానుకల ద్వారా హుండీ ఆదాయం 30.51కోట్ల రూపాయలు చేకూరింది.

# తిరుమల సమాచారం



# పండుగ వాతావరణంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

**తిరుచానూరు,నవంబరు 2ప్రభాతవార్త:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు తరహాలో ఒక పండుగ వాతావరణం ఉట్టిపడేలా తిరుచానూరు పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించేలా అందరూ కలసి పనిచేయాలని టిటిడి జెఈఒ వీరబ్రహ్మాం ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ముఖ్యమైన రోజుల్లో భక్తుల సంఖ్యకు తగ్గట్లు సౌకర్యాలు ఉండాలన్నారు. వారంరోజుల ముందే ఈ ఏర్పాట్లన్నీ పూర్తికావాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో ఈనెల17వతేదీ నుండి 25వతేదీ వరకు తొమ్మిదిరోజులపాటు వార్షిక కార్తీకమాస బ్రహ్మోత్సవాలు వేడుకగా జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై జెఈఒ వీరబ్రహ్మాం అధికారులు,అర్చకులతో సమీక్ష నిర్వహించారు. టిటిడి సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఎఫ్ఎసిఎఒ బాలాజీ. ఐటి జిఎం ఫణికుమార్‌నాయుడు, డిప్యూటీ ఇఒలు, విజిలెన్స్ విభాగం, అర్చకులు పాల్గొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు 16వతేదీ సాయంత్రం అంకురార్పణ నిర్వహిస్తారు. నవంబర్ 11న ఆలయంలో కోయిల్ ఆళ్వార్‌తిరుమంజనం చేపడతారు. బ్రహ్మోత్సవాల్లో ఉదయం 8గంటల నుండి 10గంటల వరకు ,రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు అమ్మవారి వాహనసేవలు ఊరేగింపు జరుగుతుంది. కాగా బ్రహ్మోత్సవాల్లో ఎంతో విశిష్టతవున్న గజవాహనం శుక్రవారం జరగనుండటం, చివరగా పంచమీ తీర్థం మంగళవారం అత్యంత ప్రధానమైన రోజులు. భద్రతపరంగా, భక్తులకు సౌకర్యాలపై రాజీలేని ధోరణితో పనిచేయాలని నిర్ణయించారు.

**17నుండి బ్రహ్మోత్సవాలు**

| తేదీ | ఉదయం | రాత్రి |
|---|---|---|
| 17 | ధ్వజారోహణం | చిన్నశేషవాహనం |
| 18 | పెద్దశేషవాహనం | హంసవాహనం |
| 19 | సింహవాహనం | ముత్యపుపందిరివాహనం |
| 20 | కల్పవృక్షవాహనం | హనుమంతవాహనం |
| 21 | పల్లకీఉత్సవం | గజవాహనం |
| 22 | సర్వభూపాలవాహనం,స్వర్ణరథం (సాయంత్రం) | గరుడవాహనం |
| 23 | సూర్యప్రభవాహనం | చంద్రప్రభ వాహనం |
| 24 | రథోత్సవం | అశ్వవాహనం |
| 25 | పంచమీతీర్థం, | ధ్వజావరోహణం |

# 7న సిపిఎం ఆధ్వర్యంలో రెడ్ వాలంటీర్స్ కవాతు

**విజయవాడ.నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో జరిగే రెడ్ వాలంటీర్స్ కవాతుని నవంబర్ 7న సీపీఎం నిర్వహిస్తుంది.ఈ మార్చ్‌ను జయప్రదం చేయాలని కోరుతూ ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో ఆదివారం సీపీఎం కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేసారు ఈ సందర్భంగా సిపిఎం యన్టీఆర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ .. విజయవాడలో రెడ్ వాలంటీర్స్ కవాతు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ ర్యాలీ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి రాఘవయ్య పార్క్ వద్ద ఉన్న మాకినేని బసవ పున్నయ్య భవనం వరకు జరుగుతుందని అన్నారు. ఈ ర్యాలీలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అనంతరం ఎంబివికెలో సోషలిజం ఔన్నత్యాన్ని, దాని అవశ్యకత, విశిష్టత మరియు ప్రస్తుత పరిస్థితుల్లో సామ్రాజ్యవాద ప్రమాదం అనే అంశం పైన సిపిఎం పార్టీ పోలిటి బ్యూరో సభ్యులు కామ్రేడ్.బి.వీ రాఘవులు మరియు సిపిఎం రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కామ్రేడ్ సిహెచ్ బాబురావు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్. డి.కాశీనాథ్, ఇతర సిపిఎం నాయకులు పాల్గొననున్నారన్నారు. వీరులపాడు మండలంలో వీరులపాడు,దొడ్డదేవరపాడు, అల్లూరు, చౌటుపల్లి,చట్టన్నవరం, జుజ్జూరు తదితర గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి, మండల కమిటీ సభ్యులు పల్లి కంటి బాబు,షేక్ లాలా అహ్మద్, ఎస్ఎఫ్ఐ నాయకులు జాన్‌బాషా, సిపిఎం సీనియర్ నాయకులు కోడూరు పిచ్చేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కైశికద్వాదశిన ఉగ్రశ్రీనివాసమూర్తి అభయం

**తిరుమల,నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో కైశిక ద్వాదశి పర్వదినాన ఆదివారం వేకువజామున శ్రీదేవి భూదేవిసమేతుడై ఉగ్రశ్రీనివాసమూర్తి భక్తులకు అభయమిచ్చారు. వేకువజామున 4.30గంటల నుండి 5.45గంటల లోపు శ్రీఉగ్రశ్రీనివాసమూర్తి ఉభయదేవేరులతో కలసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగింపుగా భక్తులను కటాక్షించారు. ఏడాదిలో ఒక్కసారి,కైశికద్వాదశిరోజు మాత్రమే సూర్యోదయానికి ముందే ఉగ్రశ్రీనివాసమూర్తి ఆలయం వెలుపలకు వచ్చి దర్శనమివ్వడం విశేషం, మిగిలిన అన్ని రోజుల్లో శ్రీదేవిభూదేవిసమేతుడై మలయప్పస్వామి ఊరేగుతారు. ఆదివారం ఉదయం ఊరేగింపు అనంతరం స్వామి అమ్మవార్లకుఆలయంలోపల బంగారువాకిలిలో అర్చకులు పురాణపఠనంతో కైశికద్వాదశి ఆస్థానం శాస్త్రోక్తంగా ముగిసింది. భక్తులందరికీ స్వామి



వారి కృపాకటాక్షాలు కలగాలని అధికారులు, అర్చకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, ఆలయ డిప్యూటీ ఇఒ ఎ.లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, పారుపత్తేదార్ నాయక్, విఎస్‌ఒ సురేంద్ర, అర్చకులు పాల్గొన్నారు.

# ఆర్సెలాల్ మిత్తల్-నిప్పాన్ స్టీల్స్‌కు పర్యావరణ అనుమతి

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** అనకాపల్లి సమీపంలో ఆర్సెలాల్ మిత్తల్ నిప్పాన్ స్టీల్స్(ఏఎం/ఎన్ఎస్) సంస్థ ఏర్పాటు చేయబోతున్న ఉక్కు కర్మాగారానికి కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ ఎక్స్‌పర్ట్ అప్రైజర్ కమిటీ (ఈఏసీ) పర్యావరణ అనుమతికి శనివారం సిఫారసు చేసింది. దీంతో ఆ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి అన్న అనుమతులూ వచ్చినట్లేనని, 14 నెలల రికార్డు సమయంలోనే దీన్ని సాధ్యం చేశామని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది. రూ.1.5 లక్షల కోట్లతో ఏర్పాటు చేయనున్న ఈ ఉక్కు కర్యాగారం దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ కర్మాగారంగా రికార్డు సృష్టించనుంది. ఈ నెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించనున్న భాగస్వామ్య సదస్సులో ఆర్సెలాల్ మిత్తల్ కర్మాగారానికి భూమి పూజ చేయనున్నారు. మొదటి దశలో 82 లక్షల టన్నుల సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ ఉక్కు కర్యాగారం నిర్మాణం చేపడతారు. చివరి దశలో దీన్ని 2.40 కోట్ల టన్నుల వరకు విస్తరించనున్నారు. అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి ప్రస్తుతం వాతావరణ పరిస్థితులకు లోబడి అతి తక్కువ కాలుష్య కారకాలు వచ్చేలా పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు. కర్యాగారం పూర్తి స్థాయిలో ప్రారంభమైతే ఏపీ ఇండస్ట్రియల్ కారిడార్‌లో ప్రధాన పరిశ్రమగా నిలుస్తుంది. 2024 ఆగస్టులోనే మంత్రి లోకేష్ ఆర్సెలాల్ మిత్తల్ సంస్థతో చర్చించారు. ఆ సమయంలో భూమి,విధానపరమైన మద్దతును సంస్థ కోరింది. ప్రభుత్వం 3 నెలల్లోనే భూమి కేటాయించి,ఏక గవాక్ష విధానంలో పూర్తి సహాయ సహకారాలను అందించింది. ఇంత భారీ స్థాయిలో ఏర్పాటు చేస్తున్న ఉక్కు కర్మాగారానికి 14 నెలల్లో అన్ని అనుమతులూ వచ్చేలా చేసి,శంఖుస్థాపనకు సిద్ధం చేయడం,రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పారదర్శక పారిశ్రామిక అనుకూల విధానాలకు నిదర్శనమని అధికార వర్గాలు తెలిపాయి.

ఏపి ప్రభుత్వం వేగం, పారదర్శకత, సమర్థత పరిపాలనకు ఇది నిదర్శనమని మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 'సిఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పారిశ్రామిక సహాయక వ్యవస్థను అభివృద్ధి చేశాం' అని పేర్కొన్నారు.

# నర్సాపూర్-మైసూర్ రైలు నేటి నుంచి కాకినాడ టౌన్ వరకే

**గుంతకల్లు రైల్వే, నవంబరు 2, ప్రభాత వార్త:** రాయలసీమ జిల్లాల మీదుగా నర్సాపూర్ మైసూరునరసాపూర్ మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి (ఈనెల 03 నుంచి 29 వరకు) నుంచి కాకినాడ టౌన్ వరకే పరిమితం చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాకినాడ టౌన్ నుంచి మైసూరు వెళ్ళే నంబర్ 07033 ఎక్స్ ప్రెస్ ఈనెల 3 నుంచి 28 వరకు ప్రతిరోజూ ఉదయం 09:00 గంటలకు కాకినాడ టౌన్ నుంచి బయలుదేరి మరుసటి రోజు సాయంత్రం 04:00 గంటలకు మైసూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మైసూరు నుండి కాకినాడ టౌన్ వెళ్ళే నంబర్ 07034 ఎక్స్ ప్రెస్ ఈనెల 24 నుంచి 29 వరకు ప్రతిరోజూ సాయంత్రం 05:20 గంటలకు మైసూరు నుండి బయలుదేరి మరుసటిరోజు రాత్రి 11:00 గంటలకు కాకినాడ టౌన్ చేరుకుంటుంది. ఈరైళ్లు మార్గమధ్యంలో ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికూడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట్, లింగంపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం,యాద్గిర్, క్రిష్ణా,రాయచూరు, మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు కంటోన్మెంట్, బెంగళూరు సిటీ, మాండ్యా స్టేషన్‌లలో నిలుస్తాయి.

# నెయ్యిటెండర్లకు సహకరించిన 'రింగ్ మాస్టర్'లపై ఫోకస్

## టిటిడి అధికారులకు నోటీసులు జారీదిశగా సిబిఐ సిట్

**తిరుమల,నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిసరఫరా టెండర్లు పిలిచినప్పటి నుండి టెండర్లలో పాల్గొని చివరకు కల్తీనెయ్యి సరఫరా వరకు పూర్తిగా సహకరించిన రింగ్‌మాస్టర్‌లపై సిట్ అధికారులు ఇప్పుడు ఫోకస్‌పెట్టారు. కల్తీనెయ్యి సరఫరా కేసు విచారణలో ప్రస్తుతం కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కల్తీనెయ్యి పాపంలో సూత్రధారులు ఎవరున్నారనే అంశంపై ప్రత్యేకంగా సిట్ దృష్టిపెట్టింది. సిట్ అధికారులు ఇప్పటికే పాత్రధారులైన వారితోబాటు టెండర్లలో కీలకంగా వ్యవహరించిన టిటిడి మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆంతరంగికుడు, వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను రిమాండ్‌కు పంపింది. అతని నుండి రాబట్టిన కొంత సమాచారం మేరకు టిటిడిలో మార్కెటింగ్, కొనుగోళ్ళ విభాగం అధికారులను విచారణకు రమ్మని పిలిచేందుకు నోటీసులు ఇచ్చేదిశగా సిద్ధమయ్యారు. తిరుపతి అలిపిరిలోని పాత ఎస్వీబిసి కార్యాలయం ప్రాంగణం భవనంకు వచ్చి నెయ్యిసరఫరా విషయాలు వెల్లడించాలని ప్రశ్నలను తయారు చేసుకున్నారనేది కీలకం. 2020నుండి 2022 వరకు దెయిరీలకు నెయ్యిసరఫరాకు టెండర్లు ఇప్పించింది ఎవరు, ఎక్కడ నుండి నెయ్యి



సరఫరా చేసేలా ట్యాంకర్లు పంపారు, అసలు సామర్థ్యం లేకపోయినా రెండు డెయిరీలను ఎందుకు ప్రోత్సహించారనేది సిట్ విచారణ చేపట్టనుంది. ఇప్పటికేఈ కేసులో కీలక మలుపుతిరుగుతున్నాయి.గతంలో టిటిడిలో కీలకంగా వ్యవహరించిన ఓ అధికారితోబాటు టిటిడి బోర్డు కొందరు మాజీలకు నోటీసులిచ్చి పిలిచి ఆ తరువాత అరెస్టుచేసే అనూహ్య పరిణామాలు ఉంటాయనేది తెలుస్తోంది. తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యిసరఫరాచేశారని గతంలోనే తీవ్రసంచలనం రేకెత్తించింది. ఈ కేసులో మలివిడత సిబిఐ సిట్ అధికారుల విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తు న్నాయి. టిటిడి మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళు విభాగంలో ,పోటు,విజిలెన్స్‌కు సంబంధించి 12మంది అధికారులు ప్రమేయం ఉందనేది ఇప్పటికే సిట్ గుర్తించింది. వారం రోజుల్లో కల్తీనెయ్యి కేసు క్లైమాక్స్‌కు రావచ్చని తెలుస్తోంది.

# అవినీతిపై పోరాటానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి: అతుల్ సింగ్




విజిలెన్స్‌పై నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రసంగిస్తున్న ఎసిబి డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్, సైకిల్ ర్యాలీ

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** మన సమాజ అభివృద్ధికి అవినీతి అవరోధంగా ఉందని దాన్ని పారదోలాల్సిన అవసరం ఉందని ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ అన్నారు.. విజిలెన్స్ అవేర్నెస్ వీక్ 2025 లో భాగంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం ఉదయం సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి రోజున అవినీతికి వ్యతిరేకంగా విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్‌ను చేపట్టడం జరుగుతుందన్నారు. నవంబర్ రెండో తారీకు వరకు దీనిపై ప్రజల్లో దేశవ్యాప్తంగా అవగాహన కల్పిస్తారన్నారు. అవినీతికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీని చేపట్టామన్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతిలలో కూడా సైకిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజ అభివృద్ధికి అడ్డుగోడగా ఉన్న అవినీతిని పారదోలాల్సి ఉందన్నారు. అవినీతి అనేది రెండువైపులా అంటే ఇచ్చే వారు పుచ్చుకునే వారిపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏదైనా అవినీతిపై మీరు ఫిర్యాదు చేయాలనుకుంటే 1064 కు కాల్ చేయవచ్చాన్నారు. దీనిపై వెంటనే అవినీతి నిరోధక శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు.. అవినీతిపై పోరాటంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి మనకి చాలా సపోర్టు ఉందని తెలిపారు. ఉదయమే సైకిల్ ర్యాలీలో పాల్గొన్న అందరికీధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుండి ప్రారంభమైన సైకిల్ ర్యాలీ బెంజ్ సర్కిల్ బందరు రోడ్డు మీదుగా పోలీస్ కంట్రోల్ రూమ్ నుండి ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం కు చేరుకుంది. సైకిల్ ర్యాలీలో ఎసిబి డైరెక్టర్ ఆర్. జయలక్ష్మి, హెడ్ క్వార్టర్స్ అడిషనల్ ఎస్పీ సుధాకర్, అడిషనల్ ఎస్పీలు మహేందర్, దిలీప్ కిరణ్ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అక్రమం : వైసీపీ నేతలు

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. రమేష్ అరెస్ట్‌ను వైసిపి నేతలు తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ పూర్తిగా అక్రమం.. ఇది కేవలం కక్ష సాధింపు చర్యగా వైసీపీ నేతలు చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ, మేరుగు నాగార్జున, పేర్ని వెంకట్రామయ్య (నాని), అంబటి రాంబాబు, కురసాల కన్నబాబు, గడి కోట శ్రీకాంత్‌రెడ్డి, మార్గాని భరత్, టీజేఆర్ సుధాకర్‌బాబు, జోగి రాజీవ్ తీవ్రంగా ఖండించారు.

# మహిళా క్రికెటర్ల భాగస్వామ్యం క్రీడా చరిత్రలో గర్వకారణం

## భారత్ మహిళా జట్టుగెలవాలని కొబ్బరికాయల మొక్కులు




**తిరుమల,నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** భారతమహిళ క్రికెట్ జట్టు ఫైనల్ పోటీల్లో అద్భుతంగా ఆడి విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ పూజలుచేసింది. దక్షిణాఫ్రికాతో తలపడుతున్న భారత మహిళ జట్టుకు అన్ని విధాలా ఆశీస్సులు అందాలని దేవదేవుడ్ని వేడుకున్నారు. ఈసందర్భంగా ఆదివారం ఉదయం ఆలయానికి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద తుడ ఛైర్మన్ .క్రికెట్ అభిమాని సి.దివాకర్‌రెడ్డి, రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తకార్యదర్శి విజయ్‌కుమార్, ఉమ్మడి చిత్తూరుజిల్లా కార్యదర్శి సతీష్‌యాదవ్ ,అభిమానులు పాల్గొన్నారు. భారత మహిళ క్రికెట్ జట్టు పట్టుదల, కృషి, క్రమశిక్షణ క్రీడాస్ఫూర్తికి నిదర్శనమన్నారు. మహిళలు ప్రతి రంగంలో అద్భుతంగా ప్రతిభ చాటుతున్నారని అన్నారు. భారతజట్టు విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

# తుఫాన్ బాధిత కౌలు రైతులను ఆదుకోవాలి

## సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు

**విజయవాడ.నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మొంథా తుఫాన్ బాగా దెబ్బతీసిందని సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులకు పూర్తి పంట నష్టపరిహారం చెల్లించడంతో వారి నుంచి ధాన్యం కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భూమిలేని కౌలుదారులు 91శాతం మందికి తుఫాన్ పరిహారం అందడం లేదన్నారు. 25 లక్షల మంది కౌలుదారులు ఉంటే కేవలం



4లక్షల కార్డులే ఇచ్చారని, భూ యాజమాని సంతకం లేకుండా బ్యాంకులు రుణం ఇవ్వడం లేదని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తుఫాన్ వల్ల 80శాతం నష్టపోయింది కౌలు దారులేని పేర్కొన్నారు. వీరికి రుణాలు ఇవ్వకుండా వ్యవసాయాన్ని ప్రభుత్వం ఎలా రక్షిస్తుందని ప్రశ్నించారు. గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలతో నిమిత్తం లేకుండా కౌలు దారుల దరఖాస్తులను సచివాలయాల్లో బహిరంగంగా విచారణ జరిపించి తుఫాను నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు దారులకు కాకుండా భూ యాజమానికి పరిహారం చెల్లించడం దారుణమని, ఘోరమని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానం వ్యవసాయాన్ని చేజేతులా నాశనం చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు. వరిపంట పండిస్తోంది ఎక్కువమంది కౌలుదారులేనని చెప్పారు. ఈ పంట దెబ్బతింటే ఆహార భద్రతకు ముప్పు వస్తుందని మార్కెట్‌లో బియ్యం ధరలు పెరగడంతో పాటు దిగుమతి చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. కౌలుదారులను ఆదుకునేందుకు కార్డులతో నిమిత్తం లేకుండా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మద్యం మత్తులో కన్నతండ్రిని కడతేర్చిన కసాయి

**బాడంగి, (విజయనగరం జిల్లా) నవంబరు 2 ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బాడంగి మండలం గొల్లాది గ్రామంలో కన్న తండ్రి నే కడ తేర్చిన కసాయి కొడుకు. పోలీసులు అందజేసిన వివరాలు ప్రకారం గొల్లాది గ్రామంలో మామిడి సత్యం 62 కన్న కొడుకు చేతిలో అతి కిరాతకంగా హతుడయ్యాడు. సత్యం కొంతకాలంగా పెరాలసిస్ వ్యాధితో మంచం పట్టాడు.ఈయనకు భార్య ఆదమ్మ ముగ్గురు కొడుకులు ఉన్నారు. ఇద్దరు కొడుకులు విశాఖలో కూలి పనులకు వెళ్లిపోయారు భార్య కూడా మనవరాలు ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి వెళ్ళింది రాము మద్యానికి బానిసై తరచుగా తల్లిదండ్రులతో గొడవలు దిగేవాడు అలా తాగి వస్తావేంటి అని తండ్రి తల ఊపడంతో కోపోద్రిక్తుడై అర్ధరాత్రి మంచం మీద ఉన్న తండ్రిని కత్తితో అతి కిరాతకంగా నరికి తలను ముండము వేరు చేశాడు. దీంతో తల దగ్గరలో ఉన్న సచివాలయం వెనక్కి గేమేలలో పెట్టి వచ్చాడు ఇది గమనించిన స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేయగా డి.ఎస్.పి భవ్య రెడ్డి సిఐ నారాయణరావు ఎస్సైలు ఘటనా స్థలం చేరుకొని నిందితుడిని అదుపులో తీసుకొని విచారించుచున్నారు. స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లి శవ పంచాంగం చేసి బంధువులకి అప్పజెప్పారు. దీనిపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి నిందితునికి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# శ్రీవారి ఆశీస్సులతో సకలశుభాలు

**తిరుమల,నవంబరు2ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసంలో కైశికద్వాదశిన శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం మనస్సు ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. తెలంగాణమంత్రి శ్రీహరి, తమిళనాడు మంత్రి రామచంద్రన్, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టీస్ ఏవి రవీంద్రబాబు కుటుంబ సభ్యులతో కలసి వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు.ఆశీస్సులందుకున్నారు. ఆలయఅధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# తరచు రీషెడ్యూల్ అవుతున్న సికింద్రాబాద్- విశాఖ రైలు

## విజయవాడ జంక్షన్‌లో హాల్టింగ్ ఎప్పుడో తెలియని పరిస్థితి

**విజయవాడ,నవంబరు 2,ప్రభాతవార్తప్రతినిధి:** సికింద్రాబాద్ -విశాఖపట్నం మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ మధ్య కాలంలో దక్షిణమధ్య రైల్వే రెగ్యులర్‌గా రీషెడ్యూల్ చేస్తోంది.ఈ రైలు షెడ్యూల్‌కు బయలు దేరు తున్న దాఖలాలు లేవు.రైలు ఆలస్యంగా నడుస్తుండటం గమనార్హం, విజయవాడ జంక్షన్‌కు ఈ రైలు వచ్చే అంశంలో తరచు టైమింగ్ మారుతుంది. ఈ వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలుకు మ్యాచింగ్ రైలు సమయాల్లో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా దీని సమయాలను తరచుగా మారుస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు ఇలా రీషెడ్యూల్ చేసిన సికింద్రాబాద్‌విశాఖ వందే భారత్ రైలును ఇవాళ కూడా రీషెడ్యూల్ చేస్తూ దక్షిణ మధ్య రైల్వే ప్రకటన చేసింది.ఇవాళ మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరి విశాఖకు వెళ్లాల్సిన వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలును రీషెడ్యూల్ చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన చేసింది.

ఈ రైలు మధ్యాహ్నం 3 గంటలకు బదులుగా రాత్రి 10 గంటలకు విశాఖక బయలుదేరుతుందని అధికారులు ప్రకటించారు. ఇవాళ ఒక్కరోజే ఈ మార్పు అమల్లో ఉంటుంది. ఈ రైలుకు మ్యాచింగ్ రైలు ఆలస్యంగా నడుస్తుండటం వల్ల ఈ మార్పు చేసినట్లు అధికారులు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రయాణాలు చేస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు సకాలంలో రాకపోకలు సాగించే విషయంలో మాత్రం వెనుకబడుతున్నాయన్న ఆరోపణలు వస్తున్నాయి.

ఇప్పటికే పలు వందే భారత్ రైళ్లు నిర్ణీత సమయంలో గమ్యాలకు చేరడంలేదనే ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా సికింద్రా బాద్-విశాఖ వందే భారత్ రైలును కూడా పదే పదే సమయాలు మారుస్తుండటం వల్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే తప్పనిసరి పరిస్థితుల్లోనే ఇలా మార్పులు చేయాల్సి వస్తోందని అధికారులు చెప్తున్నారు.

# ఇంటిదైవం ఆశీస్సులందుకున్నాం

**తిరుమలలో నారా రోహిత్ నూతనదంపతులు**

**తిరుమల,నవంబరు 2ప్రభాతవార్తప్రతినిధి:** వివాహమైన తరువాత తిరుమలకు చేరుకుని ఇంటిదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్నట్లు సినీ నటుడు నారారోహిత్ తెలిపారు. హైదరాబాద్‌లో రోహిత్ వివాహం శిరీషతో జరిగిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం నూతన దంపతులు తిరుమలకు చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలసి ఆయన ఆలయం వద్దకు రాగానే టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆనందనిలయంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



వార్త

మూర్ఖులు రేపటి కోసం చూస్తే, వివేకులు నేటి రాత్రినే వినియోగించుకుంటారు.

న-గోథే

# అ'భద్రత'లో ఆలయాలు!

దైవసన్నిధానంలో తొక్కిసలాటలు సర్వసామాన్యమేనని సరిపెట్టుకోలేని పరిస్థితులు తలెత్తాయి. ఇంతవరకు జరిగిన సంఘటనలు మానవ తప్పిదాలుగా నిర్ణయించినా శ్రీకాకుళం జిల్లా పలాసతో కలిసిఉన్న కాశీబుగ్గ తొక్కిసలాట సంఘటన తీరే వేరు. తొక్కిసలాటల పర్యవసానం ఒకటే అయినా ఇలా జరుగకుండా ఉండాల్సింది.అలా జరగకపోతే బాగుండేది అని చెప్పుకోదగిన సందర్భం. అది ఒక ప్రయివేటు నిర్వహణలో ఉన్న దేవాలయం. ప్రభుత్వ దేవాదాయశాఖకు ఏమాత్రం సంబంధం ఉండదన్నది నిజమే. అలాంటిచోట ఏం జరిగినా,శాంతిభద్రతల సమస్య ఏ విధంగా, ఏ రీతిన ఏర్పడినా ముందు జాగ్రత్తలు తీసుకోవడం వారిదే బాధ్యత. కానీ ఇక్కడ వారు తమకేమీ బాధ్యత లేనట్లుగా వ్యవహరించారనే విమర్శలు వచ్చాయి. ఎక్కడేమి జరిగినా తామే బాధ్యులమంటే ఎలా? అని ఆ శాఖ పెద్దలు వాదించినా వారి బాధ్యతనుంచి వారు పక్కకు జరుగలేరు. తెలుగునాట భక్తిరసం ఎలాసాగుతుందో తెలియనిది కాదు. అందులో ఇటీవల కాలంలో యువతలో సైతం ఆధ్యాత్మిక పెల్లుబికుతోంది. కాశీబుగ్గ దేవాలయానికి భక్తులు తండోపతండాలుగా వచ్చినపుడు ఒక్క పోలీసు కూడా క్యూలో వరుసల నియంత్రణకు లేడన్న అక్కడ ఒకే ఒక్క ఆరోపణ రాష్ట్ర దేవాదాయశాఖ, పోలీసు యంత్రాంగం వీటన్నింటినీ అజమాయిషీ చేసే ప్రభుత్వంపై పెద్ద బండ పడింది. ఎవరూ బాధ్యత వహించే పరిస్థితి లేదు. జరగరానిది జరిగిపోయింది. ఎవరూఊహించినది కాదు. కోరుకున్నది కాదు. కార్తీక మాసంలో ఎనిమిది మంది భక్తురాళ్లు, ఒక పసివాడు ఈ తొక్కిసలాటలో మృతి చెందారు. మరో 20 మంది గాయపడ్డారు. గోవింద నామస్మరణతో భక్తులు తన్మయత్వంతో ముందుకు కదులుతున్నవేళ ఇలా అమాంతం మృత్యువు మీద పడ్తుందని ఎవరూ ఊహించలేదు. కార్తీకమాసంలో మహాశివుడినేకాక, కార్తీక దామోదరుడిగా శ్రీ మహావిష్ణువును కూడా కొలుస్తారు. అందుకే వేంకటేశ్వరస్వామి ఆలయానికి ఉత్తరాంధ్ర ప్రజలు అధికంగా వచ్చారు. కార్తీక ఏకాదశి మహా పర్వదినంగా భావిస్తారు. ఈ ఆలయంలో కింది ఫ్లోర్ నుంచి మెట్లు ఎక్కిన తర్వాతనే గర్భగుడి, అందులో స్వామి విగ్రహం కనపడుతుంది. కాగా రాకపోకలకు అవే మెట్లు ఉపయోగిస్తారు. సాధారణ రోజుల్లో జనం తక్కువగా ఉంటారు. కనుక ప్రస్తుతమున్న ఏర్పాట్లు సరిపోవచ్చు. కానీ ఇంత పెద్ద రద్దీ ఉన్నప్పుడు ప్రత్యేక ఏర్పాట్లు ఉండాల్సిందే. భక్తులు స్వామి సన్నిధిలో దర్శనానికి పైకి వెళ్లేందుకు, కిందకు వచ్చేందుకు ఒకే దారి ఉండడం ఎటూ క్షేమం కాదు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. కేవలం బాగా ఆదాయం వచ్చే ఆలయాలను మాత్రమే స్వాధీనం చేసుకోవడానికి దేవాదయశాఖ ఉవ్విళ్లూరుతుంది. తప్ప ఆలయాల అభివృద్ధి, ఆగమ శాఖ నియమ నిబద్ధతలను కాపాడడం, భక్తులకు సౌకర్యాలు ఎలా ఉన్నాయన్న విషయంలో శ్రద్ధ చూపని ఈ శాఖ కాశీబుగ్గ సంఘటన జరిగిన వెంటనే, దానినొక ప్రయివేటు దేవాలయంగా చిత్రీకరించి చేతులు దులుపుకోవడం మంచి పద్ధతి కాదు. ఉదయం 11.45 గంటల సమయంలో భక్తుల రద్దీ పెరిగి వారి తాకిడికి కుడివైపు రెయిలింగ్ ఒరిగి పోగా ఒక్కసారిగా భక్తుల్లో అలజడి వలన తొక్కిసలాట జరిగింది. ఒకరిమీద ఒకరు పడి ఊపిరాడక ఈ ఆలయంలో సాధారణ సమయాల్లో కేవలం రెండు వేలమంది భక్తులు మాత్రమే నిలబడే వీలుంది. కానీ ఏకాదశి పుణ్యదినం పేరుతో ఎంతో మంది భక్తులు ఈ గుడిలో పిల్లాపాపలతో సంపూర్ణ భక్తిభావంతో విచ్చేసారు. ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించాక ఎపుడు దర్శనం అవుతుందా! అనే ఆతృత తప్ప మరో విషయం గోచరించదు. ఇది భక్తుని మనో సంకల్పం. కానీ గుడిలో జాగా లేదు.రద్దీ ఉందనుకున్నపుడు కొంతమంది గుడిబయటే ఉండిపోతే అనర్థం జరిగేది కాదు. నాలుగునెలల క్రితమే ప్రారంభమైన ఈ దేవాలయాన్ని హరి ముకుంద్ పాండే అనే 94 ఏళ్ల వృద్ధుడు నిర్వహిస్తున్నాడు. ఆయన ఒడిశా రాజకుటుంబానికి చెందిన వ్యక్తిగా చెప్తుంటారు. 'ఒకసారి దర్శిస్తే చాలు మీ పాపాలు పటాపంచలైపోతాయి' అనే ప్రవచనాలకు లొంగే భక్తులు పుణ్యం మూట కట్టుకోవాలని తొందరపడుంటారు. అదే వారి పాలిటి మృత్యుపాశాలవుతాయని వారు భావించి ఉండరు. ప్రాచీన ఆలయాలను వాటి దర్శనం మహిమాన్వితమని నమ్మే జనమున్న ఆంధ్రప్రదేశ్‌లో ఆధ్యాత్మిక చింతన ఏమేరకు పెరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. వైకుంఠ ఏకాదశినాడు తిరుమలలో ఆరుగురు, సింహాచలం చందనోత్సవం రోజున గోడకూలి ఏడుగురు, తాజా దుర్ఘటనలో 9మంది... ఇలా వరుస తొక్కిసలాటలు జరుగుతున్నా ఏలినవారు జాతీయ విపత్తు సంస్థ ఇలాంటి విషాద దుర్ఘటనల విషయంలో ఇచ్చిన సూచనలను ఎందుకు పాటించలేకపోతోందో అర్థంకాదు. ఆ దేవాలయం ప్రయివేటుది, అది ఉన్నట్లే తమకు తెలియదని దేవాదాయ పెద్దలు చెప్తున్నారంటే వారి నేతృత్వంలోని దేవాదాయశాఖ మొద్దునిద్ర పోతున్నట్లే అనుకోవాలి. అసలింతకన్నా ముందుగా భక్తులఆలోచన విధానం మారాలి. ఎలాగైనా దైవదర్శనం చేసేసుకోవాలనే ధోరణి మారాలి.ఇంత కాలం జరిగిన తొక్కిసలాటలలో 79 శాతం విషాదాలు మతపరమైన కార్యక్రమాల్లోనే జరిగాయని అధ్యయనాలలో తేలిన అంశాలు. అలాంటివి జరిగినపుడు ప్రభుత్వ ఇతర విభాగాలు సమన్వయంతో తమ కనుసన్నల్లో నిర్వహిస్తే పూర్తి జవాబుదారీగా ఎలాంటి విషాదాంత ఘటనలు జరుగకుండా గట్టెక్కవచ్చు. అపుడే భక్తులకు పుణ్యానికి పుణ్యం, ప్రాణాలకు భద్రత ఉండగలదు.

మంచి పనులు చేయాలి గాని వాటి గురించి పగటి కలలు కంటూ కాలం వెళ్లబుచ్చకూడదు.



చార్లెస్ కింగ్స్లే

మంచివాడు కావాలంటే మంచి మనసు ఉండాలి. అది తనలో ఉండాలే తప్ప మరొకరు ఇచ్చేదికాదు.



సెయింట్ అగస్టిన్

# రాజకీయ ఉచ్చులో బిసి రిజర్వేషన్ బిల్లు!

**వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలకు నలభై రెండు శాతం విద్యా, ఉద్యోగ, చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధానానికి ప్రభుత్వం నాంది పలకడం ఆహ్వానించ తగ్గ పరిణామమే అయినా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఈ అంశంపై ఎలక్షన్ల ముందే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అన్ని రాజకీయ పార్టీలు దృఢ సంకల్పంతో నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ పెంపు అమలుపై ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పరస్పర సహకారంతో అన్ని వర్గాల భాగస్వామ్యంతో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు చట్టసభల్లో ఆమోదం చేయించేందుకు ప్రక్రియనీ సాధ్యమైనంత త్వరగా చేపట్టాల్సి ఉంటుందనే వాదనలు బీసీ వర్గాల నుండి వినిపిస్తున్నాయి. కానీ ఈ అంశాన్ని రాజకీయ పార్టీలన్నీ తమకు అనుకూలంగా మలచుకోవాలనే ప్రయత్నం చేస్తే బిల్లు ఆమోదం ప్రక్రియలో కొంత ఆలస్యం జరగవచ్చునే భిన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఏమైనా రానున్న రోజుల్లో వెనుకబడిన తరగతులకు నలభైరెండు శాతం రిజర్వేషన్ కల్పించాలనే అంశం అన్నిరాజకీయ పార్టీలను ఏవిధంగా ప్రభావితం చేయగలదో వేచిచూడాల్సిందే.**

తెలంగాణ రాష్ట్రంలో వెనుక బడిన తరగతుల కులాలకు నలభై రెండు శాతం, రిజర్వేషన్ పై చేసిన ఆర్డినెన్స్ ప్రకియ, జీవో నెంబర్ తొమ్మిదితో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం న్యాయస్థానంలో చట్టపరమైన అవరోధాలతో ఎన్నికల నిర్వహణ ఆగిపోవడం, చివరకు బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు ఉభయ సభల ఆమోదం ద్వారానే సాధ్యం అనే చర్చ అన్ని వర్గాల్లో జోరుగా సాగుతుంది. బీసీలకు రిజర్వేషన్ పెంపు విషయమై క్షేత్రస్థాయిలో ఆచరణాత్మక అమలు విధానాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం అన్ని పార్టీలు ఏక అభిప్రాయంతో రాజకీయాలకు అతీతంగా అసెంబ్లీలో నలభై రెండు శాతం వెనుకబడిన తరగతుల వర్గాల (బీసీ) వారికి రిజర్వేషన్లు కల్పించాలనే తీర్మానానికి మద్దతు ఇవ్వడం జరిగింది. అయితే తెలంగాణలో జరిగిన కులగణన సర్వే ఆధారంగా రాష్ట్రంలో బీసీ కులాలకు చట్టసభలతో పాటు విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలనే న్యాయ సమ్మతమైన విధానాన్ని అధిక శాతం అన్ని పార్టీల్లోని వివిధ సామాజిక వర్గం వారితో పాటు అగ్ర కులాల వారు సైతం తప్పనిసరియై న్యాయ సమ్మతమైన బీసీ రిజర్వేషన్ బిల్లుకు వత్తాసు పలకడం జరిగింది. ఎస్సీ ఎస్టీ మైనార్టీలు కూడా బీసీల ఆకాంక్షను సమర్థించాల్సి వచ్చింది. ఈ క్రమంలో బీసీల నలభై రెండు శాతం రిజర్వేషన్ అమలు బిల్లు అసెంబ్లీలో తీర్మానం తర్వాత అనుకున్న స్థాయిలో పురోగతి లేకపోవడంతో, తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ మండల పరిషత్, ఎంపీటీసీ, జడ్పీటిసి, సర్పంచ్ ఎలక్షన్ల నిర్వహణలో బీసీల రిజర్వేషన్ పై ప్రభుత్వం తొమ్మిదో తేదీ నెంబర్ జీవోజారీ చేసినప్పటికీ కొందరు జీవోను సవాలు చేస్తూ సుప్రీంకోర్టు వరకు వెళ్లడం జరిగింది. సుప్రీంకోర్టులోనూ జీవోకు చెక్కెదురు కావడంతో బీసీ బిల్లు ఆమోద ప్రక్రియకు ఎంతకాలానికి మోక్షం లభిస్తుందో చూడాల్సిందే. అయితే ఈ అంశమై పార్టీలు పరస్పర విమర్శలు చేసుకోవడం వరకే పరిమితమైనట్టు అనిపిస్తుందని ,పార్లమెంట్ చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయాలకతీతంగా ఆమోదింప చేయడానికి అన్ని

దాడిశెట్టి శ్యామ్ కుమార్

రాజకీయ పార్టీలు చిత్తశుద్ధితో ప్రయత్నించాలనే అభిప్రాయాలు విభిన్న వర్గాలలో లేకపోలేదు. ప్రభుత్వం సదుద్దేశంతో చేసిన బీసీలకు నలభై రెండు శాతం రిజర్వేషన్ అమలు అంశంలో కొన్ని సందర్భాలలో పార్టీలు తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయా లేక విభిన్న రీతిలో వ్యవహరిస్తున్నాయా లేక కాలయాపన చేయడానికి ఈ వ్యవహారం నడుస్తుందా అనే సందేహాలు కలగక మానవు.అయితే దశాబ్దాల తరబడి తమ హక్కుల




కోసం పోరాడుతున్న బీసీల న్యాయ మైన రిజర్వేషన్ల డిమాండ్ను కనీసం ఆ డిమాండు మంచిదా, కాదా! వారు నిజంగానే అగ్రకులాల కంటే ఎక్కువ అసమానతలకు గురవుతున్నారా అనే చర్చకూడా కోర్టులు, అగ్రకులాలు, పార్లమెంటు చేయకపోవడం అంటే బీసీల పైన కేంద్రానికి ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. ఇంత జరుగుతున్నా బీసీ రిజర్వేషన్లు అడిగిన పార్టీలపైన, వ్యక్తుల పైన మాటలతో ఎదురు దాడి చేయడం, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేయడం, ఆ వ్యతిరేక భావాలను మొత్తం రిజర్వేషన్ల వ్యతిరేకులను రెచ్చగొట్టడం, కోర్టుల ద్వారా అడ్డుకోవడం దాన్ని మతానికి అన్వయించి రాజకీయ లబ్ధిపొందడం, కొన్ని పార్టీలకు మొదటి నుంచి వెన్నతో పెట్టిన విద్యనే. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కులవ్యవస్థ ప్రాధాన్యత అధికమై ఉన్నప్పటికీ బీసీ సామాజిక వర్గాల ప్రజల జీవన విధానాలలో చెప్పుకోదగ్గ స్థాయిలో మార్పులు గోచరించలేకపోవడం, విద్యా, ఉపాధి రంగాలలో వెనుకబాటు, చట్టసభల్లో రాజ్యాధికారం దక్కిన సందర్భాలు చాలా అరుదుగా ఉండటం, ఆర్థికస్థితిగతులు చాలావరకు మెరుగైన స్థితిలో లేకపోవడం లాంటివి ఒక ఎత్తు అయితే ,సమా జంలో అధిక శాతం ఉన్న బీసీ సామాజిక వర్గం వారు ఎక్కువగా ఆర్థికంగా అభివృద్ధి చెందిన వర్గాలవారికి ఓటు బ్యాంకుగానే మిగిలి పోతున్నారా అనే సంశయం బీసీ వర్గాల్లో లేకపోలేదు. వెనుకబడిన కులాల ఆవశ్యకత అభివృద్ధి విధానాలను ఏర్పరచుకోవడానికి చట్టసభల్లో బీసీ వర్గాల ప్రాధాన్యత తగినంతగా లేకపోవడం చట్టసభల్లో అభివృద్ధి చెందిన వర్గాలకు చెందిన కొందరు వెనుకబడిన తరగతుల వర్గాల (బీసీ)వారికి కులాల వ్యవస్థలపై నిర్ణయాలు తీసుకో వలసి రావడం, వారి అభిప్రాయాల్ని అమలు చేసే విధా నాలే చట్టసభల్లో కనిపిస్తుండడం సర్వసాధారణమైపోతుం దనే భిన్న స్వరాలు బీసీ వర్గాల నుండి వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలకు నలభై రెండు శాతం విద్యా, ఉద్యోగ, చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధానానికి ప్రభుత్వం నాంది పలకడం ఆహ్వానించ తగ్గ పరిణామమే అయినా, న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా ఈ అంశంపై ఎలక్షన్ల ముందే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి అన్ని రాజకీయ పార్టీలు దృఢ సంకల్పంతో నలభై రెండు శాతం బీసీ రిజర్వేషన్ పెంపుఅమలు పై ప్రత్యేక దృష్టి సారించి సమన్వయంతో పరస్పర సహకారంతో అన్ని వర్గాల భాగస్వామ్యంతో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటు చట్టసభల్లో ఆమోదం చేయించేందుకు ప్రక్రియనీ సాధ్యమైనంత త్వరగా చేపట్టాల్సి ఉంటుందనే వాదనలు బీసీ వర్గాల నుండి వినిపిస్తున్నాయి.కానీ ఈ అంశాన్ని రాజకీయ పార్టీలన్నీ తమకు అనుకూలంగా మలచుకోవాలనే ప్రయత్నం చేస్తే బిల్లు ఆమోదం ప్రక్రియలో కొంత ఆలస్యం జరగవచ్చునే భిన్న వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఏమైనా రానున్నరోజుల్లో వెనుకబడినతరగతులకు నలభైరెండుశాతం రిజర్వేషన్ కల్పించాలనే అంశం అన్నిరాజకీయ పార్టీలను ఏవిధంగా ప్రభావితం చేయగలదో వేచిచూడాల్సిందే. •

# నైతిక విలువల పతనంతో అభివృద్ధి వినాశనం



మేకిరి దామోదర్

మనిషి జీవితానికి ఉన్నత లక్ష్యం ఉండాలి. తినడం, బతకడం, పోటీ పడటం ఇవే జీవితం కాదు. మనిషి పెరుగుదల అంటే శారీరకంగా కాదు, మానసికంగా, నైతికంగా ఆరోగ్యంగా, శాస్త్రీయంగా, ఆధ్యాత్మికంగా ఎదగడం. ఇదే భారతీయ సంస్కృతికి హృదయం.మన సంస్కృతి మనిషిని యంత్రంగా కాకుండా సమగ్ర వ్యక్తిత్వం గల మనిషిగా తీర్చిదిద్దే మార్గం చూపింది. మహాత్మాగాంధీ చూపిన మార్గం నైతికతతో కూడిన ప్రగతిశీల సమాజాన్ని నిలబెట్టే నిజమైన శక్తి. నేటి కాలంలో ఆ నైతిక విలువలే బలహీనపడ్డాయి. ఇలాంటి సమాజంలో శాంతి లేకపోతే ప్రజాస్వామ్యానికి బలం ఉండదు. శాంతి,ప్రజాస్వామ్యం రెండూ ఒకే నాణ్యానికి రెండు పార్శ్వాలు, ఒకటి లేకుండా ఇంకొకటి ఉండదు. మనిషికి కేవలం తిండి, వస్త్రం, నివాసం మాత్రమే కాదు సాంస్కృతిక,ఆధ్యాత్మిక మానవీయ విలువలూ అత్యవసరం. ఈ విలువలతోనే భారతదేశం ప్రపంచానికి దిశానిర్దేశం చేసింది. ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచి వెళ్ళడానికి కారణం మన సైనిక బలం కాదు, మన నైతిక బలం. నైతికతే అస్త్రం" అని మహాత్మా గాంధీ నిరూపించారు. ఆయన జీవితం సత్యం, అహింస, నిబద్ధత అనే మూడు మూలస్తంభాలపై నిర్మితమైంది. ఆనందం అనేది రెడీమేడ్ వస్తువు కాదు. అది మన ఆలోచన, మాట, ఆచరణ – ఈ మూడింటి సమన్వయం ఫలితంగా జరిగే అనుభూతి. అది మనలోని శాంతికి, సమాజంలోని సుస్థిరతకు పునాదిగా ఉంటుంది. కానీ నేటి ప్రజా జీవితంలో విలువలు బలహీనపడ్డాయి. కుల–మత తత్వాలు, హింస, అవినీతి, దురాశ సమాజాన్ని కుళ్లజేస్తున్నాయి. ఇలాంటి వాతావరణంలో మన దేశం సాంకేతికంగా ముందుకెళ్తున్నా, నైతికంగా వెనక్కి వెళ్తోంది. ఆధునిక సాంకేతికత ప్రగతికి తోడ్పడాలి,నేరాలకు కాదు. (ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం) దేశవ్యాప్తంగా ఫోరెన్సిక్ విభాగాల్లో సైంటిఫిక్ సిబ్బంది ఖాళీలు సగటున 50పైగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 40.5,తెలంగాణలో 91,హర్యానాలో 73, ఉత్తరప్రదేశ్‌లో 66, పశ్చిమబెంగాల్‌లో 69పోస్టులు ఖాళీగా ఉన్నాయి.




హింసలు, నేరాలు పెరుగుతున్న దేశంలో,ఈ స్థాయి నిర్లక్ష్యం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. నేరాల విచారణలో కీలకమైన ఫోరెన్సిక్ నిపుణుల కొరతవల్ల అనేక కేసులు నిలిచిపోతున్నాయి. ఇది ప్రజలలో న్యాయ నమ్మకాన్ని దెబ్బతీస్తుంది. ప్రభుత్వాలు వెంటనే ఈ ఖాళీలను భర్తీ చేయాలి. న్యాయం వేగంగా జరిగే వ్యవస్థను బలోపేతం చేయాలి. సమాజంలో మానవీయ విలువలు పెంపొందించకపోతే హింస పెరుగుతుంది. మనిషి ఎదగాలంటే ముందు ఆలోచనలో స్వచ్ఛత ఉండాలి. మనిషి పెరిగితే చాలదు, ఎదగాలి అంటే శరీరం కాదు, మనసు పెరగాలి, ఆలోచన విస్తరించాలి. ఎదగడం గర్వకారణం.ఎదిగినవారు విభిన్నంగా ఆలోచిస్తారు, నూతన మార్గాలను వెతుకుతారు. కాని నేటి సమాజంలో నాకెందుకు?" అనే నిర్లిప్తత మానవతను నశింపజేస్తోంది. ఇలాంటి ఆలోచనల వల్ల మనిషి ఎదగక ముందే వృద్ధుడవుతాడు. ఎవరో వస్తారు, ఏదో చేస్తారు" అని ఎదురుచూస్తూ జీవితాన్ని వృథా చేసేస్తాడు. కార్యసాధకుడు భయపడడు. భయానికి విరుగుడు – ఆత్మవిశ్వాసం. మంచి ఆలోచనలు, నిబద్ధతతో ముందుకు సాగడమే విజయానికి మార్గం. కవి శ్రీశ్రీ చెప్పినట్లుగా గాయం తెలియని శిల్పం లేదు,నిప్పు ఎరుగని ఖడ్గం లేదు. అదే జీవన సత్యం. జీవితంలో ఏదీ మన దగ్గరికి తానుగారాదు. శోధించి, సాధించాల్సిందే. మన ఆలోచనలే మన దిశను నిర్ణయిస్తాయి. క్రమబద్ధమైన, లోతైన ఆలోచనలు మన జ్ఞానాన్ని, మానసిక ధైర్యాన్ని పెంచుతాయి.మంచి ఆలోచనలు మంచి ఫలితాలు తెస్తాయి. చెడు ఆలోచనలు చెడు ఫలితాలు. మనిషి ఎలా ఆలోచిస్తాడో అలాగే అవుతాడు. ఆలోచన శుద్ధి మనసుకు శాంతి, జీవితానికి స్పష్టత, విజయానికి బాట. స్వార్థం, అత్యాశలను తగ్గిస్తే మనిషి నిజమైన ఆనందాన్ని అనుభవిస్తాడు అని పాశ్చాత్య జ్ఞానులు చెప్పిన మాట శాశ్వత సత్యం. డబ్బు మనిషి చేతిలో ఉండాలి, మనిషి డబ్బు చేతిలో కాదు.మనిషి ఎదుగుదల అంటే ఉద్యోగం, పదవి,డబ్బు కాదు.అది నైతికతతో కూడిన ఆలోచన, ఆచరణ, సేవా భావం, సామాజిక బాధ్యత. ఎదిగినవాడు తనతోపాటు సమాజాన్ని కూడా ఎదిగించాలి. ఆలోచనలో సత్ప్రవర్తన,జీవితంలో నిబద్ధత ఇవే నిజమైన వ్యక్తిత్వ సూచికలు. మనిషి పెరిగితే ముసలివాడు అవుతాడు, ఎదిగితే సమగ్ర వ్యక్తిత్వం గల మనిషి అవుతాడు. ఎదిగిన మనసు, నిబద్ధతతో కూడిన ఆలోచనలతోపాటూ నాయకత్వ స్థానాల్లో ఉన్న పాలకులు చాలా పాత్రలు పోషించాల్సి ఉంటుంది.రోజువారి బాధ్యతలతోపాటు ముఖ్యంగా చేయాల్సినవి రెండుఉన్నాయి.ఒకటి దేశ సమగ్ర అభివృద్ధికి,సమ్మిళిత ప్రగతికి వ్యూహరచన. రెండవది ఆరోగ్యవంతమైన, చైతన్యవంతమైన సమాజాన్ని ప్రోత్సహిస్తూ రెండోతరం నాయకులను తయారు చేయడం.ఇవే మన దేశానికి దిశానిర్దేశం. •

# ప్రజావాక్కు



## మాజీ క్రికెటర్‌కు మంత్రి పదవా?

రాజకీయ నాయకుడిగా అవతారమెత్తిన భారత మాజీ క్రికెట్ కెప్టెన్అజారుద్దీన్ గతంలో జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెసు తరపున పోటీచేసి బి.ఆర్.ఎస్. అభ్యర్థి చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పుడాయన ఎమ్.ఎల్.సి. కూడా కాదు. కాని ఆయనకు ఏకంగా రాష్ట్ర కాబినెట్‌లో మంత్రి పదవిని అర్జెంటుగా కట్టబెట్టారు. ఇందుకు కారణం జూబ్లీహిల్స్‌కు రేపు జరిగబోయే ఉపఎన్నికల్లో అధికంగా ఉన్న ముస్లిం, క్రికెట్ అభిమానుల ఓట్లను ఆకర్షించి అధికార పార్టీ ప్రతినిధిని ఏలాగైనా గెలిపించాలనే తాపత్రయంతో అజహరుద్దీన్‌కు మంత్రి పదవిని ఇచ్చారనే విషయం అర్థంకానిది కాదు. ఏ పార్టీ ఎత్తుగడలు వారివి. చూద్దాం ఓటర్లు ఏం నిర్ణయిస్తారో!

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## 12వ పీఆర్సీ కమిషన్ ప్రకటించాలి

కేంద్ర ప్రభుత్వం ఒకటి జనవరి 2026వ సంవత్సరం నుంచి అమలు కాబోయే కేంద్రప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల 8వ పే రివిజన్ కమిషన్‌కు చైర్మన్‌గా సుప్రీంకోర్టు మాజీ జడ్జిఅయిన రంజనా ప్రకాష్ దేశాయ్ గారిని నియమించడం జరిగింది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒకటి జూలై 2023నుండి అమలుకావలసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల 12వ పేరివిజన్ కమిషన్‌కు చైర్మన్‌ను ఇప్పటివరకు నియమించలేదు. అయితే 12 జూలై2023న గతప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్‌ను 12వ పేరివిజన్ కమిషన్కు చైర్మన్‌గా నియమించినారు.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటి కాలంలో చిన్న పిల్లల చేతుల్లో కూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటల కోసం అనిమొదలైన ఈఅలవాటు క్రమంగా హానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడం వల్ల కంటి చూపు తగ్గిపోవడం, నిద్ర సరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్, వీడియోలతో సమయం వృథా అవ్వడంతో చదువుపై దృష్టి తగ్గిపోతోంది. స్నేహితులతో ఆడుకోవడం, మాట్లాడడం తగ్గి పిల్లలు ఒంటరిగా మారుతున్నారు. కొన్ని సార్లు అనుచితమైన కంటెంట్ చూసే ప్రమాదం కూడా ఉంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## ఎన్నికల ప్రక్రియ అంతా మోసమేనా?

బీహార్ ఓటరు జాబితా సమగ్ర సవరణలో భారీగా ఓట్లను తొలగించి వాటి స్థానంలో తమకు అనుకూలంగా ఓటు వేసే వారి పేర్లు చేర్చారని బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే ఉద్దేశ్యంతో పద్ధతి పాడు లేకుండా సర్ కార్యక్రమాన్ని చేపట్టారని ఈ ఓటరు జాబితా సవరణ పచ్చి మోసమని విపక్ష పార్టీలు పెద్దఎత్తున ఆందోళనలు చేస్తున్నాయి. ఇదిలా ఉంటే కర్ణాటకలోని మహాదేవ్‌పురం లోక్‌సభ స్థానంలో కూడా ఏదో గోల్‌మాల్ చేసి బిజెపి తన అభ్యర్థిని గెలిపించుకుందని నిరూపించడానికి తన వద్ద బలమైన సాక్ష్యం ఉందని రాహుల్‌గాంధీ ఎంతగా చెబుతున్నా పట్టించుకోవడం లేదు.

- ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

## పట్టణీకరణతో వేగంగా ఎదుగుతున్న రాష్ట్రం

సేవల రంగంలో తెలంగాణ కర్ణాటకను అధిగమించడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచింది. హైదరాబాద్‌ను కేంద్రంగా చేసుకుని రాష్ట్రంవేగంగా పట్టణీకరణ దిశగా పయనించడంతో సేవల రంగం విస్తృతంగా అభివృద్ధి చెందుతోంది. నిపుణులఅభిప్రాయం ప్రకారం,ఐటీ,ఫైనాన్స్, విద్య, ఆరోగ్యం, రియల్ ఎస్టేట్ వంటి విభాగాల్లో తెలంగాణ సాధించిన పురోగతి దేశంలోనే ఆదర్శప్రాయమని చెప్పవచ్చు. ప్రభుత్వం చేపట్టిన మౌలిక సదుపాయాల విస్తరణ, పరిశ్రమల ప్రోత్సాహక విధానాలు, డిజిటల్ ఇన్నోవేషన్‌కు ఇచ్చిన ప్రాధాన్యం ఈ అభివృద్ధికి ప్రధాన బలాలుగా నిలిచాయి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## గ్రామీణ వ్యవస్థలోనే భారతదేశ ఆత్మ

ఎన్ని శాస్త్ర సాంకేతిక పద్ధతులు వచ్చినా భారత దేశం ఆత్మ గ్రామీణ ఆర్థిక వ్యవస్థలలోనే ఉంది. తెలంగాణను సీడ్ హబ్‌గా తయారు చేయొచ్చు. అందుకే ఇప్పుడు గ్రామాలలో వివిధ పంటల విత్తనాలను పండించి కంపెనీలకు అమ్ముతున్నారు. ఇది ఒక రకంగా తెలంగాణ రైతులలో వచ్చిన అవగాహన ఫలితం. అయితే ఒక్క తెలంగాణకు మాత్రమే ఎందుకు పరిమితం కావాలి.భూ పరివేష్టిత రాష్ట్రాలకు ఉండే సౌలభ్యం మూలంగా కూడా ఈ ప్రణాళిక అమలు అవసరం. ఎర్ర చెక్క భూములు కూరగాయల సాగుకి పండ్ల తోటల సాగుకు ఇథోధికంగా అవకాశం ఉంటుంది కాబట్టి దానిని ఉపయోగించుకొని ఆ దిశగా కేంద్రం ప్రణాళికలు వేయాలి.

-భారత అవినాష్,జనగామ

# సముద్ర గర్భానికి సాంకేతిక పురోగతి

డి. మోహన రావు

భారతదేశ వైజ్ఞానిక ఆకాంక్షలు అంతరిక్షానికే పరిమితం కాకుండా ఇప్పుడు మహాసముద్రాల అట్టడుగున ఉన్న అగాధాలను కూడా ఛేదిస్తున్నాయి. ఇటీవల ఇండో్ఫ్రెంచ్ సహకారంలో భాగంగా ఇద్దరు భారతీయ శాస్త్రవేత్తలు అట్లాంటిక్ మహాసముద్రంలో 5,000 మీటర్ల లోతుకు విజయవంతంగా ప్రయాణించారు. ఈ చారిత్రక విజయం దేశ వ్యూహాత్మక, శాస్త్రీయ, ఆర్థిక భవిష్యత్తుకు కొత్త ద్వారాలు తెరిచింది. గతంలో ఇస్రో చంద్రయాన్, గగన్‌యాన్ వంటి మిషన్లతో అంతర్జాతీయ వేదికపై తన సత్తాను నిరూపించుకోగా ఇప్పుడు మన దేశం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ వంటి సంస్థల ద్వారా సముద్ర పరిశోధనలో తన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. దశాబ్దాలుగా లోతైన సముద్ర అన్వేషణ అనేది అమెరికా,రష్యా, ఫ్రాన్స్, చైనా, జపాన్ వంటి కొన్ని అగ్రశ్రేణి దేశాల ఆధిపత్యంలో ఉంది. ఈ దేశాలు మాత్రమే సముద్రాల క్లిష్టమైన వాతావరణాన్ని తట్టుకోగల అధునాతన సాంకేతికతను కలిగి ఉన్నాయి. లోతైన సముద్రంలో ఉండే అధిక పీడనం, శీతల ఉష్ణోగ్రతలు, పూర్తి చీకటి వంటి సవాళ్లను ఎదుర్కోవడానికి అత్యాధునిక డిజైన్, బలమైన మెటీరియల్స్ అవసరం. ఈ నేపథ్యంలో, భారత శాస్త్రవేత్తలు సాధించిన విజయం ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ ఘనత మనదేశం ఈ అగ్రశ్రేణి దేశాల సరసన నిలవగలదని నిరూపించింది. ఇది కేవలం సాంకేతిక విజయం మాత్రమే కాకుండా, దేశ దీర్ఘకాలిక వ్యూహాత్మక దార్శనికతకు ఒక సంకేతం. భూమి ఉపరితలంలో ఉన్న దాదాపు 70శాతం సముద్రమే అయినా అందులో 5 శాతం కంటే తక్కువ భాగాన్ని మాత్రమేమనం పూర్తిగా అన్వేషించాం. ఈలోతైన సముద్రాలు అపారమైన ఖనిజ వనరులకు నిలయాలు. వీటిలో ముఖ్యమైనవి చూస్తే మొదటివి ఈ బంగాళాదుంప ఆకారపు ఖనిజాలు నికెల్, కోబాల్ట్, రాగి మాంగనీస్‌లను కలిగి ఉంటాయి. ఇవి ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీకి, పునరుత్పాదక ఇంధన సాంకేతికతకు అత్యంత అవసరం. రెండోది హైడ్రో థర్మల్ సల్ఫైడ్‌లు. ఇవి బంగారం, వెండి, రాగి, ఇతర లోహాలతో కూడిన ఖనిజాలు. ఇవి సముద్ర అడుగున ఉన్న అగ్నిపర్వతాల వద్ద ఏర్పడతాయి. చివరవి రేర్ ఎర్త్ మెటల్స్. ఇవి స్మార్ట్‌ఫోన్‌లు, కంప్యూటర్లు, రక్షణ రంగ పరికరాల తయారీలో కీలకమైనవి. భవిష్యత్తులో ఈ ఖనిజాల కోసం దేశాల మధ్య పోటీ తీవ్రం కానుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఈ వనరుల ప్రాముఖ్యత పెరుగుతున్నదృష్ట్యా,వాటిపై స్వయం ప్రతిపత్తిని సాధించడం మనదేశ జాతీయ భద్రతకు, ఆర్థికాభివృద్ధికి అత్యంత కీలకం. ఈ లక్ష్యాలను సాధించడానికి ఈ అన్వేషణలు ఒక పునాది వేస్తాయి. భారతదేశం ఇప్పటికే ఇంటర్నేషనల్ సీబెడ్ అథారిటీ ద్వారా మధ్య హిందూ మహాసముద్రంలో 75,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఒక మైనింగ్ సైట్‌ను కేటాయించుకుంది. ఈ సైట్‌ను



సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి, లోతైన సముద్ర అన్వేషణ, మైనింగ్ సాంకేతికతలను అభివృద్ధి చేయడం తప్పనిసరి. ఈ చారిత్రక ఘనత సాధించడంలో ఫ్రాన్స్‌తో ఉన్న భాగస్వామ్యం చాలా ముఖ్యమైనది. ఫ్రెంచ్ సబ్‌మెర్సిబుల్ సహకారంతో లోతుకు వెళ్లడం, భారతీయ శాస్త్రవేత్తలకు క్లిష్టమైన డీప్‌సీ ఆపరేషన్లలో విలువైన అనుభవాన్ని అందించింది. ఈ సహకారం మన శాస్త్రవేత్తలకు నైపుణ్యాన్ని అందించడమే కాకుండా మన స్వదేశీ ప్రాజెక్టు అయిన మత్స్య6000 సబ్‌మెర్సిబుల్ అభివృద్ధికి కూడా ఉపయోగపడింది. మత్స్య6000 అనేది ఆరు వేల మీటర్ల లోతుకు ప్రయాణించి ముగ్గురు వ్యక్తులను తీసుకెళ్లగల ఒక మానవసహిత సబ్‌మెర్సిబుల్. ఇది భారతదేశ 'సముద్రయాన్' ప్రాజెక్ట్‌లో ఒక కీలకమైన భాగం. దాని తయారీలో కీలకమైన భాగాలు, అంటే టైటానియం అలాయ్ హ్యూమన్ స్ఫియర్ (అత్యంత పీడనాన్ని తట్టుకునే గట్టి గోళం) అధునాతన నేవిగేషన్ వ్యవస్థలు ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉన్నాయి. భారత ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌ను వేగవంతం చేయడానికి, దానిని 2026 నాటికి పూర్తి చేయడానికి ప్రయత్నిస్తోంది. ఈ ప్రాజెక్ట్ విజయవంతమైతే, అమెరికా, రష్యా, చైనా, జపాన్, ఫ్రాన్స్‌వంటి దేశాల సరసన భారతదేశం నిలుస్తుంది. ఇది కేవలం ఒక సాంకేతిక విజయం మాత్రమే కాకుండా దేశ ఇంజనీరింగ్, పరిశోధనా సామర్థ్యాలకు ఒక గొప్ప నిదర్శనం. సముద్ర భద్రత, లోతైన సముద్ర పరిశోధన కేవలం ఆర్థిక ప్రయోజనాలకు మాత్రమే పరిమితం కాదు. ఇది మనదేశానికి వ్యూహాత్మక భద్రత పరంగా కూడా చాలా ముఖ్యం. భవిష్యత్తులో దేశాల మధ్య లోతైన సముద్రంలో గెరిల్లా యుద్ధాలు జరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సముద్ర గర్భంలో దేశాలు కమ్యూనికేషన్ కేబుళ్లను, పైప్‌లైన్‌లను ఇతర నిర్మాణాలను దెబ్బతీసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో,లోతైన సముద్ర పరిశోధనలో మనదేశ సామర్థ్యం పెంపొందించడం దేశ భద్రతకు అత్యంత అవసరం. ఈ చారిత్రక ఘనత కేవలం ఒక ఆరంభం మాత్రమే. ఇది భవిష్యత్తు కోసం ఒక వ్యూహాత్మక పెట్టుబడి. ఈ విజయాన్ని ఒక ఉత్ప్రేరకంగా ఉపయోగించుకుని, భారతదేశం కొన్ని చర్యలను తీసుకోవాలి. అవి మత్స్య6000 ప్రాజెక్ట్‌కు పూర్తి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా దీనిని ఒక జాతీయ ప్రాధాన్యత కలిగిన మిషన్‌గా పరిగణించి, నిధులు,సాంకేతిక మానవ వనరులను కేటాయించాలి. ఈ ప్రాజెక్టును వేగవంతం చేయడం ద్వారా ప్రపంచ దేశాలకు మనం ఈ రంగంలో ఎంత సీరియస్‌గా ఉన్నామో నిరూపించుకోవచ్చు. కేవలం ప్రభుత్వ సంస్థలపైనే ఆధారపడకుండా, లోతైన సముద్ర పరిశోధనలో ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలి. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలి. లోతైన సముద్ర మైనింగ్ కార్యకలాపాలు ప్రారంభించే ముందు పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా చూడాలి. పర్యావరణ పరిరక్షణలో ఒక ప్రపంచ ఆదర్శంగా నిలవాలి. ఈ చారిత్రక ఘనత భారతదేశం సంకల్పానికి, దూరదృష్టికి నిదర్శనం. చంద్రునిపై కాలు మోపిన తర్వాత, మనం ఇప్పుడు సముద్ర గర్భంలో ఉన్న నిధులను అన్వేషించడానికి సిద్ధం గా ఉన్నాం. ఈ విజయం భారతదేశాన్ని ఒక సాంకేతిక శక్తిగా మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ప్రపంచ అర్థ పర్యావరణ విధానాలను రూపొందించే ఒక నాయకత్వ స్థానంలో నిలబెడుతుంది. •

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

3-11Pg5.qxd:3-11Pg5.qxd 1/1/02 5:43 AM Page 1



# కోలుకోలేని కాంగ్రెస్, పాక్



## ఆర్జేడి జంగిల్‌రాజ్, కాంగ్రెస్ సిక్కుల ఊచకోత

### బీహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

### పాట్నాలో ప్రధాని మెగా రోడ్‌షో

**నవడ, నవంబరు 2:** భారత్‌ను దొంగదెబ్బ తీయడానికి యత్నించిన పాకిస్తాన్‌కు ఆపరేషన్ సిందూర్‌తో గట్టి గుణపాఠం చెప్పామని, ఆ రోజు భారత సైన్యం చూపిన షాక్ నుంచి అటు పాకిస్తాన్, ఇటు కాంగ్రెస్ ఇప్పటిదాకా కోలుకోలేక పోయాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ధ్వజమెత్తారు. పాకిస్థాన్‌లో ఆపరేషన్ సిందూర్ జరుగుతున్న వేళ, భారత్‌లో కాంగ్రెస్‌ను నడిపే కుటుంబీకులు నిద్రలేని రాత్రులను గడిపారని ఆయన ఆరోపించారు. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాదులను అంతం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారమే ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహించామన్నారు. ఆ సైనిక చర్యను చూసి యావత్ భారతావని గర్వించిందని పేర్కొన్నారు.

ఆదివారం నవడ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల సభలో ప్రధాని మోడీ మాట్లాడుతూ, జంగిల్ రాజ్ అన గానే బీహార్‌లో సాగిన ఆర్‌జెడి పాలన గుర్తుకొ స్తుందన్నారు. అలాగే సిక్కుల నరమేధం అనగానే కాంగ్రెస్ పార్టీ గుర్తుకొస్తుందన్నారు. ఆర్‌జెడి, కాంగ్రెస్‌పార్టీలు కుటుంబపార్టీలని, వాళ్ల స్వలా భంకోసమే పనిచేస్తుంటాయని మోడీ దుయ్య బట్టారు. కాంగ్రెస్ తలకు నాటు తుపాకీని గురి పెట్టి మహాకూటమి సిఎం అభ్యర్థిత్వాన్ని ఆర్‌జెడి దక్కించుకుందని తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష కూటమి సిఎం అభ్యర్థిగా తేజస్వి యాదవ్‌ను గుర్తించేందుకు కాంగ్రెస్‌కు అస్సలు ఇష్టంలేదని, ఈ ఎన్నికల తర్వాత కాంగ్రెస్, ఆర్‌జెడి పార్టీలు పరస్పరం కీచులాడుకుంటాయన్నారు. ఇండియా కూటమి పార్టీలు బీహార్‌కు మేలు చేయలేవు. ఎన్‌డిఏ కూటమి మళ్లీ రికార్డు విజయాన్ని నమోదు చేసుకుని అధికారంలోకి వస్తున్నారు. వికసిత బీహార్ కోసం పనిచేస్తామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. బీహార్‌లో దాక్కున్న చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ రాష్ట్రంలో యాత్ర నిర్వహించారని విమర్శలు గుప్పించారు. చొరబాటుదారులను బీహార్ నుంచి తరిమికొట్టాల్సిందే. లేదంటే బీహారీల వనరులను వాళ్లు కబళిస్తారని అన్నారు. బీహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం సాయంత్రం పాట్నాలో మెగా రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోలో ప్రధాని మోడీతోపాటు బీహార్ బిజెపి అధ్యక్షుడు దిలీప్ జైశ్వాల్, పాట్నా సాహిబ్ ఎంపీ రవిశంకర్ ప్రసాద్, కేంద్ర మంత్రి, జెడియు నేత రాజీవ్ రంజన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంతర అనిశ్చితి సృష్టించాలనే భారత్ మాపై కుట్రలు

### పాక్ రక్షణమంత్రి క్వాజా ఆసిఫ్ ఆరోపణలు

**లాహోర్, నవంబరు 2:** నిరంతరం ఘర్షణలు సృష్టిస్తూ తమను తమ దేశాన్ని ఎప్పుడూ నిరంతరం ఆందోళనకు గురిచేసే కుట్ర వ్యూహాలను భారత్ అనుసరిస్తోందని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఆరోపించారు. అఫ్గానిస్థాన్‌తో పాకిస్థాన్ ఘర్షణలు, సరిహద్దుల్లో పరస్పర దాడుల నేపథ్యంలో భారత్‌పై ఆసిఫ్ ఈ నిందలు వేసారు. అదేవిధంగా అఫ్గాన్‌తో తాజా ఘర్షణలు ఆపేందుకు ఖతార్, టర్కీ చేస్తున్న మధ్యవర్తిత్వ ప్రయత్నాలు ఆశాజనకంగా ఉన్నాయని ఖవాజా అన్నారు. అయితే తూర్పు, పశ్చిమ సరిహద్దుల ఘర్షణల్లో తాము నిమగ్నమయ్యేలా భారత్ ప్రణాళికలు రచిస్తోందని ఆరోపించారు. అఫ్గాన్ ఘర్షణలు, ఆపరేషన్ సింధూర్‌ను ప్రస్తావిస్తూ ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అఫ్గానిస్థాన్ మాజీ అధ్యక్షుడు అష్రఫ్ ఘనీ కాలం నుంచి భారత్ తమపై పరోక్ష యుద్ధం చేస్తోందని ఆరోపించారు. దీనికి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయన్నారు. అవసరమైతే వాటిని బయట పెడతామన్నారు. ఇంతకుముందు కూడా భారత్ తరఫున అఫ్గాన్ పరోక్ష యుద్ధం చేస్తోందంటూ ఆసిఫ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. తమ దేశంలో అఫ్గాన్ వాసులు అక్రమంగా ఉండటాన్ని పాక్ అంతర్జాతీయ స్థాయిలో లేవనెత్తిందని ఆసిఫ్ పేర్కొన్నారు. అఫ్గాన్ నుంచి ఏదైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు జరిగితే దానికి ఆ దేశమే జవాబుదారీగా ఉంచే నిబంధనలు చర్చల్లో ఉన్నాయన్నారు. తమవైపు నుంచి ఎలాంటి శత్రు కార్యకలాపాలు జరగడం లేదన్నారు. అఫ్గానిస్థానే కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవల పాక్‌అఫ్గాన్ సరిహద్దుల్లో నెలకొన్న ఘర్షణల నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ క్రమంలో కాల్పుల విరమణ కొనసాగింపునకు రెండు దేశాలు ఇటీవల అంగీకరించాయి. సయోధ్య కుదిర్చేందుకు టర్కీ, ఖతార్‌లు ప్రయత్నిస్తున్నాయి.

## భారతీయుల కోసమే ట్రంప్ కఠిన వీసా నిబంధనలు



**వాషింగ్టన్, నవంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక వలస విధానాలపై తన కఠిన వైఖరిని మరింత పెంచుతున్నారు. అమెరికన్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ పేరుతో ఆయన తీసుకుంటున్న వరుస నిర్ణయాలు అమెరికాలోని భారతీయ విద్యార్థులు, వృత్తి నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత రెండు నెలల్లో ట్రంప్ సర్కార్ ప్రవేశపెట్టిన మూడు కీలక మార్పులు భారతీయ సమాజంలో ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఎంప్లాయ్‌మెంట్ ఆథరైజేషన్ డాక్యుమెంట్ (ఈఏడీ) ఆటోమేటిక్ రెన్యువల్‌ను రద్దు చేయడం, హెచ్1బీ వీసా ఫీజును భారీగా పెంచడం, గ్రీన్ కార్డుదారులకు పౌరసత్వ పరీక్షను కఠినతరం చేయడం వంటివి ఇప్పటికే ప్రకటించారు. ఎలాంటి ముందస్తు ప్రకటన లేకుండా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్‌ఎస్) గతనెల 30 నుంచి ఈఏడీల ఆటోమేటిక్ రెన్యువల్ విధానాన్ని ఆకస్మికంగా నిలిపివేసింది. గతంలో ఈఏడీ రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకుంటే, ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు పాత పర్మిట్‌పైనే ఉద్యోగం చేసుకునే వెసులుబాటు ఉండేది. కానీ కొత్త నిబంధన ప్రకారం ప్రతి రెన్యువల్‌కు మళ్లీ కొత్తగా క్షుణ్ణంగా పరిశీలన జరిపాకే అనుమతి ఇస్తారు. సాధారణంగా ఈఏడీ రెన్యువల్ ప్రక్రియకు 7 నుంచి 10 నెలల సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో ఆటోమేటిక్ రెన్యువల్ లేకపోవడంతో హెచ్1బీ వీసాదారుల జీవిత భాగస్వాములు, ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ)పై ఉన్న ఎఫ్1 విద్యార్థులు వంటి వేలాది మంది భారతీయులు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఇమ్మిగ్రేషన్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. సెప్టెంబరు 19న ట్రంప్ సర్కార్ హెచ్1బి వీసాలపై కొత్త వార్షిక ఫీజును ప్రకటించింది. కొత్తగా హెచ్1బీ వీసా కోసం దరఖాస్తు చేసుకునే సంస్థలు ప్రతి ఉద్యోగికి ఏటా లక్ష డాలర్లు (సుమారు రూ. 88 లక్షలు) చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఫీజును ఉద్యోగికాకుండా, ఉద్యోగం ఇచ్చే సంస్థే చెల్లించాలి. అయితే ఈ ఏడాది సెప్టెంబరు21, 2025 నాటికి ఇప్పటికే అమెరికాలో ఉన్నవారికి, దేశంలోనే ఉండి వీసా స్టేటస్ మార్చుకునేవారికి (ఉదాహరణకు, ఎఫ్1నుంచి హెచ్1బీ) ఈ నిబంధన వర్తించదని యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీటీఎస్) స్పష్టం చేసింది. హెచ్1బీ వీసాల్లో 70 శాతం పొందుతున్న భారతీయులపై ఈ నిర్ణయం తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఫీజుల పెంపుతో వాల్‌మార్ట్ వంటి దిగ్గజ సంస్థలు హెచ్1బీవీసా అవసరమైన అభ్యర్థుల నియామకాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. గ్రీన్ కార్డు హోల్డర్లు అమెరికా పౌరసత్వం పొందాలంటే ఎదుర్కోవాల్సిన పౌరశాస్త్ర పరీక్షను కూడా ట్రంప్ ప్రభుత్వం మరింత కఠినతరం చేసింది. గతనెల 20 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త విధానంలో, దరఖాస్తుదారులు 128 ప్రశ్నల నుంచి ఎంపిక చేసిన 20 ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. ఇందులో కనీసం 12 ప్రశ్నలకు సరైన సమాధానం ఇస్తేనే ఉత్తీర్ణుల వుతారు. గతంలో ఈ పరీక్షలో 10ప్రశ్నలకు 6 సరైన సమాధానాలు చెబితేసరిపోయేది. దీంతో పాటు, దరఖాస్తుదారుల 'నైతిక ప్రవర్తన'పై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలుస్తోంది. ఈ పరిణామాలు అమెరికాలోని భారతీయ సమాజంలో భవిష్యత్తుపై తీవ్ర అనిశ్చితిని, ఆందోళనను సృష్టిస్తున్నాయి. వలసలను నియంత్రించాలనే లక్ష్యంతో ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు భారతీయ వృత్తి నిపుణులకు కొత్త సవాళ్లను విసురుతున్నాయి.

## పాక్ సాయంతో నాపై అమెరికా కుట్ర

### బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా



**న్యూఢిల్లీ, నవంబరు 2:** బంగ్లాదేశ్ మాజీ ప్రధానమంత్రి షేక్ హసీనా దేశం విడిచి వెళ్ళిన తర్వాత తొలిసారిగా తన మౌనం వీడారు. దేశంలో తనకు వ్యతిరేకంగా జరిగిన విద్యార్థుల నిరసనలు అమెరికా కుట్రపన్ని పాకిస్తాన్ నిర్వహించిన ఉగ్రవాద దాడి అని షేక్ హసీనా అన్నారు. గత సంవత్సరం జూలై,ఆగస్టులో జరిగిన సంఘటనలు తనను అధికారం నుండి తొలగించే లక్ష్యంతో జరిగిన విదేశీ కుట్రలో భాగమని హసీనా అన్నారు. దీనిని విప్లవం అని పిలవకండి, ఇది బంగ్లాదేశ్‌పై జరిగిన ఉగ్రవాద దాడి, అమెరికా ప్లాన్ చేసి పాకిస్తాన్ చేతులమీదుగా అమలు చేసింది. విద్యార్థుల తిరుగుబాటుగా చిత్రీకరించారు. ఇది అధికారం నుండి తొలగించడానికి జరిగింది. ప్రభుత్వంపై నిందలు వేసిన హత్యలను పోలీసులు చేయలేదు, ఉగ్రవాదులు చేశారు, ప్రజలను రెచ్చగొట్టారని షేక్ హసీనా సంచలన ఆరోపణలు చేశారు. బంగాళాఖాతంలోని వ్యూహాత్మక సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని తమ ఆధీనంలోకి తీసుకోవాలని కోరుకునే అమెరికన్ల ఆదేశం మేరకు నోబెల్ గ్రహీత ముహమ్మద్ యూనస్ తనను అధికారం నుండి తొలగించడానికి కుట్రపన్నారని హసీనా నేరుగా ఆరోపించింది. దీని వెనుక ఉన్న అసలు వ్యక్తి ఎవరో తెలుసా? అది యూనస్. అమెరికన్లు సెయింట్ మార్టిన్ ద్వీపాన్ని అమెరికా కోరుకున్నారు. అందుకు అంగీకరించి ఉంటే, వారు అధికారం నుండి తొలగించేవారు కాదు. కానీ దేశాన్ని అమ్మడానికి నిరాకరించానని హసీనా అన్నారు. అమెరికన్ల ఆదేశం మేరకు యూనస్ గత ఏడాది జూలై ,ఆగస్టులో బంగ్లాదేశ్‌పై ఉగ్రవాద దాడులకు ప్రణాళిక రూపొందించాడు. నిధులు సమకూర్చాడు. అమలు చేశాడు. అతను తన సొంత ఆశయాల కోసం తన సొంత దేశాన్ని నాశనం చేసుకున్న దేశద్రోహి అని ఆరోపించారు. పాకిస్తాన్‌లోని అతివాద శక్తులు బంగ్లాదేశ్‌లోని ఉగ్రవాద నెట్‌వర్క్‌లకు చాలా కాలంగా మద్దతు ఇస్తున్నాయని 1971 నుండి కొనసాగుతున్న జోక్యం ఇదేనని హసీనా ఆరోపించారు. ఇదిలావుంటే, హసీనా దేశం విడిచి వెళ్ళిన తర్వాత, మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం అవామీ లీగ్ కార్యకలాపాలను నిలిపివేసింది. మే నెలలో ఎన్నికల కమిషన్ పార్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. బంగ్లాదేశ్‌లోని పురాతన రాజకీయ పార్టీలలో ఒకటైన అవామీ లీగ్, కుటుంబ సంప్రదాయంలో ప్రజాదరణ పొందిన పార్టీ, ఇప్పుడు నిరసనకారుల మరణాలకు సంబంధించిన హత్య కేసులలో హసీనాపై అభియోగాలు మోపడంతో సహా అనేక చట్టపరమైన పోరాటాలను ఎదుర్కొంటోంది. మరోవైపు, బంగ్లాదేశ్ ఎన్నికల కమిషన్ డిసెంబర్ ప్రారంభంలో సార్వత్రిక ఎన్నికల తేదీని ప్రకటించే అవకాశం ఉంది. సైన్యం, ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) ఒత్తిడితో యూనస్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి ఎన్నికలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. గత ఏడాది ఆగస్టు 5న హసీనా బంగ్లాదేశ్‌ను విడిచి వెళ్ళవలసి వచ్చింది. అక్కడ జరిగిన నిరసనల్లో 1,400 మందికి పైగా మరణించారు. ఈ ఉద్యమం మొదట్లో ఉద్యోగ కోటా విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థుల నిరసనలుగా ప్రారంభమై రానురాను ఆమె రాజీనామాను డిమాండ్ చేస్తూ దేశవ్యాప్త ఉద్యమంగా మారింది. బంగ్లాదేశ్‌ను 15 సంవత్సరాలకు పైగా పాలించిన హసీనా, నిరసనకారులు ఢాకాలోని తన నివాసం వైపుకు వస్తున్నప్పుడు ఆర్మీ చీఫ్ వకార్‌ఉజ్‌జమాన్ సలహా మేరకు దేశం విడిచి వెళ్లిపోయారు. అప్పటి నుండి, ఆమె ఢిల్లీలోని ప్రభుత్వ రక్షిత వసతి గృహంలో ఉంటున్నారు.

### మొకామా హత్య కేసు

## జెడియు అభ్యర్థి అరెస్టు అనంత్ సింగ్‌కు 14 రోజుల రిమాండ్

### ఎన్నికల అధికారులపై ఇసి వేటు



**పాట్నా, నవంబరు 2:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ మొకామాలో జరిగిన జన్ సురాజ్ పార్టీ మద్దతుదారు దులార్‌చంద్ యాదవ్ హత్య కేసులో జెడియు అభ్యర్థి అనంత్ సింగ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అనంత్ సింగ్‌తో మరో ఇద్దరిని పాట్నా పోలీసులు ఆయన నివాసంలో ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. హత్యకు గురైన దులార్‌చంద్ యాదవ్‌తో ఘర్షణ పడింది జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ మద్దతుదారులని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అనంత్ సింగ్‌తో పాటు అతని సహచరులు మాణికాంత్ ఠాకూర్, రంజిత్ రామ్ కూడా అరెస్టు చేసినట్లు పట్నా ఎస్‌ఎస్‌పీ కార్తికేయ కె.శర్మ తెలిపారు. ముగ్గురిని స్థానిక కోర్టులో హాజరుపరచగా, 14రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు దులార్‌చంద్ యాదవ్ హత్యకు తనకు ఎలాంటి సంబంధం లేదని జెడియు అభ్యర్థి అనంత్ సింగ్ తెలిపారు. ఆర్‌జెడి అభ్యర్థి వీణా దేవి భర్త, మాజీ ఎంపీ సూరజ్ భాన్ సింగ్‌పై తనకు అనుమానాలున్నాయని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా జన సూరాజ్ పార్టీ మద్దతుదారుడు హత్యపై కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది.

## సరిహద్దుల్లో త్రిశూల్ విన్యాసాలు

### పోటీగా పాక్ సైనిక కసరత్తులు

**న్యూఢిల్లీ, నవంబరు 2:** భారత సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. భారత్ త్రివిధ దళాలతో కలిసి నిర్వహిస్తున్న త్రిశూల్ సైనిక విన్యాసాలకు పోటీగా పాకిస్థాన్ కూడా అదే ప్రాంతంలో ఫైరింగ్ ఎక్సర్‌సైజ్ కోసం నావికాదళ హెచ్చరిక జారీ చేసింది. సర్ క్రీక్ సమీపంలో భారత్ ఎంచుకున్న సముద్ర ప్రాంతంలోనే పాక్ ఈ హెచ్చరికలు జారీ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామాలను ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ విశ్లేషకుడు డామియన్ సైమన్ మొదట వెలుగులోకి తెచ్చారు. భారత్ అక్టోబర్ 30 నుంచి నవంబర్ 10 వరకు పాకిస్థాన్ సరిహద్దు సమీపంలోని సర్ క్రీక్ ప్రాంతంలో త్రిశూల్ పేరుతో భారీ సైనిక విన్యాసాలు చేపట్టింది. ఇటీవలి కాలంలో దేశంలో జరిగిన అతిపెద్ద సైనిక ఆపరేషన్లలో ఇది ఒకటని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. త్రివిధ దళాల సమష్టి సామర్థ్యాలు, ఆత్మనిర్భరత, సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడమే ఈ విన్యాసాల లక్ష్యమని తెలిపింది. ఇందుకోసం 28వేల అడుగుల ఎత్తు వరకు గగనతలాన్ని రిజర్వ్ చేసినట్లు ఉపగ్రహ చిత్రాలు సూచిస్తున్నాయి. సౌరాష్ట్ర తీరంలో ఉభయచర ఆపరేషన్లు, క్రీక్, ఎడారి ప్రాంతాల్లో సైనిక విన్యాసాలు దీనిలో భాగంగా ఉన్నాయి. దీనికి కౌంటర్‌గా పాకిస్థాన్ వ్యూహాత్మక చర్యలు చేపట్టింది. గతనెల 28,29 తేదీల్లో తన గగనతలంలో కొన్ని మార్గాలను మూసివేస్తూ పాకిస్థాన్ నోటీస్ టు ఎయిర్‌మెన్ (నోటమ్) జారీ చేసింది. తాజాగా భారత విన్యాసాలు జరుగుతున్న ప్రాంతంలోనే ఫైరింగ్ కోసం నావికాదళ హెచ్చరికలు జారీ చేసింది. భారత్ సరిహద్దు విన్యాసాలను తాము నిశితంగా గమనిస్తున్నామనే సంకేతాలను పాక్ పంపుతున్నట్లు తెలుస్తోంది. పహల్గామ్ దాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య ఇలాంటి పోటీ విన్యా సాలు, హెచ్చరికలు సాధారణమైపోయాయి. ఇవి ప్రత్యక్ష ఘర్షణకు దారితీయకపోయినా, పరస్పరం తమ సన్నద్ధతను ప్రదర్శించుకునే వ్యూహాత్మక సంకేతాలని రక్షణరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## టారిఫ్ టెర్రరిజం అమలు చేస్తున్న డొనాల్డ్‌ట్రంప్

### పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్



**న్యూఢిల్లీ, నవంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరి స్తున్న ఆర్థిక విధానాలు ట్యారిఫ్ టెర్రరిజం కిందకు వస్తాయని పతంజలి సహ వ్యవస్థాపకుడు బాబా రామ్‌దేవ్ తీవ్రం గా విమర్శించారు. మూడో ప్రపంచ యుద్ధ పరిస్థితుల్లో దానిని ఆర్థిక యుద్ధంగా పేర్కొన్నారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలన్న విధానం ఆర్థిక యుద్ధానికి సరైన సమాధానం అవుతుందా అన్న మీడియా ప్రశ్నపై రామ్‌దేవ్ స్పందించారు. ట్రంప్ అనుసరించే సామ్రాజ్యవాద, విస్తారవాద పోకడలతో పోలిస్తే స్వదేశీ ఉద్యమం మెరుగైందని చెప్పారు. సమష్టిగా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అది అవసరమైనదని తెలిపారు.

## పుష్కర్‌ప్రదర్శనలో రూ.21కోట్ల విలువైన గేదె అనారోగ్యంతో మృతి



**జైపూర్,నవంబరు2:** పశుప్రదర్శనలో ఆకట్టుకున్న రూ.21 కోట్ల విలువైన గేదె ఆరోగ్యం క్షీణించింది. దానిని కాపాడేందుకు పశువైద్యులు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. రాజస్థాన్‌లోని అజ్మీర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. పుష్కర్‌లో ప్రతి ఏటా నిర్వహించే పశు మేళా గతనెల 30న గొప్పగా ప్రారంభమైంది. రూ.21 కోట్ల విలువైన భారీ గేదెతో పాటు ఇతర జంతువులు ఎంతో ఆకట్టుకున్నాయి. కాగా, అక్టోబరు 31న పుష్కర్ పశు ప్రదర్శనలో ఉంచిన రూ.21 కోట్ల విలువైన భారీ గేదె ఆరోగ్యం క్షీణించింది. దీంతో పశువైద్యులు వెంటనే అక్కడకు చేరుకుని, చికిత్స అందించి కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే దాని భారీ శరీర బరువు, ఆరోగ్యం వేగంగా క్షీణించడంతో ఫలితం లేకపోయింది. ఆ భారీ గేదె మరణించింది.



## ప్రధాని చేసేది 'షో'మాత్రమే..

### ఎన్నికల తర్వాత ఇటు కన్నెత్తి చూడరు..

### బీహార్ ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ

### చెరువులో దిగి యువకులతో కలిసి చేపలు పట్టిన కాంగ్రెస్ నేత

**బెగుసరాయ్, నవంబరు 2:** ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడి వచ్చి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంతా షో చేస్తారు, ఆ తర్వాత అటు వైపు కన్నెత్తి కూడా చూడరని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. ఆదివారం బెగుసరాయ్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్ ఓట్ల కోసం ప్రధాని మోడీ ఏం చేయడానికైనా వెనకాడబోరని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ బీహార్‌కు వచ్చి అనేక ప్రసంగాలు, వాగ్దానాలు చేస్తారని, ఎన్నికల తర్వాత రాష్ట్రం వైపు కన్నెత్తి కూడా చూడరని అన్నారు. భారరత్ - పాకిస్థాన్ సైనిక ఘర్షణను ఆపానని ట్రంప్ పదేపదే చెబుతున్నప్పటికీ ఆయనను నిలదీసి ప్రశ్నించే ధైర్యం మోడీకి లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న నోట్లరద్దు, జీఎస్టీ సంస్కరణలు వంటి నిర్ణయాలన్నీ దేశంలోని కొందరు వ్యాపారవేత్తలకు ప్రయోజనం చేకూర్చేవేనన్నారు. కానీ తాము అధికారంలోకి వస్తే చిన్న వ్యాపారాలను బలోపేతం చేస్తామని, కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సమాజంలోని అన్నివర్గాలకు ఉపయోగకరంగా ఉండే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. బీహార్‌లో ప్రధాన సమస్యగా ఉన్న నిరుద్యోగం గురించి ప్రశ్నలు లేవనెత్తకుండా యువత దృష్టిని మళ్లించడానికి వారిని రీల్స్ చూడాలని మోడీ కోరుతున్నారని రాహుల్ ఆరోపించారు. బీహార్‌లో ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఇండియా కూటమిని గెలిపిస్తే రాష్ట్రంలో రైతులు, కార్మికులు, దళితులు, బలహీనవర్గాలకు అనుకూలమైన ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజలకు ఉత్తమ విద్య, ఉద్యోగ అవకాశాలు అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రాహుల్ గాంధీ మత్స్యకారులతో సమావేశమై వారి సమస్యల గురించి ఆరా తీశారు. స్వయంగా నీటిలోకి దిగి, వారితో కలిసి చేపల వల లాగి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఆయన మత్స్యకారులతో పూర్తిగా మమేకమై వారి జీవన విధానం, ఎదుర్కొంటున్న సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. బీహార్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నదులు, కాలువలు, చెరువులు, వాటిపై ఆధారపడిన మత్స్యకారులు ఒక ముఖ్యమైన భాగమని ఆయన అభిప్రాయపడ్డారు. వారిహక్కులు, గౌరవం కోసం తాను ప్రతి అడుగులోనూ అండగా నిలుస్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.

## స్కూలు నాలుగో అంతస్తునుంచి దూకి చనిపోయిన విద్యార్థిని

**జైపూర్, నవంబరు 2:** రాజస్థాన్‌లోని జైపూర్‌లో విషాదం చోటుచేసుకున్నది. జైపూర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్‌లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని పాఠశాల నాలుగో అంతస్తు పైనుంచి దూకి చనిపోయింది. 9 ఏండ్ల బాలిక నాలుగో అంతస్తు గ్రిల్ ఎక్కి దూకినట్లు అక్కడ ఉన్న కెమెరాలో రికార్డు అయింది. అయితే కింద మాత్రం ఎలాంటి రక్తపు మరకలు లేకపోవడంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. జైపూర్‌లోని నీరజా మోదీ స్కూల్‌లో 9 ఏండ్ల బాలిక 4 వ తరగతి చదువుతున్నది. శనివారం మధ్యాహ్నం ఆ బాలిక స్కూలు బిల్డింగ్ 4వ అంతస్తు పైనుంచి దూకింది.

దీంతో తీవ్రంగా గాయపడిన ఆమెను పాఠశాల సిబ్బంది సమీపంలోని దవాఖానకు తరలించారు. అయితే అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు వెల్లడించారు.

## సంక్షిప్తంగా..

### మెక్సికోలోని సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు: 23 మంది మృతి



**మెక్సికో సిటీ, నవంబరు 2:** మెక్సికోలోని ఓ సూపర్‌మార్కెట్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 23 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 12 మంది గాయపడ్డారు. శనివారం హెర్మోసిల్లోలోని వాల్డో సూపర్ మార్కెట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర గవర్నర్ అల్ఫోన్సో దురాజో ఈ పేలుడు ఘటనను ధ్రువీకరించారు. పేలుడు సంభవించిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల స్పష్టమైన కారణం ఇంకా తెలియరాలేదు. ప్రమాద ఘటనపై అల్ఫోన్సో ఓ విడియోలో మాట్లాడారు. ఇది చాలా బాధాకరమైన ఘటన అని ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు తాము అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ ఎక్స్‌ద్వారా దీనిపై స్పందించారు. ఈ ప్రమాద ఘటన తనను కలిచివేసిందన్నారు.

### అమెరికాకు తొలిసారి సిరియా అధ్యక్షుడు అహ్మద్ అల్‌షరా



**వాషింగ్టన్, నవంబరు 2:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ షరా మధ్య భేటీ ముహూర్తం ఖరారైంది. ఈ నెల 10న డొనాల్డ్ ట్రంప్‌ను సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అల్ షరా వాషింగ్టన్‌లో కలవనున్నట్లు అమెరికా రాయబార కార్యాలయం స్పష్టం చేసింది. సిరియా అధ్యక్షుడు అధికారికంగా అమెరికా రాజధాని వాషింగ్టన్‌కు రావడం ఇదే తొలిసారి. అంతకుముందు ఎప్పుడూ సిరియా అధ్యక్షుడికి అమెరికా నుంచి అధికారిక ఆహ్వానం అందలేదు. దీనికి కారణం వారి మధ్య ఉన్న శత్రుత్వమే. ఇరుదేశాల మధ్య గతంలో అగ్గిపుల్ల వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉండేది. అయితే డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు దేశాల మధ్య శాంతి ఒప్పందాలు చేస్తూ వార్తల్లో నిలిస్తున్నారు. దీనిలో భాగంగానే తమ శత్రు దేశమైన సిరియాకు ఆహ్వానం పంపినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి కాలుష్యం: ప్రియాంక గాంధీ

**న్యూఢిల్లీ, నవంబరు 2:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరుతోంది. కొన్ని రోజులుగా అనేక ప్రాంతాల్లో వాయు నాణ్యత పడిపోతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకగాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ, ఢిల్లీ సిఎం రేఖాగుప్తాను ట్యాగ్ చేస్తూ పోస్టు పెట్టారు. బీహార్‌లో ఎన్నికల ప్రచారం తర్వాత ఢిల్లీకి తిరిగి వచ్చిన ప్రియాంక దేశ రాజధానిలో కాలుష్య పరిస్థితి చూసి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. రాజకీయాలతో సంబంధం లేకుండా నాయకులందరూ కలిసి దీనిపై చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ భయంకర పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకునే ఏ చర్యలకైనా మద్దతు ఇవ్వాలని రాజకీయ నేతలను కోరారు. ప్రతియేటా ఢిల్లీ పౌరులపై ఈ విషవాయువులు తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నాయని పేర్కొన్నారు.

### రూ.11కోట్ల లాటరీ వచ్చినా పత్తాలేని విజేత




**అమృత్‌సర్, నవంబరు 2:** పంజాబ్‌లో దీపావళి బంపర్ లాటరీ వరించినా తీసుకునేందుకు విజేత పత్తాలేకుండా పోవడం అంతుబట్టకుండా ఉంది. ఏకంగా రూ.11కోట్ల జాక్‌పాట్ తగలడంతో ఆ వ్యక్తి రాత్రికి రాత్రే కోటీశ్వరుడు అయ్యాడు. అయితే, ఆ విజేత ఎవరనేది మాత్రం ఇంకా రహస్యంగానే ఉంది. పంజాబ్ ప్రభుత్వం లాటరీ ఫలితాలు ప్రకటించినా, విజేత ఇంకా బయటకు రాకపోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. భఠిండాలోని రతన్ లాటరీ కేంద్రంలో ఈ టికెట్‌ను విక్రయించారు. ఈ సందర్భంగా లాటరీ కేంద్రం నిర్వాహకుడు ఉమేశ్ మాట్లాడుతూ తన వద్ద టికెట్లు కొనేవారిలో దాదాపు 40 శాతం మంది తమ వివరాలు వెల్లడించరని, ఫలితాలను ఆన్‌లైన్‌లో చూసుకుంటారని తెలిపారు. తాను గత 35నుంచి 40 ఏళ్లుగా లాటరీలు అమ్ముతున్నానని, తన దుకాణంలో టికెట్లు కొని 40 మందికి పైగా కోటీశ్వరులయ్యారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.



# శివయ్య సేవకు భక్తజనం

## 25వేల మంది దర్శనం... ఆన్‌లైన్‌లోనే అభిషేక సేవా టిక్కెట్లు

శ్రీకాళహస్తి, నవంబరు 2 ప్రభాతవార్త: దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఆదివారం ఆలయం భక్తులతో కిటకిట లాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు. దాంతో రోజురోజుకీ రద్దీ పెరుగుతోంది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు ఆదివారం 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. అయితే ఇక్కడి ఆలయంలో అభిషేకాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లోనే అంటూ అధికారులు చేతులు దులుపుకున్నారు. దాంతో కార్తీక మాసం ఇక్కడ అభిషేక ప్రియునికి అభిషేకాలకు అవకాశం లేకుండా ఇబ్బంది పడుతున్నారు. ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్ లైన్‌లో అవకాశం కల్పించాలని భక్తులు కోరుతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. సుమారు పాతికవేలకు పైగా భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆదివారం ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు 5871 మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు నాలుగు వేల ఐదు వందల మంది జరిపించుకున్నారు.

### సన్నిధి వీధి బిజీబిజీ

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులు సన్నిధివీధి నుంచి వస్తున్నారు. ఆలయ పురాణం మేరకు శ్రీకాళహస్తి అప్రదక్షిణ దివ్య క్షేత్రం. ఈ ఆలయంలోనికి బిక్షాల గోపురం నుంచి ప్రవేశించాలి. అయితే గతంలో పరిపాలనా సౌలభ్యం కోసం పరిపాలనా భవనాలను, అతిథి గృహాలను దక్షిణ గోపురం పక్కన నిర్మించారు. దాంతో టూరిస్టు బస్సులు, కార్లులో వచ్చే భక్తులు సన్నిధివీధి నుంచి నాల్గవ గేటు ద్వారా ప్రవేశిస్తున్నారు. అక్కడే అతిథి గృహాలు, సెంట్రల్ రిసెప్షన్ ఉండటంతో ఈ ప్రాంతాలు ప్రసిద్ధి చెందాయి. అయితే ఇక్కడి ఆదార వ్యవహారాలకు తిలోదకాలివ్వబడ్డాయి. ఈ అంశాన్ని పాలకులు కానీ, అధికారులు, అర్చకులు పట్టించుకోవటం లేదంటే అతిశయోక్తి కాదేమో! సన్నిధివీధిలో నుంచి తిరుపతి వైపు నుంచి బస్సుల్లో వచ్చే యాత్రికులు రావటానికి బస్సులు పాత జయరామారావు పార్కు వద్ద పార్కింగ్ చేసి దిగువ సన్నిధివీధి నుంచి ఆలయానికి వెళ్ళాలని సూచిస్తారు. ఆటోల డ్రైవర్లు కూడా ఇక్కడే తిష్ట వేసి ఉంటారు. దాంతో గతంలో జనంతో రద్దీగా ఉంటే తేరువీధిలోని హోటళ్ళు, లాడ్జిలు వెలవెల బోతున్నాయి.

# సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వంగా అందించాలి

## సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్ర గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాలి

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు



కడప, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం సిపి బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. ముందుగా సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్ర గ్రంథాలయ భవనంలోని జానమద్ది సాహితీ పీఠం, గ్రంథాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి గ్రంథ పరిమళాన్ని ఆస్వాదించారు. అనంతరం స్వర్గీయ డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రికి నివాళి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలోని అరుదైన పుస్తకాలను చూడడం ఎంతో సంతోషాన్నిచ్చిందన్నారు. 50 వేలకు పైగా పుస్తకాలతో పాటు, 200 తాళపత్ర గ్రంథాలను సేకరించి, శుద్ధి చేసి, స్కాన్ చేసి భద్రపరచిన నిర్వహణా బృందం చొరవను అభినందించారు. అనంతరం జానమద్ది హనుమచ్ఛాస్త్రి "బ్రౌన్ శాస్త్రి" శత జయంత్యుత్సవం (1925–2025) సందర్భంగా 14వ సాహిత్య మరియు గ్రంథాలయ సేవా పురస్కారాల ప్రదానోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అదేవిధంగా విశిష్ట అతిధులుగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు డా. జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్ రెడ్డి, గౌరవ అతిథులుగా వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... ప్రతి ఊరికి ఒక దేవాలయం, విద్యాలయం, వైద్యాలయం, గ్రంథాలయం నెలకొల్పాలా.. సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మాతృ భాషలో వక్తృత్వం, పరిపాలన ఉత్తర్వులు, ప్రభుత్వశాఖలు సాగాలి, న్యాయస్థానాలు కూడా తమ వాదనలను తెలుగులోనే వాదించాలన్నారు. ఇతర భాషలను గౌరవించాలి కానీ.. ఇతర భాషా దురభిమానం పనికిరాదని సూచిస్తూ మాతృభాషను మరువ రాదు, సమాజంలో రోజువారీ దిన చర్యలో భాగంగా ప్రతి సూచికలను మాతృ భాషనే వాడాలని చేయాలన్నారు. అంతరం తెలుగు జాతికి విశిష్ట సేవలను అందిస్తున్న సిపి బ్రౌన్ భాష పరిశోధన కేంద్ర గ్రంథాలయం అభివృద్ధికి కోరుతూ స్వర్ణ భారతీ ట్రస్ట్ నుండి రూ.5 లక్షల విరాళం అందించారు. అనంతరం బ్రౌన్ శాస్త్రిగా సుపరిచితులైన పెద్దలు శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి సందర్భంగా ప్రముఖ రంగస్థల నటులు గుమ్మడి గోపాల కృష్ణకి, అవధాన ప్రముఖులు మేడసాని మోహన్‌కి, లక్షలాది గ్రంథాల సంరక్షకులు మరె అంకే గౌడకి, ప్రముఖ సాహితీవేత్త శ్రీ రేవూరు అనంతపద్మనాభ రావుకి పురస్కారాలు అందజేశారు. 2025 పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన కడప బలవికాస్ పాఠశాల విద్యార్థులు.. గౌసియా, నీనా సహన, ప్రదీప్ కుమార్, గీతికా, రిహానా హుస్నా, గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో సాధించిన చిత్రకారుడు ఆనందరాజ్‌కి పురస్కారాలను పంపిణీ చేశారు. రెండు రోజుల జిల్లా పర్యటన ముగించుకొని ఆదివారం మధ్యాహ్నం కడప విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లారు. ఆయనకు జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, ప్రభుత్వ విప్ మరియు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, కడప ఆర్‌డిఓ జాన్ ఎర్విన్, బిజెపి నాయకులు వీడ్కోలు పలికారు.

# అందరి కళ్లు నీలకంఠాపురం పైనే

- నేడు ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ప్రారంభోత్సవం
- రెండు ఎకరాల స్థలం దానం చేసిన రఘువీరారెడ్డి
- నిర్వహణ బాధ్యత ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ దే




అనంతపురం, నవంబరు 2 ప్రభాత వార్త బ్యూరో: సిడబ్ల్యుసి సభ్యుడు, మాజీమంత్రి, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు ఎన్. రఘువీరారెడ్డి స్వగ్రామమైన నీలకంఠా పురంలో సోమవారం ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ప్రారంభోత్స వానికి సర్వం సిద్ధమైంది. హాస్పిటల్ నిర్మాణా నికి మాజీ మంత్రి రఘువీరా రెడ్డి రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇవ్వడంతో పాటు హాస్పిటల్‌కు అవసరమైన అధునాతన పరికరాలను కూడా సమకూర్చడం విశేషం. నీలకంఠాపురం శాంతా జయరాం నేత్రాలయం పేరుతో నిర్మించిన హాస్పిటల్‌ను హైదరాబాదులో ఎంతో గుర్తింపు ఉన్న ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ యజమాన్యం పర్యవేక్షణలో నిర్వహిస్తుండడం మరో విశేషం. నవంబర్ 3వ తేదీన ప్రారంభమయ్యే ఈ హాస్పిటల్లో పెద్దపెద్ద నగరాల్లో ఏ విధంగా అధునాతన యంత్రాలు, సౌకర్యాలు సమకూర్చారో అదేవిధంగా నీలకంఠాపురం ఆసుపత్రిలో సమకూర్చినట్లు నిర్వాహకులు చెబుతున్నారు. ఈ హాస్పిటల్‌లో డిసెంబరు నుంచి కంటికి సంబంధించి అన్ని ఆపరేషన్లు ప్రారంభమవుతాయని చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో అందరి కళ్ళు నీలకంఠా పురం ఆస్పత్రి ప్రారంభ వేడుకలపైనే ఉన్నాయి. మడకశిర ప్రాంతములో పేద ప్రజలు ఎక్కువగా ఉండడంతో ఈ ఆస్పత్రి వారికి ఎంతో ఉపయోగ పడుతుంది. మడకశిర,పెనుగొండ హిందూపురం నియోజకవర్గం వారితో పాటు కర్ణాటక రాష్ట్రంలో మడకశిర చుట్టూ ఉన్న తుంకూర్ జిల్లా వాసులకు, మధుగిరి, చింతామణి తదితర ప్రాంతాల్లోని పేద మద్దతు వర్గాలకు ఈ ఐ హాస్పిటల్లో ఎంతో ఉపయోగపడే అవకాశం కనిపిస్తుంది.

కంటి చూపుతో సతమతమవుతున్న పేదవారికి ఉచితంగా, స్థోమత ఉన్నవారికి డబ్బు రూపంలో ఇద్దరికి సమాంతరంగా వైద్య చికిత్సలు అందించి కంటి చూపు సమస్య తొలగించేందుకు మాజీ మంత్రి రఘువీరారెడ్డి చేసిన భగీరథ ప్రయత్నమే ఇది. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో ఇప్పటివరకు ఎల్వి ప్రసాద్ సంస్థ ఆధ్వర్యంలో 24 కేంద్రాలు ఏర్పడ్డాయి. మాజీ మంత్రి రఘువీరారెడ్డి వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో నీలకంఠాపురంలో 25వ కేంద్రముగా ఏర్పాటు కానుంది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని నిర్వాహకులు కోరుతున్నారు.

# నార్వేలో భారత్ ఎంపీల బృందం

## లింగ సమానత్వంపై నాలెడ్జ్ ఎక్చేంజ్ ప్రోగ్రాం

## ఇఫ్‌టిఏ దేశాలతో వాణిజ్యం పెరుగుదలకు దోహదం



ఏలూరు/ ఢిల్లీ/ ఓస్లో, నవంబరు 2: భారత ఎంపీల బృందం వారం రోజుల అధికారిక పర్యటన కోసం నార్వే రాజధాని ఓస్లో చేరుకున్నారు. భారత కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఓస్లో గార్డెర్మోన్ విమానాశ్రయంకు చేరుకున్న భారత ఎంపీల బృందానికి నార్వే ప్రభుత్వ ప్రతినిధులు, ఎంబసీ అధికారులు స్వాగతం పలికారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతపై ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో నార్వే ప్రభుత్వ సహకారంతో, ఆ దేశ రాజధాని ఓస్లో, ట్రోంసో నగరాల్లో నవంబర్ 2నుంచి 8వరకూ జరగబోయే సదస్సులు, నార్వే ప్రభుత్వం నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకు ఎంపీలు హాజరవుతున్నారు. ఈ పర్యటన కోసం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా ఏడుగురు ఎంపీల బృందాన్ని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన విషయం తెలిసిందే. "నాలెడ్జ్ ఎక్చేంజ్" ప్రోగ్రాంలో భాగంగా జరిగే ఈ పర్యటనలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సహా భారత ప్రతినిధి బృందం వారం రోజులపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొననుంది. ప్రపంచంలోనే లింగ సమానత్వం ఎక్కువగా ఉన్న దేశాల్లో నార్వే ఒకటి అనేది తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా నార్వే పార్లమెంట్‌తో పాటు, వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల ప్రతినిధులతో సమావేశం అయ్యే భారత ఎంపీల బృందం ఆ దేశంలో లింగ సమానత్వం, మహిళ సాధికారత అమలవుతున్న తీరును పరిశీలించనుంది. వీటితో పాటు ఇరుదేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాల పెంపునకు సంబంధించి కూడా చర్చలు జరగనున్నాయి.

# కోనలో వైభవంగా అష్టోత్తర శత కలశాభిషేకం



రాపూరు (నెల్లూరు), నవంబరు 2 ప్రభాత వార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారికి ఆదివారం పవిత్ర కార్తీక మాసంలో వచ్చిన క్షీరాబ్ధి ద్వాదశి (కైశిక), చిలుక ద్వాదశి సందర్భంగా స్వామి వారికి అష్టోత్తర (108), కళశాలతో స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి నందనవనం (ఉద్యానవనం) లో స్వామి వారికి 108 కళశాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. తదుపరి సాలగ్రామ పూజలు, ధాత్రి(ఉసిరి) చెట్టుకు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు కార్తీక వన భోజనాలు స్వామి వారి ఉద్యాన వనంలో నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని బంగారు గరుడ వాహనంపై వుంచి ఆస్థాన సేవ నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని, కార్తీక వన భోజనాలు చేశారు. భక్తులకు భోజన, వసతి ఏర్పాట్లు క్యూలైన్ల పర్యవేక్షణను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు. స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# కల్తీ లిక్కర్‌తో జోగి రమేశ్ ప్రజాధనం దోచేశారు

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్



అమరావతి, నవంబరు 2 ప్రభాతవార్త: వైసీపీ పాలనలో అవినీతి పరాకాష్టకు చేరిందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డా. కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తాజాగా కల్తీ లిక్కర్ స్కాం కేసులో మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్ట్ కావడం, జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో నెలకొన్న అవి నీతి వ్యవస్థకు స్పష్టమైన ఉదాహరణ అని ఆయన పేర్కొ న్నారు. నరహరి వరప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజల జీవితాలను తాకట్టు పెట్టి వారి ఆరోగ్యంతో చెలగాటమాదిందని ఆరోపించారు. "లిక్కర్ వ్యాపారాన్ని ప్రభుత్వ ఆదాయ వనరుగా చూపిస్తూ, దాన్ని పార్టీకే దోపిడీ సాధనంగా మార్చేశారని ఆరోపించారు. లిక్కర్ టెండర్లలో భారీ అవకతవకలు జరిగాయి. వైసీపీ నేతలు కల్తీ మద్యం లాభాలను దోచుకోవడం, పంచుకోవడం, దాచుకోవడం అనే విధానంలో వ్యవహరిం చారు" అని మండిపడ్డారు. "మద్య విధానాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకో వడం సిగ్గుచేటు. జోగి రమేశ్ అరెస్టు కేవలం మొదటి అడుగు మాత్రమే. ఈ అవినీతి గొలుసులో ఇంకా అనేక మంది బయటకు రావాల్సి ఉంది. జగన్‌మోహన్ రెడ్డి ప్రైవేట్ బినామీ సంస్థల ద్వారా విషపూరిత స్పిరిట్లతో తయారు చేసిన కల్తీ లిక్కర్‌ను అధిక ధరలకు విక్రయించి వేల కోట్లు దండుకున్నాడు. ఈ లావాదేవీల వెనుక ఉన్న వారందరినీ చట్టం తప్పక శిక్షి స్తుందని" హెచ్చరిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ నాయకత్వంలో అవినీతిని నిర్మూలిస్తూ, అభి వృద్ధి–సంక్షేమ మార్గంలో రాష్ట్రం వేగంగా అడుగులు వేస్తుందని అభిప్రాయపడ్డారు. "పొలంలో కలుపు మొక్కలను తీసివేసినట్టు, రాష్ట్ర అభివృద్ధికి ఆటంకమవుతున్న అవినీతి దుష్టులను తరిమికొట్టాలి. అప్పుడు ఆంధ్రప్రదేశ్ నిజమైన ప్రగతి దిశగా సాగుతుంది" అని ఆకాంక్షి ంచారు.

# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జోగి రమేష్ అరెస్టు

## వైఎస్సార్‌సీపీ నేతలపట్ల చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోంది

## ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజం



ఉరవకొండ, నవంబరు 2 ప్రభాతవార్త: తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ శనివారం రోజు కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట లో భక్తుల మరణంను నుంచి ప్రజల దృష్టికి మరల్చడానికి గాను డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా చంద్రబాబు ప్రభుత్వం ఆదివారం తెల్లవారుజామున మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఉన్నఫలంగా అరెస్టు చేసిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజమెత్తారు. జోగి రమేష్ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఆదివారం విలేఖరుల సమావేశంలో విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ పట్ల పూర్తిగా కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. కల్తీ మద్యం తయారీలో ఈ ప్రభుత్వానికి చాలా చెడ్డపేరు వచ్చిందని తెలుగుదేశం పార్టీకు చెందిన వారు కల్తీ మద్యం తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతూ రాష్ట్ర ఖజానాకు చేరాల్సిన మద్యం ఆదాయాన్ని దోచుకున్నారన్నారు. దీని నుంచి బయటపడటానికి దొంగే దొంగ దొంగ అన్నట్టు జోగి రమేష్ పేరును చెప్పించి అరెస్టు చేయడం ద్వారా కల్తీ మద్యం మరకను వైఎస్సార్‌సీపీకు కూడా అంటగట్టాలని కుట్ర చేసిందన్నారు. బాబు అధికారంలోకి వచ్చినప్పటి నుండి కక్ష, కుట్రలు అధికమయ్యాయని, అయితే జయచంద్రారెడ్డిను ఇప్పటి వరకు అరెస్టు చేయలేదన్నారు. పైగా జనార్ధన్‌రావుపై ఒత్తిడి చేయించి తప్పుడు స్టేట్‌మెంట్ తీసుకొని జోగి రమేష్‌ను ఇరికించాన్నారు. తనకు కల్తీ మద్యం తయారీకు ఎలాంటి సంబంధంలేదని తాను ఎలాంటి పరీక్షకైనా సిద్ధమని, దుర్గగుడిలో ప్రమాణంకు సిద్ధమని జోగి రమేష్ ఇదివరకే చెప్పారన్నారు. అయితే ప్రభుత్వం నిసిగ్గుగా, దుర్మార్గంగా వ్యవహరించి అరెస్టు చేసిందని వాపోయారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజాకోర్టులో శిక్ష అనుభవించక తప్పదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సి.పి.వీరన్న, ఈడిగ ప్రసాద్, మూలగిరిపల్లి ఓబన్న, కార్యదర్శి ఆమిద్యాల రాజేష్, మల్లికార్జున పాల్గొన్నారు.




# మైపాడు బీచ్‌లో ముగ్గురు మృతి

ఇందుకూరుపేట (నెల్లూరు), నవంబరు 2 ప్రభాతవార్త: ఇందుకూరుపేట మండలంలోని మైపాడు బీచ్‌లో ఆదివారం ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. సెలవు దినం కావడంతో సరదాగా గడిపేందుకు బీచ్‌కు చేరుకుని మధ్యాహ్నం 1.30గంటలకు సముద్రంలో సేద తీరుతుండగా అలల దాటికి ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. మెరైన్ పోలీసులు గాలించి ముగ్గురు యువకుల మృతదేహాలను వెలికి తీశారు. నెల్లూరు రూరల్ మండలం నారాయణరెడ్డిపేటకు చెందిన పఠాన్ మహమ్మద్ తాజీమ్(17), నెల్లూరు నగరం కోటమెట్టకు చెందిన ఇద్దరు యువకులు పఠాన్ హుమాయూన్(17), సమీర్(17) ముగ్గురు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం నారాయణ కళాశాలలో చదువుతున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు బిడ్డల మృతదేహాలను చూసుకొని తల్లడిల్లిపోయారు. సిఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై నార్యాణరెడ్డి ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో రాపిడో బైక్‌డ్రైవర్ అమానుషం

## ఓ మహిళపై అసభ్యప్రవర్తన... బైండోవర్ కేసు

తిరుపతి, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో భద్రత ఉంటుందనే నమ్మకంతో రాపిడో బుక్ చేసుకున్న ఓ మహిళ పట్ల ఆ ద్విచక్ర వాహన డ్రైవర్ అమానుషంగా ప్రవర్తించి భయం గొలిపించాడు. ఆ మహిళ ఊహించని విధంగా ఒక్కసారిగా కామంధుడుగా ఆ డ్రైవర్ అసభ్యకరంగా ప్రవర్తించడంతో కేకలు వేసింది. అర్ధరాత్రి సమయంలో కుటుంబసభ్యులు, స్థానికులు గుమికూడి రాపిడో వాహన డ్రైవర్ బారినుండి కాపాడారు. తిరుపతి అలిపిరి పోలీసులకు కామాంధుడ్ని అప్పగించారు. అలిపిరి సిఐ పివి రామకిశోర్ వివరాల మేరకు... తిరుపతి అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలోని రేణిగుంట రోడ్డు ఆర్‌ఆర్‌కాలనీలో నివాసముంటున్న ఓ మహిళ బ్యూటీపార్లర్ నుండి ఇంటికెళ్ళేందుకు శనివారం అర్ధరాత్రి రాపిడోలో బైక్‌సర్వీస్ ద్విచక్రవాహనాన్ని బుక్‌చేసింది. కాల్ అందుకున్న ఓ ద్విచక్ర వాహనదారుడు పెద్దయ్య అక్కడకు చేరుకున్నాడు. మహిళను తన ద్విచక్రవాహనంపై కూర్చోబెట్టుకుని ఆమెను ఇంటివద్దకు చేర్చాడు. ఆమె దిగుతున్న సమయంలో ఆమెపట్ల అసభ్యకరంగా ప్రవర్తించి బలవంతంగా ఆమె జుట్టుపట్టుకుని ముద్దు పెట్టుకున్నాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో స్థానికులు అతనిని పట్టుకున్నారు. ఆ సమయంలో రాత్రి గస్తీలో ఉన్న అలిపిరి సిఐ రామకిశోర్ పోలీసులు అక్కడకు చేరుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. మహిళ మర్యాదకు భంగం కలిగించిన అతనికి కౌన్సిలింగ్ ఇచ్చి, తహశీల్దార్ ఎదుట హాజరుపరిచారు. అతనిపై ఏడాదిపాటు బైండోవర్ కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. మహిళలు ఏదైనా అత్యవసర సమయంలో సమీప పోలీసులకు గానీ, 112కు ఫోన్‌చేసి సాయం అందుకోవాలని సిఐ తెలిపారు. భద్రత కల్పించాల్సిన ఇలాంటి సంస్థలు వారి సిబ్బంది ప్రవర్తనపై నిఘా ఉంచాలని, వాహనాలకు జీపీఎస్ అమర్చాలని చెబుతున్నారు.



# సాహితీ వైద్యుడు రమణ యశస్వి

## - అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ

విజయవాడ, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: వైద్యమూ ఇటు సాహిత్యమూ రెండింటినీ కుంటుపడకుండా నడిపిస్తున్న సాహితీ వైద్యుడు రమణ యశస్వి అని వక్తలు ప్రశంసించారు. నవ్యాంధ్ర రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అరండల్ పేట ఎస్.హెచ్.వో హాలులో జి.జి.హెచ్ సూపరింటెండెంట్ డా. రమణ యశస్వి ఆత్మీయ సత్కారం మరియు జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు 2025 పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైద్యం కార్పొరేట్ చేతిలోకెళ్ళి పేదవాడికి అందక ఇబ్బందులు పడుతున్న సమయంలో జి.జి.హెచ్ సూపరింటెండెంట్ రమణ యశస్వి రావడం మంచి పరిణామమన్నారు. మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ సభాధ్యక్షత వహించిన ఈ సభలో రామరాజు ఫౌండేషన్ అధ్యక్షుడు రామరాజు శ్రీనివాసరావు, ఆజాదీలు రాయపూడి, సుప్రసిద్ధ సాహితీవేత్త షేక్ కరీముల్లా, కాలమిస్ట్ యేమినేని వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 22, 23 తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు పోస్టర్‌ను పెనుగొండ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. సత్కార గ్రహీత డా. రమణయశస్వి స్పందన తెలియజేస్తూ సంవత్సర కాలంగా వృత్తిలో ఎంతో ఒత్తిడికి గురవుతున్న తనకు ఈ ఆత్మీయ సత్కారం ఓ గొప్ప ఊరటనిచ్చిందన్నారు.

# జాతీయ పట్టణ సదస్సుకు జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్



జగ్గయ్యపేట, నవంబరు 2 ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపునిస్తూ ఈనెల 8, 9 తేదీల్లో న్యూఢిల్లీలో జరుగనున్న జాతీయ పట్టణ సదస్సుకు వక్తగా ఎంపికయ్యారు. భారత ప్రభుత్వ గృహ నిర్మాణ, పట్టణ ప్రణాళిక వ్యవహారాల మంత్రిత్వశాఖ గ్రాంట్ల వినియోగంపై నేషనల్ అర్బన్ కాన్క్లేవ్–2025 సదస్సు న్యూఢిల్లీలోని యశ్భూమి, ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ద్వారకాలో సూటబుల్ అర్బన్ డెవలప్‌మెంట్ అండ్ గవర్నెన్స్ అనే ప్రధాన అంశంపై సదస్సు జరుగనుంది. దేశ వ్యాప్తంగాగల మేయర్లు, చైర్మన్లు, ఉన్నతాధికారుల మధ్య చర్చలు, సమీక్షలు నిర్వహించనున్న ఈ కాన్క్లేవ్‌లో విశాఖపట్నం, గుంటూరు మేయర్లతోపాటు ఆంధ్ర రాష్ట్రం నుండి ఏకైక మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర ఒక స్పీకర్‌గా పాల్గొననుండటం విశేషం. గతంలో తిరుపతిలో జరిగిన 16వ ఫైనాన్స్ కాన్ఫరెన్స్, హర్యానాలో జరిగిన నేషనల్ అర్బన్‌బాడీస్ కాన్ఫరెన్స్‌లలో కూడా రాఘవేంద్ర పాల్గొని తన అభిప్రాయాలను పంచుకుని ఉన్నతాధికారుల అభిమానాన్ని చూరగొన్నారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మున్సిపాలిటీల నుండి ఏకైక చైర్‌పర్సన్‌గా రాఘవేంద్రకు మాత్రమే ఈ న్యూఢిల్లీ సదస్సులో వక్తగా పాల్గొనేందుకు నేషనల్ అర్బన్ కాన్క్లేవ్–2025 సదస్సు నిర్వాహకులు అవకాశం కల్పించారు. ఈసందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మీడియాతో మాట్లాడుతూ ఇది తనకు దక్కిన అవకాశం రావటం ఎంతో సంతోషం కలిగించిందన్నారు. ప్రభుత్వ గ్రాంట్ల వినియోగంపై తన సదస్సులో పలు సూచనలను ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది, పట్టణ ప్రజల సహకారం, విశ్వాసం కారణంగానే తనకు ప్రత్యేక అవకాశాలు, గుర్తింపు లభించినట్లు కృతజ్ఞతలు తెలిపారు.

3-11P□g7exHMNWJQE.qxd OK:3-11P□g7exHMNWJQE.qxd 1/1/02 7:12 AM Page 1





# ఈజిప్టులో ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం

### 50 వేల కళాఖండాలతో తీర్చిదిద్దిన వైనం

### రూ.83వేల కోట్లతో దశాబ్దకాలంగా నిర్మాణం

### 4వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో సందర్శకులకు అనుమతి

కైరో(ఈజిప్టు), నవంబరు 2: ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియం ఈజిప్టులోని కైరో నగరంలోప్రారంభం అయింది. మొత్తం 50వేల కళా కుద్యాలతో కూడిన ఈ మ్యూజియం సందర్శకులను విపరీతంగా ఆకర్షిస్తోంది. ఈ మ్యూజియం నిర్మాణానికే దశాబ్దకాలం పట్టింది. సుమారు 24 వేల చదరపు మీటర్ల వైశాల్యంలో నిర్మించిన ఈ మ్యూజియంలో పురాతన కళాఖండాలన్నింటినీ నిక్షిప్తంచేసారు. బిలియన్ డాలర్లు అంటే సుమారు 83 వేలకోట్ల రూపాయలకుపైగా వ్యయంచేసి ఈ పురావస్తుశాలను నిర్మించారు. ప్రపంచ నేతలు, ప్రభుత్వాధినేతలు, రాజులు, బౌద్ధమత సన్యాసులు మొత్తం సెలబ్రిటీలందరూ గ్రాండ్ ఓపెనింగ్‌కు హాజరవుతున్నారు. మానవ సంస్కృతి, నాగరికతలకు చిహ్నంగా ఈ మ్యూజియం నిలిచిందని ఈజిప్టు నేత అహ్మద్ ఎల్‌సిసి ప్రకటించారు. గడచిన రెండేళ్లనుంచి పరిమిత సందర్శకులకే అనుమతి నిస్తున్నా ఈ మంగళవారం నుంచి ప్రవేశాలకు అనుమతిస్తున్నారు. గడచిన రెండువారాలుగా ఈ పురావస్తుశాలను మూసివేసి ఉంచారు. ఆరు అంతస్తుల్లో ఏర్పాటుచేసిన ఈ పురావస్తుశాలలో ప్రాచీన విగ్రహాలే ఎక్కువ కనిపిస్తాయి. మ్యూజియం నుంచి సమీపంలో ఉన్న పిరమిడ్లు కూడా కనిపించే దృశ్యాలు పర్యాటకులు, సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ పురావస్తుశాలలో 12 ప్రధాన గ్యాలరీలున్నాయి. ప్రాచీన చరిత్ర నుంచి రోమన్ కాలం నాటివరకూ ఉన్న ప్రధాన కళాకుద్యాలన్నింటినీ ఏర్పాటు చేసారు. ఈజిప్టు రాజు తుతాన్‌ఖమున్ కాలంనాటి ఐదువేల కళాఖండాలను ప్రత్యేకించి ఏర్పాటుచేసారు. వీటిని 1922 కాలంలో లక్సర్ దక్షిణ ప్రనాంతంలో బ్రిటన్ పురావస్తు పరిశోధకుడు హౌవర్డ్ కార్టర్ గుర్తించారు. ప్రముఖ ఆర్కియాలిజిస్టు జహీ హవాస్ టుటన్‌ఖమెన్ కాలంనాటి కళాఖండాల సేకరణ అనితరసాధ్యమైనదని వీటిని ఏర్పాటు చేయడం ప్రభుత్వ కృషికినిదర్శనం అన్నారు. గత ఏడాదిలో ఈ మ్యూజియంను 15.7 మిలియన్లమంది పర్యాటకులు సందర్శిస్తే 2032 నాటికి ఈ సంఖ్య రెట్టింపు కాగలదని మ్యూజియం నిర్వాహకులు పేర్కొంటున్నారు.

# కడప- రేణిగుంట ఎన్‌హెచ్ నిర్మాణంలో తీవ్ర జాప్యం

- ప్రజలపై వందల కోట్ల అదనపు భారం
- ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చినా... వన్యప్రాణుల విభాగం అనుమతి పెండింగ్
- రూ.2,200 కోట్ల ప్రాజెక్టుకు మోక్షం ఎప్పుడు?

రాజంపేట, నవంబరు 2 ప్రభాతవార్త: జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ చరిత్రలోనే ఆలస్యమైన ప్రాజెక్టుగా ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల పరిధిలో మంజూరైన కడప- రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిలిచిపోనుంది. ఎందుకంటే ప్రాజెక్టు టెండర్లు పూర్తయి మూడేళ్లు కావస్తున్న ఇంతవరకు అతీగతి లేదు. పర్యావరణ అనుమతులు లభించి ఏడాది దాటింది. అయితే కీలకమైన సెన్సిటివ్ జోన్‌గా వన్యప్రాణుల విభాగం నుంచి క్లియరెన్స్ ఇంకా లభించకపోవడంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది. ఫలితంగా ఈ రహదారి నిర్మాణంపై అదనంగా వందల కోట్ల భారం పడనుంది.

కడప- రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే 2023 24 ఆర్థిక సంవత్సరంలో మంజూరు అయింది. రూ.2200 కోట్ల నిర్మాణ వ్యయంతో పనులు చేపట్టారు. ప్రాజెక్టులు రెండు ప్యాకేజీలుగా విభజించారు. ఇదే ఏడాది ఈ ప్రాజెక్టుకు జులై 8న 1ప్యాకేజీని కడప బైపాస్ రోడ్డు నుంచి చిన్నపురంపాడు వరకు 64.2కి.మీ దూరం నిర్మించేందుకు రూ.1200 కోట్ల రూపాయల వ్యయంతో టెండర్లు పిలిచారు. 2 ప్యాకేజీని ఆగస్టు 1న చిన్నఓరంపాడు నుంచి రేణిగుంట వరకు వెయ్యి కోట్ల అంచనా వ్యయంతో 57.7 కిలోమీటర్లు దూరం నిర్మించేందుకు టెండర్లు పిలిచారు. రెండు సంవత్సరాల్లో ప్రాజెక్టులు పూర్తి చేసి 2024లో జాతికి అంకితం చేయాలని ఎన్‌హెచ్‌ఏఐ నిర్ణయించింది. ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంలో భాగంగా చెయ్యేరు నదిపై భారీ వంతెనను నిర్మించనున్నారు. సెట్టిగుంట నుంచి 2.5 కిలోమీటర్లు, మామండూరు నుంచి 2.3 కిలోమీటర్లు, రేణిగుంట చెక్‌పోస్ట్ వరకు 3.2కి.మీ బైపాస్ రోడ్లు, 2 రైలు ఓవర్ బ్రిడ్జి(ఆర్ఓబి)లు కూడా నిర్మిస్తారు. 42 చోట్ల అండర్‌పాసులను ఏర్పాటు చేస్తారు. టెండర్లలో విజయవాడకు చెందిన లక్ష్మీ ఇన్‌ఫ్రా సంస్థ ఈ పనులను కైవసం చేసుకుంది. ఈ మేరకు 2023లోనే పనులు కూడా ప్రారంభమయ్యాయి. మొదటి విడత పర్యావరణ అనుమతులు కూడా లభించాయి. అయితే సెన్సిటివ్ జోన్ కింద పనులు చేపట్టేందుకు అనుమతులు లభించలేదు. ఈ ఏడాది ప్రారంభంలో వన్యప్రాణులకు విభాగానికి చెందిన ఉన్నతాధికారులు ఈ రహదారిని పరిశీలించారు. ప్రపంచంలోనే అరుదైన వన్యప్రాణులు ఉన్న ఈ అటవీ ప్రాంతంలో అనుమతులు ఇవ్వాలంటే రహదారిలో అండర్ పాసులు ఎక్కువగా నిర్మించాలని ఉన్నతాధి కారులు తేల్చి చెప్పారు. వన్యప్రాణులు రహదారి నుంచి అటువైపు ఇటువైపు తిరిగేలా రహదారి నిర్మాణం ఉండాలని సూచించారు.

రహదారి నిర్మాణానికి 10 షరతులు కూడా పెట్టినట్లు సమాచారం. ఆ తర్వాత ఏమైందో కానీ ఇప్పటికీ ఈ రహదారికి సంబంధించి వన్యప్రానుల విభాగం నుంచి ఇంకా అనుమతులు లభించనట్లు తెలుస్తోంది. రెండు నెలల క్రితం రాష్ట్రానికి మంజూరైన జాతీయ రహదారణ పనులకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్షి ంచారు. అందులో తీవ్ర జాప్యమైన కడప రేణిగుంట గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం కూడా ప్రస్తావించారు. ఈ రహదారికి సంబంధించిన క్లియరెన్స్ పనులు త్వరగా చూడాలని సంబంధిత మంత్రులకు సూచించారు. కేంద్ర మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర మంత్రులకు కూడా ఈ పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించినట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు ఎలాంటి అనుమతులు లభించలేదని స్పష్టమైన సమాచారం. ప్రాజెక్టు మూడేళ్లు ఆలస్యమైన నేపథ్యంలో ఈ రహదారి నిర్మాణంపై వందల కోట్ల అదనపు భారం పడనుంది.

ఈ ప్రాజెక్టు టెండర్లు పూర్తయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి సంబంధించి పనులు చేపట్టేందుకు నిర్దేశించే ఎస్ఎస్ఆర్ రేట్లు కూడా రెండుసార్లు మారాయి. దీనివల్ల ఎంత తక్కువ అన్నా రూ.400-500 కోట్ల అదనపు భారం ఈ ప్రాజెక్టు నిర్మాణం పై పడనుంది. కొత్త రహదారి పనులు ప్రారంభించక ముందే జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఈ రహదారిని మర్చిపోయింది. ఫలితంగా గత కొంతకాలంగా ప్రయాణికులు దారుణ రోడ్డుతో రోడ్డుతో నరకం చూస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా మారింది. జాతీయ రహదారి ఏర్పడిన మోకాటి లోతు గుంతలతో వాహనదారులు అష్ట కష్టాలు పడుతున్నారు. రహదారి అభివృద్ధికి నిధులు మంజూరైనా గుత్తేదారు పనులు చేపట్టేందుకు జాప్యం చేశారు. ఇకనైనా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంతోపాటు రాష్ట్రంలోని బిజెపి నాయకులు కడప- రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణంపై చొరవ చూపి త్వరగా పనులు ప్రారంభించేలా చూస్తారని ఆశిద్దాం.



ప్రస్తుత కడప రేణిగుంట జాతీయ రహదారి దారుణ పరిస్థితి

# మావోయిస్టులు ఆయుధాలు వదిలిపెట్టి లొంగిపోవాలి

### వీడియో విడుదల చేసిన మల్లోజుల వేణుగోపాల్

హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త: మహారాష్ట్ర సిఎం దేవేంద్ర పడ్నవీస్ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ సంచలన వీడియో విడుదల చేశారు. అజ్ఞాతంలో వున్న మావోయిస్టు నాయకులు, కిందిస్థాయి కేడర్ తమ ఆయుధాలతో పోలీ సులకు లొంగి పోవాలని ఆ వీడియోలో ఆయన పిలుపునిచ్చారు. మహారాష్ట్ర పోలీసు హెడ్ క్వార్టర్స్ నుంచి ఈ శనివారం రాత్రి ఈ వీడియో విడు దల చేశారు. విప్లవానికి సేవ చేయాలని వున్న మావోయిస్టులంతా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన కోరారు. సెప్టెంబరు 16వ తేదీన తాను సాయుధ పోరాటాన్ని నిలిపి వేస్తున్నట్లు ప్రకటించినట్లుగా మల్లోజుల తెలిపారు. తాను తీసుకున్న నిర్ణయాన్ని తనతో పాటు వచ్చిన 60 మంది సహచరులు సమర్థించారని, తామంతా ఆయుధాలను విడిచి పెట్టామని, జనజీవన స్రవంతిలో కలిశామని మల్లోజుల తెలిపారు. తాము తీసుకున్న నిర్ణయాన్ని ఆదివాసి శ్రేయోభిలాషులు అర్థం చేసుకుని తమకు మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. మావోయిస్టు పార్టీలో ఆయుధాల తో వున్న వారు జనజీవన స్రవంతిలో కలవాలనుకుంటే వెంటనే తనను సంప్రదించాలని ఆయన కోరారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను తమ పార్టీ కేంద్ర కమిటీ గుర్తిస్తున్నా, పోరాట పంథాను మార్చుకోవడానికి మాత్రం సిద్ధంగా లేదని మల్లోజుల ఆవేదన చెందారు. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా అనేకచోట్ల పనిచేస్తున్న మావోలు ఆయుధాలను వదిలేసి. సాయుధ పోరాటాన్ని విడనాడాలని ఆయన కోరారు. దీంతో పాటు ప్రజల మధ్యకు రావాలని, వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. సాయుధ పోరాటంతో తమ లక్ష్యాలను ఎన్నటికీ సాధించలేమని, ఈ విషయాన్ని కామ్రేడ్లు అర్థం చేసుకోవాలని, మావోలు మారిన పరిస్థితుల్లో ప్రజల మధ్య వుంటూ వారి సమస్యల కోసం పో రాటం చేయాల్సిన అవసరం, సమయం వచ్చిందని ఆయన వెల్లడించారు. ఇది సోషల్ మీడియా యుగమని, దీనిని మావోయిస్టులంతా అర్థం చేసుకోవాలని మల్లోజుల కోరారు.

# డ్రగ్స్, గంజాయిని తరిమికొట్టాలి

- గంజాయి స్మగ్లర్లను టెర్రరిస్టులుగా భావిస్తున్నాం
- 1435 మంది గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేసాం
- గంజాయి స్మగ్లర్స్ ఆస్తులను జప్తు చేస్తున్నాం
- విశాఖలో డిజిపి హరీష్ కుమార్ గుప్తా పిలుపు
- రైళ్లు, బస్సుల్లో విస్తృతంగా తనిఖీలు
- విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



విశాఖ క్రైమ్, నవంబరు 2 ప్రభాతవార్త: యువత డ్రగ్స్, గంజాయిని తరిమికొట్టాలని డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్నారు. ఆదివారం విశాఖలోని పరదేశీపాలెం డంపింగ్ యార్డులో భారీ ఎత్తున గంజాయిని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో డిజిపి హరీష్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ విశాఖలోని పలు కేసుల్లో పట్టుబడ్డ రూ.5.21 కోట్ల విలువ చేసే 10,147. 590 కేజీలు, 19.31 లీటర్ల హాష్ ఆయిల్, 1 కేజీ ఓపియంలను తగల బెట్టామని అన్నారు. మొత్తం 533 గంజాయి కేసుల్లో 1435 నిందితులను అరెస్ట్ చేశాం అన్నారు. అందులో 712 విశాఖలో అరెస్ట్ చేయగా, మిగతా 332 ఏపీలో మిగతా జిల్లాలకు చెందినవారనీ, మిగిలిన 391 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని ఆయన తెలిపారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి కేసులో అరెస్టైన వారి ఆస్తులను జప్తు చేస్తామన్నారు. స్మగ్లర్లు సింతటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్నారనీ వాటిని యువత కొనుగోలు చేస్తే ఆ డబ్బులు టెర్రరిస్టులకు చేరుతుందనీ, ఆ విధంగా టెర్రరిస్టులను ప్రోత్సహించినట్లు అవుతుందని చెప్పారు. కాబట్టి యువత డ్రగ్స్, గంజాయిని తరిమికొట్టాలి అని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో గంజాయి పూర్తిగా నిర్మూలన జరుగుతుంది. చెక్ పోస్టులను బలోపేతం చేస్తున్నాం అన్నారు. గంజాయి స్మగ్లర్లను టెర్రరిస్టులుగా భావిస్తున్నామన్నారు. ఎన్డీపీఎస్ యాక్ట్ ద్వారా గంజాయి స్మగ్లర్స్ ఆస్తులను జప్తు చేస్తున్నాం అన్నారు. యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డిజిపి విజ్ఞప్తి చేసారు. ఈగల్ టీమ్స్ ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ హాండ్స్ పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని హరీష్ గుప్తా పేర్కొన్నారు.

అనంతరం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ గంజాయిని అరికట్టేందుకు దాకమర్రి, సత్తరువు, రామాటాకీస్, రైల్వే స్టేషన్, దేశపాత్రునిపాలెం, దువ్వాడ సెక్టర్ 1, సారిపల్లి, పినగాడిల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 15 నెలల్లో 14 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గంజాయి కేసుల్లో 533 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. 647 మంది డ్రగ్ నేరస్తులపై షీట్స్ తెరిచినట్టు చెప్పారు. గంజాయిని నియంత్రించడానికి రైల్వే పోలీస్, ఆర్పీఎఫ్, పాకెర్స్ అండ్ మూవర్స్, కొరియర్ సర్వీసెస్, ఎకనామిక్ సర్వీసెస్, ఏపీఎస్ఆర్టీసీ విభాగాలతో కలిసి ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి వచ్చే బస్సులు, రైళ్లను విస్తృతంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. 15 డ్రోన్ కెమెరాలతో విశాఖలో ఏరియల్ సర్వే చేసి గంజాయిని గుర్తించి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మాదక ద్రవ్యాలను కనిపెట్టడానికి 9 పోలీస్ శునకాలతో నిత్యం తనిఖీలు చేస్తునట్టు చెప్పారు. గంజాయి కేసుల దర్యాప్తు కోసం సిబ్బందికి రెగ్యులర్‌గా శిక్షణా తరగతులను నివహిస్తునట్టు చెప్పారు. అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తునట్టు చెప్పారు. ప్రతి కళాశాలలో ఈగల్ టీమ్స్ ఉత్సాహంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. పీ.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పరదేశీ పాలెం డంపింగ్ యార్డులో నార్త్ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన గంజాయి డిస్ట్రక్షన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిందేర ప్రసాద్, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, డీసీపీలు మేరీ ప్రశాంతి, లతా మాధురి, ఎడిసిపిలు, ఏసిపిలు, సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రుల నుంచి క్షతగాత్రుల డిశ్చార్జి

### పలాస సిహెచ్ సిలో 11మందికి కొనసాగుతున్న చికిత్స

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి, నవంబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి: శ్రీకాకుళం జిల్లా పలాస కాశీబుగ్గ ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో గాయపడి చికిత్స అనంతరం కోలుకున్న వారిని ఇళ్లకు పంపుతున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. క్షతగాత్రులకు అందిస్తున్న వైద్యంపై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ సమీక్షి ంచారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. "పలాస కిడ్నీ రీసెర్చి సెంటర్ అండ్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్‌లో చికిత్స కోసం శనివారం చేరిన వారికి వైద్యులు ఉత్తమ సేవలు అందించారు. ఎక్స్‌రేలు, ఇతర పరీక్షలు చేసిన అనంతరం వారికి అందించిన చికిత్సతో పూర్తిగా కోలుకున్న 15 మందిని వైద్యులు ఇళ్లకు పంపించారు. పలాస సామాజిక ఆసుపత్రిలో ప్రస్తుతం 11 మంది చికిత్స పొందుతున్నారు. వైద్యులు అందిస్తున్న చికిత్సతో బాగా కోలుకుంటున్న వీరిలో ఇద్దరు, ముగ్గురు మినహా మిగిలిన వారు మూడు రోజుల్లోగా డిశ్చార్జి అయ్యే అవకాశం ఉంది. వీరికి చికిత్స అందించే విషయంలో వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు" అని మంత్రి తెలిపారు. పలాస సీహెచ్సీలో చికిత్స పొందుతున్న వారిలో ఒకరిని ఆదివారం శస్త్రచికిత్స నిమిత్తం శ్రీకాకుళంలోని జెమ్స్ ఆసుపత్రికి రిఫర్ చేశారు.

# మంత్రాల అనుమానంతో గొడ్డలితో దారుణహత్య

### తెలంగాణలో అమానుష ఘటన



తిర్యాని, నవంబరు 2, ప్రభాతవార్త : మండలంలోని పీట్టగూడ గ్రామంలో శనివారం రాత్రి దారుణ హత్య సంఘటన చోటుచేసుకుంది. మంత్రాలు చేస్తున్నారనే అనుమానంతో ఓ వ్యక్తిని గొడ్డలితో దాడి చేసి హతమార్చిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. రెబ్బెన సీఐ సంజయ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగి గ్రామ పం చాయతీ పరిధిలోని పిట్టగూడకు చెందిన హన్మంత్ రావు (50) శనివారం రాత్రి అదే గ్రామానికి చెందిన సీడాం వినోద్ ఇంటి దగ్గరగా వెళ్తుండగా, అతనిపై మంత్రాలు చేస్తున్నాడనే అనుమానంతో వినోద్ మధ్య మాటామాటా పెరిగి గొడవకు దారి తీసింది. ఈ క్రమంలో వినోద్ గొడ్డలితో హన్మంత్ రావుపై దాడిచేసి దారుణంగా హతమార్చాడు. ఈ ఘటనను గమనించిన హన్మంత్‌రావు భార్య బొజ్జ బాయి అడ్డుకునే ప్రయత్నం చేయగా, ఆమెపై కూడా దాడి చేయదానికి యత్నించాడు. ఆమె ప్రాణ భయంతో ఇంట్లోకి పరుగెత్తి తలుపు వేసుకుంది.

# కాపులపై వివక్షను ఆపండి

విజయవాడ, నవంబరు 2, ప్రభాతవార్త: ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో కాపులపై విపరీత వివక్ష ప్రదర్శిస్తున్నారని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర చైర్మన్ చనమల్ల ప్రసాదరావు, కన్వీనర్ రావి శ్రీనివాస్‌లు ఆరోపించారు. వెంటనే ఈ వివక్షను ఆపాలంటూ కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను కోరారు. ఆదివారం విజయవాడలోని ఓ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలోనూ, వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలోనూ మాదిరి ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కూడా కాపులపై వివక్ష పెద్ద ఎత్తున సాగుతోందని ఆరోపించారు. సినీనటుడు చిరంజీవిని దూషించడం తదితర అంశాలను ప్రస్తావిస్తూ తమపై ఈ వివక్షను వెంటనే ఆపాలని ముఖ్యమంత్రిని కోరారు.

# 'సర్' పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం

### ఇసి చర్యను ఘాటుగా విమర్శించిన విజయ్

### డిఎంకె నిర్వహించిన అఖిలపక్షానికి గైర్హాజరు



చెన్నై, నవంబరు 2: తమిళనాడులో అధికార డీఎంకే పార్టీకి, నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్‌కు మధ్య రాజకీయ వేడి రాజుకుంది. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై చర్చించేందుకు డీఎంకే ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాన్ని విజయ్ బహిష్కరించారు. ఈసీ చేపట్టిన ఈ సవరణ ప్రక్రియ పూర్తిగా 'రాజ్యాంగ విరుద్ధం, రాజకీయ ప్రేరేపితం, ప్రజాస్వామ్యానికి పెనుముప్పు' అని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజ మెత్తారు. ఈ మేరకు విజయ్ ఒక ఘాటైన ప్రకటన విడుదల చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ వల్ల గతంలో బీహార్‌లో జరిగినట్లే తమిళనాడులో కూడా లక్షలాది మంది మైనారిటీ ఓటర్లను జాబితా నుంచి తొలగించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 30 రోజుల వ్యవధిలో రాష్ట్రంలోని 6.36 కోట్ల మంది ఓటర్ల వివరాలను ఎలా ధ్రువీకరిస్తారని ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు. ఈసీ చర్యల్లో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి లోపించాయని, ఇంతటి హడావుడి ప్రక్రియ ప్రజల ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని అన్నారు. డీఎంకే ప్రభుత్వంపై కూడా విజయ్ తీవ్ర విమర్శలు చేశారు. వారిపై ఉన్న అవినీతి ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే డీఎంకే ఈ అఖిలపక్ష సమావేశ నాటకానికి తెరలేపిందని ఆరోపించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా కోసం విజయ్ ఏడు కీలక సూచనలను కూడా ప్రతిపాదించారు. జాబితాలోని తప్పులను సరిదిద్దడం, నకిలీ ఓట్లను తొలగిం చడం, అర్హులైన ప్రతి ఒక్కరినీ చేర్చడం, వయస్సు చిరునామా ధ్రువీకరణకు ఆధార్ కార్డును అంగీకరించడం, తుది జాబితాను రాజకీయ పార్టీలకు, ప్రజలకు డిజిటల్‌గా అందుబాటులో ఉంచడం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ ప్రక్రియలో అవకతవకలు జరగ కుండా స్థానిక ప్రతినిధులు, స్వతంత్ర పరిశీలకులను భాగస్వాములను చేయాలని ఇసిని కోరా రు. ప్రజల ప్రజాస్వామ్య హక్కులను కాపాడేం దుకు తమ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేసిన విజయ్, నిజమైన ఓటర్లను తొలగించ కుండా చూసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని పర్యవేక్షిస్తామని ప్రకటించారు.



# విజయవాడ దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ భవానీ దీక్షల పోస్టర్ ఆవిష్కరణ

ఇంద్రకీలాద్రి, నవంబరు 2 ప్రభాతవార్త: దుర్గమ్మ వారి ఆలయంలో శ్రీ భవానీ దీక్షల పోస్టర్, కర పత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన సమావేశంలో ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ పాలకమండలి సభ్యులు, ఏఇఓలు, వైదిక కమిటీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ భవానీ దీక్షల కార్యక్రమంతో పాటు, డిసెంబర్ 4న మార్గశిర పూర్ణిమ నాడు కలశజ్యోతి ఉత్సవాలు కార్యక్రమ నిర్వహణ, డిసెంబర్ 11న భవానీ దీక్షల విరమణలు, అగ్నిప్రతిష్టాపన, శతచండీయాగం, గిరిప్రదక్షణలు కార్యక్రమ ప్రణాళిక తదితర అంశాలపయిన విస్తృతంగా చర్చించారు. అలాగే కార్తీక పౌర్ణమి పర్వదినాన నవంబర్ 5న కార్తీక దీపోత్సవం ఏకాంతంగా నిర్వహిస్తామని భక్తులకు పాల్గొనే అవకాశం లేదని ఇఓ తెలిపారు. కార్యక్రమంలో ఏసిపిలు రామచంద్రరావు, దుర్గారావు, వన్‌టౌన్ సిఐ గురుప్రకాష్, ట్రాఫిక్ సిఐ ఉమామహేశ్వం రావు, స్థానాచార్య శివప్రసాద్ శర్మ, వైదిక కమిటీ సభ్యులు షణ్ముఖశాస్త్రి, విఎస్ మహర్షి, ఇఇలు కోటేశ్వరరావు, రాంబాబు, ఎఇఓలు చంద్రశేఖర్, సుధారాణి, రమేష్‌బాబు, వెంకట్‌రెడ్డి, గంగాధర్, శ్రీనివాస్, తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

### కార్తీకపౌర్ణమిన కోటి దీపోత్సవం

ఈనెల 5న కార్తీకపౌర్ణమి పర్వదినాన 500 మంది సేవాదళ్ సభ్యులతో కోటి దీపోత్సవం నిర్వహిస్తామని ఇఓ, చైర్మన్‌లు తెలిపారు. ఉదయం గిరి ప్రదక్షణ, సాయంత్రం శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్ద జ్వాలాతోరణం జరుగుతాయన్నారు.

దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం కార్తీకమాస పూజలు వేదోక్తంగా నిర్వహించారు. ఇఓ, చైర్మన్లు కార్యక్రమంలో పాల్గొనగా వేదపండితులు అర్చనలు చేశారు. కార్తీకమాస పూజల్లో భక్తులు పాల్గొనాలని ఇఓ చైర్మన్లు తెలిపారు. సహస్ర దీపకాంతులతో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను ఊంజల్ సేవ లందుకుని అనుగ్రహించారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా సహస్ర లింగార్చన సేవలో పాల్గొనాలని భక్తులకు ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ బొర్రా రాధాకృష్ణలు తెలిపారు. అర్చక స్వాములు వేదమంత్ర పఠనాలతో శ్రీ స్వామి వారికి సేవలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. సాయంసంధ్యా కాలంలో శ్రీ స్వామి అమ్మవార్లు ఊంజల్‌పై భక్తుల సేవలందుకుని అనుగ్రహించారు. ఈ సందర్భంగా చతుర్వేద పఠనాలు పండితులు చేశారు. ఆదివారం శ్రీ అమ్మవారి ఆలయంలో లోకరక్షణార్ధం సూర్యోపాసన సేవ నిర్వహిం చారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్న దాన పథకాకిని హైదరాబాద్‌కు చెందిన నరేష్, కావ్య దంపతులు రు.5లక్షల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# నిజామాబాద్‌లో మహిళ హత్య

హైదరాబాద్, నవంబరు 2, ప్రభాతవార్త: నిజా మాబాద్ జిల్లా నవీపేట మండలం మిట్టాపూర్ శివార్లలో శనివారం వెలుగుచూసిన గుర్తుతెలి యని మహిళ హత్యపై మిస్టరీ వీడలేదు. తల, కుడి చేయి, మరో చేయి వేళ్లు లేకుండా, నగ్నంగా పడివున్న మహిళ మృతదేహాన్ని మొదట ఒక రైతు గమ నించి పోలీసులకు సమాచారం ఇవ్వడం తెలిసిందే. ఆ మహిళపై అత్యాచారం జరిగి వుం టుందని పోలీసులు అనుమానించి ఆ కోణంలో విచారణ చేబట్టారు. హతురాలి వయస్సు 35 ఏళ్ల వరకు వుంటుందని పోలీసులు చెబుతున్నారు. హతురాలి తల ఘటనాస్థలంతో పాటు సమీప ప్రాంతంలోనూ కనపించక పోవడంతో పోలీసులు డ్రోన్ల సహాయంతో గాలింపు చేబట్టినా ఎలాంటి ఆచూకీ లభించలేదు. ఆమె కుడి చేతి కోసం గాలించినా ఆచూకీ దొరకలేదు. హతురాలి ఆచూకీ కోసం, నిందితుల వివరాల కోసం పది బృం దాలను రంగంలో దించారు. నిజామాబాద్‌తో పాటు సమీప ప్రాంతాలలో మహిళల మిస్సింగ్ కేసులపై దృష్టి సారించిన పోలీసులు హతురాలు వారిలో ఒకరు వుండి వుంటారేమోనని అను మాని స్తున్నారు. కాగా గత నెల 24న నిజామాబాద్ జిల్లాలో బాసర రహదారిపై ఓ మహిళను గుర్తు తెలియని దుండగులు అత్యాచారం చేసి, ఆ తరు వాత ఆమెపై పెట్రోల్ పోసి కాల్చి వేసిన ఘటన మరువక ముందే మరో మహిళను హత్య చేసి ఆమె తలను, కుడిచేతిని వేరుచేసి మరోచోట పడ వేసిన ఉదంతం సంచలనం రేపింది. బాసర రహ దారిపై హత్యకు గురైన మహిళ శవాన్ని మద్దేపల్లి గ్రామానికి చెందిన 30 యేళ్ల శ్యామలగా గుర్తిం చారు. ఆ మెను హత్య చేసిన వారు ఇంకా పట్టు బడలేదు.

3-11pg10.qxd OK OK:3-11pg10.qxd 1/1/02 7:09 AM Page 1



# హైలో ఓపెన్ సెమీ ఫైనల్లో ఓడిన ఉన్నతి




**న్యూఢిల్లీ:** హైలో ఓపెన్-2025, సెమీఫైనల్లో ఉన్నతి హుడా అద్భుత ప్రచారం ఓటమితో ముగిసింది. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో భారతదేశానికి చెందిన 17 ఏళ్ల ఉన్నతి హుడా హైలో ఓపెన్‌లో ఇండోనేషియాకు చెందిన పుత్రి కుసుమా వార్దానీ చేతిలో 7-21, 13-21 తేడాతో ఓడిపోయింది. వరుస గేమ్‌లలో ఓటమి పాలైనప్పటికీ, ఈ యువ భారత క్రీడాకారిణి ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ప్రత్యర్థులపై అద్భుతమైన పరిణతి మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించింది. అంతకు ముందు 47 నిమిషాల క్వార్టర్ ఫైనల్ పోరులో చైనీస్ తైపీకి చెందిన నాల్గవ సీడ్ హ్సి యాంగ్ టి లిన్‌ను 22-20, 21-13 తేడాతో ఓడించడం ద్వారా ఉన్నతి తన యువ కెరీర్‌లో అత్యుత్తమ విజయాలలో ఒకటిగా నిలిచింది. ప్రపంచ 34వ ర్యాంక్‌లో ఉన్నతి, పదునైన నెట్ ప్లే, స్మార్ట్ ప్లేస్‌మెంట్ మరియు ఒత్తిడిలో బిడబ్ల్యుఎఫ్ ర్యాంకింగ్స్‌లో తన కంటే పది స్థానాలు పైన ఉన్న టి లిన్‌ను అధిగమించింది. ఈ విజయం ఈ సంవత్సరం ప్రారంభంలో మలేషియా మాస్టర్స్‌లో టి లిన్ చేతిలో జరిగిన ఓటమికి ప్రతీకారం తీర్చుకున్నట్లయింది. ఆమె మొదటిసారి సూపర్ 500 సెమీఫైనల్‌కు చేరుకుంది. ఇక పురుషుల సింగిల్స్ డ్రా లో తీవ్రంగా పోరాడిన క్వార్టర్ ఫైనల్ ఓటములతో లక్ష్య సేన్, ఆయుష్ శెట్టి మరియు కిరణ్ జార్జ్ అందరూ నిష్క్రమించారు.



### సూపర్ వెల్టర్‌వెయిట్ బౌట్‌లో..
# నిశాంత్ అద్భుత ఆరంభం

**న్యూఢిల్లీ:** జువాన్ కార్లోస్ కాంపోస్ మెడినాపై ఆధిపత్య విజయంతో భారత్ బాక్సింగ్ స్టార్ నిశాంత్ దేవ్ తన ప్రయాణాన్ని ప్రారంభించాడు. ఫ్లోరిడాలోని ఓర్లాండోలో జరిగిన 10 రౌండ్ల సూపర్ వెల్టర్‌వెయిట్ బౌట్‌లో 23 ఏళ్ల భారత బాక్సర్ ఏకగ్రీవ నిర్ణయం ద్వారా మెక్సికోకు చెందిన జువాన్ కార్లోస్ కాంపోస్ మెడినాను ఓడించాడు. తద్వారా ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో తన అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్న అతను, వారి సూపర్ వెల్టర్‌వెయిట్ పోటీలో 10 రౌండ్లలోనూ ఆధిపత్యం చెలాయించిన తర్వాత తన ప్రొఫెషనల్ రికార్డును 4-0 (2 కెఒలు)కి మెరుగుపరుచుకున్నాడు. ఈ పోరాటం అనంతరం వీరిద్దరూ 60-54తో స్కోర్ చేశారు. దేవ్ పదునైన ఫుట్‌వర్క్, స్ఫుటమైన జాబ్‌లు మరియు వ్యూహాత్మక ఖచ్చితత్వాన్ని ప్రదర్శించాడు, మెక్సికన్ ప్రత్యర్థిని రక్షణాత్మకంగా ఉంచాడు. మెడినా సామర్థ్యంతో ఉన్నప్పటికీ, నిశాంత్ అతనిని విస్తృత తేడాతో ఓడించాడు, 200 కంటే ఎక్కువ పంచ్‌లతో సత్తా చూపించాడు. ఎటువంటి నాక్‌డౌన్‌లు లేకుండా ప్రారంభం నుండి ముగింపు వరకు ఇదే టెంపోను కొనసాగించాడు. న్యూయార్క్ మరియు ఫిలడెల్ఫియాలో విజయవంతమైన విజయాల తర్వాత, 2025 ప్రారంభంలో ప్రొఫెషనల్‌గా మారిన తర్వాత ఈ పోరాటం అతని నాలుగో విజయాన్ని కొనసాగించింది.

### ఇండోనేసియా వ్యక్తిగత ఈవెంట్లలో
# నవీన్, నిత్య, మనీషా, నితేష్‌లకు టైటిళ్లు

**న్యూఢిల్లీ:** ఇండోనేషియా పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్-2025లో వివిధ వ్యక్తిగత విభాగాల్లో భారత్‌కు చెందిన నలుగురు ప్లేయర్లు టైటిళ్లను కైవసం చేసకున్నారు. వీరిలో నవీన్ శివకుమార్, నిత్య శ్రీ వివన్, మనీషా రామదాస్, నితేష్‌లు వ్యక్తిగత స్వర్ణాలు సాధించారు. ఇక 2 సార్లు పారాలింపిక్ ఛాంపియన్‌ను ఓడించి భారత్ షట్లర్ నవీన్ శివకుమార్



స్వర్ణ పతకాన్ని సాధించాడు. ఆదివారం జరిగిన ఇండోనేషియా పారా బ్యాడ్మింటన్ ఇంటర్నేషనల్‌లో పారా షట్లర్ నవీన్ శివకుమార్ రెండుసార్లు పారాలింపిక్ ఛాంపియన్ లూకాస్ మజుర్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకున్నాడు. అతను తన ఐదవ మ్యాచ్‌లో ఫ్రెంచ్‌పై తొలిసారి విజయం సాధించి 17-21, 23-21, 21-12 తేడాతో మూడు గేమ్‌ల పోరాట విజయంతో ఎమ్ఎస్ ఎస్ఎల్4 టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. ఇక నిత్య శ్రీ శివన్ (ఎస్‌హెచ్6), మనీషా రామదాస్ (ఎస్‌యు5), నితేష్ కుమార్ (ఎస్ఎల్3) కూడా వ్యక్తిగత టైటిళ్లను గెలుచుకోవడంతో భారత్ ఇతర విభాగాలలో తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. ఫైనల్లో నిత్య 21-14, 21-13 తేడాతో పెరువాన్ గియులియానా పోవెడ్ పై విజయం సాధించింది.

అలాగే పారాలింపిక్ ఛాంపియన్ నితేష్ కుమార్ ఫైనల్లో డేనియల్ బెథెల్ పై వాకోవర్ అందుకున్నాడు. మరోవైపు మనీషా రామదాస్ ఫైనల్‌లో తన తోటిదేశస్థురాలైన తులసిమతి మురుగేషన్‌ను ఓడించి (12-21, 22-20, 21-14) ఈ సంవత్సరంలో తన నాలుగో టైటిల్‌ను గెలుచుకుంది.



# రాబోయే ఐపిఎల్‌లో కొత్త కెప్టెన్స్

### భారీ మార్పుల్లో ఫ్రాంచైజీలు

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2026 సీజన్ సమీపిస్తున్న కొద్దీ, అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల కెప్టెన్సీ మార్పులపై సంబంధిత ఫ్రాంచైజీల యాజమాన్యాలకు సందేహాలు ఉన్న క్రమంలో ఆసక్తి సంతరించుకుంది. కోల్‌కతా నైట్ రైడర్స్‌లో అజింక్య రహానే కెప్టెన్సీ భవిష్యత్తు అనిశ్చితంగా కనిపిస్తోంది. ప్రస్తుతం జట్టు యాజమాన్యం వెంకటేష్ అయ్యర్ వంటి యువ కెప్టెన్సీ ఎంపికలను అన్వేషిస్తున్నట్లు సమాచారం.

మెగా వేలం వస్తున్నందున, కెప్టెన్సీలో మార్పు వచ్చే అవకాశం ఉంది. ఢిల్లీ క్యాపిటల్ ఇటీవల ఐపీఎల్‌లో చాలా బలంగా కనిపించినా అక్షర్ పటేల్‌పై నాయకత్వంలో జట్టు అ ప్రకారం ఆడలేదు. అదేవిధంగా, రిషబ్ పంత్ జట్టును విడిచిపెట్టిన తర్వాత అక్షర్ ను కెప్టెన్‌గా నియమించారు. అయితే అతని నాయకత్వ లక్షణాలపై నమ్మకాలు సన్నగిల్లడంతో వచ్చే ఐపీఎల్‌కు కెప్టెన్సీలో మార్పు ఉంటుందని అంచనా. రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఖరీదైన ఆటగాడు. కానీ అతని ప్రదర్శన లక్నో సూపర్ జెయింట్స్ అవసరాలకు తగ్గట్టుగా లేదు. దీని కారణంగా యాజమాన్యం మరొక నాయకత్వ ఎంపిక కోసం వెతకవచ్చు. ఇక ఐపీఎల్ 2026కి ముందు రాజస్థాన్ రాయల్స్‌లో సంజు సామ్సన్ భవిష్యత్తుపై చర్చనీయాంశంగా మారింది. జట్టు మేనేజ్‌మెంట్‌తో విభేదాల తర్వాత అతన్ని విడుదల చేయాలని లేదా ట్రేడ్ చేయాలని కోరింది. దీని కారణంగా రాబోయే ఐపీఎల్ సిరీస్‌లో రాజస్థాన్ జట్టు కెప్టెన్సీలో మార్పు ఉంటుందని భావిస్తున్నారు.

చెన్నై సూపర్ కింగ్స్‌కు రుతురాజ్ గైక్వాడ్ తరువాతి తరం నాయకుడిగా స్థిరపడ్డాడు. విధానం, వ్యూహాత్మక పరిణతి, స్థిరమైన ప్రదర్శన అతనికి ఎమ్ఎస్ ధోని పూర్తి మద్దతును సంపాదించిపెట్టాయి. ఏదైనా గాయం లేదా వాణిజ్య ఆశ్చర్యాలను మినహాయించి, రుతురాజ్ వచ్చే ఐపీఎల్ వరకు కెప్టెన్‌గా కొనసాగడం ఖాయం.

# గెలిచిన టీమిండియా

### మూడో టి20లో 5 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో మూడో మ్యాచ్‌లో భారత జట్టు 9 బంతులు మిగిలి ఉండగానే 5 వికెట్ల తేడాతో అద్భుతమైన విజయం సాధించింది. ఆస్ట్రేలియా నిర్దేశించిన 187 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా 9 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా హోబర్ట్‌లో ఆదివారం జరిగిన మూడో మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టు



187 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ (3 వికెట్లు), వరుణ్ చక్రవర్తి (2 వికెట్లు) అద్భుతంగా రాణించారు. అర్షదీప్ మొదటి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ (6) వికెట్‌ను తీసి, ఆ తర్వాత జోష్ ఇంగ్లిస్ (1) ను అవుట్ చేశాడు. వరుణ్ చక్రవర్తి కెప్టెన్ మిచెల్ మార్ష్ (11), మిచ్ ఓవన్‌లను అవుట్ చేశాడు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్లలో టిమ్ డేవిడ్ కేవలం 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చెలరేగి 74 పరుగుల (13వ ఓవర్ చివరి బంతికి ఔట్) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడాడు. ఆ తర్వాత మార్కస్ స్టోయినిస్ కూడా మెరుపు హాఫ్ సెంచరీతో 64 పరుగులు చేసి ఆస్ట్రేలియాకు 186 పరుగుల స్కోరు అందించాడు. 187 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత టాప్ ఆర్డర్ తడబడినప్పటికీ, మిడిల్ ఆర్డర్ పోరాటం వలన విజయం సాధ్యమైంది. భారత్ 33 పరుగుల వద్ద అభిషేక్ శర్మ (25) వికెట్‌ను, ఆ తర్వాత శుభ్‌మన్ గిల్ (15) వికెట్‌ను కోల్పోయింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (24), తిలక్ వర్మ (29) కూడా క్రీజులో ఎక్కువసేపు నిలబడలేకపోయారు. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 23 బంతులు ఎదుర్కొని, 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 49 పరుగులు (నాటౌట్) చేసి మ్యాచ్‌ను విజయతీరాలకు చేర్చాడు. ఈ ఫలితంతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో టీమిండియా నిలబడింది.

గ్లోబల్

# ఎఐ ప్రతిభ ఉన్నవారికే మైక్రోసాఫ్ట్‌లో ప్రాధాన్యం!



**న్యూయార్కు, నవంబరు 2:** వేలాది ఉద్యోగాల్లో గత ఏడాది కోతలు వేసిన టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్, ఇప్పుడు మళ్లీ నియామకాలను చేపడుతోంది. అయితే ఈసారి నియామక ప్రక్రియలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) నైపుణ్యాలు ఉన్నవారికే పెద్దపీట వేయనున్నట్లు కంపెనీ స్పష్టం చేసింది. ఇన్వెస్టర్ బ్రాడ్ గెర్స్ట్‌నర్‌తో జరిగిన పాడ్‌కాస్ట్‌లో మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల ఈ విషయాలు వెల్లడించారు. భవిష్యత్తులో తమ ఉద్యోగుల సంఖ్యను పెంచుతామని అన్నారు. అయితే, ఈ నియామకాలు స్మార్టర్, మోర్ లివరేజ్డ్ పద్ధతిలో ఉంటాయని, ఎఐ సాంకేతికతే దీనికి చోదకశక్తిగా నిలుస్తుందని తెలిపారు. 2025 జూన్ చివరి నాటికి మైక్రోసాఫ్ట్‌లో సుమారు 2.28 లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. గతంలో దాదాపు 15 వేల మందికి పైగా ఉద్యోగులను తొలగించినప్పటికీ, ఉద్యోగుల సంఖ్య దాదాపు స్థిరంగా ఉంది. దీనికి భిన్నంగా, ఎఐ బూమ్ రాకముందు 2022లో కంపెనీ తన ఉద్యోగుల సంఖ్యను 22 శాతం పెంచుకుంది. మైక్రోసాఫ్ట్ తన దృష్టిని ఎఐ మౌలిక సదుపాయాలు, భాగస్వామ్యాలు, మైక్రోసాఫ్ట్ 365 కోపైలట్, గిట్‌హబ్ కోపైలట్ వంటి టూల్స్‌పై పెట్టుబడులు పెట్టడం వల్లే నియామకాల వేగం తగ్గింది. ఇకపై భారీగా నియామకాలు చేపట్టే దశ ముగిసిందని, టార్గెటెడ్ స్కేలింగ్ దశ ప్రారంభమైందని నాదెళ్ల వివరించారు. ఎఐ సహాయంతో చిన్న బృందాలు కూడా అద్భుతమైన ఫలితాలు సాధించగలవని ఆయన అభిప్రాయపడ్డారు. ఉద్యోగులు చేసే ప్రతీ పనిలో ఎఐ వినియోగం తప్పనిసరి అని, ఇది ఒక అన్‌లెర్నింగ్, లెర్నింగ్ ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. డిమాండ్‌కు తగినట్లు నియామకాలు చేపట్టలేని పరిస్థితుల్లో, తమ కంపెనీ ఫైబర్ నెట్‌వర్క్ కార్యకలాపాలను నిర్వహించడానికి ఎగ్జిక్యూటివ్ ఎఐ ఏజెంట్లను ఎలా ఉపయోగించారో ఆయన ఉదాహరణగా చెప్పారు. ఇదిలా ఉండగా, ఈ ఏడాది కూడా మైక్రోసాఫ్ట్ తన ఉద్యోగులలో 4 శాతం, అంటే సుమారు 9వేల మందిని తొలగించిందని పలు నివేదికలు వచ్చాయి. ఈ కోతలు ముఖ్యంగా మైక్రోసాఫ్ట్ గేమింగ్ (ఎక్స్‌బాక్స్) విభాగంపై తీవ్ర ప్రభావం చూపాయి. వ్యూహాత్మక వృద్ధి రంగాలపై దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎక్స్‌బాక్స్ హెడ్ ఫిల్ స్పెన్సర్ తెలిపారు.

# రూ.5.73 లక్షల కోట్లకు చేరిన ఆర్థికలోటు!

**న్యూఢిల్లీ, నవంబరు 2:** కేంద్ర ఆర్థికలోటు మొదటి ఆరునెలల కాలంలో 5.73 లక్షల కోట్లకు పెరిగింది. బడ్జెట్ అంచనాల్లో 36.5శాతంగా ఉన్నట్లు కాగ్ నివేదిక విడుదలచేసింది. గత ఏడాది ఇదే కాలంలో ఆర్థికలోటు బడ్జెట్ అంచనాల్లో 29శాతంగా ఉంది. ప్రభుత్వం మొత్తం వ్యయం, మొత్తం రాబడులు మినహాయించగా వచ్చే మొత్తాన్ని లోటుగా పరిగణిస్తారు. కాగ్ గణాంకాలప్రకారం కేంద్రం మొత్తం రాబడులు సెప్టెంబరు నాటికి 17,30,216 కోట్లుగా ఉన్నాయి. 2026 ఆర్థికసంవత్సరం బడ్జెట్ అంచనాల్లో 49.5శాతంగా ఉన్నాయి. ఈమొత్తంలోనే పన్నురాబడులు రూ.12,29,370 కోట్లుకూడా ఉన్నాయి. పన్నేతర రాబడులు రూ.4,66,076కోట్లుగా ఉన్నాయి. ఇక నాన్ డెట్ మూలధన రాబడులు 34,770 కోట్లరూపాయలు వసూలు అయ్యాయి.



ఇక వ్యయాలపరంగాచూస్తే వడ్డీరూపంలోను, సబ్సిడీలపరంగా ఎక్కువ మొత్తం వ్యయం అయింది. మొత్తం ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలో వ్యయం 23,03,339 కోట్లుగా ఉంది. అంటే బడ్జెట్ అంచనాల్లో 45.5శాతం అని తెలుస్తోంది. ఈమొత్తంలోనే రెవెన్యూ ఖాతాకింద 17,22,593 కోట్లు వ్యయంచేయగా 5,80,746 కోట్లు మూలధన ఖాతా కింద వ్యయం పద్దులోనమోదయింది. రెవెన్యూ ఖాతాకింద వడ్డీచెల్లింపులే రూ.5,78,182 కోట్లవరకూ ఉన్నాయి. ఇక మేజర్ సబ్సిడీల రూపంలో రూ.2,02,367 కోట్లు ఉన్నట్లు కాగ్ వివరించింది. ఇక రాష్ట్రాలకు రాబడుల బదిలీల పరంగాచస్తే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల్లో వాటా కింద రూ.6,31,751కోట్లు బదలీచేసింది. గత ఏడాది ఇదే కాలంలో 86,948 కోట్లు బదిలీచేసినట్లు కాగ్ నివేదికల్లో వెల్లడి అయింది.

### ఒక్క యేడాదిలో రూ.1480 కోట్ల
# తేనె ఎగుమతులు!

**న్యూఢిల్లీ,నవంబరు 2:** తేనె ఎగుమతుల్లో భారత్ సరికొత్త రికార్డు సాధించింది. ప్రపంచంలోనే రెండో అతిపెద్ద తేనె ఎగుమతి దేశంగా అవతరించి తన సత్తా చాటింది. 2020లో 9వ స్థానంలో ఉన్న భారత్ అనూహ్యమైన వృద్ధిని సాధించి ఈ ఘనతను అందుకుంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశం నుంచి 1.07 లక్షల మెట్రిక్ టన్నుల సహజసిద్ధమైన తేనె ఎగుమతి కాగా, దీని విలువ 177.55 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 1,480కోట్లు) అని కేంద్రం ఆదివారం వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'తీపి విప్లవం' ఈ విజయంలో కీలక పాత్రపోషించింది. దేశంలో తేనెటీగల పెంపకాన్ని శాస్త్రీయంగా ప్రోత్సహించడం, నాణ్యమైన తేనె ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా నేషనల్ బీకీపింగ్ అండ్ హనీ మిషన్‌ను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమంలో భాగంగా 2020-21 నుంచి 2022-23 వరకు రూ. 500 కోట్ల బడ్జెట్‌తో ఈ పథకాన్ని ప్రారంభించారు. దీనికి లభించిన ఆదరణతో, మిగిలిన రూ. 370 కోట్ల బడ్జెట్‌తోమరోమూడేళ్లపాటు (2025-26 వరకు) పొడిగించారు. తేనెటీగల పెంపకం కేవలం తేనె ఉత్పత్తికే పరిమితం కాదు. ఇది వ్యవసాయ ఆధారిత గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తోంది. పంట పొలాల్లో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో దోహదపడతాయి. తద్వారా పంటల దిగుబడి పెరిగి రైతుల ఆదాయం రెట్టింపు అవుతుంది. తేనె మాత్రమే కాకుండా, మైనం, బీ పోలెన్, రాయల్‌జెల్లీ వంటి ఇతర విలువైన ఉత్పత్తులు కూడా గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు, భూమిలేని నిరుపేదలకు అదనపు ఆదాయ వనరుగా మారాయి. ఈ మిషన్‌ను మూడు ఉపమిషన్లుగా విభజించి అమలు చేస్తున్నారు. మొదటిది, శాస్త్రీయ పెంపకంద్వారా పంటల ఉత్పాదకతను పెంచడం. రెండోది, తేనె సేకరణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం. మూడోది, వివిధ ప్రాంతాలకు అనువైన పరిశోధనలు, సాంకేతికతను అభివృద్ధిచేయడం. తేనె నాణ్యతను, అది ఎక్కడ తయారైందో తెలుసుకునేందుకు 'మధుక్రాంతి' అనే ఆన్‌లైన్‌పోర్టల్‌ను కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. దేశంలోని విభిన్న వాతావరణ పరిస్థితులు తేనెటీగల పెంపకానికి విస్తృత అవకాశాలు కల్పిస్తుండటంతో, భవిష్యత్తులో భారత్ ఈ రంగంలో మరింత ఉన్నతస్థాయికి చేరగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పండగ సీజన్‌లో బుల్లెట్ బంపర్ సేల్స్

**ముంబయి, నవంబరు 2:** ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ రాయల్ ఎన్‌ఫీల్డ్ అక్టోబర్ నెలలోఅమ్మకాల్లోసత్తా చాటింది.




పండగ సీజన్ డిమాండ్‌తో విక్రయాల్లో 13 శాతం వృద్ధిని సాధించింది. ఈ యేడాది అక్టోబర్‌లో 1,24,951 యూనిట్లను విక్రయించగా, గతేడాది ఇదే సమయంలో ఈ సంఖ్య 1,10,574 యూనిట్లుగా ఉంది. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, దేశీయ అమ్మకాలు 15 శాతం పెరిగి 1,01,886 యూనిట్ల నుంచి 1,16,844 యూనిట్లకు చేరాయి. అయితే, ఎగుమతులు మాత్రం నిరాశపరిచాయి. గతేడాది 8,688 యూనిట్లుగా ఉన్న ఎగుమతులు, ఈసారి 7 శాతం తగ్గి 8,107 యూనిట్లకు పరిమితమయ్యాయి. పండగ సీజన్ ఉత్సాహం దేశవ్యాప్తంగా అమ్మకాలకు ఊతమిచ్చిందని ఐషర్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్, రాయల్ ఎన్‌ఫీల్డ్ సిఇఒ బి. గోవిందరాజన్ తెలిపారు. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో 2.49 లక్షల మోటార్ సైకిళ్లను విక్రయించి రికార్డు సృష్టించాం. మా కంపెనీ చరిత్రలో పండగ సీజన్‌లో ఇదే అత్యుత్తమ ప్రదర్శన. మా బ్రాండ్‌పై రైడర్లకు ఉన్న అచంచలమైన అభిమానానికి ఇది నిదర్శనంఅని ఆయన వివరించారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ అమ్మకాల వృద్ధి, దేశంలోని టూవీలర్ పరిశ్రమ మొత్తం పుంజుకుంటున్న తరుణంలో జరగడం గమనార్హం. జీఎస్టీ సంస్కరణలు, పండగ డిమాండ్‌తో టివిఎస్ మోటార్, సుజుకి మోటార్‌సైకిల్ వంటి ఇతర ప్రముఖ కంపెనీలు కూడా అక్టోబర్‌లో 8 నుంచి 11 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ఆర్థిక వ్యవస్థ పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన సెంటిమెంట్, కొత్త మోడళ్ల విడుదల వంటి అంశాలు దీపావళికి ముందు టూవీలర్ అమ్మకాలకు మరింత ఊపునిచ్చాయని విశ్లేష కులు భావిస్తున్నారు. క్లాసిక్ 350, బుల్లెట్, హంటర్ 350, హిమాలయన్ వంటి మోడళ్లతో మిడ్‌సైజ్ మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది.

# అమెజాన్ లేఆఫ్స్ షురూ!

### కార్పొరేట్ సెక్టార్‌లో 14వేల మందికి ఉద్వాసన

**వాషింగ్టన్, నవంబరు 2:** దిగ్గజ టెక్ కంపెనీల్లో ఒకటైన అమెజాన్ పెద్ద మొత్తంలో లేఆఫ్స్ ప్రకటించింది. కార్పొరేట్‌సెక్టార్‌లో 14వేల మందిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ఉద్యోగులకు టెక్ట్స్ మెసేజెస్‌పంపించి తొలగింపులు చేపట్టింది. ఇప్పుడు అమెజాన్ హోమ్ స్టేట్ అయిన వాషింగ్టన్‌లో 2,303 కార్పొరేట్ ఉద్యోగాలు తొలగించేందుకు సిద్ధమైంది. ఈ మేరకు వాషింగ్టన్ ఎంప్లాయ్‌మెంట్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ చేసిన ఫైలింగ్‌లో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా చేపట్టిన తొలగింపుల్లో భాగంగానే వాషింగ్టన్‌లో కూడా లేఆఫ్స్ చేపట్టినట్లు వెల్లడించింది. వాషింగ్టన్ రాష్ట్రంలో చేపట్టిన తొలగింపుల ప్రభావం ఎక్కువగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లపై పడింది. తొలగిస్తున్న 2,303 కార్పొరేట్ ఉద్యోగాల్లో 600పైగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు ఉన్నారు. అమెజాన్ వాషింగ్టన్‌లో తొలగిస్తున్న మొత్తంలో పావువంతు కంటేఎక్కువ. ఇదికేవలం వాషింగ్టన్ రాష్ట్రంలో మాత్రమే అమెరికాలో, ప్రపంచవ్యాప్తంగా ఇంకెన్ని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల ఉద్యోగాలకు అమెజాన్ కోత పెడుతుందో వేచి చూడాలి. ఈ ఏడాది ప్రారంభంలో మైక్రోసాఫ్ట్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగాల్లో కోతలు పెట్టింది. ఇప్పుడు అమెజాన్ కూడా అదే ఫాలో అవుతున్నట్లు అనిపిస్తోంది. ఇక ఈ ఏడాది జూలైలో అమెజాన్ తన స్వంత ఎఐ టూల్ కిరోను ప్రారంభించింది. దీన్ని తన సిబ్బంది ఎఐ కోడ్ అసిస్టెంట్‌గా ఉపయోగించడానికి సిద్ధమవుతోంది. ఇంతకుముందు కోర్ సాఫ్ట్‌వేర్ కోడ్ కోసం ఇంజినీర్లు అవసరం అయ్యేవారు. కానీ ఇప్పుడు ఆ పని కూడా ఎఐయే చేస్తుండటం గమనార్హం.




వాషింగ్టన్‌లోని సియాటిల్, బెల్లేవ్ నగరాల్లోని కార్యాలయాల్లో ఎక్కువగా కోతలు ఉండనున్నట్లు ఫైలింగ్‌లో అమెజాన్ పేర్కొంది. కేవలం సాఫ్ట్‌ఇంజినీర్లే కాకుండా రిక్రూటింగ్, హెచ్ఆర్, మార్కెటింగ్, అడ్వర్టైజింగ్, లీగల్ వంటి విభాగాల్లోనూ తొలగింపులు చేస్తోంది. 500 కంటే ఎక్కువ మేనేజర్లను కూడా తొలగిస్తోంది. మరోవైపు, 14 వేల మందిని ఉద్యోగాల్లోంచి తొలగిస్తుండటంపై అమెజాన్ చీఫ్ హెచ్ఆర్ బెత్ గాలెట్టి ఇటీవల స్పందించారు. సంస్థకు, కస్టమర్లకు.. ప్రస్తుత, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఎఐ వినియోగాన్ని పెంచడంలో భాగంగానేఇలా ఉద్యోగ కోతలు చేపట్టినట్లు తెలిపారు.

# రద్దయిన రెండువేల రూపాయల నోట్లు ఇంకా చెలామణిలోనే!

**ముంబయి, నవంబరు 2:** దేశంలో రద్దుచేసిన రూ.5,817 కోట్ల విలువైన రూ.2,000 కరెన్సీ నోట్లు ఇప్పటికీ చెలామణిలో ఉన్నాయి. 2023 మే 19న ఆర్బీఐ చెలామణి నుండి రూ.2,000 డినామినేషన్ నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. కానీ, ఇంకా 2,000 రూపాయల నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో కొనసాగుతున్నాయి. 2023మే 19న కరెన్సీ నోటు ఉపసంహరణ ప్రకటించే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన రూ.2 వేల నోట్లు చెలామణిలో ఉన్నాయి. 2025 అక్టోబర్ 31 వ్యాపారం ముగిసే సమయానికి రూ.5,817 కోట్లకు తగ్గిందని ఆర్బీఐ తెలిపింది. ఉపసంహరణ కారణంగా చెలామణిలో ఉన్న రూ.2,000 నోట్లలో 98.37 శాతం తిరిగి వచ్చాయి అని ఆర్బీఐ వెల్లడించింది. 2,000 రూపాయల నోట్లను మార్చుకునే సౌకర్యం మే 19, 2023 నుండి 19 ఆర్బీఐ కార్యాలయాలలో అందుబాటులో ఉంది. 2023 అక్టోబర్ 9 నుండి ఆర్బీఐ కార్యాలయాలు వ్యక్తులు/సంస్థల నుండి వారి బ్యాంకు ఖాతాలలో డిపాజిట్ చేయడానికి రూ.2,000 నోట్లను కూడా అంగీకరిస్తున్నాయి. ఇంకా ప్రజలు దేశంలోని ఏ పోస్టాఫీసు నుండి అయినా ఇండియా పోస్ట్ ద్వారా రూ.2,000 నోట్లను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేయడానికి ఆర్బీఐ జారీ కార్యాలయాలలో దేనికైనా పంపవచ్చు. ఈ కార్యాలయాలు అహ్మదాబాద్ , బెంగళూరు , బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గౌహతి, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, కోల్‌కతా, లక్నో, ముంబై, నాగ్‌పూర్, న్యూఢిల్లీ , పాట్నా, తిరువనంతపురంల్లో ఉన్నాయి. రూ. 2,000 నోట్ల ఉపసంహరణ స్థితిని ఆర్బీఐ కాలానుగుణంగా సమీక్షిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

Main tab page 7_Main tab page 7.qxd 11/3/2025 12:06 AM Page 1





# కన్యకా పరమేశ్వరి దేవస్థానం నూతన కమిటీ

**అనకాపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త**

శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శనివారం రాత్రి సర్వ సభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆలయ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆలయ నూతన అధ్యక్షులుగా వుప్పల రవిరామ్ జవహార్, ఉపాధ్యక్షులు గ్రంధి శేష్ కుమార్, కోశాధికారిగా శ్రీధరాల సోమరాజు, జాయింట్ సెక్రెటరీ తాటికొండ నూకయ్య శెట్టి, కోశాధికారిగా కడిమిశెట్టి అచ్యుతరామయ్య, ఉత్సవ కమిటీ చైర్మన్ గా గ్రంధి వీవిఎస్ మాణిక్యం వీరితోపాటు మరో 12 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆలయ మాజీ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్ వీరిచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఆలయంలో జరుగు ఉత్సవాల్లో కూడా ఘనంగా నిర్వహిస్తామని అన్నారు.





విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26


# మరో మెట్టు ఎక్కిన భారత అంతరిక్ష శక్తి

- సీఎంఎస్3 విజయంపై ఇస్రోకు అభినందనలు తెలిపిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, నవంబర్ 2, ప్రభాతవార్త**

శ్రీహరికోటలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) విజయవంతంగా నిర్వహించిన బాహుబలి రాకెట్ ఎల్ వీ ఎం 3ఎం5 ద్వారా సీఎంఎస్3 ఉపగ్రహ ప్రయోగంపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ, పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న సీఎంఎస్3 ఉపగ్రహం దేశం అంతరిక్ష రంగంలో సాధించిన మరో చారిత్రాత్మక మైలురాయి అని పేర్కొన్నారు. 4,410 కిలోల బరువుతో ఇప్పటి వరకు ఇస్రో ప్రవేశపెట్టిన ఉపగ్రహాల్లో ఇది అతిపెద్దదిగా నిలిచిందని, ఈ ఉపగ్రహం ద్వారా వచ్చే పదేళ్లపాటు దేశవ్యాప్తంగా అధునాతన ఇంటర్నెట్ సేవలు అందించబడతాయని తెలిపారు.



ఈ విజయం భారత శాస్త్రవేత్తల ప్రతిభ, కృషి, నిబద్ధతకు ప్రతీక అని పల్లా గారు అన్నారు. ప్రపంచానికి భారత్ శాస్త్రరంగంలో ఉన్న సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిన ఘనత ఇస్రో బృందానిదే అని ప్రశంసించారు. దేశాన్ని సాంకేతిక రంగంలో నూతన శిఖరాలకు తీసుకెళ్తున్న ఇస్రో శాస్త్రవేత్తలందరికీ పార్టీ తరఫున అభినందనలు తెలిపారు. ఇలాంటి విజయాలు యువతలో శాస్త్ర సాంకేతిక రంగంపై ఆసక్తిని మరింత పెంపొందిస్తాయని, ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇది మరో పెద్ద ముందడుగు అని పల్లా పేర్కొన్నారు.

# అప్పన్న సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు

**ప్రభాతవార్త, విశాఖపట్నం**

జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ సతీ సమేతంగా ఆదివారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శనం చేసుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే వంశీ, పద్మజ దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం తెలిపారు. కప్పస్తంభం ఆలింగనం తదుపరి బేడా మండపంలో ప్రదక్షిణ చేశారు. చివరగా పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఆలయ అధికారులు చిత్రపటం, ప్రసాదం, శేష వస్త్రాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజనిర్వహించి, స్వామివారి దర్శించుకున్నారు. కార్యక్రమంలో కూటమి పెద్దలు అక్కిరెడ్డి జగదీష్, సతీష్ పొన్నం, జగన్, శ్రీధర్ పాల్గొన్నారు.



# యువత డ్రగ్స్..గంజాయిని తరిమికొట్టాలి

- గంజాయి స్మగ్లర్లను టెర్రరిస్టులుగా భావిస్తున్నాం
- 1435 మంది గంజాయి గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేసాం
- ఎన్డీపీఎస్ యాక్ట్స్ ద్వారా గంజాయి స్మగ్లర్స్ ఆస్తులను జప్తు చేస్తున్నాం
- విశాఖలోని గంజాయి డిస్ట్రక్షన్ కార్యక్రమంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- 10,147. 590 కేజీలు, 19.31 లీటర్ల హాష్ ఆయిల్, 1 కేజీ ఓపియంలను ధ్వంసం చేసాం
- రైళ్లు ,బస్సుల్లో విస్తృతంగా తనిఖీలు
- 15 నెలల్లో 14 వేల సీసీ కెమెరాల ఏర్పాటు
- విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

యువత డ్రగ్స్, గంజాయిని తరిమికొట్టాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. ఆదివారం ఉదయం విశాఖలోని పరదేశీపాలెం డంపింగ్ యార్డులో భారీ ఎత్తున గంజాయిని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో డీజీపీ మాట్లాడుతూ విశాఖలోని పలు కేసుల్లో పట్టుబడ్డ 5 కోట్ల 21 లక్షల రూపాయలు విలువ చేసే 10,147. 590 కేజీలు, 19.31 లీటర్ల హాష్ ఆయిల్, 1 కేజీ ఓపియంలను తగల బెట్టామని అన్నారు. మొత్తం 533 గంజాయి కేసుల్లో 1435 నిందితులను అరెస్ట్ చేశాం అన్నారు. అందులో 712 విశాఖలో అరెస్ట్ చేయగా, మిగతా 332 ఏపీలో మిగతా జిల్లాలకు చెందిన వారనీ మిగిలిన 391 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారని ఆయన తెలిపారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి కేసులో అరెస్టైన వారి ఆస్తులను జప్తు చేస్తామన్నారు. స్మగ్లర్లు సింతటిక్ డ్రగ్స్ సరఫరా చేస్తున్నారనీ వాటిని యువత కొనుగోలు చేస్తే ఆ డబ్బులు టెర్రరిస్టులకు చేరుతుందనీ, ఆ విధంగా టెర్రరిస్టులను ప్రోత్సహించినట్లు అవుతుందని చెప్పారు.. కాబట్టి యువత డ్రగ్స్, గంజాయిని తరిమికొట్టాలి అని పిలుపునిచ్చారు. ఏజెన్సీలో గంజాయి పూర్తిగా నిర్మూలన జరుగుతుంది.. చెక్ పోస్టులను బలోపేతం చేస్తున్నాం అన్నారు. గంజాయి స్మగ్లర్లను టెర్రరిస్టులుగా భావిస్తున్నామన్నారు. ఎన్డీపీఎస్ యాక్ట్స్ ద్వారా గంజాయి స్మగ్లర్స్ ఆస్తులను జప్తు చేస్తున్నాం అన్నారు. యువత మాదక ద్రవ్యాల జోలికి వెళ్లి భవిష్యత్త్ లను నాశనం చేసుకోవద్దని డిజిపి విజ్ఞప్తి చేసారు. ఈగల్ టీమ్స్ ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ సేఫ్ హాండ్స్ పేరుతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని డీజీపీ హరీష్ గుప్తా పేర్కొన్నారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ గంజాయిని అరికట్టేందుకుదాకమర్రి, సత్తరువు, రామాటాకీస్, రైల్వే స్టేషన్ ,దేశపాత్రునిపాలెం, దువ్వాడ సెక్టర్ 1, సారిపల్లి, పినగాడిల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 15 నెలల్లో 14 వేల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. గంజాయి కేసుల్లో 533 వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. 647 మంది డ్రగ్ నేరస్తులపై షీట్స్ తెరిచినట్టు చెప్పారు. గంజాయిని నియంత్రించడానికి రైల్వే పోలీస్, ఆర్పీఎఫ్, పాకెర్స్ అండ్ మూవర్స్, కొరియర్ సర్వీసెస్, ఎకనామిక్ సర్వీసెస్, ఏపీఎస్ఆర్టీసీ విభాగాలతో కలిసి ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి వచ్చే బస్సులు, రైళ్లను విస్తృతంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. 15 డ్రోన్ కెమెరాలతో విశాఖలో ఏరియల్ సర్వ్ చేసి

మిగతా 10..లో

# వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

- కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనలో దుర్మరణం పాలైన భక్తులకు సానుభూతి వ్యక్తం చేసిన కే కే రాజు, వైకాపా శ్రేణులు




**ప్రభాతవార్త, ప్రభాతవార్త**

వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనలో భక్తులు దుర్మరణం చెందిన వారికి సానుభూతి వ్యక్తం చేస్తూ.. వారి ఆత్మకు సంపూర్ణ శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ జీవీఎంసీ ఎదురుగా ఉన్న మహాత్మ గాంధీ విగ్రహం వద్ద నుండి ఆర్టిసి కాంప్లెక్స్ సర్కిల్ వరకు వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్తలు తిప్పల దేవన్ రెడ్డి గారు, మొల్లి అప్పారావు గారు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి గారు, డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, రాష్ట్ర అనుబంధ విభాగ అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర, ద్రోణంరాజు శ్రీవత్సవ్, కార్పొరేటర్లు పి.వి సురేష్, సాది పద్మారెడ్డి, ఉమ్మడి స్వాతి, ఒయ్యి వెంకటరమణ, అనిల్ కుమార్ రాజు, వావిలపల్లి ప్రసాద్, బర్కత్ అలి, వళ్ళ దుర్గా, బిపిన్ జైన్, రాష్ట్ర నాయకులు తుళ్ళి చంద్రశేఖర్, రాజబాబు, రాధ, ఈశ్వరి, అనుబంధ విభాగ అధ్యక్షులు పెడాడ రమణి కుమారి, సునీల్ కుమార్, రవీంద్ర భరత్, జీలకర్ర నాగేంద్ర, ప్రేమ్ కుమార్, బొండా ఉమామహేశ్వర రావు, సకలబత్తుల ప్రసాద్, బోని శివరామ కృష్ణ, వంకాయల మారుతి ప్రసాద్, రాయపురెడ్డి అనిల్, కర్రి రామారెడ్డి, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో విషాదం..!

- భార్యాభర్తల ఆత్మహత్య
- మహిళ 7నెలల గర్భవతి
- ఫోర్త్ టౌన్ పిఎస్ పరిధిలో ఘటన

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖలో మరో విషాదఘటన వెలుగు చూసింది.. భార్యాభర్తలు ఆత్మహత్య చేసుకున్నారు. అయితే మహిళ ఏడు నెలలు గర్భవతి.. ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనతో స్థానికంగా విషాదం నెలకొంది. అక్కయ్యపాలెం, ధాలిరాజు సూపర్ మార్కెట్ ఎదురుగా సంఘం ఆఫీస్ వద్ద సూరిశెట్టి వాసుదేవరావు (34) భార్య అనిత, తల్లితో పాటు నివసిస్తున్నారు.. వాసుదేవరావు కాంట్రాక్ట్ పనులు చేస్తున్నాడు.. భార్య అనిత ఏడు నెలల గర్భవతి. ఆదివారం ఉదయం అతని తల్లి బంధువులు ఇంటికి వెళ్ళింది. తిరిగి సాయంత్రం ఇంటికి వచ్చి తలుపులు కొడుతుంటే ఎవరూ తీయకపోవడంతో అనుమానం వచ్చి పక్కింటి వాళ్లకు చెప్పింది. దీంతో స్థానికులు తలుపులు విరగొట్టి చూసేసరికి భార్యాభర్తలిద్దరూ ఆత్మహత్య చేసుకొని ఉన్నట్టు గుర్తించారు. వాసుదేవరావు ఫ్యాన్కు ఉరి వేసుకోగా భార్య అనిత నేలపై మృతి చెంది ఉంది. దీంతో ఫోర్త్టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను కేజీహెచ్కు తరలించారు. వైద్యులు మృతి చెందిన మహిళకు ఆపరేషన్ చేసి శిశువును కాపాడే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తుంది. ఆత్మహత్యలకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఫోర్త్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# విశాఖలో డ్రగ్స్ పట్టివేత

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

డ్రగ్స్ మహమ్మారి సమాజాన్ని పట్టి పీడిస్తుంది.. డ్రగ్స్ కట్టడికి కఠిన చర్యలు తీసుకొంటున్నప్పటికీ అడ్డుకట్ట పడడం లేదు.. డ్రగ్స్ కు అలవాటు పడిన యువత, విద్యార్థులు తమ జీవితాన్ని అంధకారం చేసుకొంటున్నారు. ముఖ్యంగా యూనివర్సిటీ విద్యార్థులే లక్ష్యంగా డ్రగ్స్ రవాణా, విక్రయాలు జరుగుతున్నాయి. నియంత్రణకై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈగల్ టీమ్ రంగంలోకి దిగింది. డ్రగ్స్ రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపింది. తాజాగా విశాఖలోని భారీగా డ్రగ్స్ ను పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్, ఫోర్త్ టౌన్ పోలీసుల సహాయంతో ఈగల్ టీమ్

మిగతా 10..లో

- దురంత ఎక్స్ప్రెస్‌లో బెంగుళూరు నుండి డ్రగ్స్ రవాణా
- ఈగల్ టీం, టాస్క్ ఫోర్స్ జాయింట్ ఆపరేషన్
- వ్యక్తి వద్ద 48 ఎల్.ఎస్.డి బ్లాట్స్ గుర్తింపు
- పోలీస్ విచారణలో రాజకీయ కోణం
- వెలుగులోకి వైసీపీ స్టూడెంట్ వింగ్ విశాఖ అధ్యక్షుడు కొండా రెడ్డి, తుంగి హర్షల కోసం డ్రగ్స్ తీసుకెళ్తున్నట్లు నిర్ధారణ..?
- పోలీసుల అదుపులో ముగ్గురు..!




## విజిలెన్స్ అవేర్ నెస్ వీక్2025 లో భాగంగా.. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిథాన్ నిర్వహణ

10 లో

Main tab page 7_2_Main tab page 7_2.qxd 11/3/2025 12:07 AM Page 1






## నేడు మునగపాక శూలాల మహోత్సవం

**అనకాపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త**



ప్రసిద్ధి చెందిన మునగపాక శూలాల మహోత్సవం సోమవారం జరగనుందని ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు తెలిపారు. తెల్లవారుజామునుండి స్వామి వారికి అభిషేకాలు జరుగుతాయని తెలిపారు. ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామస్తులు ప్రతి వీధిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అలాగే గ్రామం అంతా సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రికి ఒడలు గగుర్పొడిచే శూలాల మహోత్సవం జరుగుతుందని చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు.

## స్పీకర్ అయ్యన్నను కలిసిన విజయవాడ బుక్ ఫెస్టివల్ ప్రతినిధులు

**అనకాపల్లి, నవంబర్ 2, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని ఆయన కార్యాలయంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ ప్రతినిధులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనకాపల్లి పుస్తక మహోత్సవం గురించి వివరించి, ఉత్తరాంధ్రలో పుస్తక పఠన పరంపర ను తిరిగి ప్రోత్సహించేందుకు ఆయన ఆశీస్సులు, ప్రోత్సాహం అందించాలని కోరారు. అలాగే అనకాపల్లి పుస్తక మహోత్సవం పోస్టర్‌ను స్పీకర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షులు కె. లక్ష్మయ్య, జెవీవీ రాష్ట్ర కమిటీ సభ్యుడు త్రిమూర్తులు రెడ్డి, జెవీవీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వర్మ, వీబీఎఫ్ఎస్ కోఆర్డినేటర్ ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు. ప్రతినిధులు స్పీకర్ కి ఆహ్వానం అందజేసి, అనకాపల్లి పుస్తక మహోత్సవానికి తప్పక రావాలని ఆహ్వానించారు.

## 50 వ రోజు రోజుకు చేరిన బల్క్ డ్రగ్స్ ఉద్యమం .!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్క్ వ్యతిరేక ఉద్యమం ఆదివారం నాటికి 50వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసేంతవరకు పోరాడుతామని ,ఇప్పటికే పోలీసులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మత్స్యకారులపై కేసులు పెట్టి భయాందోళనకు గురిచేస్తున్నారని ఏమి చేసినా మత్స్యకారులకు ఇదేమీ కొత్త కాదని, నిరంతరం సముద్రాన్ని దాటుకుంటూ బతుకే పోరాటం దిశగా కొనసాగుతుందని, అలాంటి మత్స్యకారులను ఇబ్బంది పెట్టే విధంగా ఎన్ని చేసినా ఈ ఉద్యమాన్ని ఆపమని, కలిసి వచ్చిన గ్రామాలు అన్నిటిని కలుపుకొని ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి. బాబ్జి, మత్స్యకార నాయకులు గోసల సోము, తాతీలు, సూరిబాబు, స్వామి, కాశి, సిహెచ్ సోమేశ్, ఎం.సోమేశ్, దేవుడు, నాగరాజు, వీరన్న, లోకనాథం , ఆదిరాజు, నూకరాజు , నారాయణరావు తదితరులు పాల్గొన్నారు

## కాశీబుగ్గ ఘటన దురదృష్టకరం..

**- వైసిపి శవ రాజకీయాలు మానుకోవాలి...- ప్రగడ నాగేశ్వరరావు**

**ఎలమంచిలి, నవంబర్ 2,ప్రభాతవార్త**




పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ కాశిబుగ్గ లో వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట చాలా దురదృష్టకరమని, దేవుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర బాధాకరమైన విషయమని ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం తక్షణం స్పందించి, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, క్యూలైన్లు క్రమబద్ధీకరించిందని, రెవెన్యూ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, మంత్రులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో సహాయక చర్యలు చేపట్టారని ప్రమాదం జరిగిన గుడి పూర్తిగా ప్రైవేటు నిర్వహణలో నడుస్తుందని, ఆలయ ప్రభుత్వం ఆధీనంలో కానీ దేవాలయ ఆ దినంలో కానీ లేదని కార్యక్రమానికి సంబంధించిన నిర్వాహకులు ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం కూడా ఇవ్వలేదని అనుకోకుండా జరిగిన ఈ సంఘటనతో ప్రభుత్వానికి సంబంధం ఏమిటి అని, సమయం సందర్భం విషయం తెలుసుకోకుండా తోకేసులాట్లో భక్తులు చనిపోగానే వైసిపి పార్టీ శవ రాజకీయం మొదలుపెట్టిందని అన్నారు. ఈ విషయంలో అందరూ బాధాకరంగా ఉంటే కనీసం మనిషికి ఉండవలసిన లక్షణాలు ఒక్కటి కూడా ఆ వైసిపి పార్టీలో ఉన్న నాయకులకు లేదా అని, ఈ గుడి కమిటీ సభ్యులు బందోబస్తు ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకుని ఆ తర్వాత కూడా పట్టించుకోకపోతే అప్పుడు ప్రభుత్వాన్ని నిందించాలి కానీ, ప్రభుత్వం తప్పు లేకుండా జరిగే ప్రమాదాలకు కూడా వైసిపి నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని, తుఫాన్లో ఎవరు చనిపోలేదని ఈ విధంగా శవ రాజకీయాలు చేస్తున్నారని ,వైసీపీ డిఎన్ఏ లోనే శవ రాజకీయాలు ఉన్నాయని ఇటువంటి శవ రాజకీయాలు దూరంగా ఉండి ,చేస్తున్న మంచి కార్యక్రమాలు జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, కార్యదర్శి ఆడారి ఆదిమూర్తి, రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, వార్డు అధ్యక్షులు గొర్లె బాబురావు, సేనాపతి తులసీరామ్, సత్యనారాయణ, రాజ మహేష్ పాల్గొన్నారు.

## మహిళా ప్రపంచ కప్ ఫైనల్ పోటీలను తిలకిస్తున్న ప్రగడ నాగేశ్వరరావు..

**ఎలమంచిలి నవంబర్ 2, ప్రభాతవార్త**



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ప్రపంచకప్ మహిళల క్రికెట్ పోటీలు ఫైనల్ మ్యాచ్ ను తిలకించేందుకు ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేశారు. భారత్, సౌత్ ఆఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న ఆఖరిపోరును రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, క్లస్టర్ ఇంచార్జ్ బోద్ధపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ,దాడి రమేష్,వార్డు అధ్య క్షులు గొర్లె బాబురావు,సేనాపతి తులసీరామ్, సత్యనారాయణ, రాజా మహేష్, ఎంపీటీసీ మెరుగు అప్పలనాయుడు, పాల్గొన్నారు.

# మొంథా తుఫానుకు 195 ఎకరాల్లో తమలపాకుల పంట నష్టం

- *మండల ఉద్యానవన విభాగం అధికారిని సాయి ప్రియ*
- *ప్రాథమిక అంచనాగా రూ.కోటి 20 లక్షల నష్టం*
- *300 మంది రైతుల గుర్తింపు*





**పాయకరావుపేట, నవంబర్ 2, ప్రభాతవార్త**

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇటీవల సంభవించిన వాయుగుండం కారణంగా మండలంలోని ఏడు గ్రామాల్లో సాగులో ఉన్న 195 ఎకరాల్లో తమలపాకుల తోటలు ధ్వంసమైనట్లు మండల ఉద్యానవన విభాగం (హార్టికల్చర్) అధికారిని సాయి ప్రియ తెలిపారు. ఆదివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తమలపాకుల తోటలు సాగుచేస్తున్న 7 గ్రామాల్లో 195 ఎకరాల్లో 300 రైతులకు సంబంధించి తోటలు నేలమట్టం కాగా కోటి 20 లక్షల రూపాయల మేర నష్టం వాటిలినట్లుగా ప్రాథమిక అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు ఆమె తెలిపారు. మండలంలో ఏడు గ్రామాల్లో 1728 మంది రైతులు 741 ఎకరాల్లో తమలపాకుల తోటలను సాగు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా ఉద్యానవన విభాగం అధికారిని సాయి ప్రియ తెలిపారు. తుఫాన్‌కు పాడైన తమలపాకుల తోటలను సమగ్రంగా అంచనాలను రూపొందించిన మీదట బాధిత తమలపాకుల రైతులకు నష్టపరిహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎంతో పేరున్న అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలంలోని ఏడు గ్రామాల తమలపాకుల రైతులను మొంథా తూఫాన్ గట్టిగా మొత్తి రైతులకు తీరని నష్టాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. తుఫాన్ ప్రభావంతో గతమూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని సత్యవరం, మాసాహెబుపేట, శ్రీరాంపురం,పెద్ద రామభద్రపురం, గోపాలపట్నం గ్రామాలలో 195 ఎకరాల్లో తమలపాకుల తోటలు నేలమట్టమైనట్లు తెలిపారు. ఇందులో నష్టపోయిన రైతులను గుర్తించి బాధిత రైతుల వివరాలను ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించినట్లు మండల ఉద్యానవన విభాగం (హార్టికల్చర్) అధికారిని సాయి ప్రియ తెలిపారు.

## గండి పడిన ప్రాంతంలో పూడ్చే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

**ఎలమంచిలి, నవంబర్ 2, ప్రభాతవార్త**



నియోజవర్గం రాంబిల్లి మండలం ప్రజాల వద్ద ఇటీవల సంభవించిన తుఫాను కారణంగా శారదా నదికి పడిన గండి పూడ్చే పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా విజయ్ కుమార్ అధికారులను పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సుమారు యాభై శాతం పనులు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. గండి పూడ్చే పనులలో నాణ్యత పాటిస్తూ త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు వసంతవాడ దినబాబు పాల్గొన్నారు.



## శతాధిక వృద్ధుడు మృతి పట్ల సంతాపం

**రాజవొమ్మంగి, నవంబరు 2, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి గ్రామానికి చెందిన శతాధిక వృద్ధులు బండి అప్పారావు( 101) సం ఆదివారం మృతి పట్ల మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు సంతాపం తెలిపారు. పోస్టల్ శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ తదుపరి అప్పారావు రాజవొమ్మంగిలో ఉంటున్నారు. నలుగురు అమ్మాయిలు, అబ్బాయిల వివాహాలు జరిగి 25 మంది వరకూ కుటుంబ సభ్యులు ఉన్నారని పెద్దిరాజు అన్నారు. అయన పార్థివదేహానికి సర్పంచ్ గొల్లపూడి రమణి, పలువురు నివాళులను అర్పించారు.

## మండలంలో 93 శాతం పింఛన్లు పంపిణీ

**రాజవొమ్మంగి, నవంబరు 2, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో ఒకటో తేదీ సాయంత్రం అరు గంటలు వరకూ 93 శాతం పింఛన్లను పంపిణీ జరిగిందని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు తెలిపారు. 6,314 మందికి రూ. 2 కోట్ల 60 లక్షల 20 వెల 500 లు అందించాల్సి ఉందని అన్నారు. 5,895 మందికి రూ 2 కోట్ల 42 లక్షల 68 వేలను లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. మండలంలో అన్ని ప్రాంతాల్లో కూట మి నేతలు కూడా పంపిణీ లో పాల్గొన్నారన్నారు. రాజవొమ్మంగి సచివాలయం వద్ద సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపిడిఓ పాల్గొన్నారు.

## విద్యార్థినులకు గంజాయి వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన

**రాజవొమ్మంగి, నవంబరు 2, ప్రభాతవార్త**



గంజాయి వల్ల ఏర్పడే పరిణామలపై రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఆదివారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత పాఠశాలలో హెచ్. యం సత్యవేణి అధ్యక్షతన సైబర్ నేరాలు, మహిళల భద్రతకు తీసుకోవాల్సిన అంశాలపై ఎస్. ఐ వివరించారు. గిరిజన సంక్షేమ బాలికొన్నత పాఠశాల కూడా హెచ్. యం నాగసుశీల అధ్యక్షతన ఎస్.ఐ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## గంజాయికి ఏవిధంగా సహకరించినా జైలుకే.. ఎస్. ఐ చినబాబు

**రాజవొమ్మంగి, నవంబరు 2, ప్రభాతవార్త**



గంజాయికి ఏ విధంగా సహకరించినా జైలుకు వెళ్లడం ఖాయమని జడ్డంగి ఎస్. ఐ చినబాబు అన్నారు. ఆదివారం చెరుకుంపాలెంపంచాయితీ వెలగలపాలెం గ్రామంలో గంజాయి వల్ల వచ్చే అనర్థాల పై జడ్డంగి ఎస్.ఐ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్. ఐ మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం కూడా నేరమన్నారు. గంజాయి సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ కాని, 9440900764, 9440900766 కు తెలుపవచ్చునని అన్నారు. సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎస్.ఐ చినబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజిథాన్ నిర్వహణ

**ప్రభాతవార్త, విశాఖపట్నం**

విజిలెన్స్ అవేర్నెస్ వీక్2025 సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జోనల్ ఆఫీస్, రీజినల్ ఆఫీస్, విశాఖపట్నం సిబ్బంది ఆధ్వర్యంలో విజిథాన్ (వాక్థాన్) కార్యక్రమం ఆదివారం ద్వారకానగర్ జోనల్ ఆఫీసు ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం జోనల్ హెడ్ శాలిని మెనన్, రీజినల్ హెడ్ జె. సింహాచలం, జోనల్ విజిలెన్స్ ఆఫీసర్ ఐ.వి. కృష్ణ నాయకత్వంలో నిర్వహించారు. ఈ విజిథాన్ ప్రధాన ఉద్దేశ్యం... సిబ్బంది, ప్రజల్లో నిజాయితీ, పారదర్శకత, నైతిక విలువల పట్ల అవగాహన కల్పించడమే. ఈ సందర్భంగా జోనల్ హెడ్ శాలిని మెనన్ మాట్లాడుతూ, వృత్తిపరమైన జీవితంలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా విజిలెన్స్ (జాగ్రత్తదనం) ఎంత ముఖ్యమో వివరించారు. అవినీతి రహిత సమాజం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నిజాయితీ మరియు బాధ్యతతో వ్యవహరించాలని ఆమె పిలుపునిచ్చారు. సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా, అవినీతి వ్యతిరేకంగా పోరాడే సంకల్పాన్ని, మంచి పాలనను స్థాపించాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు.

మొదటిపేజీ తరువాయలు...

## యువత డ్రగ్స్..గంజాయిని తరిమికొట్టాలి



గంజాయిని గుర్తించి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మాదకద్రవ్యాలను కనిపెట్టడానికి 9 పోలీస్ సునఖాలతో నిత్యం తనిఖీలు చేస్తునట్టు చెప్పారు. గంజాయి కేసుల దర్యాప్తు కై సిబ్బందికి రెగ్యులర్ గా శిక్షణా తరగతులను నివహిస్తునట్టు చెప్పారు. అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యం చేస్తునట్టు చెప్పారు . ప్రతి కళాశాలలో ఈగల్ టీమ్స్ ఉత్సాహంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. పీ. ఎం. పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పరదేశీ పాలెం డంపింగ్ యార్డులో నార్త్ ఏసీపీ అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన గంజాయి డిస్ట్రక్షన్ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ హరిందేర ప్రసాద్, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, డీసీపీలు మేరీ ప్రశాంతి,లతా మాధురి ,ఎడిసిపి లు ,ఏసిపి లు ,సిఐ లు ,ఎస్సై లు ,సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో డ్రగ్స్ పట్టివేత

విశాఖలోని స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి దురంతో ఎక్స్‌ప్రెస్లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి ని పట్టుకొని డ్రగ్స్ రవాణాకు చెక్ పెట్టారు. అయితే డ్రగ్స్ రవాణా జరిపే వ్యక్తిని విచారించగా ఈ కేసులో రాజకీయ కోణం వెలుగు చూసింది. విశ్వసనీయ సమాచారం మేరకు బెంగుళూరు నుండి డ్రగ్స్‌ను దురంతో ఎక్స్‌ప్రెస్లో రవాణా జరుపుతున్నట్టు సమాచారం అందడంతో ఆదివారం ఈగల్ టీం, టాస్క్ ఫోర్స్ జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. రైలులో ప్రయాణించే చరణ్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేసారు. ఈ మేరకు అతని వద్ద 48 ఎల్.ఎస్.డి బ్లాట్స్ గుర్తించారు. అనంతరం అతనిని విచారించగా రాజకీయ కోణం వెలుగు చూసింది. డ్రగ్స్‌ను వైసీపీ విద్యార్థి విభాగం విశాఖ అధ్యక్షుడు కొండా రెడ్డి కోసం అలాగే శ్రీకాకుళంకు చెందిన తుంగి హర్షల కోసం తీసుకెళ్తున్నట్టు చరణ్ పోలీసుల విచారణలో స్పష్టం చేసినట్టు తెలుస్తుంది. దీంతో పట్టుబడ్డ మాదకద్రవ్యాల నమూనాలను విశ్లేషణకు పంపించారు. డ్రగ్ ను రవాణా జరుపుతున్న చరణ్‌తో పాటుగా కొండారెడ్డి, హర్షలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్న వ్యక్తులపై కూడాఅధికారులు దృష్టి సారించారు. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా అణచివేయడమే లక్ష్యంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈగల్ టీమ్,టాస్క్ ఫోర్స్ అధికారులు స్పష్టం చేశారు.

**బెంగుళూరు టూ విశాఖ కు డ్రగ్స్ :**

యూనివర్సిటీ విద్యార్థులే టార్గెట్ గా బెంగుళూరు నుండి విశాఖకు డ్రగ్స్ రవాణ జరుపుతున్నారు. తాజాగా విశాఖలో వెలుగుచూసిన ఘటనే ఇందుకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు బెంగుళూరు ఒక ఎల్ఎస్డిను రూ. 5 వేలుకు కొనుగోలు చేసుకొని ఇక్కడ సుమారు రూ. 10 వేలు నుండి రూ 15 వేలు వరకు విక్రయిస్తున్నట్టు తెలుస్తుంది. మట్టుకు అలవాటు పడిన విద్యార్థులు ఎంత ఖర్చు చేసైనా డ్రగ్స్ కొనుగోలు చేసుకొని భవిష్యత్తును పాడు చేసుకొంటున్నారు. తాజా డ్రగ్స్ కేసులో బయట పడిన రాజకీయ కోణంలో కొండా రెడ్డి,హర్షలతో పాటుగా మరి కొంత మంది ప్రమేయం ఉన్నట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ కేసులో ఈగల్ టీమ్ తీగ లాగుతుంది. త్వరలోనే డొంక కదిలి ఈ వ్యవహారంలో ప్రమేయమున్న డ్రగ్స్ విక్రయదారులు బాగోతం బయటపడనుంది.

## స్టార్ హోటల్స్‌తో అవగాహన ఒప్పందాలు చేసుకున్న విశాఖనగర పోలీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి చొరవతోవిశాఖ నగర పోలీస్, స్టార్ హోటల్స్ మధ్య ఐ.పీ.ఎస్ అధికారుల ఆతిథ్య (హాస్పిటాలిటీ) ఏర్పాట్లకు సంబంధించిన అవగాహన ఒప్పందాలు జరిగాయి.. ఉద్దేశ్యం , ఏర్పాట్లు: 7వ వేతన సంఘం సిఫార్సుల ఆధారంగా, హోం మంత్రిత్వ శాఖ ఐపీఎస్ అధికారులకు 9 నుండి 15 స్థాయిల మధ్య వేతన శ్రేణులను నిర్ణయించింది. ఈ వేతన శ్రేణి ప్రకారం, ప్రభుత్వం నిర్దేశించిన ప్రయాణ భత్యం నిబంధనలకు అనుగుణంగా, ఐపీఎస్ అధికారుల ఆతిథ్య ఏర్పాట్లు విశాఖపట్నం నగరంలోని నియమించబడిన హోటల్స్ ద్వారా సమకూర్చబడతాయి. వేతన శ్రేణుల ఆధారంగా సేవలు: ఈ సేవలు మూడు వేతన శ్రేణి వర్గాల ఆధారంగా విస్తరించబడతాయన్నారు. ఏఎస్పి నుండి ఎస్పీ వరకు: వేతన శ్రేణి 9 నుండి 11 ఎస్ ఎస్ పి నుండి డీఐజీ వరకు వేతన శ్రేణి 12 నుండి 13 ఐజిపి నుండి డీజీపి వరకు: వేతన శ్రేణి 14 , అంతకంటే ఎక్కువ.. రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా, నగర సీపీ డా.శంఖబ్రత బాగ్చి, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, హోటళ్ళ ప్రతినిధులు పాల్గొన్న ఈ కార్యక్రమం విశాఖపట్నం సిటీ పోలీస్, హోటల్స్ మధ్య మొట్టమొదటిసారిగా అవగాహన ఒప్పందాల సంతకానికి నాంది పలికింది. ఈ సహకారం ఆతిథ్య పరిశ్రమతో సమన్వయంతో కూడిన ఒక ప్రత్యేకమైన మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని హైలైట్ చేస్తుంది, సంస్థాగత సంబంధాలను బలోపేతం చేయడమే దీని లక్ష్యం అని సిపి బాగ్చి తెలిపారు.

## 30, 36వ వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**- స్థానిక ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**

**ప్రభాతవార్త, విశాఖపట్నం**



విశాఖ దక్షిణ నియోజవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 30, 36వ వార్డుల్లో వున్న పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజలను స్వయంగా కలిసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబందించిన అధికారికి తెలియజేసి వెంటనే పరిష్కరించాలని సూచించారు. పరిష్కారం కానీ సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. మంతావారి వీధి, సాలిపేట, రజక వీధి, తాడి వీధి పరిసర ప్రాంతాలలో డ్రైనేజీ, రోడ్లు, మంచినీరు, సుచి శుభ్రత, ప్రజారోగ్యం, వీధి దీపాలు మరియు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఎమ్మెల్యే స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వార్డులో జరుగుతున్న అభివృద్ధికి పనులు మరియు వార్డు అభివృద్ధికి సంబంధించిన పనులను స్వయంగా పర్యవేక్షించారు. ఎమ్మెల్యే వార్డు పర్యటనకు రావడంతో ప్రజలు ఎమ్మెల్యే వెంట జాతరలా పర్యటనలో పాల్గొన్నారు. సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలని స్థానిక అధికారులకు, స్థానిక నేతలు తమ దృష్టికి తీసుకోవాలని మరొకసారి తెలిపారు.



కార్యక్రమంలో 30 వార్డు, 36 వార్డు కార్పొరేటర్లు అప్పలకొండ, మేరీ జోన్స్, టిడిపి ,జనసేన, బిజెపి అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, జనసైనికులు, వీర మహిళలు, గ్రామ పెద్దలు, ఆయా ప్రాంతాల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

Main tab page 6_Main tab page 6.qxd 11/3/2025 12:08 AM Page 1



# కాశీబుగ్గ దుర్ఘటన అత్యంత బాధాకరం

- వైసిపి దుష్ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ శవ రాజకీయాలు చేస్తుంది
- ఏపీ టీడీపీ అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా

**గాజువాక, నవంబర్ 2, ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో ఏకాదశి నాడు జరిగిన దుర్ఘటన అత్యంత బాధాకరం అని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆవేదనను వ్యక్తం చేసారు. ఏకాదశి పర్వదిన సందర్భంగా శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ ప్రాంతంలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో సుమారు 9 మంది మరణించిన సందర్భంగా గాజువాక టీడీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పల్లా శ్రీనివాసరావు పాల్గొని



మాట్లాడుతూ ముందుగా మరణించిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాశీబుగ్గ దుర్ఘటనపై వైసిపి దుష్ప్రచారం చేయడం వారి నీచ, శవ రాజకీయాలకు నిదర్శనం అని అన్నారు. సంఘటన జరిగిన మరుక్షణమే ప్రభుత్వ అప్రమత్తమై స్థానికంగా ఉన్న నాయకులు,ఎమ్మెల్యేలు మంత్రులు, సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి క్షతగాత్రులకు తక్షణమే సహాయ సహకారాలు అందించారని గుర్తు చేశారు. సమాచారం అందుకున్న మరుక్షణమే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ తోపాటు తాను కూడా సంఘటన స్థలం చేరుకుని క్షతగాత్రులను పరామర్శించి మృతుల కుటుంబాలకు ఓదార్చి ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ప్రమాదానికి కారణమైన ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో లేదని ఇది పూర్తి గా ఒక ప్రైవేట్ వ్యక్తి ఆధీనంలో నిర్మాణం జరిగిందన్నారు. ఇటువంటి ప్రమాదాలపై వైసీపీ సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. ఇటువంటి ప్రమాదాలు జరిగిన సమయంలో తప్పుడు ప్రచారాలు చేయకుండా సహాయ సహకారాలు అందిస్తే ప్రజలు మెచ్చుకుంటారని వైసీపీ పార్టీ నేతలకు హితువు పలికారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ 15లక్షల చొప్పున ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని,ఆ కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగాఉంటాదని పల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గంధం శ్రీను, బోండా జగన్, రౌతు శ్రీను, బి ఎన్ మూర్తి, మాజీ కార్పొరేటర్ రఫీ, వివిధ వార్డుల అధ్యక్ష కార్యదర్శులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిలోవ క్షేత్రాన్ని అభివృద్ధి పరచాలి



**ఆనందపురం, నవంబర్ 2, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని గుడిలోవలో బృహదాచలక్షేత్రంగా వెలుగొందుతున్న శ్రీ నారాయణేశ్వర స్వామి, రంగనాథ స్వామి ఆలయాలను అభివృద్ధి పరిచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు కోరారు. ఆయన ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఉత్తరాంధ్రలోనే ఇటువంటి క్షేత్రం లేదని నారాయనేశ్వరుడు, రంగనాథ స్వామి ఆలయాలు ఒకే దగ్గర ఉండటం విశేషం అన్నారు. ప్రతి ఏటా కార్తీక మాసంలో భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఆలయ నిర్వహణకు గుడిలోవ దేవస్థానానికి భూములు కూడా ఉన్నాయని వాటి ఆదాయంతో అభివృద్ధి పరచడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆనందపురం నుండి పెందుర్తి కి వెళ్లే రహదారిలో గుడిలోవ వద్ద పుణ్యక్షేత్రం పేరుతో ఆర్చ్ ను ఏర్పాటు చేయాలని కోరారు. బిజెపి తరఫున ఆలయ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలయాన్ని అభివృద్ధి చెయాలని కోరనున్నామని ఉప్పాడ అప్పారావు ఈ సందర్భంగా చెప్పారు.

## స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు సేవలు మరువలేనివి

**గాజువాక,నవంబర్ 2, ప్రభాతవార్త**



శ్రీకాకుళం నిమ్మాడ గ్రామంలో కేంద్ర మాజీ మంత్రి,ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 13వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు పాల్గొని ఎర్రం నాయుడు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ అనునిత్యం ప్రజా శ్రేయస్సు కోసం..ప్రగతి కోసం..శ్రమించిన ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, కేంద్ర మాజీ మంత్రి,ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎర్రం నాయుడు అని కొని యాడారు. జాతీయ రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేసిన తెలుగుతేజం స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు సేవలు మరువలేనివని,ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంత బొమ్మాళి పిఏసి ఛైర్మెన్ కుచేటి కాంతారావు,పప్పు కృష్ణ , డా.దుబా రాజు, వానపల్లి జగ్గారావు, నాలి అప్పారావు,ఇమంది విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అనంతుని కొండ మెట్లకి ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేసిన జగదీష్‌బాబు

**పద్మనాభం, నవంబరు 2,ప్రభాతవార్త**



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి కొండమెట్లుకు రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు ఆర్ జగదీషబాబు ఐరన్ గ్రిల్స్ ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ కె.రాంబాబు చెప్పారు. వికలాంగులు, వృద్ధులు కొండమెట్లును అధిరోహించడానికి సపోర్టుగా తన సొంత నిధులు లక్షా 20 వేల రూపాయలతో ఈ గ్రిల్స్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా జగదీషబాబును అనంతుని చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాలాడ పద్మనాభం,ఎర్రినాయుడు, గాడు అప్పలరాజు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉక్కు ఉద్యోగి రేగులవలస శ్రీనివాసరావుకు సత్కారం

**గాజువాక,నవంబర్ 2,ప్రభాతవార్త**



విశాఖ ఉక్కు ఉద్యోగిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా రేగులవలస శ్రీనివాసరావును ఆదివారం ఘనంగా సత్కారించారు. గాజువాకలో శిష్టకరణ కమ్యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో దుస్సాలువతో సత్కరించి ఆయన ఉక్కు ఉద్యోగిగా చేసిన సేవలను కొనియాడుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘ ముఖ్య సమన్వయకర్త బలివాడ సత్యారావు, అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. వెంకటేశ్వరరావు, బాసంగి తిరుపతి రావు, సంఘ పెద్దలు కరకవలస గౌరీప్రసాదరావు, ప్రతాపరావు శ్రీనివాసరావు, ఎం.ఎస్. ప్రసాదరావు, కె. ప్రసాదరావు, జి. విజయలక్ష్మి, ఎమ్. సత్యనారాయణ, కె. వి. డి. ప్రసాదరావు, సిహెచ్.వి. రమేష్, మక్కువ సుధీర్, ఇ. అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక నాయకులు స్వర్గీయ మస్తానప్పకు ఘన నివాళులు

**గాజువాక,నవంబర్ 2,ప్రభాతవార్త**



విశాఖ ఉక్కు కార్మిక నాయకులు వై మస్తానప్ప ప్రథమ వర్ధంతి ఆదివారంఘనంగా నిర్వహించారు. పెదగంట్యాడలో గాజువాక వై ఎస్ ఆర్ టీ యూ సీ అధ్యక్షులు పిట్టా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మస్తానప్ప చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసినవైస్సార్సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి , వై ఎస్ ఆర్ టీ యూ సీ. స్టేట్ జోనల్ ప్రెసిడెంట్ పీవీ సురేష్, వై ఎస్ ఆర్ టీ యూ సీ.జిల్లా అధ్యక్షులు ఆర్ అనిల్ కుమార్, ఉక్కు అఖిలపక్ష కార్మిక నాయకులు పాల్గొని మాట్లాడుతూ పార్టీలకు, యూనియన్ లకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభిమానించే అతి కొద్దిమంది నాయకులలో మస్తానప్ప ఒకరని, విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో కార్మిక సమస్యల పై నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మంత్రి రాజశేఖర్, మార్థుపూడి పరదేశీ, ,గోందేశీ మహేశ్వర రెడ్డి, నక్క వెంకట రమణ, ,మంత్రి శంకర్ నారాయణ, గోందేశీ వెంకటరమణ రెడ్డి, గంట్యాడ గురుమూర్తి, పిట్టా రెడ్డి,గోందేశీ శ్రీనివాస్ రెడ్డి,సంపంగి ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీ కృష్ణ లీల నృత్యరూపకం



**ఆనందపురం, నవంబర్ 2, ప్రభాతవార్త**

మండలంలోని గంభీరంలోని హరే కృష్ణ వైకుంఠం, శ్రీ రాధా మధన మోహన్ మందిరంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్నకార్తీక దామోదర దీపోత్సవం 27 వ రోజు కనుల పండువుగా సాగింది. ప్రతి ఆదివారం నిర్వహించే కృష్ణార్పణం కార్యక్రమంలో భాగంగా శివ క్లాసికల్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 12 మంది చిన్నారులు నృత్యం రూపంలో చేసిన శ్రీ కృష లీలలు ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా శ్రీ రాధా మధన మోహన్ విగ్రహాలను పూలతో అలంకరించి అందముగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

## ది గ్రేట్.. సీఐ దివాకర్ యాదవ్..!

- చొరవ తీసుకొని సమత వివాదాన్ని సద్దుమణిగించిన వైనం
- విద్యార్థి సంఘాల నేతలతో మాట్లాడి.. బాధిత కుటుంబ సభ్యుల్ని ఓదార్చిన తీరు అద్వితీయం
- సీపీ బాగ్చి,డీసీపీ,ఏసిపిలతో పాటుగా సిఐ దివాకర్ యాదవ్‌కు ధన్యవాదాలు తెలియజేసిన విద్యార్థులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



నేరస్తులను వెంటాడి పట్టుకోవడంలో సూపర్ పోలీస్‌గా ఆయన గుర్తింపు పొందారు.. అలాగే ఏళ్ల తరబడి తప్పించుకుని తిరిగే ముద్దాయిలను అత్యంత చాకచక్యంగా అరెస్టు చేయడంలో కూడా ఆయన మార్కులు సంపాదించుకున్నారు.. ఓవైపు శాంతిభద్రతలను కాపాడుతూనే మరోవైపు ఫ్రెండ్లీ పోలీసింగ్ చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారు.. ఎంతటి సమస్యనైనా చక్కగా పరిష్కరించగల పోలీస్ అధికారిగా మార్క్ సంపాదించుకున్నారు.. అతను ఎవరో కాదు .. మహారాణిపేట పోలీస్ స్టేషన్ సీఐ దివాకర్ యాదవ్.. తాజాగా సమతా కళాశాల సమస్య పై చొరవ తీసుకొని ఓపికగా విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడి మరోవైపు మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ సమస్యను సద్దుమణిగించారు.. దీంతో విద్యార్థి సంఘ నాయకులు, మృతుని కుటుంబ సభ్యులు సీఏ దివాకర్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.. అసలేం జరిగిందో తెలుసుకుందాం. సమతా కళాశాలలో డిగ్రీ



తృతీయ సంవత్సరం చదువుతున్న సాయితేజ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. కళాశాల అధ్యాపకురాలి వేధింపులు కారణంగానే ఆత్మహత్య చేసుకున్నాడని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో శనివారం విద్యార్థి సంఘ నాయకులు, విద్యార్థి కుటుంబ సభ్యులు న్యాయం జరిగే వరకు కళాశాల ప్రాంగణం నుంచి కదిలేది లేదని తోటి విద్యార్థులతో నిరసన చేపట్టారు. పోలీసులు వారించే ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోకుండా గేట్లు తోసుకుంటూ సాయితేజ కుటుంబ సభ్యులు, విద్యార్థులు ముందుకెళ్లడంతో ఆందోళనకారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జిల్లా కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పే వరకు కళాశాల వద్ద నుంచి కదిలేది లేదని కళాశాల బయట రహదారిపై బైఠాయించారు. అదే సమయంలో సమతా కళాశాల బిల్డింగ్‌పై సాయి తేజ సోదరుడు సిద్దు, మరో ముగ్గురు స్నేహితులు ఎక్కి న్యాయం జరగకపోతే బిల్డింగ్ పై నుండి దూకేస్తామని కేకలు వేశారు. వారిని కిందకు దించేందుకు పోలీసులు నానా అవస్థలు పడుతున్నారు. కుమారుడి సిద్దు బిల్డింగ్ పైకి ఎక్కిన విషయం తెలిసి సాయి తేజ తల్లి కింద నుంచి కేకలు వేస్తూ న్యాయం జరిగింది రారా బాబు అంటూ కుప్పకూలిపోయింది. ఎంత బతిమిలాడుతున్న సిద్దు, అతని స్నేహితులు కిందకు రాకపోవడంతో పోలీసులు ఉన్న అధికారులు వారిని శాంతింప చేయడానికి ప్రయత్నించారు. న్యాయం జరగకపోతే కిందికి దూకేస్తామంటూ సిద్దు, అతని స్నేహితులు నిరసనకు దిగారు. ఈ తరుణంలో సమస్యను సద్దుమణిగించేలా మహరాణిపేట సీఐ దివాకర్ యాదవ్ చొరవ చూపించారు. శనివారం కళాశాల వద్దకు చేరుకున్న ఆయన అందరితోనూ మాట్లాడారు. జరిగిన సంఘటన బాధాకరమే అయినప్పటికీ భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యల్ని కళాశాల యాజమాన్యానికి వివరించారు. దీంతో యాజమాన్యం దిగొచ్చి సాయి తేజ మృతి పట్ల చింతిస్తూ రూ.10లక్షల పరిహారాన్ని అందజేసేందుకు ముందుకొచ్చింది. అంతేకాకుండా సాయి తేజ ఇంట్లో ఇద్దరి చదువుల పూర్తికి అంగీకరించింది. దీంతో విద్యార్థులు శాంతించారు. సుమారు 2వే లమంది వరకు కళాశాల వద్ద ఆందోళ నచేస్తున్నా దివాకర్ యాదవ్ వారందర్నీ ఒప్పించగలిగారు. ఎస్ఎఫ్ఎస్ఐ, ఏబీవీపీ, ఏఐవైఎఫ్ వంటి విద్యార్థి సంఘా లనేతలతోనూ మాట్లాడారు. బాధిత కుటుం బసభ్యుల్ని ఓదార్చారు. గేట్లనూ దాటుతూ ఆందోళనకు దిగిన వారందర్నీ సీఐ దివాకర్ బయటకు వెళ్లేలా చేశారు. సీఐ దివాకర్ యాదవ్ చర్యల్ని సాయి తేజ సహచ రవిద్యార్థులు అభినందించారు. సీపీ బగ్చీతో పాటు సీఐ దివాకర్ యాదవ్కు వారంతా ధన్యవాదాలు తెలియజేశారు.

## బల్దేవ్స్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**విశాఖపట్నం, నవంబర్ 2 ప్రభాతవార్త**



నేటి విద్యార్థులు వికాసవంతులవ్వాలంటే క్రమశిక్షణ ఎంత అవరమో మన సంఘ సంస్కర్తలు గురించి అవగాహన కూడా చాలా అవసరం అని కర్ర సాము కోచ్ బి. ఏ లక్ష్మణ్ దేవ్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ విద్యార్థులచే బల్దేవ్స్ ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ (కర్ర సాము, కత్తి సాము) ఆధ్వర్యంలో కర్ర సామ నిర్వహించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు 58 రోజుల అఖుంటీత ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు అని చెప్పారు భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన గొప్ప వ్యక్తి అటువంటి మహనీయుని గురించి నేటి విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

## ఆనందపురం ఫ్లైఓవర్ వద్ద గుర్తుతెలియ మృతదేహం

**ఆనందపురం, నవంబర్ 2, ప్రభాతవార్త**



ఆనందపురం ఫ్లైఓవర్ వద్ద ఆదివారం గుర్తు తెలియని యువతి మృత దేహం లభ్యమైనట్టు ఆనందపురం పోలీసులు తెలిపారు. మతి స్థిమితం లేకుండా కొన్ని రోజులగా ఆనందపురం జంక్షన్ లో ఆమె తిరుగుతున్నట్టు స్థానికులు తెలిపారు. ఆమె కుటుంభం పిఎంపాలెం ప్రాంతంలో నివసిస్తూ కేటరింగ్ పనులు చేస్తున్నట్టు తెలిసింది. ఈ సంఘటనపై ఆనందపురం పోలీస్ లు పూర్తి స్థాయి విచారణ జరుపుతున్నారు.

## జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, నవంబర్ 2, ప్రభాతవార్త**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాల లోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కార్యక్రమం" 2025 సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. నగరంలో పారిశుద్ధం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నవంబర్ 03 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## ఛిద్రమైన రోడ్లతో వాహన చోదకులకులకు అవస్థలు

**ఆనందపురం నవంబర్ 2, ప్రభాతవార్త**



తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల రోడ్లు ఛిద్రమయ్యాయి దీంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆనందపురం జంక్షన్ లో గల రోడ్డుపై నుంచే వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో చాలావరకు తారు రోడ్డు కొట్టుకుపోయి గోతులమయమైంది. విశాఖ, పెందుర్తి, తగరపువలస ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఆనందపురం జంక్షన్ గుండానే ప్రయాణిస్తాయి. దీంతో రోడ్డంతా గోతులమయం కావడం, వాహనాలు తాకిడి ఎక్కువగా ఉండడంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. నీళ్ల కుండీల నుంచి పద్మనాభం వెళ్లే రూట్ లో గిడిజాల, ముచ్చర్ల, చిన్నయ్యపాలెం వద్ద రోడ్డుపై నుంచే వరద నీరు ప్రవహించడంతో చాలాచోట్ల రోడ్డు కోతకు గురై గోతులు ఏర్పడ్డాయి. అలాగే కుసులువాడ ఎస్సీ కాలనీ నుంచి ముకుందపురం వరకు గల తారు రోడ్డు పూర్తిగా శిథిలమైంది. చాలా చోట్ల పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డాయి. సొంట్యాం రోడ్డు నుంచి దిబ్బడపాలెం వెళ్లే రూట్ లో ఉన్న కల్వర్టు పూర్తిగా కోతకు గురయింది. శిర్లపాలెం నుంచి పేకేరు వెళ్లే రూట్‌లో ఉన్న కల్వర్టు సగానికి పైగా కూలిపోగా తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రాకపోకలు పునరుద్ధరించారు. అలాగే మండలంలోని రామవరం, ఆటోతువానిపాలెం, మామిడిలోవ తదితర గ్రామాల రోడ్లు వరద నీటికి చాలావరకు కొట్టుకుపోయి మరమ్మతులకు గురయ్యాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్ల మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కళా రత్న సుంకర చలపతిరావుకు స్మృతి పురస్కారం

**గాజువాక,నవంబర్ 2,ప్రభాతవార్త**



ఆర్ట్ అసోసియేషన్ గిల్డ్ మన సంస్థ ప్రతి చిత్ర కళా ప్రదర్శన నవంబర్ 2 న బాలోత్సవ్ భవన్ విజయవాడ లో జరిగిన కార్యక్రమంలో కళారత్న సుంకర చలపతి రావుకు స్వర్గీయ చింతా నార్జున స్మృతి పురస్కారం దక్కింది. ఆంధ్రప్రదేశ్ మాజీ శు సభాపతి, మాజీ మంత్రి డా. మండలి బుద్ధ ప్రసాద్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమం లో డా. బి. ఎ రెడ్డి, గిల్డ్ ప్రెసిడెంట్, ఎన్.వి. పి.ఎస్.ఎస్.లక్ష్మీ, కార్యదర్శి, పి. రమేష్ కన్వీనర్, ఆర్. సుభాష్ బాబు కోశాధికారి, చిత్రకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.

## డాక్ యార్డ్ ఉద్యోగులు ఆదర్శప్రాయులు

- సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం - శాశ్వత సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ
- ప్రముఖ న్యాయవాది కే రామ జోగేశ్వరరావు

**ఎన్ఏడి కొత్త రోడ్, నవంబర్ 2, ప్రభాతవార్త**



దేశ రక్షణ రంగంలో సేవలు అందిస్తున్న డాక్ యార్డ్ ఉద్యోగులు.. అధికారులు మరోవైపు సేవా రంగంలోనూ ముందు వరుసలో ఉండడం అభినందనీయమని ఏపీ బార్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ ప్రముఖ న్యాయవాది కే రామ జోగేశ్వర రావు కొనియాడారు. ఆదివారం ఎన్ఏడి జంక్షన్, కాకాని నగర్ కళాక్షేత్రంలో డాక్ యార్డ్ కేటీబీ అసోసియేషన్ శాశ్వత సభ్యులకు గుర్తింపు కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతిభావంతులను సత్కరించడం.. అలాగే అధికారులు.. ఉద్యోగుల సంక్షేమంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ చేస్తున్న కృషి కూడా ప్రశంసనీయమన్నారు.. ఉద్యోగులతో అసోసియేషన్ ఎవ్వరికీ ఇబ్బంది ఉంటే ఎటువంటి సమస్యలైనా పరిష్కరించుకోవడానికి అవకాశం కలుగుతుంది అన్నారు. అసోసియేషన్‌లో సభ్యులుగా ఉన్న అధికారులకు .. ఉద్యోగులకు న్యాయపరంగా తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారు. సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సభ్యుల సంక్షేమానికి తమ కార్యవర్గం నిరంతరం కృషి చేస్తుందన్నారు.. ఇటీవలే సభ్యుల పిల్లలకు ప్రతిభకు ప్రోత్సాహం పేరిట ఉపకార వేతనాలు.. మెమెంటోలు అందజేశామన్నారు.. అలాగే రక్తదాన శిబిరాలు తో పాటు ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు.. అసోసియేషన్ లో సభ్యులకు కార్యవర్గం నిరంతరం తగిన సహకారం అందిస్తున్నారు.. ఒకేసారి 60 మంది సభ్యులకు శాశ్వత సభ్యత్వ కార్డులు అందజేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల చిరంజీవి విజనగిరి భాస్కరరావులు తెలిపారు. అలాగే సాధారణ సభ్యులు కూడా పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. తమ అసోసియేషన్ కు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ వీరు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది రామ జోగేశ్వరరావును కార్యవర్గం.. పలువురు పెద్దలు ఘనంగా సత్కరించారు.4

## దిగ్విజయంగా షిర్డీసాయిధ్యాన మందిర్ 15వ వార్షికోత్సవం

**పద్మనాభం, నవంబరు 2, ప్రభాతవార్త**



మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో పొట్నూరు గ్రామ రోడ్డులో ఉన్న షిర్డీసాయిధ్యాన్ మందిరం 15 వ వార్షికోత్సవం ఆదివారం ఆలయ ధర్మకర్త పిల్లి మురళీ ఆధ్వర్యంలో భక్తులు దిగ్విజయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథునికి విశేషమైన పంచామృత అభిషేకాలు ఆలయ అర్చకుల మధ్య రామశర్మ నిర్వహించారు. అనంతరం భక్తులు సాయినాథునికి విశేష పూజలు చేశారు.ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అన్నదానానికి ప్రజలు బారులు తీరారు. సుమారు 4500 మందికి అన్నదానం చేశారు. అలాగే 15 ఏళ్ల నుండి ఈ అన్నదాన వంటలు చేస్తున్న గబువుతగరం మండలం లోగీస్ గ్రామానికి చెందిన బండారు శ్రీనివాసరావుకు ధర్మకర్త మురళీ ఘనంగా సత్కరించారు.

## పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ

**ఆరిలోవ, నవంబర్ 2, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డులో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్ ఆధ్వర్యంలో మొంథా తుఫాన్ కారణంగా ఆపద కోల్పోయిన పేదలకు ఐదు డిపోల ద్వారా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిల రాజేష్, పోడి గంజి అప్పలనాయుడు, కర్రీ వెంకట రామారావు, మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## చురుగ్గా కోటి సంతకాల సేకరణ

**ఆరిలోవ, నవంబర్ 2, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గ స్థానిక 10వ వార్డ్ ఆదర్శనగర్ కొండవాలు ప్రాంతం, శాంతినగర్, రవీందర్ నగర్ కొండవాలు ప్రాంతం, సుందర్ నగర్ లో వార్డ్ అధ్యక్షులు పతివాడ కనకరాజు ఆధ్వర్యంలో ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గడప గడప కు వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచిపోయారని, ప్రభుత్వ ఆసుపత్రి లు దూరం చేస్తున్నరని కరపత్రాల ద్వారా పంచి పెడుతూ ప్రజలకు వివరించారు. కోటి సంతకాల అప్లికేషన్ పై ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వైదా నారాయణరావు, ఒమ్మి శ్రీను, భగవత్ రావు, చింతా శీను అబ్దుల్ సయ్యద్ రావుఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కుటుంబాలకు సాయం

**ఆరిలోవ, నవంబర్ 2, ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత, వార్డ్ అధ్యక్షులు పాత్రికొండ ధర్మారావు పర్యవేక్షణ లో "మొంథా" తుఫాను కారణంగా 13వ వార్డులో నిరాశ్రయులైన సుమారు 20 మత్స్యకారుల కుటుంబాలకు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందించిన తుఫాన్ సహాయ నిధి లో భాగంగా ఆదివారం ఆరిలోవ లక్ష్మినగర్ రేషన్ డిపో 545, దారపాలెం రేషన్ డిపో 224 ద్వారా ఒక్కొక్క కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, వార్డు మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి , జనసేన నాయకులు నీలి పైడిరాజు , బీజేపీ మండల అధ్యక్షులు కొండపల్లి సతీష్, అడ్డురి రమణ, మారిక జక్కన్న, మసాబత్తుల శ్రీనివాసరావు, కనకల శ్రీను, గలాల రమణ మూర్తి, కొండపల్లి పైడిరాజు, గుంజా శ్రీను, నరేష్ తో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 11/3/2025 12:09 AM Page 1






# వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలి

## : రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

**పాడేరు, నవంబర్ 2, ప్రభాతవార్త**

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కాశీబుగ్గలో దైవ సన్నిధిలో తొక్కిసలాట వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ధైర్యం చెప్పవలసింది పోయి దానిని వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేయడం దురదృష్టకరమని అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు ప్రత్యేక విలేకరుల సమావేశంలో కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడారు. కార్తీకమాసం కావడంతో భక్తులందరు దైవ దర్శనం కోసం అధిక సంఖ్యలో భక్తులు వెళ్ళటం వల్ల తొక్కిసలాట జరిగి భక్తులు మరణించడం తీవ్రదిగ్భ్రాంతి కీ గురయ్యామన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను పరామర్శించడం, ఓదార్చడం కుటుంబాలను ఆదుకొనే కార్యక్రమం చేస్తుంటే పచ్చకామార్లు ఉన్నవాడికి లోకమంత పచ్చగా



కనిపించినట్టు ఏ సందర్భంలో అయినా లేక ఏ పరిస్థితిలో అయినా ఎవ్వరు మరణించిన ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప ఏ పని వైసీపీ పార్టీకి లేదని వైసీపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి ధైర్యం ఇవ్వాలే తప్ప శవరాజకీయాలు మానుకోవాలని శ్రావణ్ కుమార్ హితవు పలికారు. ఇప్పటికే రాష్ట్ర, కేంద్ర మంత్రులు నారా లోకేష్, కింజరపు రామ్మోహన్ నాయుడు పరామర్శించడం. జరిగిందన్నారు. ప్రభుత్వం బాధిత కుటుంబలకు అండగా నిలుస్తుందన్నారు. కూటమి ప్రభుత్వనికి సలహాలు సూచనలు ఇచ్చే విధంగా వై సి పి, ఉండాలన్నారు. శవరాజకీయాలు నుండి వైసీపీ పార్టీ నాయకులు బయిటికి రావాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టికమిషన్ సభ్యులు కిల్లో సాయిరాం, టీడీపీ అధికార ప్రతినిధి, బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు, మాజీ సర్పంచ్ వంతల పూర్ణ, టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ, క్లస్టర్ ఇంచార్జి త్రినాథ్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ దన్నయిక రమేష్, టీడీపీ యువ నాయకులు చట్టు అప్పలరాజు, సోనారి కామేష్, బుక్క రాజేంద్ర, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి వారానూకరాజు హత్య బాధాకరం..!

- కూటమి ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ లేదు
- రూ. 5 లక్షల చెక్కును అందించిన మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

**కొయ్యూరు నవంబర్ 2 ప్రభాతవార్త**



కొయ్యూరు జడ్పీటీసీ, వైసిపి నేత వారా నూకరాజు హత్య ఎంతో బాధాకరమని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ అన్నారు. భూతగాదాల్లో భాగంగా ఇటీవల హత్యకు గురైన జడ్పిటిసి వారా నూకరాజు పెద్దకర్మను ఆయన కుటుంబ సభ్యులు ఆదివారం ఆయన స్వగ్రామమైన మండలంలోని చిట్టింపాడులో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభకు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, అరకు ఎంపీ తనుజారాణి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్య లింగం, మాజీ అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, మాజీ ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పెట్ల ఉమాశంకర్ గణేష్ అలాగే ఎంపీపీ బడుగు రమేష్ బాబు, చింతపల్లి జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, మండల వైసీపీ నేతలు బిడిజన అప్పారావు, జల్లి బాబులు, గాడి సత్యనారాయణ, అచ్చిరాజు, నర్సి కృష్ణ, స్థానిక సర్పంచ్ నేమాని నూకాలమ్మ, పొట్టిక పోతురాజు, నీలాపు సూరిబాబు తదితరులు హాజరై జడ్పిటిసి నూకరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంస్మరణ సభలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బడికి, గుడికి వెళ్లడానికి కూడా రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్పిటిసి వారా నూకరాజు కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, అభిమానులు, వార నూకరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగి ఉదారత.. నిరుద్యోగికి పుస్తకాలు అందజేత

**కొయ్యూరు నవంబర్ 2 ప్రభాతవార్త**



మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన, ప్రస్తుతం గూడెం కొత్త వీధి మండలంలో రెవెన్యూ ఉద్యోగిగా పని చేస్తున్న దుమంతి సత్యనారాయణ మరొకసారి తన ఉదారతాభావాన్ని చాటుకున్నారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఇతనికి మండలంలోని అంతాడ పంచాయతీ ఎద్దుమామిడి గ్రామానికి చెందిన డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థి సెగ్గే నూకరాజు ఫోన్ చేసి, తనకు గ్రూప్1 పరీక్షలు రాయాలని లక్ష్యంగా ఉందని, అయితే అందుకు అవసరమైన పుస్తకాలు కొనుక్కునే ఆర్థిక స్తోమత తన వద్ద లేదని చెప్పడంతో స్పందించిన దుమంతి సత్యనారాయణ ఆ విద్యార్థి నూకరాజుకు గ్రూప్ 1, సివిల్స్ పరీక్షలకు ఉపకరించే పుస్తకాలను ఆదివారం అందజేశారు. దీనిపై విద్యార్థి సెగ్గే నూకరాజు దాత దుమంతి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నేత పోటుకూరి సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి శరణ ఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం

- సన్నిధానం మహోత్సవానికి వందలాదిగా తరలి వచ్చిన అయ్యప్ప స్వాములు
- పాడేరులో తొలిసారి నిర్వహణ: స్వాముల్లో విశేష స్పందన

**పాడేరు, నవంబర్ 2, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో ఉన్న శ్రీ పూర్ణ పుష్కల అయ్యప్పస్వామి వారి ఆలయం ప్రాంగణంలో అయ్యప్పస్వామి సన్నిధానం పూజా మహోత్సవం బూరెడ్డి చిట్టిబాబు స్వామి, బిందు దంపతులు ఆద్వర్యంలో అత్యంత వైభవంగా పాడేరులో ఎన్నడూ లేనివిధంగా ఘనంగా నిర్వహించారు. ఈ సన్నిధానం మహోత్సవానికి తాంత్రిక పడిపూజ కార్యక్రమానికి ఏజెన్సీ లో ఉన్న అయ్యప్ప స్వాములే కాకుండా మైదానం కోడూరు, వడ్డాది మాడుగుల తడిత ప్రాంతాలనుంచి అయ్యప్ప స్వాములు వందలాదిగా హాజరై అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. తాంత్రిక పడిపూజ కార్యక్రమానికి వచ్చిన అయ్యప్ప స్వాములు శరణ ఘోషతో ఆలయం ప్రాంగణం స్వాముల షరణ ఘోషతో మార్మోగింది. గురుస్వామి సి హెచ్ రాంబాబు, స్థానిక





గురు స్వాములు పది పూజను నిర్వహిస్తూ శ ఘోష చెపుతూ అయ్యప్ప స్వామి గీతాలను అలరిస్తూ స్వాముల స్వామియే శరణం అయ్యప్ప అంటూ ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. ఈ పడిపూజ కార్యక్రమానికి ఎన్నడూ లేని విధంగా అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శబరి మైలై లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయం నమునాతో 18 మేట్లతోఆలయ సెట్ ఎంతో ఆకర్షణీయంగా రూపొందించారు. అయ్యప్ప స్వామి వారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అయ్యప్ప స్వాములు తాంత్రిక పది పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు అలాగే పూజలు హాజరైన రెండువేల మంది భక్తులకు సద్ది(టిఫిన్) ఏర్పాటు చేసారు. ఈ పూజా కార్యక్రమానికి ఆలయ ధర్మకర్త, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుల్లి సుబ్బారావు, బూరెడ్డి నాగేశ్వరరావు, బూరెడ్డి రాముణాయుడు, బూరెడ్డి కొండబాబు, పాడేరు పట్టణ వ్యాపారులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

### ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన కోసం

## పోరుబాటకు సిద్ధంగా ఉండాలి

**రాజవొమ్మంగి, నవంబరు 2, ప్రభాతవార్త**



ఆదివాసీ హక్కుల ఉద్యోగాల సాధనకై చేపట్టే పోరుబాటకు ఆదివాసీయులు అందరూ సిద్ధంగా ఉండాలని సాధన కమిటీ డివిజన్ అధ్యక్షులు మడి మురళీదొర పిలుపునిచ్చారు. ఆదివారం గంగవరం మండల కేంద్రంలో ఆదివాసి హక్కులు ఉద్యోగాల సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మడి మురళి దొర ఆధ్వర్యంలో జరిగింది. 5వ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియమకాల చట్టం, ఆదివాసి హక్కులు చట్టాలు మరియు నూరు శాతం ఉద్యోగాలు సాధన కోసం సమావేశంలో చర్చించడం జరిగింది. ఈసమావేశంలో ఐదో షెడ్యూల్ ప్రాంతంలో అన్ని ఉద్యోగాలు ఆదివాసీలకే కేటాయించాలనే ఆదివాసీల డిమాండ్ ను ప్రభుత్వం పట్టించుకోలేదని మురళీదొర ఆరోపించారు. 1/70 చట్టం, పీసాచట్టం, అటవీ హక్కుల చట్టం, 2013 పోలవరం భూసేకరణ చట్టాలు ఇప్పటికీ పటిష్టంగా అమలు కాకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు, ప్రభు త్వం కుట్ర చేస్తుందని సిరిమల్లి రెడ్డి ఆరోపించారు. ఆదివాసి నిరుద్యోగుల డిమాండ్లను డిసెంబర్ 15వ తేదీలోగా సమస్యలు పరిష్కరించాలని కమిటీ డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మద్దేటి అంజిరెడ్డి, కత్రం దాసు కోయ, వెదుళ్ళ లచ్చిరెడ్డి, తెల్లం శేఖర్, తాము సూరిబాబు, వంతు బాలకృష్ణ, కృష్ణమూర్తిదొర, ఔతమన్నదొర, వెంకటేశ్వరావు, లోవ ప్రసాద్, శశి ప్రీతం పాల్గొన్నారు.

## కళాఉత్సవ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి

**రంపచోడవరం, నవంబర్ 2, ప్రభాతవార్త**



నేటి నుండి ఐదో తారీకు వరకు మారేడుమిల్లి ఈ ఆర్ ఎం ఎస్ పాఠశాలలో రాష్ట్రస్థాయి ఈ ఆర్ ఎం ఎస్ రెసిడెన్షియల్ పాఠశాలల కల్చరల్ ఫెస్ట్ నిర్వహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన కళాఉత్సవ్2025 ఈ సంవత్సరం అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మూడు రోజులపాటు కల్చరల్ కాంపిటీషన్స్ మరియు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ఈ కార్యక్రమానికి గౌరవ మంత్రివర్యులకు, శాసనసభ్యులకు, శాసనమండలి సభ్యులకు, జిల్లా పరిషత్ చైర్మన్ లకు, వివిధ శాఖలకు సంబంధించిన ఐ.ఏ.ఎస్ అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ మూడు రోజులపాటు జరిగే ఈ కళాఉత్సవ్ 2025 కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ మూడు రోజులు జరిగే కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను ప్రాజెక్టు అధికారి పరిశీలించారు. ప్రాజెక్ట్ అధికారి వెంట గురుకులాల జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఈ ఆర్ఎంఎస్ ప్రిన్సిపాల్ శంకర్ ప్రసాద్, తాసిల్దార్ బాలాజీ, ఎంపీడీవో కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మంచి నీటి కష్టాలు

**గూడెం కొత్తవీధి నవంబర్ 2, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ పంచాయతీ, ఈదులబంద గ్రామంలో గ్రామీణ నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు గత ఆరు నెలల క్రితం మంచినీటి బోరును నిర్మాణం చేసి మోటర్ వేయటం మరిచారని వైసిపి మండల కార్యదర్శి, వైసిపి జీ.కే వీధి సోషల్ మీడియా అధ్యక్షులు పాతున లక్ష్మణరావు అన్నారు. ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా ఈదుల బంధ గ్రామంలో మంచినీటి సమస్య తో మహిళలు గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆ కారణం చేత గ్రామంలో మంచినీటిపై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి బోరుకి మోటారు అమర్చి ఈదులబంధ గ్రామానికి మంచినీటి సదుపాయం కల్పించాలని కోరారు.

## ఉపాధ్యాయులు బోధనేతర పనులకు దూరంగా ఉండాలి..

### - యు. టి. ఎఫ్ కార్యదర్శి కె. శ్రీనివాస్

**రాజవొమ్మంగి, నవంబరు 02, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు బోధనేతర పనులకు దూరంగా ఉండాలని యు. టి. ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను అన్నారు. ఆదివారం రాజవొమ్మంగి మండల విద్యా వనరుల కేంద్రం వద్ద యు. టి. ఎఫ్ అత్యవసర కార్యవర్గ సమావేశం ప్రధాన కార్యదర్శి శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా శ్రీను మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, 12వ పిఆర్సి కమిషన్ ప్రభుత్వం తక్షణమే నియమించాలన్నారు. తక్షణమే ప్రభుత్వం ఐ. ఆర్ ప్రకటించాలన్నారు. 4వ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి చెకుముకి సైన్స్ సంబరాలు కార్యక్రమాన్ని మన మండల స్థాయిలో కూడా విజయవంతం చేయాలని అన్నారు. సభ్యత్వంను రెన్యువల్ చేయించు కోవాలని, ఏ విధమైన సమస్య ఎదురైనప్పటికీ సంఘం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు. జిల్లాకార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ సంఘ నియమ నిబంధనలకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలన్నారు. కుటుంబ సంక్షేమ సంఘ బోర్డు డైరెక్టర్ డి పైడిమల్లి మాట్లాడుతూ పాఠశాలల పనివేళల్లో ఉపాధ్యాయులు అందరూ కూడా హాజరు కావాలన్నారు. జిల్లా పత్రిక కార్యదర్శి టి. బొజ్జియ్య మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి సమావేశానికి ప్రతి ఒక్క సభ్యులు హాజర అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు జి.శ్రీను, సహాధ్యక్షురాలు కోడూరి లోవరాజు, ప్రధాన కార్యదర్శి కానెం శ్రీను, జిల్లా కార్యదర్శి ఎం రమేష్ బాబు, మహిళా కార్యదర్శి టీవీ ఎల్ ప్రసన్న, పత్రికా కార్యదర్శి టీవీ ఎల్ ఎన్ మూర్తి, కుటుంబ సంక్షేమ బోర్డు డైరెక్టర్ డి పైడిమల్లి, జిల్లా పత్రికా కార్యదర్శి టి.బుజ్జయ్య, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యులు బి వెంకటలక్ష్మి, సీనియర్ నాయకులు ఎం సత్యవతి, మాజీ మండల ప్రధాన కార్యదర్శి పి రమణ పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వం..!

### - భవన నిర్మాణ పనులను ప్రారంభించిన జిసిసిమాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్

**కొయ్యూరు నవంబర్ 2 ప్రభాతవార్త**



గత వైసిపి ప్రభుత్వం అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ గా మారితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ అభివర్ణించారు. మండలంలోని పెద మాకవరం లో రూ. 12 లక్షలతో అంగన్వాడి కేంద్ర భవనం, అలాగే రూ. 32 లక్షలతో బట్టబనుకుల పంచాయతీ భవనం నిర్మాణాలకు గాను ఆదివారం ఎంవివి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూటీడీపీ తోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని, సీఎం చంద్రబాబు నాయుడు గిరిజన ప్రాంతాలును అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, గిరిజన ప్రాంతాల్లో అన్ని మోలిక వసతులు కల్పించాలని ఉద్దేశంతో గిరిజన ప్రాంతాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగానే మారుమూల గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, పంచాయతీలకు నిధులను కేటాయించి అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పి. మాకవరం సర్పంచ్ నూకాలమ్మ, బట్టపనుకుల సర్పంచ్ బాలకృష్ణ, టిడిపిమండల అధ్యక్షులు కాకూరు చంద్రరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు, మాజీ మండల అధ్యక్షులులోత భీమరాజు, పార్టీ నేతలు ఉండా నాగేశ్వరావు, పొత్తూరు దేవుడు పాల్గొన్నారు.

## బి.ఎస్.ఎన్.ఎల్ టవర్లు ఉన్నా.. సిగ్నల్స్ సున్నా..

**గూడెం కొత్త వీధి నవంబర్ 2 ప్రభాతవార్త**



గూడెంకొత్త వీధి మండలం గాలికొండ పంచాయతీ సప్పర్లలో నిర్మించిన బి.ఎస్.ఎన్.ఎల్ సెల్ టవర్ నుండి సెల్ సిగ్నల్స్ రాక సప్పర్ల పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ బి.ఎస్.ఎన్.ఎల్ సెల్ టవర్ పరిధిలో చత్రాపల్లి, సప్పర్ల, కొత్తూరు, సువ్వపల్లి, పనసబంద, ధర్మపురం, నూతి బంధ గ్రామాలు ఆనుకొని ఉన్నాయి. వీరంతా బి.ఎస్.ఎన్.ఎల్ సెల్ టవర్ సిగ్నల్ మీదే ఆధారపడి ఉన్నారు. బి.ఎస్.ఎన్.ఎల్ సిగ్నల్ సరిగ్గా ఉండకపోవటంతో ఆ ప్రాంతం లో సమాచార వ్యవస్థ దెబ్బతింది, కావున అధికారులు తక్షణమే స్పందించి సప్పర్లలో గల బి.ఎస్.ఎన్.ఎల్ నెట్వర్క్ మరమ్మతులు చేపట్టి సిగ్నల్ వ్యవస్థను పునరుద్ధరించాల్సిందిగా పలువురు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గెమ్మెలి రవి, జర్త ప్రసాద్, పాతుని పద్మనాభం, మరియు లంకపాకలు పేసా కార్యదర్శి, జీకే వీధి వైసీపీ క్రిస్టియన్ సెల్ కొర్ర రాంబాబు(జాషువా)కోరారు.



## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

**పాడేరు,నవంబర్2, ప్రభాతవార్త**



పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పాడేరు గ్రామస్తులు బొర్రా శంకర్ బాబు ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లుకోటి బాబు, ఆలయ కమిటీ సభ్యులు సల్ల రామకృష్ణ, బోనంగి వెంకటరమణ, గబలంగి శంకర్రావు, లకేరత్నబాయ్, కిల్లు చంద్రమోహన్ కుమార్, పలాసి రమణమ్మ, ఆలయ కమిటీ గుమస్తాలు గూడెపు సూర్య ప్రకాష్, ఏ సత్యనారాయణ అమ్మవారి సేవకులు గిడ్డి లక్ష్మమ్మ మోదస్వరూప తదితరులు పాల్గొన్నారు

## వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్య పరిష్కారానికి కృషి

**పాడేరు,నవంబర్ 2, ప్రభాతవార్త**



: అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో గిరిజన ప్రాంత వైద్యారోగ్య ఉద్యోగులు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం అధ్యక్షులు శెట్టి నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో వైద్య ఆరోగ్యశాఖలో రెగ్యులర్ ఉద్యోగులు లు అనేక సమస్యలతో బాధపడుతున్నారని మండలాలు వారిగా ఆ సమస్యలను సేకరించి అధికారులు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసి ఉందని ఆ దిశగా యూనియన్ ఆలోచన చేస్తుందని, రానున్న రోజుల్లో అన్ని మండలాల ఉద్యోగస్తులను కలిసి ఉద్యోగపరమైన మరియు విధి నిర్వహణలో క్షేత్రపరమైన ఎదురవుతున్న సమస్య లను సేకరించి వాటి పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని అన్నారు. గిరిజన ప్రాంతంలోని ఉద్యోగుల సంఘం ఆరోగ్యశాఖలోని అన్ని కేడర్ల ఉద్యోగులతో కమిటీ ఏర్పాటు చేయడానికి కమిటీలో చర్చించడం జరిగిందని ఆయన చెప్పారు. రెగ్యులర్ ఉద్యోగుల సర్వీస్ రిజిస్టర్ల అప్డేట్, ఇంక్రిమెంట్, ఫీల్డ్ ట్రావెలింగ్,, యూనిఫాఎలివేన్స్, ప్రమోషన్స్, అధికారుల వేధింపులు, మొదలగు వాటిపై మండలాల వారిగా వివరాలు సేకరించి అధికారులు దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. ఈ కార్య క్రమంలో 11 మండలాల నుండి మండల అధ్యక్ష కార్యదర్శులు పడాల్, దేవి నాయూడు, సత్యనారాయణ, మురళి,, మచ్చ లింగం నాయుడు, మోహన్ రావు, రాము, చిన్నా రావు, నాగరాజు, మిగతా నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో పింఛను పంపిణీ చేసిన సురేష్ కుమార్

**పాడేరు,నవంబర్2, ప్రభాతవార్త**



ఎన్టీఆర్ పింఛను భరోసాలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ గుత్తులపుట్టు, గబ్బంగి పంచాయతీల్లో గుత్తులపుట్టు, నేరోడివలస, కొత్తబు, దేవారపల్లి గ్రామాల్లో పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గబ్బంగి వెటనరి అసిస్టెంట్ బాలన్న క్లస్టర్ లో మొత్తం 55 పింఛన్లు, అయితే రెండు సికిల్ సెల్ ఎలిమియా కలిగిన రేగం వెంకట ప్రసాద్,(21) దీక్షిత (8)లకు ప్రభుత్వ భరోసా ఒకొక్కరికి రూ“10,000/అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు తామర మూర్తిబాబు, కొంతెలి వెంకట ప్రసాద్, బూత్ కమిటీ బడ్నని రాధాకృష్ణ, చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది కృష్ణకుమారి, శిరోమని, రోజరమని, తదితరులు పాల్గొన్నారు.

## శ్వాస సమస్యతో 18 నెలలు బాబు కాకినాడ తరలింపు

**రాజవొమ్మంగి, నవంబరు 2, ప్రభాతవార్త**



చికిలింత పంచాయితీ పెదగర్రంగి గ్రామానికి చెందిన బూసరి వేదాస్ (18 నెలలు ) తీవ్రమైన శ్వాస సమస్యతో బాధపడుతుంటే 108 వాహనంలో ఆదివారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చాలా కాలంగా అనారోగ్య సమస్య పై అన్ని హాస్పిటల్స్ కు తీసుకుని వెళ్లామని కుటుంబీకులు తెలిపారని చిట్టిబాబు అన్నారు. బాలుడుకి బ్రాంకస్ న్యూమోనియా అని ఇ.యం.టి చిట్టి బాబు తెలిపారు. తల్లిదండ్రులు నాగరాజు, వెంకటలక్ష్మి, అంగన్వాడీ వర్కర్ లక్ష్మీ, పైలట్ మరిణిరాజు, ఆశ వర్కర్ ఉన్నారు.

## జడ్డంగి శివాలయం వద్ద అన్నదానంకు పోటేత్తిన భక్తులు


**రాజవొమ్మంగి, నవంబరు 2, ప్రభాతవార్త**



జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయం వద్ద ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు పోటేత్తారు. కార్తీకమాసం కావడంతో గ్రామానికి చెందిన కోప్పిలి సత్యనారాయణరెడ్డి, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో జరిగిన అన్నప్రసాద వితరణకు భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. శతాబ్దచరిత్ర గల ఈఆలయం వద్ద నిరంతరం భక్తులు పూజలను చేస్తుంటారు. ఏకరాతి గృహలో స్వయం భూ వెలసిన శ్రీశ్రీశ్రీ బ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి కోరిన కోర్కెలు తీర్చే దేవుడి అని భక్తులు విశ్వాసంగా చెప్పవచ్చు. ఆలయం ప్రక్కనే వాగుకి మాండవ్యముని సంచారం వల్ల మడేరు అని నామకరణం జరిగినట్లు కాటన్ జీవిత చరిత్రలో ఉంది. ఇక్కడ జలపాతాలు ఉన్నాయి. కార్తీక మాసంలో సుదూర ప్రాంతాలు నుండి పర్యాటకులు వచ్చి స్వామికి పూజలు చేసి వంతెన అవతల ప్రాంతంలో ఉన్న జలపాతాలను ఆస్వాధిస్తారు. ఇక్కడే ఆహారాలను తయారు చేసుకొని భోజన అనంతరం తిరిగి వెళ్తారు.

## పకృతి వ్యవసాయం.. భూమికి, రైతులకు ఎంతో మేలు

**గూడెం కొత్తవీధి, నవంబర్ 2 ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలో గిరిజన వికాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దామనా పల్లి, దేవరపల్లి, పెదవలస పంచాయతీల పరిధి గ్రామాల్లో పకృతి వ్యవసాయ పద్ధతులను అమలు చేస్తున్న రైతులను సందర్శించిన రైతు సాధికారిక సంస్థ సీఈఓ టి.బాబురావు నాయుడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పకృతి వ్యవసాయం భూమికి, రైతుకి మేలు చేసే విధానం అని, దీన్ని మరింత విస్తృతంగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు పద్ధతులను అవలంబిస్తోందని పేర్కొన్నారు. పకృతి పద్ధతుల్లో పండిన పంటలకు స్థిరమైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పరచేందుకు చర్యలు ప్రారంభించామని చెప్పారు. పెదవలస పంచాయతీ ,టెంట్ల వీధిలో గిరిజన రైతులు రైజ్డ్ బెడ్ పద్ధతిలో సాగు చేస్తున్న పసుపు పంటలను పరిశీలించి రైతులను అభినందించారు. అనంతరం దేవరపల్లి పంచాయతీ చుట్టుగుంది గ్రామాన్ని సందర్శించి, పకృతి విధానంలో సాగు చేస్తున్న రైతుల వరి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా డీసీఎం భాస్కర్ రావు, గిరిజన వికాస్ సెక్రటరీ నెల్లూరు వెంకట సత్యనారాయణ, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ యమున, రమ్య పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



## ఎరన్నకు నివాళులు అర్పించిన రామన్న



శ్రీకాకుళం, నవంబర్ 2 ప్రభాతవార్త: దివంగత నేత, కేంద్ర మాజీ మంత్రి, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు 13వ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఘన నివాళులు అర్పించారు. తొలుత శ్రీకాకుళం నగరంలోని ఎనభై అడుగుల రహదారిలో విగ్రహానికి, కోడి రామ్మూర్తి మైదానం సమీపంలోని ప్రజా సదన్ వద్ద గల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు పాల్గొన్నారు. అక్కడి నుండి నిమ్మాడ చేరుకున్న రామ్మోహన్ నాయుడు రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడుతో కలసి ఎర్రన్న ఘాట్‌కి చేరుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బందారు సత్యనారాయణ, బగ్గు రమణమూర్తి, నేతలు గౌతు శ్యామ సుందర శివాజీ, కింజరాపు హరివర ప్రసాద్, కింజరాపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తొక్కిసలాట ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు కొనసాగుతుంది

### తప్పుడు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు.. విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి



శ్రీకాకుళం, నవంబర్ 02 ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై పోలీసులు ఆరా తీస్తూ, కేసు దర్యాప్తు పూర్తి స్థాయిలో కొనసాగుతుందని, ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలు వెలుగులోకి తెచ్చే దిశగా పోలీసులు కృషి చేస్తున్నారని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఘటనపై కేసు దర్యాప్తు, సామాజిక మాధ్యమాల్లో కొంతమంది అవాస్తవాలు, అసత్య మరియు దుష్ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో ఆదివారం శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వర రెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్, డీఎస్పీలు ఇతర పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు, అసత్య సమాచారం వ్యాప్తి చేయడం చట్టరీత్యా తీవ్రమైన నేరం. ఇటువంటి పోస్టులు, వీడియోలు,వ్యాఖ్యలు చేస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నాం. పోస్టులు పెట్టిన వివరాలు, లోకేషన్ ఆధారంగా గుర్తించి, అవసరమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిఆయన హెచ్చరించారు. ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రజలు వాస్తవాలను తెలుసుకోకుండా సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు. పోలీసు శాఖ అధికారిక సమాచారం మాత్రమే నమ్మి, శాంతి భద్రతలకు సహకరించాలని డీఐజీ సూచించారు. జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాశీబుగ్గ తొక్కిసలాట కేసు దర్యాప్తు కొనసాగుతోందని, పోలీసులు అన్ని కోణాల్లో ఘటనపై విశ్లేషణ చేపట్టి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోనున్నట్లు రేంజ్ డీఐజీ తెలిపారు.

## క్షతగాత్రులను పరామర్శించిన నేతలు



శ్రీకాకుళం, నవంబర్ 2 ప్రభాతవార్త: కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి (చిన్న తిరుపతి) దేవాలయంలో శనివారం ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన ప్రమాదంలో గాయపడి పలాస ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను రాష్ట్ర శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, పార్టీ ఉత్తరాంధ్ర రిజనల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, పార్లమెంట్ పరిశీలకలు కుంబా రవిబాబు, శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, జిల్లా పరిషత్ ఛైర్మన్ విజయమ్మ, విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస్, తిలక్, చింతాడ రవికుమార్‌లతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు పరామర్శించారు. గాయపడ్డ వారిని ప్రభుత్వాస్పత్రిలో అందుతున్న చికిత్సపై వివరాలు అడిగి తెలుసుకొని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. బాధితులకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని వారికి ధైర్యం చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కవిటి, నవంబర్ 2 (ప్రభాతవార్త): కవిటి మండలంలోని కవిటి-సోంపేట రోడ్డులోని జగతి గ్రామం ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో బైక్ అదుపు తప్పి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందాడు. ఈ ప్రమాదంలో విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం పెద్దమానపురం గ్రామానికి చెందిన గోడిపాటి శివాజీ (25) అనే యువకుడు తలకు తీవ్ర గాయాలవ్వగా అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి చిన్నాన్న గోడిపాటి చిన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ ఏ.ప్రకాశరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కవిటి ఎస్ఐ వి. రవివర్మ తెలిపారు.

## పదవీ విరమణ పొందిన ఆర్మీ సైనికులకు ఘన సన్మానం



కంచిలి, నవంబర్ 2 ప్రభాతవార్త: కంచిలి మండలం మకరాంపురం గ్రామంలో దేశ సేవలో తమ జీవితాన్ని అర్పించి విశిష్ట సేవలు అందించిన ఆర్మీ మాజీ సైనికులను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఆర్మీలో విధులు నిర్వర్తించి ఇటీవల పదవీ విరమణ పొందిన వజ్జ గోపీనాథ్, బీఎస్ఎఫ్‌లో సిపాయి హోదా నుంచి హవల్దార్‌గా పదోన్నతి పొందిన గొండ్యాల ప్రసన్నకుమార్, అలాగే ఆర్మీ నుండి పదవీ విరమణ పొందిన వజ్జ కృష్ణారావులకు స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయంలో గ్రామ పెద్దలు మరియు విశ్వశాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు మాట్లాడుతూ 'దేశ రక్షణలో మీరు చేసిన సేవలు, త్యాగస్ఫూర్తి ప్రతి యువతకు ఆదర్శం. మన ఊరి గర్వకారణం మీలాంటి సైనికులే' అని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు వీర సైనికులను అభినందిస్తూ వారిని సత్కరించడం ద్వారా యువతలో దేశభక్తి స్ఫూర్తి పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వజ్జ రామారావు మాష్టారు, ఆలయ ధర్మకర్త బెందాళం రమణ స్వామి, ఎంపీటీసీ ప్రతినిధి ఎలుసూరి అప్పారావు, తమరాల లక్ష్మణమూర్తి, తమరాల జోగారావు, బావన జగ్గారావు, వజ్జ కనకయ్య, బాలక ఆనందరావు, వజ్జ త్యాగరాజు, ఎలుసూరి నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు, విశ్వశాంతి యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రన్నాయుడు ఆశయసాధనకు కృషి చేస్తాం

### -రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

కోటబొమ్మాళి, నవంబర్ 2 ప్రభాతవార్త:



దివంగత నేత ఎర్రన్నాయుడు ఆశయ సాధన కోసం కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్థక, మత్స్యకార, పాడిపరిశ్రమశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయశాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయు డులు అన్నారు. స్వర్గీయ మాజీ కేంద్రమంత్రి ఎర్రన్నాయుడు 13వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నిమ్మాడలో ఎర్రన్న ఘాట్‌వద్ద మంత్రులతోపాటు పలువురు ఎంఎల్ఏ లు, కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఎర్రన్న సోదరులు మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరిప్రసాద్, ప్రభాకర్, పలాస మాజీ శాసన సభ్యులు గౌతుశ్యాంసుందర్ శివాజీ, శాసన సభ్యులు బంగారు సత్యన్నారాయణ మూర్తి, మాజీ శాసన మండలి సభ్యులు విశ్వప్రసాద్, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, చౌదరి నారాయణమూర్తిలతో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హరిశ్చంద్రపురంలో ఎర్రన్న విగ్రహానికి మాజీ సర్పంచ్ పూజారి శైలజా సత్యనారాయణ, కోటబొమ్మాళిలో ఎర్రన్నాయుడు పార్కు, మండల పరిషత్ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మండల పార్టీ అధ్యక్షుడు బోయిన రమేష్, కోరాడ గోవిందరావు, బాడాన రవణమ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే టెక్కలి, సంతబొమ్మాళి, కోటబొమ్మాళి, నందిగాం మండలాలతో పాటు జిల్లాలో పలు మండలాలకు సంబంధించిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కాగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఉన్న ఎర్రన్నాయుడు, ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వేడుకలతో పాటు సేవ కూడా ముఖ్యమే : తూర్పు కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు



వీరఘట్టం నవంబర్ 2 ప్రభాతవార్త అందరూ తమకు చెందిన వివిధ రకాల వేడుకలను జరుపుకుంటుంటారు. అయితే ఆ వేడుకలతో పాటు ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలనే దృక్పథం కూడా ఉండాలి. అప్పుడే ఆ వేడుకలకు ఖచ్చితమైన సార్థకత ఉంటుందని రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు గర్భాన సత్తిబాబు అన్నారు. ఆదివారం మండలంలోని తెట్టంగి గ్రామానికి చెందిన జనసేన నేత పైల వెంకటరమణ తనయుడు రేయన్స్ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జనసేన అంటేనే ప్రజల్లో సేవ చేసే పార్టీగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, జనసైనికులు అందరూ జనాలు కోసం ఏదో చేయాలనే తపన ఉంటుందే తప్ప ఏదో ఆశించి చేయాలని ఆరాటం మాత్రం వారిలో ఉండదన్నారు. ప్రచారం కోసమే కాకుండా జనాలకు ఉపయోగపడే విధంగా తమ జనసేన సైనికులందరూ ఎప్పుడు, ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు. జన సైనికులు ఎప్పుడు ఆర్భాటానికి వెనుకడుగు వేసుకొని ఉంటారని అయితే సేవలో మాత్రం ముందుంటారని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 150 మంది నిరుపేదలకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. వేడుకలతో పాటు నిరుపేదలకు అండగా ఉన్న జన సైనికుడు వెంకటరమణకు సత్తిబాబు ప్రత్యేకంగా అభినందించారు. జనసేన నేత పొట్నూరు జగన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాలకొండ ఏఎంసి డైరెక్టర్ వండాన సాయికిరణ్, ఏఎంసీ డైరెక్టర్ ప్రతినిధి జనసేన జానీ, తెట్టంగి గ్రామ సీనియర్ జనసేన నాయకులు గర్భపు నరేంద్ర స్థానిక జనసేన సీనియర్ నాయకులు పొట్నూరు దుర్గాప్రసాద్ జనసేన నాయకురాలు వండాన పావని కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత కింజరాపు ఎర్రం నాయుడు 13వ వర్ధంతి



సరుబుజ్జిలి, నవంబర్ 2 ప్రభాతవార్త మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలో దివంగత తెలుగు దేశం పార్టీ మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రంనాయుడు 13వ వర్ధంతి మండల పార్టీ అధ్యక్షులు అంబళ్ళ రాంబాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముందుగా కింజరాపు ఎర్రమనాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబల్ల రాంబాబు మాట్లాడుతూ ఆయనతో రాజకీయపరంగా ఎంతో చక్కటి అనుభూతులు అనుభవించానని అతనికి నాకు వయస్సులో చాలా వ్యత్యాసం ఉన్నా నాకు ఎప్పుడూ చిన్న వయసు అని చిన్న చూపు చూడలేదని రాజకీయంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో అవకతవకలను చక్కదిద్దే వ్యక్తి ఆయన ఒక్కరేనని అన్నారు. భౌతికంగా ఆయన మనకి దూరమైన చిక్కోలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉంటారని, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా ఉన్నత విలువలను ప్రతిరూపంగా రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా ఉత్తమ పార్లమెంటేరియన్‌గా జాతీయ రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేసిన తెలుగుతేజం స్వర్గీయ కింజరపు ఎర్రంనాయుడు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.పావని, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు, నీటిపారుదల కమిటీ ఛైర్మన్ పేడాడ రమణ మూర్తి, టిడిపి సీనియర్ నాయకులు కూన గణపతి రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ధవళ సింహాచలం, సరుబుజ్జిలి పంచాయతీ గ్రామ పార్టీ అధ్యక్షులు కొమనాపల్లి రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇల్లాకుల ప్రభాకర్, ఎండ దొరబాబు, బగాది భాస్కరరావు, కొర్ను సూర్యనారాయణ, బాణా గురువులు, గుర్రాల నాగరాజు మరియు అధికారులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో వరిపంట నష్టం అధికారులకు కనిపించలేదా

### మొంథా తుఫాన్ వల్ల 5వేల ఎకరాలల్లో వరి పంట నష్టం.. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోత



సంతబొమ్మాళి, నవంబర్ 2 ప్రభాతవార్త ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరి చేలు వరద నీటిలో మునిగి తీవ్ర నష్టం వాటిల్లిన రైతుల కష్టాలు అధికారులకు కనిపించవా అంటూ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కోత మధుసూదనరావు ప్రశ్నిస్తున్నారు. మండలంలో నీటిలో మునిగి ఉన్న వరి పొలాలను ఆదివారం ఆయన పరిశీలించారు. అయన మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం వల్ల కురిసిన వర్షాలకు సంతబొమ్మాళి మండలంలోని లోతట్టు ప్రాంతంలో వేలాది ఎకరాల్లో వరి పంట వరద నీటిలో మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలంలో అత్యధికంగా వరిపంట నీట మునిగి దెబ్బ తిన్న అధికారులు నాయకులు ఇంతవరకు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని అయన ఆరోపించారు. జిల్లాలో నష్టపోయన వరి రైతు కష్టాలు నాయకులకు, అధికారులకు కనిపించలేదా ఇంత వరకు ఎటువంటి ప్రకటన చెయ్యలేదన్నారు. వరి పంట ఎంత శాతం నష్టం వాటిల్లిందో ప్రకటించకపోవడం వారి భాద్యత రాహిత్యమని అన్నారు. సంతబొమ్మాళి మండలంలో కాకరపల్లి, అంట్లవరం వడ్డీవాడ, కోటపాడు, కొత్తూరు, వడ్డీతాండ్ర, కాశీపురం ఆకాశలాఖవరం, హనుమంతునాయుడు పేట, యమాలపేట నౌపడా, సున్నపల్లి, మూలపేట లింగుడు ఇజ్జువరం పంచాయతీలతో పాటు, టెక్కలి మండలం తెలీనీలపురం సుమారు 5వేల ఎకరాల వరిపంట దెబ్బతిందని తెలిపారు. ఇప్పటికి వరద నీటిలో మునిగి ఉన్నాయని వరదతో పాటు మూలపేట పోర్ట్‌కు నిర్మించిన రహదారి, రైల్వే లైన్ నిర్మాణం వల్ల తంపరలో ముంపు ఏర్పడిందని గతంలో అధికారులకు, నాయకులకు తెలియజేసిప్పటికి చర్యలు లేకపోయాయన్నారు. పంట నష్టం అంచనాలు కోసం అధికారులు పార్టీ నాయకుల ఇళ్ళ చుట్టూ తిరుగుతూ ఎలా వ్రాయాలని కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి నిజమైన నష్టపోయన రైతుకు సహాయం చేయకపోతే కనపడని నష్టాన్ని నాయకులు చూస్తారని తక్షణమే ఎకరాకు కనీసం పదివేలు రూపాయలు అందించాలని మధుసూదనరావు డిమాండ్ చేసారు.

## భక్తులు అనుకోకుండా రావడంతోనే తొక్కిసలాట : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, నవంబర్ 2 (ప్రభాతవార్త) కాశీబుగ్గలో ఉన్న శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో అనుకోకుండా పెద్ద ఎత్తున భక్తులు రావడంతోనే తొక్కిసలాట జరిగిందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ తెలిపారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ దేవాలయానికి వచ్చిన భక్తులు ప్రాణాలకు కోల్పోవడం తీవ్ర బాధాకరమని అన్నారు. ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని తెలిపారు. ప్రమాదం జరిగిన దేవాలయం పూర్తిగా ప్రైవేటు నిర్వహణలో నడుస్తుందని ఆ దేవాలయం ప్రభుత్వ ఆధీనంలో గాని, దేవాదాయ శాఖ అధీనంలో కూడా లేదని అంతేకాకుండా నిర్వాహకులు ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం కూడా ఇవ్వలేదని తెలిపారు. ఈ విషయాలు తెలియకుండా భక్తులు చనిపోగానే వైసీపీ నాయకులు శవ రాజకీయాలు చేయటం సిగ్గుచేటని విమర్శించారు. సంఘటన జరిగిన వెంటనే మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అంబులెన్స్ సిబ్బందిని తోసివేసి ఫోటోలు ప్రభుత్వ వైఫల్యం అని చెప్పడానికి తెగ ఆరాటపడిన విధానం వైకాపా శవ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన హత్యలన్ని వైకాపా నేతలు కుట్రల ద్వారా జరుగుతున్నాయని, మాజీ ముఖ్యమంత్రి జగన్ టిడిపి నాయకులపై నెట్టడం చూసి రాబందులు కూడా సిగ్గుపడుతున్నాయని అన్నారు. 2 వేలమంది సామర్థ్యం గల ఈ గుడికి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు 25 వేల మంది ఒకేసారి రావడం వల్ల ఈ తొక్కిసలాట జరిగిందని వివరించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ సంఘటన స్థలానికి వచ్చి అందర్నీ అప్రమత్తం చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షించారని అన్నారు. ఈ ఘటనపై వైకాపా నాయకులు తప్పుడు శవ రాజకీయాలు మానుకోవాలని వారికి హితవు పలికారు.

## ఘనంగా ఎర్రన్నాయుడు వర్ధంతి వేడుకలు



కవిటి, నవంబర్ 2 ప్రభాతవార్త మండలం కవిటి గ్రామంలో మాజీ కేంద్రమంత్రి కింజరపు ఎర్రన్నాయుడు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానులు, కూటమి నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే ఎర్రన్నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించారని పలువురు పేర్కొన్నారు. ఆయన సాదాసీదా జీవనశైలి, ప్రజాసేవా తపన యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పాల్గొన్న వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బెందాళం రమేష్, మణి చంద్రప్రకాష్,పొందల కృష్ణారావు, బార్ల చిన్నబాబు, బాసుదేవ్, సీపాన రమణ, బి.తిరుమల, బి.రంగా, పి.సంతోష్, హరికృష్ణ, పుల్లట రాజు పాల్గొన్నారు.

## కింజరాపు కుటుంబానికి తెలిసింది ఒకే ఒక్కటి 'దోచుకోవడం, దాచుకోవడం'

కోటబొమ్మాళి, నవంబర్ 2 ప్రభాతవార్త:



కింజరాపు కుటుంబానికి తెలిసింది ఒకే ఒక్కటి 'దోచుకోవడం దాచుకోవడం' మేనని టెక్కలి నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జీ పేరాడ తిలక్ ఆరోపించారు. ఆయన ఆదివారం మండలంలో గల రేగులపాడు, సొడాం గ్రామాల్లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పరిపాలనలో విద్య, వైద్యం మరియు సంక్షేమాన్ని విస్మరించి పేదవాడికి తీరని అన్యాయం చేస్తుందని, 40 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర మంత్రులుగా ఉంటున్న కింజరాపు కుటుంబం టెక్కలి నియోజకవర్గానికి గాని, వారి సొంత మండలం కోటబొమ్మాళికి కాని చెప్పుకోదగ్గ ఒక్క పని ఐనా చేస్తే చెప్పాలన్నారు. కింజరాపు కుటుంబానికి అత్యధికంగా ఓట్లు వేస్తున్న రేగులపాడు, సొడాం గ్రామాల రైతులకు మేము ఎత్తిపోతల పథకాన్ని ఇచ్చాం. మరి మీరు ఏమి చేశారో చెప్పాలన్నారు. ఆయనతో పాటు మండల పార్టీ అధ్యక్షుడు హేమసుందర్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అన్నెపు రామారావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, ఎంపిపి రోణంకి ఉమా మల్లయ్య, స్థానిక నాయ కులు దుంగ సిమ్మన్న, పంగ చంద్రరావు, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు వెంకటరావు, సుంకరి జనార్ధన్ రెడ్డి, సింగుపురం వినోద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తలగాన గణపతి రావు, గొద్దు చిరంజీవి, వాన అసిరినాయుడు, కొండాల సిమ్మయ్య, గంట సోమేశ్వరరావు, తర్ర రమణారావు, చెట్టు సంపత్, మెట్ట అప్పలనాయుడు, నారాయణ రావు, అప్పారావు, రాంబాబు, భానుప్రకేష్, వైకుంఠరావు మరియు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయికి ఎదిగిన వెంకట్రావు మాస్టారుకు ఘన సన్మానం



వీరఘట్టం, నవంబర్ 2 ప్రభాతవార్త మండల కేంద్రం వీరఘట్టంకు చెందిన అందరి అభిమానాన్ని చూరగొన్న అన్ను వెంకట్రావు మాస్టారుకు ఆదివారం తన సొంత గ్రామమైన మండలంలోని తూడి గ్రామంలో ఆత్మీయుల మధ్య ఆయనను ఘనంగా సత్కరించి, సన్మానించారు. ఇటీవల వెంకట్రావు మాస్టారు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగి, ఉపాధ్యాయ వర్గాలకు తాను చేసిన సేవలకు గుర్తింపుగా ఈయనను ఎన్నుకున్న సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈయన ఉపాధ్యాయుల సమస్యలను తమ సంఘం ద్వారా పరిష్కరించడమే కాకుండా సామాజిక సేవ చేయడంలో కూడా ఈయన మంచి గుర్తింపు ను తెచ్చుకున్నారు. అనునిత్యం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంతో పాటు అటు విద్యార్థుల భావితరాల భవిష్యత్తు కోసం కూడా శ్రమిస్తున్న వెంకట్రావు మాస్టారును పలువురు ప్రత్యేకంగా కొనియాడారు. పాలకొండ డిప్యూటీ డీఈఓ పత్రి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ టిఎఫ్ అధ్యక్షులు పోతల దుర్గారావు, బి టి ఏ శ్రీకాకుళం అధ్యక్షులు సీర రమేష్, దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు అంపోలు ప్రతాప్, జాయింట్ కార్యదర్శి (శ్రీకాకుళం) బి.ధనరాజ్, స్థానిక ఉపాధ్యాయ సంఘాల నాయకులు పత్రిరామ్మూర్తి, రావాడ ప్రసాద్, అన్ను ప్రసాద్ సురేష్, గుణాన దుర్గాప్రసాదరావు, కంపోలు సూర్యనారాయణతో పాటు తూడి గ్రామస్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ సేవలకు పురస్కారం



ఇచ్ఛాపురం, నవంబర్ 2 ప్రభాతవార్త సిక్కింలో 2023లో జరిగిన విపత్తులో సేవలందించిన బెల్లుపడకు చెందిన ఆర్మీ ఉద్యోగి ధర్మాల నూకరాజుకు పురస్కారం లభించింది. మంచు తుపాన్ కారణంగా ఐస్ కొండలు కరిగి భారీ విపత్తు ఏర్పడింది. సొంగ్ ట్యాంగ్ డ్యాం విరిగి పలువురు మృత్యువాత పడ్డారు. సుమారు ఈ నదిపై ఉన్న 20వరకు చిన్న చిన్న వంతెనలు, కల్వర్టులు కొట్టుకుపోయాయి. నెల రోజులపాటు రేషన్ సరుకులు కూడా అందక ప్రజలు అవస్థలు పడ్డారు. సుమారు రెండు నెలల పాటు రాకపోకలు కూడా స్తంభించాయి. పలు ఆర్మీ బేస్‌క్యాంప్‌లపై కూడా ఈ ప్రభావం పడింది. అప్పుడు నిర్వహించిన ఆపరేషన్‌లో సుమారు 200 మంది ఆర్మీ జవాన్లు నెల రోజుల పాటు సేవలందించారు. ఈ సేవలకు గాను డిప్యూటీ ఆర్మీ ఛీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజా సోత్రమాన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఆర్మీ కమాండెంట్ నూకరాజుకు ప్రశంసాపత్రాన్ని అందించి అభినందించారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా ఎర్రన్నాయుడు వర్ధంతి



సంతబొమ్మాళి, నవంబర్ 2 ప్రభాతవార్త దివంగత నేత మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 13వ వర్ధంతి వేడుకలు సంతబొమ్మాళి మండలంలోని పలు గ్రామాలలో తెలుగు తమ్ముళ్ళు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఉన్న ఎర్రన్నాయుడు విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. నౌపడ, వెంకటాపురం, జగన్నాథపురం, బోరుభద్ర, శ్రీకృష్ణాపురం చెట్లతాండ్ర అంట్లవరం, చెరువుగట్టు పేట, వడ్డివాడ, కేజి వలస, రుంకు హనుమంతుపురం, పాత మేఘవరం, తాళ్లవలస, మర్రిపాడు తదితర గ్రామాలలో ఎర్రన్నాయుడు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పల్లె నుండి ఢిల్లీ వరకు అతి చిన్న వయసులో రాజకీయంగా ఎదిగి అకాలంగా మరణించిన ఎర్రన్నాయుడు జన హృదయనేతగా ప్రజలు గుండెలలో చిరస్థాయిగా నిలిచి పోయారని పలువురు దేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నడగాం ఎంపీయుపీ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



నరసన్నపేట, నవంబర్ 2 ప్రభాతవార్త: నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో ఎంపీయుపీ పాఠశాల వద్ద ఆదివారం మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీకాకుళం వారిచే ఉచిత వైద్య శిబిరంను ఘనంగా నిర్వహించారు. రాడ చంద్రమౌళి, దొంపాక జానకిరామయ్య, కలవల ఆనందరావు, సర్పంచ్ జల్లు శిల్పా మాధురి, గొట్ట ధర్మారావు తదితర గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జరిగింది. దీనిని గ్రామస్తులు, పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారు. డాక్టర్లు ప్రతి ఒక ఒక్కరిని పరీక్షించి ఉచితంగా ఓపీ చూశారు. గుండెకు సంబంధించిన ఈసీజీ పరీక్షలు, బీపీ మరియు షుగర్ పరీక్షలు నిర్వహించి అందరికీ ఉచితంగా మందులు ఇచ్చారు. అవసరమైన వారికి టుడి ఎకో పరీక్షల నిమిత్తం ఉచిత కూపన్ కూడా ఇచ్చారు.

## దేవాలయంలో తొక్కిసలాట దుర్ఘటనపై ప్రభుత్వ విప్ అశోక్ ఆవేదన



కవిటి, నవంబర్ 2 (ప్రభాతవార్త) కాశీబుగ్గలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించడం చాలా బాధాకరమని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. దేవుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. మండలం రామయ్యపుట్టుగ తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశమంతా ఈ దుర్ఘటనపై చింతిస్తూ ఉంటే రాష్ట్రంలో వైఎస్సార్సీపీ నేతలు మాత్రం శవరాజకీయాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని అన్నారు. పోలీసులకు ముందుగా ఆలయ నిర్వాహకులు సమాచారం ఇచ్చి ఉంటే ఈ ప్రమాదం జరగేది కాదని అభిప్రాయపడ్డారు. వైఎస్సార్సీపీ నాయకులు దిగజారుడు రాజకీయాలు చేస్తూ రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారని అశోక్ తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటిసి బెందాళం రమేష్, మణిచంద్ర ప్రకాష్, బార్ల చిన్నబాబు, పొందాల కృష్ణారావు, బాసుదేవ్, సీపాన రమణ, పుల్లట రాజు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక ఏకాదశి రోజున ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరం



ఆమదాలవలస, నవంబర్ 2 (ప్రభాతవార్త) కార్తీక ఏకాదశి పవిత్రమైన రోజు శనివారం కాశీబుగ్గలోనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో 9 మంది మృతి చెందటం శ్రీకాకుళం జిల్లా ప్రజలను తీవ్రంగా కలచివేసిందని, ఇది జిల్లాలో ఒక చీకటి రోజుగా పేర్కొనవచ్చని ఈ ఘటనపై తాను తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఆందోళన చెందినట్లు అఖిల భారత బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా కన్వీనర్, సంఘ సేవకురాలు డాక్టర్ సీపాన గుణవతి ఆవేదన వ్యక్తపరిచారు. ఆమె ఆదివారం మీడియాకు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జిల్లాలో ఇటువంటి దుర్ఘటన జరగటం విచారకరమని అన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించి ఎక్స్‌గ్రేషియా ప్రకటించటం పట్ల ఆమె హర్షం వ్యక్త పరిచారు. ప్రత్యేకమైన పర్వ దినాల్లో భక్తుల భద్రత దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఆలయ నిర్వాకులపై ఉందని, ప్రాణ నష్టానికి వెల కట్టలేమని డాక్టర్ గుణవతి ఆవేదన వ్యక్త పరిచారు. గతంలో తిరుపతి, సింహాచలం వంటి పుణ్యక్షేత్రాలలో కూడా ఇటువంటి చేదు అనుభవాలను భక్తులు చవి చూడటం విచారకరమని తెలిపారు. ఆధ్యాత్మిక భావనతో దైవ దర్శనానికి వెళ్తున్న భక్తులు కూడా రద్దీని బట్టి సమన్వయం పాటించటం ఎంతో అవసరమని డాక్టర్ గుణవతి తెలిపారు.

## వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



కొత్తూరు, నవంబర్ 2 ప్రభాతవార్త రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) చేపట్టిన 'కోటి సంతకాలు' సేకరణ కార్యక్రమం కొత్తూ రు మండలంలోని కురిగాం, మాకవరం, కుద్దిగాం, పొన్నూటూరు గ్రామాల్లో జరిగింది. పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ ఆదేశాల మేరకు, మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు ఆధ్వర్యంలో కొత్తూరు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావు మాట్లాడుతూ, పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు, ప్రజలపై వైద్య సేవలను భారం చేసేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకుంటామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్) విధానంలోకి తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పిఎసిసి మాజీ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, కురిగాం సర్పంచ్ సేపాన అశోక్ కుమార్, వైసీపీ నాయకులు గిరి, పిఎసిసి మాజీ డైరెక్టర్ గార రాజులనాయుడు, వైసీపీ నాయకులు లోకేష్,, సర్పంచ్ నాస బాలకృష్ణ, ఎంపీటీసీ వనము లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి బొమ్మాలి నగేష్, మఠం పూర్ణ, తెర్లం కృష్ణమోహన్ తదితర వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

ఇచ్ఛాపురం, నవంబర్ 2 ప్రభాతవార్త



ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని తహశీల్దార్ ఎస్.వెంకటరావు హెచ్చరించారు. బాహుదా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ఆర్ఐ సాలిన కృష్ణ, వీఆర్వో నర్తు కృష్ణలు ఇసుక ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ఎంపీడీఓ మైన్స్ అధికారులతో ఇదే అంశంపై సంయుక్త సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. మైన్స్ విభాగంలో సిబ్బంది లేకపోవడం రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది తక్కువగా ఉండడంతో రాత్రివేళల్లో ఇసుక రవాణాను అడ్డుకట్ట వేసేందుకు ఇబ్బందిగా ఉందని చెప్పారు. అదనపు సిబ్బందిని నియమించాలని జిల్లా ఉన్నతాధికారులకు లేఖ రాసినట్లు చెప్పారు. స్థానికంగా ఇసుక ర్యాంప్ లేకపోవడం ప్రభుత్వ ఉచిత ఇసుక విధానం వలన ఇసుక అక్రమ రవాణాను అరికట్టడం ఇబ్బందిగా తలెత్తిందని చెప్పారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## ఆదుకొని ఆకలి మంటలు తీర్చాలి.. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆవేదన..



చీపురుపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త..

ఆకలి మంటలతో అలమటిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకొని వారి సమస్యలను పరిష్కరించాలని చీపురుపల్లి పట్టణంలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు స్థానిక ప్రెస్ క్లబ్ వద్ద ఈ నెల 8న విజయనగరంలో జిల్లా ఔట్సర్సింగ్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా జన సభను విజయవంతం చేయాలంటూ గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి చాలీచాలని జీతాలతో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నామంటూ వారు వాపోయారు. చీపురుపల్లి డివిజన్ అధ్యక్షులు మీసాల లక్ష్మణ రావు, జనరల్ సెక్రటరీ రౌతు కనక రాజు, సభ్యులు రామకృష్ణ, కార్తీక్ పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో తీరని అన్యాయం.. నేషనల్ బాడీ బిల్డర్ ఆవేదన..

చీపురుపల్లి నవంబర్ 2 ప్రభాతవార్త



ఈ ఏడాది సెప్టెంబర్ లో ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ ఫలితాలలో తనకు తీరని అన్యాయం జరిగిందంటూ చీపురుపల్లి మండలం వంగపల్లి పేట గ్రామానికి చెందిన రెడ్డి లక్ష్మనాయుడు అనే వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం నాడు చీపురుపల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీలో క్రీడాకారుల కోటాలో తాను నేషనల్ స్థాయి బాడీ బిల్డర్గా టిజిటి ఇంగ్లీష్ సబ్జెక్టు పై ఉపాధ్యాయునిగా దరఖాస్తు చేసుకున్నాను అన్నారు. తన దరఖాస్తులు పరిశీలించి 1: నిష్పత్తిలో మెరిట్ జాబితాను తయారుచేసి 55వ యాంకర్ గా తన పేరు జాబితాలో మొదటి లిస్టులో పెట్టారన్నారు. ఆగస్టు రెండున విజయవాడలోని తన ధ్రోపత్రాలను కూడా పరిశీలించారన్నారు. ఉపాధ్యాయునిగా ఉద్యోగం వస్తాదంటూ ఎదురుచూస్తున్న తనకు సెప్టెంబర్ నెలలో విడుదల చేసిన ఫలితాలలో తన పేరు లేకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురవుతున్న అంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారుల కోటాలో 55వ ర్యాంకులో ఉన్న తనను తప్పించి 96వ ర్యాంకులో ఉన్న ముదిరాజ్ జనార్ధన రావు అనే అంతర్ జిల్లాల బాస్కెట్బాల్ క్రీడాకారుడికి కేటాయించడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టీజీటీ ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఉద్యోగానికి తన నియమించాలని డిమాండ్ చేశారు.

## ఆందోళన చెందవద్దు.. సమస్యలను సరిదిద్దుతా : మాజీ ఎంపీ బెల్లాన భరోసా



చీపురుపల్లి సెప్టెంబర్ 2 ప్రభాతవార్త

మొంథా తుఫాన్ కారణంగా నష్టం జరిగిన ఏ ఒక్కరు ఆందోళన చెందవద్దు అని సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తారని మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆదివారం నాడు చీపురుపల్లి పట్టణంలోని పలు వార్డులలో పార్టీ నాయకులతో ఆయన పర్యటన చేశారు. ప్రత్యేకించి చీపురుపల్లి పట్టణంలో గల పిల్లపేట, హడ్కో కాలనీ, శివాలయం వీధిలో పర్యటించి ప్రజల నుండి పలు సమస్యలపై వినతులు స్వీకరించారు. చీపురుపల్లి పట్టణ ఎంపీటీసీలు ముల్లు పైడిరాజు, గరిడి రాందాసు,వార్డు మెంబర్లు కర్ణపు ఆదినారాయణ, సూరు దుర్గారావు, బలగ రమేష్, మహంతి ఉమా, పతివాడ అప్పారావు ,ఆది కృష్ణ, ఇజ్జురోతు రమణ, ఓమ్మి రమేష్, రైటర్ బుజ్జి,స్థానిక సీనియర్ నాయకులు, పెద్దలు కార్యకర్తలు ,పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట,నవంబర్2,ప్రభాతవార్త



ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమంటూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు పాల్గొ న్నారు. ఆదివారం మండలంలోని వెంకటరమణపేట, శివరామరాజుపేట, క్రిష్ణాపురం, పోతనాపల్లి, సంత గౌరమ్మపేట గ్రామాల్లో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలుతో చెలగాటం ఆడుతుందని ఆయన ఆరోపించారు.కోటి సంతకాలు సేకరించి ప్రజల అభిప్రాయాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళతామని ప్రైవేటీకరణను అడ్డుకుంటామని ఆయన తెలిపారు. మాజీ ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి,వైస్ ఎంపీపీ పి.వెంకటరమణ,మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు ఎం.కుమార్, పుణ్యగిరి ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ పి.రామకృష్ణ పలువురు సర్పంచ్ ఎంపీటీసీ పాల్గొన్నారు.



## అనుమతులు వచ్చేదెపుడు.. రోడ్డు నిర్మించేదెపుడు...

### రోడ్డు పొడవునా గుంతలే..నరకాన్ని తలపిస్తుంది..ప్రజలు ఆరోపణలు...

శృంగవరపుకోట,నవంబర్2,ప్రభాతవార్త

ఇది మండలంలోని బొడ్డవర నుంచి చిట్టంపాడు, దారపర్తి వెళ్లే రోడ్డు పరిస్థితి.రోడ్డు పొడవునా గుంతలే గుంతలు దీంతో నరకాన్ని తలపిస్తుంది.గత కొన్నేళ్లుగా రోడ్డు పూర్తి స్థాయిలో శిథిలావస్తుకు చేరుకుంది.అయితే గతంలో ఈరోడ్డును తారు రోడ్డుగా ఏర్పాటు చేశారు. రానురాను గుంతల రోడ్డుగా మారిపోయింది. రోడ్డుకు మరమ్మతులు గాని లేదా కొత్తగా మళ్లి తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజా ప్రతినిధులు,అధికారులకు కొన్నేళ్లుగా మొర పెట్టుకున్నా పట్టించుకోలేదని ఇటు గిరిజన అటు మైదాన ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పిస్తున్నారు. ఇప్పటికీ రోడ్డు నిర్మాణం జరగకపోవడంతో అటు కొండ ప్రాంతంలో ఉన్న గిరిజనలు ఇటు మైదాన ప్రాంత ప్రజలు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొండ ప్రాంతంలో గిరిజనులు డోలీ మోతలతో నరకాన్ని చవిచూస్తున్నారు. తక్షణమే తారు రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని గిరిజన మైదాన ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

## పట్టుదల ఉండి, ఇష్టంతో చదివితే ఎలాటి ఫలితాలైనా సాధించవచ్చును

బొబ్బిలి, నవంబర్2,ప్రభాతవార్త



విద్యార్థిని విద్యార్థులకు ఇది అతి విలువైన సమయము. ప్రతీ విద్యార్థి చక్కటి ప్రణాళికతో ఇష్టంగా చదివితే ఎలాంటి అద్భుత ఫలితాలైనా సాధించవచ్చునని శ్రీచైతన్య జబిలి క్యాంపస్ ప్రిన్సిపాల్ పి.రామారావు తెలిపారు. జబిలి ప్రిన్సిపాల్ నాగభూషణం తో కలిసి విద్యార్థులకు ఆన్ లైన్ ద్వారా కొన్ని సలహాలు సూచనలు తెలియచేసారు. అలాగే చదువుతో పాటు చక్కటి పరిశుభ్రత పాటించవలసిన అవసరం ఉందని వారు తెలియజేసారు. విద్యర్థుల తల్లిదండ్రులు వీరు ఇదివరకే ఉత్తమ ర్యాంకర్ల పాలిట కెప్టెన్ గా అవి వస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తోటపల్లికి పోటెత్తిన భక్తులు

### కిక్కిరిసిన ఆలయం వేలాదిగా తరలివచ్చిన భక్తజనం -తోటపల్లిలో ఘనంగా ఏకాదశి పూజలు

### ఏకాదశి వైభవ -అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు: ఈవో జి.శ్రీనివాస్

గరుగుబిల్లి, నవంబరు 2, ప్రభాతవార్త



ఉత్తరాంధ్రలో చిన తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి వేంకటేశ్వర, కోదండరామస్వామి దేవ స్థానాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా పలు ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో జనం తరలివచ్చారు. ఎందును సైతం లెక్కచేయకుండా గంటల తరబడి క్యూలైన్లలో నిల్చున్నారు. అనంతరం స్వామివారిని దర్శించి పులకించిపోయారు. తోటపల్లి ప్రాంతం నమో వేంకటేశాయ, గోవింద నామస్మరణతో మార్మోగింది. కాగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకాదశి పూజలకు రావడంతో గరుగుబిల్లి ఎస్ఐ ఫక్రుద్దీన్, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. ఎవరికి ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఈవో బి శ్రీనివాస్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. క్యూలైన్లలో తోపులాట జరగకుండా వరుస క్రమంలో స్వామి దర్శనానికి అనుమతించారు. దేవస్థాన పరిధిలోని ఉప ఆలయాలు, పుట్టు దేవుడు గుడి ప్రాంతంలో పాటు ప్రధాన రహదారి దేవస్థానం పరిధిలో ఎటు చూసినా భక్తుల సందడే కనిపించింది. వచ్చిన వారికి ఆలయ సిబ్బంది తాగునీటితో పాటు ప్రసాదాలు సమకూర్చారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహించారు.

## బాధాకరం : విజయనగరం ఎమ్మెల్యే అదితి

విజయనగరం, నవంబర్ 2 ప్రభాతవార్త ప్రతినిధి




శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించడం బాధాకరమని విజయనగరం ఎమ్మెల్యే అదితి ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆ ఆలయం ప్రైవేట్ వ్యక్తుల నిర్వహిస్తున్నది కావడం, ముందుగా పోలీస్ వారికి ఎటువంటి సమాచారం లేకపోవడం, అనుకున్న దానికంటే అత్యధికంగా భక్తులు రావడం వలన ఇటువంటి దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా ఉండేలా క్యాబినెట్ సమావేశంలో చర్చించి విధి విధానాలు రూపొందిస్తామని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తెలిపారని అదితి చెప్పారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 2 లక్షలు మొత్తం కలిపి 17 లక్షలు ఆర్థిక సాయంతో పాటు, తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం 3 లక్షలు, కేంద్ర ప్రభుత్వం 50 వేలు మొత్తం కలిపి .3.50 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించామని అదితి వివరించారు.

## జన సమూహాల వద్ద ప్రజల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### ప్రజలకు ఇబ్బంది లేకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలి -అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్

పార్వతీపురం, నవంబర్ 2, ప్రభాతవార్త



జిల్లాలో మతపరమైన, లౌకిక, ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగాల ద్వారా జరిగే అన్ని రకాల పెద్ద సమావేశాలు, బహిరంగ కార్యక్రమాల్లో ఎటువంటి జన నష్టం, ఇబ్బంది లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. జన సమూహం ఉన్న చోట సమర్థవంతమైన క్యూ ఏర్పాటు చేసి నియంత్రణ చర్యలను పటిష్టంగా అమలుచేయాలని స్పష్టం చేశారు. అవాంఛనీయ సంఘటనలను నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

## వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించాలి: నగర పంచాయతీ వైస్ చైర్మన్ రామారావు



నెల్లిమర్ల, నవంబర్ 2, ప్రభాతవార్త

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని నగర పంచాయతీ వైస్ చైర్మన్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సముద్రపు రామారావు కోరారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్ను ఆయన జరజాపుపేటలో ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద విద్యార్థులకు ఉచిత వైద్య విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో తమ వైసిపి ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి 17 కళాశాలాలను స్థాపించారని రామారావు వివరించారు. అయితే తాజా కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసి వైద్య విద్యను పేదలకు దూరం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. పేద విద్యార్థులకు నష్టం కలిగించే ఈ ప్రైవేటీకరణ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని, కోటమి ప్రభుత్వ పెద్దలకు తగిన బుద్ధి చెప్పాలని ఆయన సూచించారు. వైద్య కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైసిపి ఈనెల 11వ తేదీన తలపెట్టిన నిరసన ర్యాలీ, ఎంఆర్ఓకు వినతి పత్రం అందజేత కార్యక్రమాలకు ప్రజా సంఘాలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి, పెనుమత్స అప్పలరాజు, ఫ్లోబోతు నారాయణమూర్తి,మన్యపురి మోహనరావు,నల్లి శివ కుమార్, కనకల హైమావతి, మాత సంధ్య పాల్గొన్నారు.

## జగన్నాథస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యేలు

కురుపాం, నవంబర్2ప్రభాతవార్త



కురుపాం మండలం, మొండెంఖల్లు గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ జగన్నాథస్వామి వారి అఖండ హరినామ సంకీర్తన మహోత్సవాల్లో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పాల్గొన్నారు.ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా మేళా తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జగన్నాథ స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి, దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలు కలగాలని ఎమ్మెల్యేలు కోరుకున్నారు. అనంతరం గౌటివాడ పంచాయతీ, నేరేడువలస గ్రామనికి సమీపంలో ఉన్న శ్రీ మాలతమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం జరగబోయే ఇండియా ,దక్షిణాఫ్రికా ల ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్లో ఇండియా టీమ్ గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. వారి వెంట రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, ఏఎంసీ చైర్పర్సన్ కద్రక కళావతి, స్టేట్ బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రంజిత్ కుమార్ నాయకో, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, మాజీ ఏఎంసీ చైర్మెన్ కోలా రంజిత్ కుమార్,మండల కన్వీనర్ కొండయ్య, రామకృష్ణ, శ్రీను, సుబ్బలక్ష్మి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## పాలిట్రిక్స్‌లో అభాసుపాలై పార్టీ మారిన అనుంగులు ..!

### ఇయర్స్‌గా భుజంపై జెండా మోసారు..అవమానంతో పార్టీ రంగుమార్చారు..ఫ్యాన్ స్విచ్ ఆపి గాజుగ్లాస్ పార్టీకి కొందరు..సైకిల్ దిగి పంకా పార్టీలోకి ఇంకొందరు



సాలూరు నవంబర్ 2 ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో ఎన్నో ఏళ్ళుగా ఒకేపార్టీలో ఉంటు రాజకీయ బాస్ లకు అడుగులకు మడుగులొత్తే అనుంగులు తమబాస్ ల పాలిట్రిక్స్ కో చిత్రవిచిత్ర పరినామాలకో అఫ్కోర్స్ పర్సనల్ పరిస్థితులకో పార్టీకి గుడ్ బై చెప్పి వేరేరంగుజెండా పట్టుకున్న విలువలేని వీరికథ మనసులోని వ్యధ వర్ణాతీతం.ఫస్ట్ వైసీపీ విషయానివస్తే గత ఏడాది ఎలక్షన్ లో గట్టిదెబ్బ తగలడంతో పార్టీలో ఉన్న కొందరు నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది.ఎందకంటే తమ అధినేత జగన్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని కలగన్నారు అలాగే వారి అంచనా బెడిసికొట్టి కంగుతిన్నారు.దీంతో ఎన్నికల ముందు సీనియర్ నాయకులకు జంటిల్మెన్ మేన్ ఒప్పందం ప్రకారం రాజకీయ పెద్దలు ఇచ్చినమాట అందని ద్రాక్షగా మిగిలింది.వారి బాస్ నుండి కూడా గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో కోపం కోరిక తీరలేదన్న కసితో వారితో పాటు కొందరు కౌన్సిలర్లు ఫ్యాన్ స్విచ్ ఆపి గాజుగ్లాస్ పార్టీలోకి జంప్ అయ్యారు.వైసీపీకి రాంరాం చెప్పి జనసేనాని పార్టీలోకి వచ్చినా వారికి సరైన గుర్తుంపు లేకపోవడం టీడీపీ టేక్ టీజీగా తీసుకోవడం ఎందకో గాని పార్టీ మారినకొత్తలో ఒకటి అర జనసేన పార్టీ ప్రోగ్రామ్స్ చేసిన ఇప్పుడు సైలెంట్ మోడ్ లోకి వెళ్లి పోయారు.ఇది ఇలాఉంచి టీడీపీ బాస్ కు బైబై చెప్పి సైకిల్ దిగి పంకా పార్టీలోకి వచ్చిన అనుచరుల సెకండ్ స్టోరీ చూద్దాం.ఈ మధ్య పాచిపెంట మండల కేంద్రం సాక్షిగా తనతో పాటు మరికొంత మందిని వైసీపీలో చేర్పించి పార్టీతీర్థం పుచ్చుకుని మాజీ డిప్యూటీ సీఎం ఆశీర్వాదం తీసుకున్న అనుంగుడు టీడీపీకి జలక్ ఇవ్వంతో చరవాణి వాట్సాప్ గ్రూపులో తగ్గేదిలే అంటూ ఇరువురు పార్టీ చోటానాయకులు అభిమానుల మధ్య పెద్దరచ్చే జరిగింది.అలాగే టీడీపీ గ్రూప్ టూ లో ఉన్న కొందరు అభాసుపాలై వైసీపీ కండవకప్పుకుని పార్టీపేరు చెప్పి పబ్బంగడుపు కోవాలని చూస్తున్నారని కూడ వినపడుతుంది.అలాగే ఎన్నో ఇయర్స్ గా ఒకే జెండా భుజాలపై మోసిన వీరిని పార్టీ మోసం చేసిందా లేకపోతే వీరే పార్టీని మోసం చేసారా అర్ధంకాని అయోమయ పరిస్థితిలో రాజకీయ నాయకులుగా చెలామణి అవుతున్నా అనుంగులు కథవ్యధ హైలెట్ అని పబ్లిక్ లో పెద్దచర్చ నడుస్తుంది.

### పార్టీమారిన జంపజిలానీల పై పబ్లిక్ టాక్ ..

జంపజిలానీల పరిస్థితి చూస్తే ఆ మధ్య వచ్చిన ఒక సినిమాలో "అయితే అటు లేకపోతే ఇటు ఏదో ఒకటి ఫిక్స్ అవ్వాలి లేదంటే ఎటూకాకుండా పోతావ్ "అనే డైలాగ్ గుర్తుకు తెచ్చుకొని ప్రజలు పెదవివిరుస్తున్నారు. పార్టీ మారిన తరువాత తిరిగి గోడకుకొట్టిన బంతిలా వచ్చిన వారికి విలువుండదని అలాగే అన్ని మూసుకొని గమ్మున ఉంటే గౌరవం ఉంటుదని పబ్లిక్ లో టాక్ నడుస్తుంది.అంతేకాకుండా పార్టీలో వీరున్నా లేకున్నా తమ బాస్ లకు పోయేది ఏదిలేదని రెంటికి చెడ్డ రేవడిలా మిగిలిపోయారని జనాలు చిన్నస్మైల్ ఇస్తున్నారు.ఈమధ్య పార్టీ మారి కొత్తకండువ కప్పు కున్నవారికి కొత్తబాస్ ల వాడకం ఎలా ఉంటుందో అతి త్వరలో తెలుస్తుందనే అనుభవగ్యులు జోస్యం చెపుతున్నారు. అంతేకాకుండా పాలిటిక్స్ లో టక్కుటమార విద్యలు తెలిసివారు కూడా పాలిట్రిక్స్ కు బలైపోయిన స్టోరీలు హిస్టరీలో చాలా ఉన్నాయని టీ సమోసా బాతాఖానీ లో రాజకీయ విశ్లేషకులు పిచ్చాపాటి కబుర్లు చెప్పుకుంటున్నారు.

## కాశీబుగ్గ తొక్కిసలాట సంఘటన దురదృష్టకరం

నెల్లిమర్ల, నవంబరు 2, ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట దురదృష్టకర సంఘటన అని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. పోలిపల్లిలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు, దేవుడి దర్శనం కోసం వచ్చిన భక్తులు తొక్కిసలాటలో మరణించడం బాధాకరం అని పేర్కొన్నారు. మృతులకు తొలుత మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ"కాశిబుగ్గలో ఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం తక్షణ స్పందించి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి, క్యూలైన్లను క్రమబద్ధీకరించిందని అన్నారు. రెస్క్యూ సిబ్బంది, ఎన్డీఆర్ఎఫ్, మంత్రులు ముఖ్యమంత్రి ఆదేశాలతో సహాయక చర్యలు చేపట్టారని తెలిపారు. తక్షణమే స్పందించిన ప్రభుత్వంపై వైసీపీ విమర్శలు చెయ్యడం సరికాదని బంగార్రాజు విమర్శించారు. పార్టీ సీనియర్ నాయకులు విశాఖ నార్త్ నియోజకవర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ , మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ రావు ,మాజీ జెడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ, ఆకిరి ప్రసాద్ రావు ,మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ , మహంతి శంకర్రావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు , నగర పంచాయతీ కమిటి అధ్యక్షులు లెంక అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో జనసేన పార్టీ సమావేశం సమస్యల పరిష్కారంకై ఎమ్మెల్యేకి వినతి



లక్కవరపుకోట, నవంబర్ 2, ప్రభాతవార్త

జనసేన పార్టీ ఎల్ కోట మండల ఆత్మీయ సమావేశం లక్క వరపు కోట మండల కేంద్రంలో ఆదివారం పార్టీ అధ్య క్షులు షేక్ ఫిరోజ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం కోసం చర్చించుకుని పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఎల్ మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి జన సైనికులు హాజరై జన సైనికులు తమ గ్రామాలలో ఎదుర్కొంటున్న పలు సమస్యలు పై వారు ఎదుర్కొనే ఇబ్బందులను కూటమి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని ద్రుష్టికీ పార్టీ ఇంచార్జి ఒబ్బిన సత్యన్నారాయణ ద్రుష్టికీ తీసుకొని వెళ్లడం జరిగింది.జనసేన పార్టీ నాయకులు షేక్. ఫిరోజ్, రావాడ నాయుడు,వీర మహిళ ఎర్ర వెంకటలక్ష్మి, లంక రామారావు,పవన్, శివాజీ, జామి రాజు, అప్పలనాయుడు, రవితేజ, నాని, గుడిసె సతీష్, శ్రీను, గోవిందా, రఘు, మహేష్, సత్యనారాయణ, మల్లు రాజు, కృష్ణ, సీతారాంపురం రాజు,నాగేష్, రమేష్ జనసేన నాయకులు పాల్గొన్నారు.



## మొంథ విజేతలను అభినందించిన మంత్రి కొండపల్లి

### అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాంసుందర్

విజయనగరం, నవంబర్ 2 (ప్రభాతవార్త ప్రతినిధి ):

మొంథా తుఫాన్ సమయంలో తమ తమ రంగాలలో విశేష సేవలు అందించిన ముగ్గురు అధికారులు ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా "సైక్లోన్ మోన్తా ఫైటర్ అవార్డులు" అందుకున్న సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో అభినందించారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన అధికారులు కూడా ముందుకు సాగాలని కోరారు. ఈ అవార్డులు అందుకున్న ఏ. రాజ్ మోహన్, వి.ఆర్.ఓ., కొత్తూరు రామచంద్రపురం నాగావళి నదిపై 24 గంటలు నిఘా ఉంచి, గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశించకుండా ప్రమాదకర ప్రాంతాల్లో ఇసుక బస్తాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల ప్రాణాలను రక్షించారని తెలిపారు. అలాగే వై. బంగారమ్మ, ఆశా వర్కర్, లక్ష్మీ పురం, మెంటాడ మండలం ు తీవ్ర వర్షాల కారణంగా ప్రధాన రహదారి తెగిపోవడంతో ఓ గర్భిణిని సురక్షితంగా మరో మార్గం ద్వారా అంబులెన్స్ వద్దకు చేర్చి, తల్లి-శిశువును రక్షించడంలో అపూర్వమైన సేవలు అందించారని, ఎం.వి. రమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మైనర్ ఇరిగేషన్ జిల్లాలోని 8,000 ఎం.ఐ. ట్యాంకుల రక్షణలో ఫీల్డ్ సిబ్బందిని సమర్థవంతంగా సమన్వయం చేస్తూ, బండ్లు దెబ్బతినకుండా కృషి చేశారని వివరించారు. ఈ నేపథ్యంలో మంత్రి, కలెక్టర్ వారిని అభినందిస్తూ "మొంథా తుఫాన్ సమయంలో ప్రజాసేవలో చూపిన అపూర్వమైన కర్తవ్య నిబద్ధత ప్రభుత్వానికి గర్వకారణమన్నారు. ఈ అవార్డులు జిల్లాకు గౌరవం తీసుకొచ్చాయి" అని పేర్కొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపు

శృంగవరపుకోట,నవంబర్2,ప్రభాతవార్త



ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంభందించి ఎన్ఎస్ఎస్ యూనిట్-2ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపు కార్యక్రమం రెండవ రోజు స్థానిక శ్రీనివాస కాలనీ,జగనన్న కాలనీలో ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎన్ సీసీ అధికారి డాక్టర్ ఈరన్న ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ అక్షరాస్యత, మూఢ నమ్మకాలు, పర్యావరణం,కాలుష్యం,పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ సీహెచ్ శ్రీనివాసరావు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జాతీయ, అంతర్జాతీయ పతకాలు సాధించాలి : టిడిపి సీనియర్ నాయకుడు రవిశేఖర్



నెల్లిమర్ల, నవంబర్ 2, ప్రభాతవార్త

ఆంధ్రా యూనివర్సిటీ ఆధ్వర్యంలో బుల్లయ్య కాలేజీ మైదానంలో యూనివర్సిటీ అంతర కళాశాలల స్థాయిలో నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించాలని టీడీపీ సీనియర్ నాయకుడు, విశాఖ ఉత్తర నియోజకవర్గం సువ్వాడ రవిశేఖర్ అన్నారు. నెల్లిమర్ల,విజయనగరం ప్రాంతాలకు చెందిన 8 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని 5 స్వర్ణ పతకాలు, ఇద్దరు రజత పతకాలు సాధించారు.ఎస్. పల్లవి (69కేజీలు), టీ.లావణ్య (58) ఏ.యశశ్రీ (63),ఆర్.రాంబాబు (79),ఏ.లికిత్ (65) బంగారు పత కాలు,జి. శ్రావణి (63), జి. కిరణ్ కుమార్ (60) రజత పతకాలు సాధించారు. వీరంతా కోచ్ చల్లా రాము తో కలిసి ఆదివారం రవిశేఖర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. విజేతలను కోచ్ ను రవిశేఖర్ అభినందిచారు.

## బాడంగి విద్యార్థినికి అరుదైన అవకాశం

### మాక్ అసెంబ్లీలో బొబ్బిలికి ప్రాతినిధ్యం వహించనున్న కోమలి

బొబ్బిలి, నవంబర్ 2, ప్రభాతవార్త



మండలంలోని బాడంగి పిఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలకు అరుదైన గౌరవం దక్కింది. భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని మరడాన కోమలి ప్రథమ స్థానాన్ని సాధించి తన ప్రతిభను కనబరిచి ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ శాసనసభలో జరిగే రాష్ట్ర స్థాయి ఉత్సవాల్లో పాల్గొనేందుకు అర్హత సాధించింది. ఈ మేరకు అదే రోజున నిర్వహించే మాక్ అసెంబ్లీ సమావేశాల్లో ,విద్యాశాఖా మంత్రి లోకేష్,ఇతర మంత్రులు, ముఖ్యమంత్రితో పాటు పాల్గొనే అవకాశం దక్కడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని తల్లిదండ్రులు,నియోజకవర్గ ప్రజలు, నాయకులు,అధికారులు సంతోషం వ్యక్తం చేశారు. అరుదైన అవకాశం దక్కించుకున్న కోమలిని ఈమెకు శిక్షణను ఇచ్చిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గోవిందరావు శ్రీనివాసరావుని ప్రధానోపాధ్యాయులు దత్తి సత్యన్నారాయణ అభినందించారు.

## అంబేద్కర్ రాజ్యాంగ పాలన కోసం చంద్రబాబు ఆరాటం : ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, నవంబర్2, ప్రభాతవార్త:



ప్రజాస్వామ్యానికి అత్యధిక విలువలనిచ్చి, ప్రాధాన్యతచ్చి, దాన్ని రక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ రాజ్యాంగం లోని అంశాలను అమలు చేస్తూ పాలన సాగిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. పార్వతీపురం మండలంలోని పులిగుమ్మి మీదుగా బంధలుప్పి రోడ్డు పనులకు నాబార్డు కింద మంజూరైన రూ. 3.10 కోట్ల తో చేపట్టాల్సిన తారు రోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జిల్లాకు నాలుగు తారురోడ్లు మంజూరు కాగా అందులో రెండు రోడ్లకు రూ. 7.5కోట్ల నిధులు మంజూరు చేయించి మండలానికి ఈ రెండు రోడ్లు కేటాయించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన రెండో రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమ పథకాల వైపు అడుగులు వేశారన్నారు దీన్ని ఓర్వలేని వైకాపా నాయకులు రోడ్లపైకి వచ్చి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారన్నారు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారని, వారిరాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ఎన్నో తప్పుడు ప్రసంగాలిస్తున్నారన్నారు. తెలుగు వాడు బాగుండాలి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి, ప్రపంచంలో తెలుగువాడు ముందుండాలనే సంకల్పంతోనే చంద్రబాబు నాయుడు అహర్నిశలు ఆలోచన చేస్తున్నారన్నారు. విశాఖపట్నం ప్రాంతాన్ని పరిశ్రమల హబ్ గా మార్పిడి చేసి అన్ని రాష్ట్రాల్లోని, దేశాల్లోని ఉద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు సహకరిస్తే విశాఖపట్నంను ప్రధాన కేంద్రంగా చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇనాం భూముల వ్యవహారంలో కుదిరిన ఒప్పందం




గరివిడి నవంబర్,2 ప్రభాత వార్త

మండలం లోని రేగటి అగ్రహారం పంచాయతీ నీలాద్రిపురం గ్రామంలో గత కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న ఇనాం భూముల సమస్య కు తాత్కాలిక పరిష్కారం లభించింది. చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట రావు సూచన మేరకు ఇనాం దారులు, కౌలు రైతులు(సాగుదారులు)మధ్య అంగీకారం కుదిరింది. 1970 1/3.....2/3 చట్టం ప్రకారం భూమిని వాటాలు వేసుకునేందుకు అటు ఇనాం దారులు, ఇటు సాగు దారులు అంగీకారాన్ని కుదుర్చుకున్నారు. ఇరువర్గాల ఒప్పందం మేరకు నీలాద్రిపురం లో గల 204 ఎకరాల ఇనాం భూముల అంశాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని తహశీల్దార్ చింత బంగార్రాజు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లభించిన అనంతరం 1970 చట్టం ప్రకారం 1/3, 2/3 విధానం ద్వారా భూమి వాటాలు వేసేందుకు అవకాశం ఉందని అన్నారు. ఈ ఇరువర్గాల అంగీకార ఒప్పంద కార్యక్రమంలో తహశీల్దార్ చింత బంగార్రాజు తో పాటు గరివిడి మండల మాజీ ఎంపీపీ పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, టిడిపి నాయకులు మహంతి రమణ మూర్తి,తూట శ్రీను, కోనూరు సర్పంచ్ బూడి శ్రీరాములు నాయుడు, ఆర్.ఐ. అచ్చుతరావు, ఇనాం దారులు, సాగు దారులైన రైతులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రామతీర్థంలో ఘనంగా తెప్పోత్సవం.. అధిక సంఖ్యలో భక్తులు హాజరు

నెల్లిమర్ల, నవంబర్ 2, ప్రభాతవార్త,



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం శ్రీరామస్వామి దేవాలయం రామకోనేరులో ఆదివారం సాయంత్రం తెప్పోత్సవం ఘనంగా జరిగింది. ఈరోజు ప్రాత:కాలార్చన. బాలభోగం. యాగశాలలో సుందరకాండ హావనం. ఉత్సవమూర్థులకు నిత్యకళ్యాణం అయిన తర్వాత. ప్రతి సంవత్సరం ఆషాడ శుద్ధ ఏకాదశి మెదలు కార్తీక ఏకాదశి వరకు చాతుర్మసా దీక్షలో మహావిష్ణు యోగ నిద్రలో ఉండి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు స్వామి వారు మేల్కొని ద్వాదశి నాడు క్షిరసముద్రంలో దేవతలకు దర్శినం ఇస్తారు. అది పురస్కరించుకొని ప్రతి సంవత్సరం కార్తీక శుద్ధ ఏకాదశి నాడు రామతీర్థం లో శ్రీరామస్వామి వారు చాతుర్మసా దీక్షలో యోగ నిద్ర నుండి మేల్కొని కార్తీక శుద్ధ ద్వాదశి శ్రీరామస్వామి వారు దేవాలయం పుష్కరని లో తెప్పోత్సవములో భక్తులకు కనువిందు చేస్తారు.శ్రీరామచంద్రస్వామి వారిని పల్లకిలో పుష్కరిని వద్దకు తీసుకోని వచ్చి అర్చక బృందం విశ్వక్సేన ఆరాధన, స్వస్తి పుణ్యాహావాచనం నిర్వహించి గంగాదేవికి విశేషణ పూజ చేసిన తర్వాత శ్రీరామ స్వామివారిని చిన్న పల్లకిలో పుష్కరినిలో తెప్పోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నెల్లిమర్ల పోలీస్ సిబ్బంది, ఫిషరీస్ డిపార్ట్మెంట్ పర్యవేక్షించారు.ఆలయ అర్చకులు ఖండవిల్లి సాయి రామాచార్యులు, కిరణ్ కుమార్, గొడవర్తి నరసింహాచార్యులు, పానంగపల్లి ప్రసాద్, సుదర్శనం పవన్ కుమార్, రాంగోపాల్ తదితరులు శాస్త్రవేత్తంగా పూజలు నిర్వహించారు,అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కార్తీక సోమవారం సందర్భంగా దేవాలయాలపై దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి

విజయనగరం, నవంబర్ 2 ( ప్రభాతవార్త ప్రతినిధి ) :

3వ తేదీ కార్తీక సోమవారం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు దేవాలయాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది కాబట్టి దేవాలయాలకు వచ్చే భక్తుల రద్దీపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. దేవాలయాల వద్ద అవసరమైన భద్రతా, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, దేవస్థాన నిర్వాహకులకు సూచనలు జారీ చేశారు. భక్తులు క్రమశిక్షణతో, శాంతియుతంగా దర్శనాలు ముగించుకోవాలని, ఏవైనా అసౌకర్యాలు గమనిస్తే దేవాలయ నిర్వహణ లేదా పోలీసు అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.

# ఆరోగ్యకరమైన బిడ్డగా..



తల్లి కాబోతున్నానని తెలిసినప్పట్నుంచీ.. బిడ్డ గురించి అమ్మకి ఎన్నెన్ని కలలో! ఎప్పుడెప్పుడు బిడ్డని చూస్తానా.. తనివితీరా ఎత్తుకుందామా అనిప్రతి తల్లీ ఆరాటపడుతుంది. బిడ్డ క్షేమం కోసం తీసుకునే జాగ్రత్తలకైతే కాదనే ఉండదు. మరి ఆరోగ్యకరమైన బిడ్డగా ఎదగాలంటే అంతే జాగ్రత్తగా చూసుకోవాలి. పాపాయి రాకకోసం అంతలా ఎదురుచూస్తామా.. చిన్న ముఖం, చిట్టి చిట్టి చేతులు, పాదాలతో అరచేతుల్లో పట్టే చిన్నారిని చూస్తే కాస్త సందేహం! ముట్టుకుంటే ఎక్కడ కందిపోతారో.. మరీ గట్టిగా ఎక్కడ పట్టేసుకుంటామో అన్న భయం మరి.కానీ అధ్యయనాలేం చెబుతున్నాయో తెలుసా.. పసివాళ్లని కనీసం 2 గంటలైనా ఎత్తుకోవాలని. అప్పుడే భయం లేకుండా పెరుగుతారు.కాకపోతే మెడ కండరాలు ఇంకా గట్టిపడవు కాబట్టి, ఎత్తుకునేటప్పుడు మెడ కింద చేయి ఉంచి జాగ్రత్తగా ఎత్తుకోవాలి. ఈ విషయంలో నిపుణుల సలహా తీసుకుంటే సరిపోతుంది.

**శుభ్రత ముఖ్యం...** పసివాళ్లకి రోగనిరోధకత చాలా తక్కువ. దీంతో ఇన్ఫెక్షన్లు సోకే అవకాశాలు ఎక్కువ. కాబట్టి, పాపాయికి సంబంధించి ఏ పనులు చేస్తున్నా నీళ్లతోకానీ, శానిటైజర్ తోకానీ చేతులు శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. చిన్నారి రాక ఎవరికైనా ఆనందమే. అభినందనలతో స్నేహితులు, బంధువులు రావడమూ సహజమే. బయటి నుంచి వచ్చేవారు కాళ్లూచేతులూ కడుక్కునేలా చూడండి. తొమ్మిది నెలల ఎదురుచూపులు... పాపాయితో ఆడుకోవాలని చాలామందికి ఉంటుంది అలాగని వాళ్లని పట్టి ఊపడం, నవ్వించాలనే ప్రయత్నంలో ఎగరేయడం లాంటివి వద్దు.... ప్రమాదం. నిద్ర లేపాలంటే పాదాలను మృదువుగా రుద్దండి... చాలు.

అసలే... చలికాలం: పసివాళ్లకి వెచ్చదనం చాలా అవసరం. అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ప్రకారం మనతో ప్రస్తుత పిల్లలకు మందమైన దుస్తులు వేయాలి. అందంగా కనిపించాలని బిగుతుగా ఉన్నవీ, చర్మానికి రాసుకుపోయేవీ వేయొద్దు. మృదువుగా, గాలి తగిలే లాంటివే ఏంచాలి. అసలే చలికాలం.... అలాగని మరీ మందమైన దుస్తులు వేసినా అతి వేడితో ఇబ్బంది పడతారు. గది వెచ్చగా, తక్కువ వెలుతురుతో ఉండేలా చూసుకుంటే హాయిగా నిద్రపోతారు. హ్యుమిడిపయర్ పెడితే చర్మం పొడిబారకుండా ఉంటుంది. జలుబు సమస్య ఉండదు. తల్లిపాలు పిల్లలను అనే అనారోగ్యాల నుంచి కాపాడతాయి. కాబట్టి, తల్లీ ఆరోగ్యంగా, వారి రోగనిరోధకత పెంచేవి తింటే ఈ విషయంలో పథ్యం అంటూ కూర్చోక వైద్యుల సలహా మేలు. ఇవి చూసుకోవాలిచర్మసంరక్షణ కోసమనీ... తాజాగా అనిపించాలనీ క్రీములూ పెర్ఫ్యూమ్లూ వాడుతుంటాం. కానీ వాటిల్లోని పరిమళాలు చిన్నారికి వాటిని కలిగిస్తాయి. అలర్జీలకు కారణం. కాబట్టి పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు వారివే కాదు మీరు ఉత్పత్తులూ పరిమళాలు, రసాయనాలు ఆయుండాలి. ఆస్తమామా వసాలు మార్చలేక ఇప్పుడు డైపర్లు వాడుతునవారే ఎక్కువ అయితే వాటిని ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలి. ఈ కాలం అవీ త్వరగా పీల్చలేవు. అసలే లేత శరీరం.. ఇన్ఫెక్షన్లు వస్తాయి., ర్యాష్‌క్రీమ్ దగ్గరుంచుకోవాలి. పాపాయి ఆరోగ్యమే మన అంతిమ లక్ష్యం. అది నెరవేరాలంటే వ్యాక్సిన్లనూ సకాలంలో వేయించాలి.

# పిల్లల్ని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారు..

**ఆ తల్లులంతా నిరక్షరాస్యులే... కానీ తమ పిల్లలు అలా కాకూడదనుకున్నారు. ఆరోగ్యాన్ని పణంగా పెట్టి కష్టపడ్డారు. ఇప్పటికీ ఆ శ్రమను కొనసాగిస్తున్నారు. అనుకున్నట్లుగానే పిల్లల్ని ఉన్నత స్థానాల్లో నిలబెట్టారు. వీళ్ల నిస్వార్థమైన కష్టానికి ఆ ఊరు ఓ పెద్ద బహుమతిని ఇచ్చింది. అసలది ఏ ఊరు? ఆ తల్లుల చేసిన త్యాగం ఏంటి? అందుకు ఊరు ఇచ్చిన కానుక ఏంటో తెలియాలంటే....**



తమిళనాడులోని తిరునెల్వేలి, తెన్కాశీ జిల్లాల్లో... వ్యవసాయమే జీవనాధారం. తర్వాత బీడీలు చుట్టే వృత్తినే అనేకమంది ఉంటారు. ముఖ్యంగా మహిళలకు ఇదే జీవనోపాధి. ఒడిశా, మధ్యప్రదేశ్, బిహార్, చత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాల నుంచి ఆకుల్ని తీసుకొచ్చి... బీడీలు చుస్తుంటారు. కంపెనీలకు ఇస్తుంటారు. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారే ఎక్కువ అయినా సరే... పిల్లల భవిష్యత్తు కోసం కష్టాన్ని పంటిబిగువున దాచుకున్నారు. అయితే, దీన్ని వృత్తిగా ఎంపిక చేసుకోవడం వెనక ఒకప్పటి కరవే కారణమట. 1950 నుంచి 1955 వరకు ఈ జిల్లాల్లో కరవు విలయ తాండవం చేసిందట. దాంతో కుటుంబ పోషణ భారమైంది. తినడానికి



తిండి లేదు. అనారోగ్యాలు ఎక్కువయ్యాయి. ఈ పరిస్థితుల నుంచి బయటపడాలని మహిళలు నడుం బిగించారు. చుట్టుపక్కల ప్రాంతాలనూ సరైన ఉపాధి దొరక్క బీడీలు చుట్టే పని చేయడం మొదలు పెట్టారు. అది మొదలు 70 ఏళ్లుగా దాన్నే కొనసాగిస్తున్నారు.

**బహుమతి ఏమిటంటే...**

ఇంటి ఖర్చులు, పెద్దల వైద్యం, పిల్లల్ని చదివించడం వంటి కారణాలతో ఈ వృత్తి మీద ఆధారపడిన మహిళలు చాలామందే. 'నాకు 25ఏళ్ల ఉన్నప్పటి నుంచే బీడీ చుట్టే పనిచేస్తున్నాను. కుటుంబ పోషణ గురించి దీన్ని ఎంచుకోవచ్చు. దీనిద్వారా నా పిల్లల్ని చదివించుకోగలిగారు అని గుర్తుచేసు కుంటారు వృద్ధురాలు చెల్లాయి. ఆ రెండు జిల్లాల్లో ఎవరిని కదిపినా ఇలాంటి కథనాలే వెలుగు చూస్తాయి. అయితే పదేళ్ల క్రితం వరకు ఈ వృత్తి మీద ఆధారపడిన వారి సంఖ్య 7 లక్షలకు పైమాటే కానీ ఇప్పుడు అది 3.5 లక్షలకు తగ్గిపోయింది. ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పిల్లలు... తల్లుల్ని దీన్నుంచి బయటకు తీసుకురావడం ఓ కారణమైతే... బాధ్యతలు తీరి, సాంత్వన కోసం దారి మళ్లడం మరో కారణం. ఇన్నాళ్ల కష్టానికి ఓ గుర్తింపు ఉండాలి అనుకున్నారు ఆలంగులం గ్రామస్థులు. అక్కడ పునర్నిర్మిస్తున్న ఆలయ గోడలపై బీడీలు చుడుతున్న మహిళల శిలల్ని నిర్మించారు. అంతేకాదు. ఆకుల్ని ఆరబెట్టడం, చుట్టడం... వంటి పనుల్ని ఆలయ గోడలపై తీర్చిదిద్దారు. 'పిల్లల భవిష్యత్తు గురించి ఈ మహిళలు పడిన కష్టం రాబోయే తరాలకు తెలియాలి. నా తల్లి కూడా బీడీలు చుట్టే నన్ను ఈ స్థాయిలో నిలబెట్టారు. మా తల్లుల శ్రమ చిరస్థాయిగా, చిరస్మరణీయంగా నిలిచిపోవాలంటే ఇలా చేశామ'ని చెబుతున్నారు. ఆలయ నిర్వాహకుడు కుమార్. నగరంతంజావూరు, మహాబలిపురం, కారైక్కుడి తదితర జిల్లాల నుంచి శిల్పులను తీసుకొచ్చారట. చేత చేసిన మేలుని మరచిపోకుండా... ఆ తల్లులకు చెరగని బహుమానం ఇచ్చిన గ్రామస్థుల ఆలోచనను మెచ్చుకోవాల్సిందే! ▫

# మూంగ్‌దాల్ చిల్లా



కావలసిన పదార్థాలు :
పెసరపప్పు: ఒక కప్పు, అల్లం: రెండంగుళాల ముక్క, పచ్చిమిర్చి: ఐదు, ఉప్పు: తగినంత, కొత్తిమీర: కొద్దిగా, నూనె: కొద్దిగా.

పెసరపప్పును బాగా కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టుకోవాలి. తరిగిన అల్లం, పచ్చిమిర్చి, నానిన పెసరపప్పు మిక్సీ జార్‌లో వేసి కొద్దికొద్దిగా నీళ్లుపోస్తూ మెత్తగా రుబ్బుకోవాలి. మిశ్రమాన్ని ఒక గిన్నెలోకి తీసుకుని తగినంత ఉప్పు, కొత్తిమీర తురుము వేసి కలుపుకోవాలి. స్టవ్‌మీద పెనంపెట్టి, బాగా వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని దోశలా వేసుకుని చుట్టూ నూనె వేస్తూ కాల్చుకుంటే మూంగ్‌దాల్ చిల్లా రెడీ. ▫

# ప్రశాంతత కోసం ..



ప్రశాంతంగా జీవించాలి. ఎవరి గురించీ నెగెటివ్‌గా ఆలోచించకూడదు. వినకూడదు అనుకుంటూ లేస్తాం. కానీ కాసేపటికి అదంతా మర్చిపోతాం. ఎప్పటిలానే పక్కింటివాళ్లో ఆఫీసులోనో ఎవరో ఒకరిమీద ఏవో కంప్లయింట్స్, గాసిప్స్ చెబుతూనే ఉంటారు. అవన్నీ వినగానే మళ్లీ మనసులో ఏదో తెలియని ఆందోళన మొదలవుతుంది. లేదా మనకు నచ్చనిదేదో జరుగుతుంది. అంతే... దిగులు మొదలు. వీటన్నింటి ఫలితం... ఆరోగ్యంమీద పడుతుంది. అలాంటప్పుడే మైండ్ ల్నెస్ సాధన చేయమంటున్నారు మానసిక నిపుణులు. కానీ అది ఓ పట్టాన సాధ్యం కాదే. అందుకే ఇలా చేసి చూడండి. ఇంట్లో మీకిష్టమైన ప్రదేశంలో కూర్చోండి. కళ్ళు మూసుకుని మీలోని రాగద్వేషాలన్నీ చూసిపింజల్లా మనసులోంచి బయటకు వెళ్లిపోతున్నట్లు ఊహించుకోండి. ఇలా ఐదు నుంచి పది నిమిషాలు చేస్తే చాలు. జీవితంలో ఎదురయ్యే దుస్సంఘటనల్ని ఎటూ ఆపలేం. కాబట్టి వాటిని పట్టించుకోకపోవడం అలవాటవుతుంది. వ్యతిరేక భావనలు మనసులోకి రాగానే గుండెల నిండుగా ఊపిరి తీసుకోండి ఎంత దీర్ఘ శ్వాస తీసుకోగలిగితే అంతగా తీసుకుని, మెల్లగా వదలండి. ఇలా ఐదుసార్లు చేసి చూడండి. తేడా తెలుస్తుంది. అప్పటికీ స్థిరంగా అనిపించకపోతే... మీకిష్టమైన షాపింగ్‌మాల్కి నచ్చిన పార్కుకో వెళ్లి కాసేపు సరదాగా తిరిగి రండి. కచ్చితంగా మూడ్ మారి, ప్రశాంతత నెలకొంటుంది. ✶

## చెలి చిట్కా

□ చింత గింజలను తేనెతో గంధము తీసి పచ్చకూర్పరము ను చేర్చి కంటిలో వేసుకొనిన కన్నులు నిర్మలముగా వుండును.

□ ఎలుక కాటుకు పత్తిఆకును పరగడుపున కోసి నూరి ఇవ్వవలయును.

ఉప్పుతో కాచిన కాళ్ళతీతలు పోవును మజ్జిగలో సుద్ధ (సున్నము) కలిపి రాసిన కాలినపుండ్లు మానును. ▫

# స్వీట్లతో దీపాలు

దీపంలో ఉన్న కళ, కాంతి ఇంకెందులోనైనా ఉంటుందా? ఇంటాబయటా దివ్వెల వరుసలతో వెలుగులు చిందించే కార్తిక దీపాలను వర్ణించడానికి మాటలు సరిపోతాయా? దీపాలంటే ఇష్టం కొద్దీ స్వీట్లను కూడా అలా తయారుచేస్తున్నారు. ముచ్చటేస్తున్నాయి కదూ! మనమూ చేద్దామా మరి!




















## ఆధ్యాత్మికం

# శివకేశవులను ద్వేషిస్తే నరకమే..

శివ, కేశవులు రూపంలో వేరైనా, నిజానికి అభిన్న స్వరూపులు. వారి మధ్య భేదాన్ని ఎంచకూడదన్నది ఈ శ్లోకభావం,

**మద్భక్తో శివ విద్వేషీ మద్వేషీ శంకర ప్రియః**
**తావుభౌ వరకం యాతి యావచ్చంద్ర దివాకరః**

నా భక్తుడు శివుణ్ణి ద్వేషించినా.. శివభక్తుడు నన్ను ద్వేషించినా.. వారికి నరక ప్రవేశం తప్పదు. సూర్య చంద్రాదులు ఉన్నంతవరకు వారక్కడే ఉంటారన్నది విష్ణుమూర్తి వచనం. పార్వతీదేవి విష్ణువుకు సోదరి. నారాయణుడే శివ పార్వతుల వివాహం జరిపించాడు. మధురై నగరంలో మీనాక్షి సుందరేశ్వరుల కల్యాణాన్ని ఆ దేవదేవుడే నిర్వహించినట్లు ఆలయ శిల్పాలు ఉన్నాయి. శివపూజ దురంధరుడైన నారాయణుడు ప్రదోష సమయంలో కైలాసానికి వెళ్లి శివ తాండవం చూసి ఆనందిస్తాడట. ఇక మహాశివుడి గురించి చెప్పాలంటే. అతడు పరమోత్కృష్ట వైష్ణవోత్తముడు. ఆ ఇద్దరూ ఒకరినొకరు ధ్యానిస్తుంటారని పురాణకథనాలున్నాయి. ప్రముఖ శైవ క్షేత్రాలైన అరుణాచలం, కాంచీ పురం, చిదంబరం, తిరుచెందూరు తదితర దేవాలయాల్లో విష్ణుమూర్తి విగ్రహాలను కూడా దర్శించవచ్చు. ఇక కాంచీపురం, కుంభకోణం, తిరుచ్చిరాపల్లి, రామేశ్వరం లాంటి పుణ్యస్థలాలు శివకేశవ క్షేత్రాలుగా అలరారుతున్నాయి. ▫





# కాఫీతో చర్మం మృదువుగా..

**చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఏజింగ్ ఏజెంట్‌గా పని చేస్తే మంచి కాఫీ చేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగా కలిపి బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి.**



ఈ మిశ్రమ చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో..! కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు. నిపుణులు. కాఫీ పొడి/ గింజల వల్ల ఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. కాఫీపొడి చర్మానికి మంచి స్క్రాబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. స్నానం చేసే సమయంలో కాఫీపొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రాబింగ్ కోసం కాఫీ గింజలను సైతం వాడచ్చు. మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయం లో..** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉం టాయి. సహజమైన ఉత్పత్తులతో పాటుగా మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం అంటే ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చు. కాఫీలో ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితికి తెస్తుంది. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉంటే క్యాసా రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.

**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా..**
జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. ▫

# దాల్చినతో లాభాలెన్నో !

దాల్చిన చెక్కలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు, వాపును నివారించే గుణాలు. బరువు తగ్గడానికి ఉపయోగపడుతుంది. ఆకలిని తగ్గించే సహజమైన లక్షణం దీనికి ఉంది. అంతేకాదు, జీవక్రియను వేగవంతం చేస్తుంది. దీన్ని ఎలా ఉపయోగించ వచ్చంటే... దాల్చిన చెక్కను పొడిచేసి ఉదయాన్నే టీ, కాఫీలూ, స్మూథీల్లో పైన చల్లుకోవచ్చు. ఓట్మీల్, యోగర్టోనూ పైన వేసుకొని తీసుకోవచ్చు. బిస్కెట్లు, కేకులు, మఫిన్స్ వంటి బేకరీ ఉత్పత్తుల్లో కలపొచ్చు. జాజికాయ, అల్లం, లవంగలతో కలిపి పొడిచేసి వంటకాల్లో వాడొచ్చు. ఆపిల్, అరటి, బెర్రీస్ పైన చల్లుకుని తినొచ్చు. సలాడ్లలోనూ వేసుకుని తీసుకోవచ్చు..



Tera page-8 (3-11 -25)...qxdO/P:Tera page-8 (3-11 -25)...qxd 1/1/02 7:10 AM Page 1



# తెర

# నేను చేసిన క్యారెక్టర్ అందరికీ నచ్చుతుంది


## ఈవెంట్‌లో సుధీర్ బాబు



నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే ఈ పాన్‌ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగాల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ,తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నవ దళపతి సుధీర్ బాబు మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. మాకు ఛైన్స్ చేయడానికి వచ్చినవాళ్లందరికీ పేరుపేరునా థాంక్యూ సోమచ్. అభిమానులందరికీ థాంక్యూసోమచ్.ఈరోజుకొన్నినిజాలుషేర్‌చేసుకోవాలనుకుంటున్నాను. సుధీర్ బాబు అంటే ఎవరు? ఈ ప్రశ్న నన్ను నేను చాలాసార్లు అడిగాను. కృష్ణఅల్లుడు, మహేష్ బాబు బావ. ఇది నేను గర్వంగా ప్రేమగాఒప్పుకుంటున్నాను. నేను యాక్టర్ అవ్వాలనుకున్న మూమెంట్ తలుచుకుంటే భయమేస్తుంది. యాక్టర్ అవ్వాలని కోరుకుని పట్టిసింది వదిలేయాలనుకున్నాను. ఎందుకంటే కోరిక ఎంత బలంగా ఉందో రెస్పాన్సిబిలిటీకూడాఅంతేఉంది.యాక్టర్అవ్వగలనా? ప్రేక్షకులు నన్ను యాక్సెప్ట్ చేస్తారా? ఇలా చాలా భయాలు ఉండేవి. కాకపోతే నేను మొండి వాడిని. ఒకస్పోర్ట్స్ పర్సన్‌ని. మా ఇంట్లో అమ్మానాన్న ప్రయత్నించడమే నేర్పించారు. ఆగిపోవడంఎప్పుడూ నేర్పించలేదు. కృష్ణఅల్లుడు,మహేష్ బావనాని ప్రయత్నాలు మొదలు పెట్టాను.ఎంతోమందినిర్మాతలను కలిసాను.ఆడిషన్స్ఇచ్చాను. యాక్షన్ వీడియోలు పట్టుకునినిర్మాతలకిచూపించేవాడిని. నాకుదొరికింది ఒక ఎక్స్‌ట్రాగాఅవకాశంకీ మాత్రమే. అంతకుమించి నేను ఏది కూడాఅడ్వాంటేజ్ తీసుకోలేదు. కృష్ణగారి కష్టాలు తెలియకపోవచ్చు కానీ ఫిలింనగర్ బాధలు తెలుసు. తిండి లేకపోతే ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలియదుకానీ, కళ్ళ ఎదురుగా తిండి ఉండి నిరాశతో ముద్ద దిగని ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలుసు. బస్సులో నేను ట్రావెల్ చేయకపోవచ్చు. కానీ కారులో కూర్చుని ఏడవడం తెలుసు. ఇవన్నీ నేను సింపతీ కోసం చెప్పట్లేదు. అలా అయితే నా మొదటి సినిమా అప్పుడే చెప్పేవాడిని. ఇప్పుడు నాకు సింపతీ అవసరం లేదు. ప్రేమగౌరవం చాలు. మీరంద రూమహేష్‌బాబుపై ప్రేమతోనే వచ్చారు. అందరికీ థాంక్యూ. నా గోల్ ఒకటే. కానీ ఇందులో ఎవరో ఒకరు ఏదో మూలన నాకోసం వచ్చి ఉంటారు. నా కోసంవచ్చినట్టు కొట్టి ఉంటారు. నా మనసుకు తెలుస్తుంది. ఎవరో ఒకరు నా కోసమైతే వచ్చారు. మీ కష్టపడతాను. కానీఈఒక్కడికోసం ప్రాణం పెట్టేస్తాను.గెలిచే వరకు కూడా పోరాడాలి. లేదా చచ్చే వరకు పోరాడాలి. జటాధరలో డైలాగ్ ఇది. నా రియల్ లైఫ్ లో కూడా యూజ్ అవుతుంది. ఒక్క సినిమా చాలు అనుకున్న వాడిని 20 సినిమాలు చేశాను. కృష్ణఅల్లుడు,మహేష్ బావ. సుధీర్‌బాబు. చాలామంది నెపోకిడ్ అని అంటున్నారు. నిజానికి అలాంటిదేమీ లేదు.ఇవన్నీ మనస్ఫూర్తిగా మీతో చెప్పాలనిపించింది. జటాధరలో నుదిటిన20సినిమాల్లో డిఫరెంట్‌స్క్రిప్ట్.సినిమా చూస్తున్నప్పుడుమీకే అర్థ మవుతుంది. ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలోలాంటిక్యారెక్టర్ ఏ హీరో చేయలేదు .ఘోస్ట్‌హంటర్ క్యారెక్టర్‌లో కనిపిస్తాను. కాకపోతే దెయ్యాలపై తనకి నమ్మకం ఉండదు.ఈసినిమా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ధనపిశాచి బ్యాక్‌గ్రౌండ్ తీసుకుని డైరెక్టర్ వెంకట్ చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశారు. ఈ సినిమా దెయ్యాలుదేవుడు ఉన్నాయని నమ్మేవారికి, లేవని నమ్మేవారికి ఇద్దరికీ సమానంగా నచ్చుతుంది. ప్రతి దానికి ఒకసైంటిఫిక్ రీజన్ తో చెప్పడం జరిగింది. నవంబర్7నఅందరు సినిమా చూడాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నిర్మాత ప్రేరణ నా దగ్గరికి వచ్చి ఈ కథ చెప్పినప్పుడు తను నా అభిమానం అని చెప్పింది. తన చాలా సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసింది. తను తెలుగులో సినిమా చేయడం తెలుగు సినిమాకి ఒక మంచి అడ్వాంటేజ్. ఇందులో విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ వెంకట అభిషేక్ ఈ స్క్రిప్ట్ ని చాలా అద్భుతంగా తీశారు. సమీర్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు.రాజీవ్‌ఈ సినిమాకి ఇచ్చిన మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది.

అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నవంబర్ 7న అందరూ రెడీ అయిపోండి.ఫ్యామిలీ డ్రామా, శివతాండవం.. ఇలా చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. కార్తికేయలో కృష్ణుని గురించి చెప్పే ఒక ఎపిసోడ్ ఉంటుంది. అలానే ఈ సినిమాలో కూడా శివుని గురించి చాలా మంచి ఎపిసోడ్స్ ఉంటాయి. డైరెక్టర్ జైస్వాల్ మాట్లాడుతూ... సుధీర్ గారి కొత్త సినిమా ట్రైలర్ టీజర్ ఏది రిలీజ్ అయినా అందులోఆయన హార్డ్ వర్క్ కనిపిస్తుంది. ఆయన సినిమా ఎప్పుడు రిలీజ్ అయినా ఖచ్చితంగా హిట్ అవ్వాలని పాజిటివ్ ఫీలింగ్ వస్తుంది. జటాధర ట్రైలర్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. ఈ సినిమా అద్భుతంగా ఆడాలని ఆ పరమశివుని వేడుకుంటున్నాను. ప్రేరణ శివిన్ కి ఆల్ ది బెస్ట్. ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్ చాలా అద్భుతంగా ఉంది. లాస్ట్‌షాట్ అదిరిపోయింది. టెక్నికల్ బ్రిలియంట్ అనిపిస్తుంది, ట్రైలర్ చూస్తుంటే థియేటర్స్ లో చూడాల్సిన సినిమా అనిపిస్తుంది. నవంబర్ 7నరిలీజ్ అవుతుంది. తప్పకుండాఅందరూ వెళ్లిథియేటర్స్‌లో చూడాలని కోరుకుంటున్నాను శిల్పా శిరోద్కర్ మాట్లాడుతూ...సుధీర్‌బాబు నాకు ఫ్యామిలీ. మహేష్‌బాబుకి జనరేషన్స్‌గా మీరు సపోర్ట్‌ని అందిస్తున్నారు. నవంబర్ 7న కూడా మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నాను. చాలా ప్రేమతో చేశాం. సుధీర్ బాబు అద్భుతంగా పెర్ఫార్మ్ చేశారు. ట్రైలర్ లో వినిపించిన మెస్మరైజింగ్ గా ఉంది. మీ అందరూ కూడా చాలా పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. మేమందరం మహేష్ బాబు సినిమా కోసం ఎదురు చూస్తున్నాం. అంతకంటే ముందుఈ సినిమాని మీరందరూ కూడాచూడాలని కోరుకుంటున్నాను.

## అందాలతో ఉక్కిరి బిక్కిరి చేస్తున్న నర్గీస్ ఫక్రీ



ఈమె బాలీవుడ్ లో తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా నటనతో అంతకుమించి పెర్ఫార్మెన్స్ కనబరుస్తూ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. సెలబ్రిటీలు అంటే ఎప్పుడు గ్లామర్ లుక్ లోనే కాకుండా.. అప్పుడప్పుడు సాంప్రదాయంగా కూడా కనిపిస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉంటారు. అందులో భాగంగానే కొంతమంది చీర కట్టుకుంటే.. మరికొంతమంది లెహంగా ధరించి తమ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా తన అందాలతో మరొకసారి ప్రేక్షకులను అలరించే ప్రయత్నం చేసింది ప్రముఖ బ్యూటీ. ఈమె బాలీవుడ్ లో తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా నటనతో అంతకుమించి పెర్ఫార్మెన్స్ కనబరుస్తూ అభిమానుల హృదయాలను దోచుకుంటోంది. తాజాగా పీచ్ కలర్ లెహంగా ధరించి తన అందాలతో అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన ఈ లెహంగా అటు అబ్బాయిలనే కాదు అమ్మాయిలను, ఫ్యాషన్ ప్రియులను కూడా ఆకట్టుకుంటుంది అని చెప్పవచ్చు. ఇంతకీ ఆమె ఎవరనుకుంటున్నారా ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ నర్గీస్ ఫక్రీ. చాలా హెవీ ఎంబ్రాయిడరీ తో డిజైన్ చేసిన ఈ లెహంగా ఈమె అందాన్ని మరింత రెట్టింపు చేసింది అనడంలో సందేహం లేదు. ఏదేమైనా నర్గీస్ ఫక్రీ తాజాగా షేర్ చేసిన ఈ గ్లామర్ ఫోటోలు అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.

## శర వేగంగా 'ది బ్రెయిన్'



సస్పెన్స్, క్రైమ్ కథలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఆడియెన్స్ ఇలాంటి జోనర్ లో వచ్చే చిత్రాలను ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో ఎండ్లూరి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై ఎండ్లూరి కళావతి నిర్మిస్తున్న సస్పెన్స్, క్రైమ్ చిత్రం 'ది బ్రెయిన్'. ఈ చిత్రానికి దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల. ఈ చిత్రంలో అజయ్, తన్విక, బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయ చంద్ర నాయుడు, రవి కాలే, జ్యోతి నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ చిత్తూరు జిల్లా పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల మాట్లాడుతూ,'ది బ్రెయిన్' చిత్రాన్ని క్రైమ్ అండ్ సస్పెన్స్ జానర్‌లో తెరకెక్కిస్తున్నాం. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ మూవీని తీస్తున్నాం. ఈ చిత్రానికి మాటలు పోతు గడ్డం ఉమా శంకర్ అందించారు. యూఎస్ విజయ్ కెమెరామెన్‌గా, ఎంఎల్ రాజా మ్యూజిక్ డైరెక్టర్‌గా మంచి అవుట్ పుట్ అందిస్తున్నారుఅని అన్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## 'వసుదేవ సుతం దేవం'నుంచి టైటిల్ సాంగ్ రిలీజ్



మాస్టర్ మహేంద్రన్ హీరోగా బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మాతగా వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం'వసుదేవసుతం రెయిన్‌బో సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ సాంగ్‌ను హీరో ఆకాష్ జగన్నాథ్ రిలీజ్ చేశారు. 'వసుదేవసుతం దేవం 'అంటూ సాగే ఈ పాటను ఆకాష్ జగన్నాథ్ విడుదల చేశారు. చైతన్య ప్రసాద్ అందించిన సాహిత్యం, పవన్ శృతిక సముద్రాల గాత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరో చార్ట్ బస్టర్ సాంగ్ ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. ఈ లిరికల్ వీడియోలో హీరో హీరోయిన్ జంట చూడముచ్చటగా ఉంది.

## '45 ది మూవీ 'నుంచి సాంగ్ రిలీజ్



కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి వంటి అగ్ర నటులతో అర్జున్ జన్య తెరకెక్కిస్తున్న చిత్రం '45 ది మూవీ'. ఈ మూవీని సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శ్రీమతి ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు'45 ది మూవీ' నుంచి వచ్చిన పోస్టర్, గ్లింప్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో భారీ హైప్‌ను పెంచేశాయి. ఈ చిత్రాన్ని డిసెంబర్ 25న విడుదల చేయబోతోన్నట్టుగా మేకర్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ చిత్రం ఓ క్రేజీ సాంగ్‌ను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. గెలుపు తలుపు దొరికే వరకు దిగులుపడకుర్రా అంటూ సాగే ఈ క్రేజీ సాంగ్‌కు రోల్ రైడా తెలుగులో సాహిత్యాన్ని అందించారు. రోల్ రైడా, వినాయక్ కలిసి ఆలపించిన ఈ పాటకు జానీ మాస్టర్ క్రేజీ స్టెప్పుల్ని కంపోజ్ చేశారు. ఈ వీడియో సాంగ్‌లోని వాతావరణం, చుట్టూ కనిపిస్తున్న ఆ ఆఫ్రికన్స్ వారితో జానీ మాస్టర్ వేయించిన స్టెప్పులు అదిరిపోయాయి. ఇక ఈ పాటలో శివ రాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి క్రేజీగా కనిపిస్తున్నారు. అర్జున్ జన్య ఇచ్చిన బాణీ కూడా చాలా డిఫరెంట్‌గా ఉంది. ప్రస్తుతం ఈ పాట యూత్‌ను అయితే తెగ ఆకట్టుకునేలా కనిపిస్తోంది.ఈ సినిమాకు డాక్టర్ కె రవి వర్మ, జాలీ బాస్టియన్, డిఫరెంట్ డానీ చేతన్ డిసౌజా వంటి వారు పోరాట సన్నివేశాల్ని కంపోజ్ చేయగా, అనిల్ కుమార్ మాటల్ని అందించారు. ఇక ఈ మూవీకి సత్య హెగ్డే కెమెరామెన్‌గా, కె.ఎం. ప్రకాష్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు. త్వరలోనే అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని డిసెంబర్ 25న చిత్రాన్ని రిలీజ్ చేయనున్నారు.నటీనటులు : శివ రాజ్ కుమార్, ఉపేంద్ర, రాజ్ బి శెట్టి తదితరులు.సాంకేతిక బృందం.. నిర్మాణ సంస్థ: సూరజ్ ప్రొడక్షన్‌నిర్మాత:ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డికథ, సంగీతం, దర్శకత్వం: అర్జున్‌జన్యసినిమాటోగ్రాఫర్ : సత్య హెగ్డేఎడిటర్ : కె. ఎం ప్రకాష్‌గాయకులు : రోల్ రిడా, వినాయక్ సాహిత్యం: రోల్ రిడా.

## నాగార్జున కోసం రంగంలోకి దిగిన సందీప్ రెడ్డి వంగా..



**అక్కినేని నాగార్జున** కెరీర్ లో కల్ట్ క్లాసిక్‌మూవీ ..శివ..మళ్ళీ థియేటర్లలోకివస్తోంది. 4కే, డాల్బీ అట్మాస్‌తో ఈ నెలలోరీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో అల్లుఅర్జున్, శేఖర్‌కమ్ముల వంటి పలువురుసినీప్రముఖులు ఈసినిమాపై తమ అభిప్రాయాలు చేస్తున్నారు. లేటెస్టుగా సందీప్ రెడ్డి వంగా శివ సినిమా తనపై చూపినప్రభావంగురించి ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నాగార్జున సినిమాకి సందీప్ రెడ్డి వంగా ప్రచారం.. కింగ్‌అక్కినేనినాగార్జున కెరీర్‌లో ఎప్పటికీ నిలిచిపోయిన కల్ట్ క్లాసిక్ చిత్రాలలో ..శివ..ఒకటి. సెన్సేషనల్ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ ఇండస్ట్రీకి పరిచయమైంది ఈ సినిమాతోనే. 1989లో వచ్చిన ఈచిత్రంఇండియన్‌సినిమా స్థితిగతులనే మార్చేసింది. ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది. మూడున్నర దశాబ్దాలుగడిచినాఇప్పటికీ ఆసినిమా గురించి మాట్లాడుకుంటున్నామంటే, ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేసిందనేది అర్థం చేసుకోవచ్చు. అయితే ఈజనరేషన్ ఆడియన్స్ కోసం ఈ చిత్రాన్నిమరోసారి థియేటర్లలోకి తీసుకొస్తున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నారా రోహిత్, శిరీష కొత్త దంపతులు

కొత్త దంపతులు నారా రోహిత్, శిరీష ఆదివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి నారా రోహిత్ దంపతులు స్వామివారి సేవలో పాల్గొన్నారు. గత నెల 30న నారా రోహిత్, శిరీషల వివాహం జరిగిన విషయం తెలిసిందే.

ఈ క్రమంలోనే కొత్త దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం తిరుమల వెంకన్న దర్శనానికి వచ్చారు. టీటీడీ అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో నారా రోహిత్ దంపతులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.



## నాకెరీర్‌లో టర్నింగ్ పాయింట్ ట్రైలర్‌లాంచ్ ఈవెంట్‌లో స్టార్ శర్వా

చార్మింగ్ స్టార్‌శర్వా, అభిలాష్ రెడ్డి కంకర, యువి క్రియేషన్స్ 'బైకర్'



స్టన్నింగ్ ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్ లాంచ్ సినిమా డిసెంబర్ 6న థియేటర్లలో రిలీజ్‌చార్మింగ్ స్టార్ శర్వా స్పోర్ట్స్, ఫ్యామిలీ డ్రామా బైకర్ షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్ నిర్మించింది. ఇటీవలే శర్వా స్పోర్ట్స్ గేర్‌తో బైకర్ అవతార్‌లో ఉన్నట్లు చూపించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శర్వా జిమ్ స్టిల్స్ కూడా వైరల్ అయ్యాయి. ఈరోజు, మేకర్స్ సినిమా ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్‌ను లాంచ్ చేశారు.ఇక్కడ ప్రతి బైకర్ కి ఒక కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ. చావుకి ఎదురెళ్ళే కథ. ఏం జరిగినా పట్టువదలని మొండివాళ్ళ కథ అనే పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈ లైన్స్ బైకర్ లైఫ్ స్టయిల్, ప్రమాదాలు, పోరాటాలని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి.గ్లింప్స్ అద్భుతమైన స్టంట్‌లతో ఆకట్టుకుంటుంది. 'ఇక్కడ గెలవడం గొప్పకాదు. చివరిదాక పోరాటం గొప్ప' అనే లైన్ ఈ సినిమా స్పిరిట్‌ను పర్ఫెక్ట్‌గా చూపించింది. దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర'బైకర్' ఎసెన్స్ ఈ గ్లింప్స్‌లోనే అద్భుతంగా చూపించారు. డైలాగ్‌లు స్ట్రాంగ్‌గా, విజువల్స్ గ్రిప్పింగ్‌గా ప్రేక్షకులను సీట్ల ఎడ్జ్‌లో ఉంచాయి.శర్వానంద్ ఈ పాత్ర కోసం కంప్లీట్ గా ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. లీన్, అథ్లెటిక్‌లుక్‌తో ఆ పాత్రకు అవసరమైన డిటర్మిన్డ్ పర్సనాలిటీని అద్భుతంగా చూపించారు. మాళవిక నాయర్ హీరోయిన్‌గా, అతుల్ కులకర్ణి, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. హై స్పీడ్ బైక్ రేసింగ్ సన్నివేశాలను జె. యువరాజ్ అద్భుతంగా క్యాప్చర్ చేశారు. విజువల్స్ లైవ్ రేస్ చూస్తున్న ఫీలింగ్ ఇచ్చాయి. జిబ్రాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ రష్‌ను మరింతగా పెంచగా, యూవీ క్రియేషన్స్ ప్రొడక్షన్ వాల్యూస్ ప్రతీ ఫ్రేమ్‌లో కనిపించాయి.అనిల్ కుమార్ పి ఎడిటింగ్, రాజీవన్ ప్రొడక్షన్ డిజైన్, ఎన్. సుందీప్ ఎగ్జిక్యూటివ్ ప్రొడక్షన్, ఎ. పన్నీర్ సెల్వం ఆర్ట్ సూపర్విజన్.. మొత్తం టీమ్ టెక్నికల్‌గా అద్భుతమైన వర్క్ ఇచ్చారు. రేసింగ్‌పై ఫోకస్ చేసిన ఈ ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. 'బైకర్' డిసెంబర్ 6న చేస్తున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు.ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో చార్మింగ్ స్టార్ శర్వా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా చేసినందుకు రాజశేఖర్‌కి థాంక్యూ. ఆయనతో పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. సినిమాలో ఆయన యాక్టింగ్ చూస్తున్నప్పుడు నిజంగానే గూజ్ బంప్స్ వచ్చాయి. బైకర్.. ఫస్ట్ మోటోక్రాస్ రేసింగ్ ఫిల్మ్ ఇన్ ఇండియన్ సినిమా అని గర్వంగా చెప్పగలం. ఈ సినిమా చేయడం అంత ఈజీ కాదు. చాలా పెద్ద ఛాలెంజ్. ఇందులో కనిపించినది ఏది కూడా సీజీ షాట్ కాదు. ఒరిజినల్ బైకర్స్ తో తీసిన ఒరిజినల్ స్టంట్స్. ఇండోనేషియా వెళ్లి బైకర్స్ తో అక్కడ షూట్ చేసి వచ్చాం. చాలా రిస్కులు, ఛాలెంజులు తీసుకున్నాం. ఒక గొప్ప సినిమా చేశామని గర్వంగా చెప్పుకోగలం.

## 'దేవర2'లో మరో స్టార్ హీరోయిన్?



ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. అటు ఓటీటీలో కూడా అద్భుతంగా అదరగొట్టింది. ఈ నేపథ్యంలో సీక్వెల్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. పైగా 'దేవర పార్ట్2' డిసెంబర్ లో షూట్ స్టార్ట్ కాబోతున్న సంగతి తెలిసిందే. అయితే, ఈ సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఈ సినిమాలో మరో స్టార్ హీరోయిన్ నటించబోతుందని టాక్ నడుస్తోంది. ఆ హీరోయిన్ ప్రియాంక చోప్రా అని రూమర్. మరి ఈ రూమర్ లో ఎంత వాస్తవం ఉందో చూడాలి. కొరటాల శివ మాత్రం 'దేవర పార్ట్2 కథలో చాలా మార్పులు చేశారట. ఇందులో భాగంగానే ప్రియాంక చోప్రా పాత్రను క్రియేట్ చేశారని టాక్. కాగా ఈ మూవీ పార్ట్ 1 లో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్ అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. మొత్తానికి ఈ సీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి. మరి ఆ అంచనాలను ఈ సీక్వెల్ ఏ రేంజ్ లో ఆకట్టుకుంటుందో చూడాలి.

## రాజేష్ ధ్రువ నటించిన సస్పెన్స్, థ్రిల్లర్ 'పీటర్' టీజర్ విడుదల..



సస్పెన్స్, థ్రిల్లర్ అనేది ఎప్పుడూ ఎవర్ గ్రీన్ జానర్. వృద్ధి స్టూడియోస్ పతాకంపై రవి హిరేమత్, రాకేష్ హెగ్గడే నిర్మాతలుగా సుకేష్ శెట్టి రచించి దర్శకత్వం వహించిన చిత్రం 'పీటర్'. ఇందులో రాజేష్ ధ్రువ ప్రధాన పాత్రలో నటించగా, జాన్వి రాయల, రవిక్ష శెట్టి ముఖ్యమైన పాత్రల్లో నటించారు. గురువారం నాడు మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు.జెస్సీ మళ్లీ వచ్చింది.. డెవిడ్‌ను ఇక్కడకు తీసుకురా.. చెండే వాయిద్యం అంటే మాకు దైవంతో సమానం.. ఎవరైనా అవమానిస్తే ఊరుకోన్ను అంటూ సాగిన టీజర్ ఉత్కంఠను రేకెత్తించేలా సాగింది. 'పీటర్' టీజర్‌ను గమనిస్తే కేరళ సంప్రదాయం, కేరళ అందాల్ని అద్భుతంగా చూపించినట్టు కనిపిస్తోంది. టీజర్ కట్ చేసిన విధానం చూస్తుంటే.. సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌లో మరో అద్భుతమైన చిత్రం రానున్నట్టుగా అనిపిస్తోంది. ఈ టీజర్‌లో చూపించిన విజువల్స్, భయపెట్టేలా చూపించిన కెమెరా యాంగిల్స్, వెంటాడే నేపథ్య సంగీతం అన్నీ కూడా హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. పీటర్ కథ ఏంటి? జెస్సీ ఎవరు? అనే ఆసక్తికరమైన అంశాలకు త్వరలోనే సమాధానం రానుంది. రాజేష్ ధ్రువ సినిమాలో ఇంటెన్స్ పర్ఫామెన్స్‌తో, అన్ని రకాల ఎమోషన్స్‌ను పలికించబోతోన్నాడని అర్థం అవుతోంది. సినిమాటోగ్రాఫర్ గురుప్రసాద్ నార్నాడ్ విజువల్స్ ఎంతో సహజంగా కనిపిస్తుండగా.. రిత్విక్ మురళీధర్ సంగీతం భయాన్ని, భావోద్వేగాన్ని పెంచేలా ఉంది. ఎడిటర్ నవీన్ శెట్టి కట్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తోంది.'పీటర్'త్వరలోనే రిలీజ్ కానుంది. అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని ఇతర అప్డేట్‌లను మేకర్లను త్వరలోనే ప్రకటించనున్నారు.తారాగణం : రాజేష్ ధృవ, జాన్వీ రాయల, రవిక్షా శెట్టి, రామ్ నాదగౌడ్, వరుణ్ పటేల్, ప్రతిమా నాయక్, రఘు పాండేశ్వర్, రాధాకృష్ణ కుంబ్లే, దీనా పూజారి, సిద్ధు, భరత్, మను కాసరగోడ్, రక్షిత్ దొడ్డెర తదితరులు

## వెంకటేశ్ - చిరంజీవిల స్పెషల్ సాంగ్..

మెగాస్టార్ చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో మన శంకర వరప్రసాద్‌గారు" అనే ఫుల్ కామెడీ ఎంటర్ టైనర్ రాబోతుంది.ఈసినిమాలో మరో హీరో వెంకటేష్ కనిపించబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, తాజాగా ఈ సినిమా గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ను డిజైన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సాంగ్ కోసం ఓ స్టార్ హీరోయిన్ని ఎంపిక చేయాలని అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నాడట. కమర్షియల్ ఎలిమెంట్స్ ను దృష్టిలో పెట్టుకుని అనిల్ రావిపూడి ఈ సాంగ్ పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. మరి ఈ సాంగ్ లో ఏ హీరోయిన్ నటిస్తోందో చూడాలి. కాగా ఈ సినిమా గురించి మెగాస్టార్ ఆ మధ్య మాట్లాడుతూ.. 'ఈ సినిమా పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని.. ఈ మూవీ కథ తనకు నచ్చిందని చిరు ఆల్ రెడీ చెప్పారు. అన్నట్టు, అనిల్ రావిపూడి చెప్పే సీన్స్ గురించి కూడా మెగాస్టార్ చెబుతూ'సినిమాలో ఆయా సన్నివేశాల గురించి అనిల్ రావిపూడి నాకు చెబుతుంటే కడుపుబ్బా నవ్వుతున్నాను. ఈ సినిమా కచ్చితంగా అభిమానులకు నచ్చుతుంది అని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. ఇక సాహు గారపాటి,సుస్మిత (చిరంజీవి కుమార్తె) సంయుక్తంగా ఈ సినిమాని నిర్మిస్తారని చిరు తెలిపారు.

